సంపుటము VI
నెం· 2

16 సెప్టెంబరు, 1992,
బుధవారము,
(శక సం· 1914,
భాద్రం - 25)·

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

### విషయ సూచిక·


| | | పేజి నెం· |
|---|---|---|
| 1· | సభా కార్యక్రమము· | 167 |
| 2· | ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు· | 169 |
| 3· | స్వల్పవ్యవధి ప్రశ్న | 204 |
| 4· | సభా కార్యక్రమము· | 206 |
| 5· | రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము: ధర్మవరంలోని పోలీసుస్టేషన్‌లో హింసించుటవలన శ్రీ వెంకటేశు మరణం గురించి· | 227 |
| 6· | వైద్య, ఆరోగ్య శాఖామంత్రి ప్రకటన: ప్రకాశం జిల్లాలో అబ్కారీ వేలంపాటల వాయిదాల గురించి· | 255 |
| 7· | లఘుచర్చ: తెలంగాణాలో అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ· | 256 |
| 8· | ప్రభుత్వ బిల్లు: 1992, ఆంధ్రప్రదేశ్ న్యాయస్థానముల రుసుములు మరియు దావాల మదింపు (సవరణ) బిల్లు· | 303 |


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది,
1992·

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(ఏడవ సమావేశము: పద్దెనిమిదవ రోజు)

---

బుధవారం, సెప్టెంబరు, 16, 1992.

---

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

## సభా కార్యక్రమము

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):- అధ్యక్షా, అధ్యక్షా,.....

మిస్టర్ స్పీకర్:- ఇట్లా క్వశ్చన్ అవర్ స్టాల్ చేయడం బాగా లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):- అధ్యక్షా, స్టాల్ అయినా కూడా, మేము స్టాల్ చేయడానికి సిద్ధముగా లేము. ఇది చాలా ముఖ్యమైన విషయం. మేము ఒక రాజకీయపార్టీగా బందుకు పిలిపు యిచ్చినాము. నేను 7 సంవత్సరాల నుంచి శాసన సభ్యునిగా కొనసాగుతున్నాను. దారుణంగా Throughout the State the B.J.P. workers are harrassed. మా బి.జె.పి. కార్యకర్తలను హెరాస్ చేసినారు, టార్చర్ చేసినారు. They are remanded to judicial custody. They are in lockups. By taking my name they abused me in filthy language in the police station. They have tortured my workers. They have sustained fractures and they have been remanded to judicial custody. In Karimnagar, Nellore and other places they have been tortured. దీని గురించి నేను మనవి చేసేది ఏమిటంటే కేవలం ఒక్క మెట్‌పల్లి నియోజకవర్గం కరీంనగర్ జిల్లాలో, శ్రీ బద్దం బాల్‌రెడ్డిగారి నియోజకవర్గంలో నెల్లూరులో, కల్వకుర్తిలో - In all the places they have tortured. ఒకటి మనవిచేస్తున్నాను. ఇది ఒక విధంగా ఖచ్చితంగా ఇన్‌స్ట్రక్షన్సు యివ్వబడ్డాయి అని నేను మనవిచేస్తున్నాను. ఇవ్వబడకపోతే, అధ్యక్షా, మీకు తెలుసు రాజీవ్‌గాంధీగారు చనిపోయిన తరువాత నిలబెట్టి కాల్చినారు; సినిమా థియేటర్లను... మేము చేసింది చెప్పండి. షాపులను కాల్చారు, బస్సులను కాల్చారు "సా" మిల్లును కాల్చారు. మీకు కేసులు లేవు. మేము బంద్ చేస్తాము అంటే రైతులు స్పాంటేనియస్ రెస్పాన్సు యిస్తే ఈనాడు 350 కార్యకర్తలు, They have been remanded to judicial

---

*An asterisk before the name indicates confirmation by the Member.



J. No. 277 - 1

custody. కాబట్టి ఇది సీరియస్ ఇష్యూ. మా కార్యకర్తల కాళ్ళు, చేతులు విరిగి పోయాయి. వాళ్ళ గురించి తప్ప అంతకన్నా మీకు ప్రధాన విషయం ఏమి ఉంటుంది. మీ ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అభ్యర్థిస్తున్నాను. దయచేసి వాళ్ళను రిలీజ్ చేయించండి.

మిస్టర్ స్పీకర్:- హోం మినిస్టరుగారు లేరు, Minister for Home has not yet come.

(Interruptions)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, దానిని ఎవరైనా తీసుకొని ఎంక్వైరీ చేయించండి.

Mr. Speaker:- I am taking that because you have asked me. The guilty has to be punished at any time.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, శ్రీ రోశయ్యగారు ఉన్నారు. వారికి చెప్పండి నోట్ చేసుకోమని.

Mr. Speaker:- He will note it and convey.

Sri Ch. Vidyasagar Rao:- You have to give an assurance.

Mr. Speaker:- Whatever you have stated.....

(Interruptions)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మీరు ఎంక్వైరీ చేయించండి, We are prepared to face the consequences. What we request the Hon'ble Speaker is, let some assurance be given by the Government.

Mr. Speaker:- They will definitely look into. By 9.30 I will tell when the Home Minister comes.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, హోం మినిస్టరుగారు రాకపోయినా - There are a number of Ministers in our August House who are absconding to attend the Assembly. I request you to kindly direct our Hon'ble Minister Rosaiah.

Mr. Speaker:- I have already directed them to look into the matter.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, రోశయ్యగారు ఉన్నారు. వారిని నోటు చేసుకొని సమాధానం చెప్పించండి. If the Hon'ble Ministers are not prepared to give assurance to the House you take it up.

మిస్టర్ స్పీకర్:– రోశయ్యగారికి ఎందుకు ఇవ్వడం? నేను ఎన్యూరెన్సు ఇవ్వలేను.

వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి (శ్రీ కె. రోశయ్య):– అధ్యక్షా, వారు చెప్పినటు వంటి మాట నేను కూడా విన్నాను. హోం మినిస్టరుగారు వచ్చిన తరువాత వారికి ఆ విషయం చూడమని తప్పకుండా చెబుతాను.

## ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### కేటాయింపు భూములకు నష్టపరిహారం

161–

*6622(టి)– సర్వశ్రీ సిహెచ్. విద్యాసాగరరావు, వి. జయపాల్ (పర్కాల), బి. బాల్‌రెడ్డి (కార్వాన్), టి. రాజేశ్వరరావు (వర్ధన్నపేట):– రెవిన్యూ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కేటాయింపు భూములకు ఎల్.ఎ. చట్టం క్రింద ప్రజా ప్రయోజనం నిమిత్తం సేకరించిన సందర్భంలో ఆ భూములకు నష్టపరిహారం చెల్లించుటలేదను విషయం వాస్తవ మేనా;

(ఆ) అట్టి చర్యల వలన పేదవర్గాల వారు భూమిలేని వారగుచున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అట్టి భూములకు కూడా నష్టపరిహారం చెల్లించటానికి ఏదైనా ప్రతిపాదన కలదా; లేనిచో, అందుకు కారణాలేమి?

రెవిన్యూ శాఖ మంత్రి (డా॥ డి.ఎల్. రవీంద్రారెడ్డి):– (అ) అవునండీ. కేటా యింపు మంజూరు షరతులలోని ఒక షరతు ప్రకారం, కేటాయింపు భూమిని పరిహారం చెల్లింపు లేకుండా సార్వజనిక కార్యం కోసం ఎప్పుడైనా తిరిగి స్వాధీన పరచుకోవచ్చును. అయినప్పటికీ, 23–1–1988 తేదీ తరువాత సేకరించినట్టి భూమిపై జరిగిన ధృవపరచదగు అభివృద్ధి పనులకు పరిహారాన్ని చెల్లించడమవుతున్నది. 23–1–1988 తేదీకి ముందు సేకరించి, స్వాధీనం చేసుకొన్నట్టి 'డి' ఫారం పట్టాలపై కేటాయింపు భూమికి పరిహారాన్ని అంటే మార్కెటు విలువను చెల్లించడం జరుగుతున్నది.

(ఆ) సాధ్యమైనంత వరకు, సన్నకారు, పేద రైతులకు చెందిన భూములను సేకరించటం అనివార్యమైతే తప్ప, భూములను సేకరించటం లేదు.

(ఇ) (అ), (ఆ) అంశాలకు ఇచ్చిన సమాధానంలో వివరించినట్లుగా, 1988కి ముందు సేకరించిన భూములకు మార్కెటు విలువ ప్రకారం పరిహారాన్ని చెల్లించడమవు తున్నది. అయితే, 1988 తరువాత సేకరించిన భూములలో ధృవపరచదగు అభివృద్ధి పనులు జరిగిన వాటికి మాత్రమే పరిహారాన్ని ఇప్పటికే చెల్లించడం జరుగుతున్నది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, ఈ హరిజనులకు పట్టాలు యిచ్చిన ఎస్సైన్‌మెంటు ల్యాండ్సు సాధారణంగా మంచి పంట పొలాలు మీరు ఇవ్వరు. మీరు ఇచ్చే

భూములు పొజెషన్ [illegible], పోరంబోకు [illegible] జరుగుతుంది· వాటిని సాగు చేసుకొని బావులు త్రవ్వుకొని వ్యవసాయ యోగ్యంగా చేసుకొన్న తరువాత ల్యాండ్ ఎక్విజిషన్ వల్ల ఎన్నో ప్రాజెక్టుల క్రింద పోయింది· ముఖ్యంగా రంగాపూర్ ప్రాజెక్టు ఇ·సి· ప్రాజెక్టు ఈ మధ్య రాష్ట్ర ప్రభుత్వం, తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు ఇ·సి· ప్రాజెక్టుల క్రింద ఎక్వయిర్ చేసినారు· హరిజనుల యొక్క భూములు ఎస్సైన్‌మెంటు క్రింద వందలాది ఎకరాలు ఈనాడు ఎక్వయిర్ చేసుకోవడం జరిగింది· మంత్రిగారు చెప్పి నట్టు ఈ ఎస్సైన్‌మెంటు పట్టాలు క్లాజ్ ప్రకారంగా వాస్తవమే· వాళ్ళకి కాంపన్‌జేషన్ ఇవ్వడానికి వీలులేదు· లేకపోతే వందలాది హరిజనుల భూములు వారి దగ్గర నుంచి తీసుకొని తరువాత ప్రత్యామ్నాయంగా వ్యవసాయ యోగ్యమైనటువంటి భూములు ఇవ్వాలి· రెండు – డెవలప్‌మెంటు ఛార్జీలు ఇవ్వాలి· మూడు – కాంపెన్‌సేషన్ ఇవ్వాలి· 1988 తరువాత ఎక్వయిర్ చేస్తే తరువాత ఎవరో కొంత మంది బెనిఫిట్ కోసం ఈ ప్రభుత్వం జి·ఓ· తెచ్చింది· దీనిని ఎమెండుమెంటు చేసుకోవాలి· ఈ 10 సంవత్సరాలు 1988 తరువాత, దాదాపు 10, 15 సంవత్సరాలు ఇ·సి· క్రింద ప్రాజెక్టులో కోల్పోయిన హరిజన భూములు తీసుకొన్నారు· వారికి కాంపెన్‌సేషన్ ఇవ్వాలి· 1988 లోపు తీసుకొన్నటువంటి భూములకు మీరు కాంపెన్‌సేషన్ ఇవ్వాలి· అంతేకాకుండా తెలుగు గంగ తదితర ప్రాజెక్టులలో మీకు సంబంధించినటువంటి వాళ్ళ కొరకు అక్కడ ఎం·ఎల్·ఏ·లు రాజకీయ నాయకులు ఒత్తిడి తీసుకొని వస్తే హరిజనులకు కాంపెన్‌సేషన్ ఇవ్వడానికి ప్రత్యేకంగా జి·ఓ·లు తీసినారు· కొన్ని ప్రాంతాలలో అక్కడ లోకల్ రాజకీయ నాయకులు పైరవీ చేస్తే స్పెషల్‌గా జి·ఓ·లు యిచ్చినారు· కాబట్టి ఈనాడు ఇ·సి· ప్రాజెక్టు క్రింద భూములకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకొంది· మిగతా రాష్ట్రాలలో తీసుకోలేదు·

డా॥ డి·ఎల్· రవీంద్రారెడ్డి:– అధ్యక్షా, మొత్తం మూడు జి·ఓ·లు తీసినారు· 1984లో ఒక జి·ఓ·, 1988లో ఒక జి·ఓ·, 1992లో ఒక జి·ఓ· 1984 జి·ఓ· ప్రకారంగా Compensation used to be paid to the assigned lands on compassionate grounds at the market value fixed for similar patta lands in the villages. మరి 1988లో ఒక జి·ఓ· వచ్చింది· According to which assigned has entered into the land and made improvements to the same at considerable cost and if there are any such verifiable improvements made by the assignee compensation should be commensurate with the improvements made. 1992లో ఇచ్చిన జి·ఓ·లో We have clarified·అంతేగాని ఎవరినో
8·40 ఉ· ఒకరిని ఫేవర్ చేయాలని కాదు· రైతులు అంటే నాకు కూడా అభిమానం ఉంది· వారు చెప్పినది దృష్టిలో ఉంచుకొని పరిశీలిస్తాము·

శ్రీ బి· బాల్‌రెడ్డి:– అధ్యక్షా, రంగారెడ్డి జిల్లాలోని బాలాపురంలో డిఫెన్సు క్రింద వందలాది ఎకరాల హరిజన భూములను తీసుకున్నారు· వారికి అసలు ఏమీ నష్టపరిహారం ఇవ్వలేకపోయారు· ఉద్యోగాలు ఇవ్వలేకపోయారు, వారికి మళ్ళీ భూమి పట్టాలు ఇవ్వలేక పోయారు· ఇది నేను శాసనసభ్యుడిని అయినప్పటి నుంచి రిప్రజెంటు చేస్తున్నాను· ఇంత వరకు వారికి దొరకలేదు· హరిజనుల గురించి, తెలంగాణా ప్రాంతం గురించి, వెనుకబడిన ప్రాంతం గురించి జి·ఓ·లు వెళ్ళవా? కేవలం తెలుగుగంగ గురించి జి·ఓ·లు వెళు తున్నాయా? లేకపోతే శ్రీశైలం ప్రాజక్టు క్రింద ఉన్నటువంటి భూములకు ఇవ్వడానికి

[illegible] అనుకూలంగా [illegible] [illegible], [illegible], వంపాపేట గ్రామాలలో భూమి తీసుకున్నారు. 10 సంవత్సరాలు అయిపోతున్నది. వారికి ఒక్క రూపాయి కూడా ఇవ్వడం లేదు, ఉద్యోగం ఇవ్వడం లేదు, భూమి ఇవ్వడం లేదు.

Dr. D.L. Ravindra Reddy:- There is no discrimination between the regions, Sir. 1988కి ముందు ఎక్వయిర్ చేసిన లాండ్సుకన్నింటికీ కంపెన్సేషను పే చేసాము. 1988 తరువాత వెరిఫయబుల్ ఇంప్రూవ్‌మెంట్సు ఉంటే కంపెన్సేషను పే చేయమని చెప్పాము.

శ్రీ బి. బాల్‌రెడ్డి:- 10 సంవత్సరాల క్రిందట ఇచ్చిన భూములకు ఇంత వరకు వారికి ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. అది మీ ద్వారా నేను మంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తే డిఫెన్సువారి నుంచి ఇప్పిస్తారా?

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- స్పెసిఫిక్‌గా ఆ కేసు ఏమైనా ఉంటే చూస్తాను.

శ్రీ బి. బాల్‌రెడ్డి:- అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తాను, వారికి ఇప్పించమనండి.

మిస్టర్ స్పీకర్:- మీరు చెబితే నేను చెప్పినట్లే.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మంత్రిగారు 1988 కన్నా మొదట ఇచ్చిన లాండ్సుకు కంపెన్సేషను ఇచ్చామని అన్నారు. Prior to 88 if the lands are acquired to harijans compensation has been given అని అన్నారు బాల్‌రెడ్డిగారి కేసు ఒకటి ఉంది. 2. రంగాపూర్ ప్రాజెక్టు అని కరీంనగర్ జిల్లాలో, మేడిపల్ మండలంలో ఉంది. 50 ఎకరాలు హరిజనుల నుంచి ఎస్సైన్‌మెంటు లాండు తీసుకున్నారు. వారికి అసలు ఎస్టిమేటు కూడా చేయలేదు. పట్టా సర్టిఫికేట్ ఇవ్వడానికి వీలు లేదని, అసలు వారికి ఎస్టిమేట్సు తయారు చేయలేదు. కంపెన్సేషన్‌కు కూడా రిఫర్ చేయలేదు. దానిని ఇ.సి. క్రింద ఎక్వయిర్ చేసారు.

డా॥ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- 1988కి ముందు ఎక్వయిర్ చేసిన లాండ్సుకు అయితే కంపెన్సేషన్‌ను పే చేయడం జరిగింది. ఒకవేళ పే చేయకపోయినా అంతకు ముందు ఎక్వయిర్ చేసి ఉంటే పే చేస్తాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఈ సమస్య పరిష్కారం కావాలి. 50 ఎకరాలలో ఉన్నటువంటి హరిజనులు డిస్‌పోజ్ అయిపోయి దిక్కు లేకుండా తిరుగుతున్నారు. వారికి సహాయం చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంటే మీరు ఒక ఐ.ఏ.ఎస్., ఆఫీసరును డెప్యూట్ చేయండి. Let him enquire. ఎటువంటి ఎస్టిమేట్సు కానీ, ఎటువంటి ఎంక్వయిరీ కాని ఎవార్డు పాస్ చేయడం కాని కాలేదు. Because they are under wrong impression.

Mr. Speaker:- He said that he will enquire the matter.

## ముఖాసా ముఠాలు రద్దు

162–

*5447(ఎల్)– సర్వశ్రీ ఎస్ వెంకటేశ్వరరావు (ఎల్లవరం), వై. రామకృష్ణుడు (తుని), సిహెచ్. రామచంద్రరావు (తాళ్ళరేవు):– రెవిన్యూ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) తూర్పు గోదావరి జిల్లా, గిరిజన ప్రాంతాలలోని ముఖాసా ముఠాలను రద్దు చేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

(ఆ) ముఖాసా ముఠా గ్రామాల గిరిజనులకు పట్టాలను ఎప్పటికి ఇస్తారు?

డాక్టరు డి.ఎల్. రవీంద్రారెడ్డి:– (అ), (ఆ) తూర్పు గోదావరి జిల్లా, రంపచోడవరం, గంగావరం మండలాలలోని ఈ దిగువ ఏడు ముఖాసాలను, ప్రకటన ద్వారా 1–2–1992 నుండి 1969, ఆంధ్రప్రదేశ్ ముత్తాల (రద్దు, రైత్వారీకి మార్పిడి) రెగ్యులేషను పరిధి క్రిందకు తీసుకురావడమైంది. ఈ ప్రకటన 8–1–1992 తేదీ రెవిన్యూ (జెఎ1) శాఖ ఎంఎస్. నెం. 55 జి.ఓ.లో జారీ అయి, 3–2–1992. తేదీ ఆంధ్రప్రదేశ్ గెజిటు అసాధారణ సంచిక 1వ భాగంలో ప్రచురితమైంది. అవి ఏవంటే:–

(1) సిరిగిండలపాడు, (2) దారామడుగుల, (3) వాడపల్లి, (4) బందిరి మామిడి, (5) నిమ్మలపాలెం, (6) నెల్లిపూడి, (7) కురుమగొండ.

తూర్పు గోదావరి జిల్లా, రంపచోడవరం సెటిల్‌మెంటు అధికారి (అసిస్టెంటు కలెక్టరు), శాసనపరమైన విచారణలు పూర్తి అయిన మీదట అర్హులైన వ్యక్తులకు పట్టాలను మంజూరు చేస్తారు. ఈ విచారణలు పూర్తి కావడానికి కొంత సమయం పడుతుంది.

శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, నేను ఈ ప్రశ్న వేసిన తరువాతనే ఈ ముఖాసా ముత్తాలను రద్దు చేయడం జరిగింది. కాని 1969–70వ సంవత్సరంలో ముఖాస ముత్తాలను రద్దు చేసేవరకు సర్వే చేసిన మాట వాస్తవమేనా? ఆ రికార్డులు ప్రభుత్వం దగ్గర భద్రంగా ఉన్నాయా? ఉంటే ప్రత్యేక విచారణ చేయవలసిన అవసరం ఏమి వచ్చింది? అది ఇంతకాలం చేయడానికి ఏ అవసరం పడింది? పట్టాలు ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? దానికి నిర్దిష్ట సమయాన్ని చెప్పాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డా॥ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– ప్రస్తుతానికి ఆ ఇచ్చిన నోటిఫికేషనును ఆ విలేజి యొక్క ముఖాసదారులు హైకోర్టులో ఛాలెంజి చేసారు. Not to take further proceedings in pursuance of G.O.Ms.No. 855 అని. ఇది పర్స్యూ చేస్తాము.

## ఎం.సి.హెచ్.లో అధిక రద్దీగల రోడ్లు

163–

*3623– శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్):– పురపాలక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాదు, సికిందరాబాదు జంట నగరాలలో ఎన్ని రోడ్లను అధిక రద్దీగల రోడ్లుగా గుర్తించారు;

(ఆ) సదరు రోడ్ల మరమ్మత్తులను ఆర్· అండ్ బి· శాఖకు అప్పగించుటకు ఏదేని ప్రతిపాదన కలదా?

మునిసిపల్ పరిపాలన శాఖ మంత్రి (శ్రీ ఎమ్·నరసింహారెడ్డి):– (అ) హైదరాబాదు సికిందరాబాదు జంటనగరాలలో ఏడు రోడ్లను విపరీత రద్దీ ఉన్న రోడ్లుగా గుర్తించడం జరిగింది·

(ఆ) అవునండి· సదరు రోడ్ల మరమ్మత్తు పనులను రోడ్లు, భవనాల శాఖకు ఇది వరకే అప్పగించటం జరిగింది·

శ్రీ సి· నర్సిరెడ్డి:– ఈ రోడ్ల పేరేమిటి? అవి ఏ ఏ రోడ్లు? వాటి పొడుగు ఎంత? ఏ మేరకు వెడల్పు పెంచుతున్నారు? వీటిప్పైన అయ్యే ఖర్చు ఎంత? ఎంతకాలానికి పూర్తి చేస్తారు?

శ్రీ ఎమ్· నరసింహారెడ్డి:– అధ్యక్షా, రోడ్లు పేరు అడిగారు·

1· చార్మినారు నుంచి న్యూ బ్రిడ్జి (వయా) చెత్తాబజార్·
2· మదీనా నుంచి సిటీ కాలేజి·
3· మొజాంజాహి మార్కెట్, ఆబిడ్సు, బషీర్‌బాగ్, టాంకుబండ్, అంబేద్కర్ స్టాట్యూ వరకు·
4· సుల్తాన్‌బజారు క్రాస్‌రోడ్స్, కాచిగూడ క్రాస్ రోడ్స్, నారాయణగూడ, చిక్కడ పల్లి, ఆర్·టి·సి· క్రాస్ రోడ్స్, ముషీరాబాద్ వరకు·
5· రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాద్·
6· సుభాష్‌రోడ్, సికింద్రాబాద్·
7· చాదర్‌ఘాట్, కాచిగూడ, బర్కత్‌పుర, ఫీవర్ హాస్పిటలు, హిందీ ఆర్ట్సు కాలేజి, విద్యానగర్, ఉస్మానియా యూనివర్సిటీ అండ్ తార్నాక·

Out of the seven roads the following roads are not covered under road widening for the reason that they are not included in the master plan for the purpose of road widening:

1. Charminar to new bridge via. Chatta Bazar
2. Madina to City College
3. Rashtrapathi Road
4. Subash Road

Road widening has already been completed in respect of Mozamzahi Market, Abids, Bashirbagh, Tank Bund Roads. A portion of the road widening of Chaderghat, Kachiguda, Barkatpura, Fever Hospital, Hindi Arts College, Vidyanagar, Osmania

University, Tarnaka Road has been completed and the remaining is yet to be taken up. The road widening work is yet to be taken up in respect of Sultan Bazar, Kachiguda, Narayanaguda, Chikkadpally R.T.C. Cross Roads, Musheerabad. [illegible], ఎంత వెడల్పు అని అడిగారు· మందం అడగలేదు· అయితే రోడ్ల పొడవు వివరాలు నా దగ్గర లేవు· కాని వేరే విషయాలు చెప్పగలుగుతాను· The Town Planning Wing of Municipal Corporation of Hyderabad has surveyed roads of twin cities and identified 139 roads in addition to the 7 roads. Out of 139 roads widening has already been completed in respect of 55 roads and road widening in respect of 65 roads is in progress. Road widening in respect of the balance roads will be taken up during the year. రోడ్డు వైడెనింగ్ చేయడానికి, చేయక పోవడానికి కొన్ని కారణాలు ఉన్నాయి· లాండు ఎక్విజిషను, బిల్డింగ్సు పడగొట్టడం చేయవలసి వస్తాయి· లాండు ఎక్విజిషను చేయవలసి వస్తుంది· అది డబ్బుతో కూడిన పని, చాలా డబ్బు కావలసి వస్తుంది·

·50 శ్రీ సి· నర్సిరెడ్డి:- దీనికి ఎంత డబ్బు అవసరం ఉంది? ఎప్పటికి పూర్తి చేస్తారు?

శ్రీ ఎం· నరసింహారెడ్డి:- 55 రోడ్సు విషయంలో 660 లక్షల 692 వేల రూపాయలు - 65 రోడ్ల విషయంలో చేయవలసి ఉన్నాయి - వీటికి 1,153 లక్షల 52· వేలు అవసరం అవుతాయి·

Sri Mohd. Virasat Rasool Khan (Charminar):- Sir, when the Hon. Member has asked as to how many roads have been identified as to be of heavy traffic, the Minister has replied that only eight roads have been identified.....

Sri M. Narasimha Reddy:- Only seven not eight.

Sri Mohd. Virasat Rasool Khan:- It is really unfortunate. In the Twin Cities, almost all the roads should be declared as of heavy traffic roads. There is lot of congestion. The road widening work was stopped for the last two years. Previously, the Town Planning and HUDA used to give plans for laying parallel roads. In the MCH budget, they have allotted Rs. one crore 50 lakhs for road widening. Out of that only Rs. 70 lakhs were spent and another Rs. 80 lakhs were diverted to other works. There is no road widening work. You please instruct the Hon. Minister to instruct the HUDA and Town Planning Department to prepare plans for laying new parallel roads to ease the traffic congestion. There is no

planning in the HUDA and the Town Planning Department. The Municipal Corporation is not doing any work. Whenever we ask them, they say that they do not have the funds. I am asking him, to which other heads, the amount was diverted.

Mr. Speaker:- If it is diverted from one head, it would be.....

Sri Mohd. Virasat Raoool Khan:- It is illegal. When Rs. 1 crore 50 lakhs were given, only Rs. 70 lakhs were spent. What happened to the other half?

Sri M. Narasimha Reddy:- Sir, the Hon. Member has asked the question as regards the roads in the Old City. I very well accept that all the roads are very, very congested, but I should say that the condition of the roads is well improved. Number of roads have been repaired in the recent past. Filling up of damaged portions has been taken up and it is in progress. The road widening work required land acquisition. We have to spend lot of money for land acquisition. I would like to inform the August House about the project which is going to come up shortly. The scheme of Light Rail Transit System costing Rs. 400 crores is introduced mainly to overcome the congestion on roads. This will be of 22 K.Ms. length covering many areas. This is being done by the Boots. This is before the Central Cabinet and approval will come very soon. With this about 22 K.Ms. of roads in the City will be covered. I think, with this, we can prevent the congestion on roads.

శ్రీ ఎం. రఘుమారెడ్డి (నల్గొండ):- మంత్రిగారి సమాధానంలో 7 రోడ్లు ఐడెంటిఫై చేసినట్లుగా చెప్పారు. యింకా చాలా యిబ్బందికరమైన రోడ్లు ఉన్నాయి. మంత్రులు అంతా అటువైపు ఉంటారు. వారికి తెలియదు ఈ యిబ్బంది. జూబ్లీహిల్స్, బంజారా హిల్స్ వైపు ఉంటారు. నార్తన్ సైడు ఉంటారు. ఓల్డ్ సిటీలో ఉండే వారి సమస్యలు వీరికి తెలియవు. మలక్‌పేట నుంచి చదర్‌ఘాట్ వైపుకు వచ్చే రోడ్డు చాలా ఇరుకైన రోడ్డు. అక్కడే ఉంది రేస్‌కోర్సు రోడ్డు. ఆ రోడ్డు మీద 10 గంటల తరువాత రావాలంటే ఒకటిన్నర గంటలు, రెండు గంటలు పడుతుంది. మలక్‌పేట నుంచి చాదర్‌ఘాట్ వరకు ఉంది అని అన్నారు. కాని దీనిని మలక్‌పేట నుంచి సెక్రటేరియట్ వరకు పొడిగించే ప్రతిపాదన ప్రభుత్వం దగ్గర ఏదైనా ఉందా? వనస్థలిపురం నుంచి ఎంప్లాయీస్ కూడా వస్తూ ఉంటారు కాబట్టి అప్టు సెక్రటేరియట్ ఏదైనా ప్రతిపాదన ఉందా? రేస్ కోర్సు రోడ్డు వైడనింగు ఎప్పుడు చేస్తారు? వారములో యిప్పుడు మూడు రోజులు రేసెస్

జరుగుతున్నాయి· ఆ రోజులలో ట్రాఫిక్ చాలా రద్దీగా ఉంటుంది· ఆ మూడు రోజులలో బయటకు వెళ్ళే పరిస్థితి ఉండదు· నేను ఆ ప్రాంతములోనే గత 25 సంవత్సరాల నుంచి ఉంటున్నాను· అక్కడ ప్రజలు పడే బాధలు మీ దృష్టికి తీసుకుని వస్తున్నాను· రింగ్ రోడ్డును త్వరగా పూర్తి చేస్తే బాగుంటుంది· ఇంటర్నల్ రోడ్లు, అవుటర్నల్ రోడ్లు ఎంత త్వరగా పూర్తి చేస్తే అంత ట్రాఫిక్ తగ్గుతుంది·

మిస్టర్ స్పీకర్:– మీ నియోజకవర్గములో ఉండకుండా మలక్‌పేటలో ఉంటున్నారా?

శ్రీ ఎం· నరసింహారెడ్డి:– అన్ని రోడ్ల విషయంలో నా దగ్గర సమాచారం ఉంది· మొత్తం 139 రోడ్లు – వాటిలో 55 రోడ్ల వర్కులు అవుతున్నాయి· యింకా 65 రోడ్ల వర్కు కావలసి ఉంది· అందులో మలక్‌పేట, రేస్ కోర్సు రోడ్లు ఉన్నాయి· మొత్తం 2,322 లక్షల రూపాయలు అవసరం అవుతుంది·

శ్రీ ఎ· నరేంద్ర (హిమాయత్‌నగర్):– ఇప్పుడు మంత్రిగారు యిచ్చిన సమాధానంలో 7 రోడ్లు మాత్రమేనని చెప్పారు· నగరంలో చూస్తే వెహికల్స్ ట్రాఫిక్ బాగా పెరిగిపోయింది· యిది వాస్తవము· అన్ని రోడ్ల పరిస్థితి నగరంలో యిదే రకంగా ఉంది· ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి ఓవరు బ్రిడ్జెస్ కట్టి వాటి ద్వారా ట్రాఫిక్‌ను మళ్ళించే ప్రతిపాదన ఏదైనా ఉందా? పారలెల్ రోడ్లు వేసే ప్రతిపాదన ఏదైనా ఉందా?

శ్రీ ఎం· నరసింహారెడ్డి:– పారలెల్ రోడ్ల విషయంలో – ఈ ప్రాబ్లెము సాల్వ్ చేయాలంటే లాండు ఎక్విజిషను ప్రాబ్లము ఉంది· It is the greatest problem. ఐడెంటిఫై చేసిన తరువాత – పాప్యులేషను పెరుగుతున్నది· వెహికల్ ట్రాఫిక్ పెరుగుతున్నది· దీని వలన ప్రజలకు చాలా యిబ్బంది కలుగుతున్నది· మనుష్యులు యిబ్బంది పడుతున్నారనే విషయం దృష్టిలో పెట్టుకుని రద్దీగా ఉండే చోట బిల్డింగు నిర్మాణములో కొన్ని నిబంధనలు మార్పు చేయడం జరిగింది· పార్కింగు విషయంలో నిబంధనలు మార్పు చేయడం జరిగింది· రద్దీగా ఉండే ప్రదేశాలలో బిల్డింగు నిర్మాణాల విషయంలో స్పేసు తగ్గించి కట్టే విధంగా నిబంధనలు తీసుకుని రావడం జరిగింది· పారలెల్ రోడ్ల విషయంలో గాని, అవుటర్ రింగ్ రోడ్ల విషయంలోను, ఇన్నర్ రింగ్ రోడ్ల విషయంలోను కన్‌స్ట్రక్షన్సు జరుగుతున్నాయి; యింకొక సంగతి· This Light Rail Transit System will improve the traffic conditions of our City. It is most practicable to the traffic problems of the Twin Cities. The distance of 22.5 K.Ms. is to be implemented in three phases. The first phase links Balanagar with Khairatabad covering a distance of 9.5 K.Ms. The second phase links Khairatabad with Charminar covering a distance of 7 K.Ms. The third phase links Mozamzahi Market with Dilsukhnagar covering a distance of 6 K.Ms. This is a very ambitious programme and this will relieve the traffic congestion in the Twin Cities.

9·00 ఉ· شری محمد امان اللہ خان:۔ دونوں سٹی میں ٹرافک سے تکلیف ہورہی ہے۔ شہر حیدرآباد میں مدینہ بلڈنگ سے چندرائن گٹہ کی روڈ ۱۹۸۶ء سے کام چل رہا ہے ۸ سال گزرنے کے بعد بھی شاہ علی بنڈہ کی روڈ وائیڈنگ نہیں ہوئی۔ قلی قطب شاہ ڈیولپمنٹ

اتھارٹی کے پاس فنڈس نہیں ہونیکی وجہ سے کام رکا ہوا ہے۔ چارمینار سے چندرائن گٹہ جانے کیلئے کافی وقت لگ جاتا ہے۔ پیدل چلنا بھی مشکل ہوگیا ہے۔ خیریت آباد، صنعت نگر اور دبیر پورہ میں اوور برج کا کام ایک ساتھ شروع ہوا تھا لیکن دبیر پورہ کا برج آجتک مکمل نہیں ہوا۔ صنعت نگر اور خیریت آباد کے برج مکمل بھی ہوئے اور سابقہ چیف منسٹر ڈاکٹر ایم چنا ریڈی صاحب کے ہاتھوں افتتاح عمل میں آئے۔ ۱۹۸۷ء میں دبیر پورہ برج کا کام ۲۰ فیصد بھی پورا نہیں ہوا۔ فنڈس نہیں ہونیکی وجہ سے یہ کام نہیں ہورہا ہے۔

شری ایم۔ نرسمہا ریڈی:۔ روڈ وائیڈنگ کے تعلق سے امان اللہ خان صاحب نے فرمائے ہیں۔ کافی حد تک روڈ وائیڈنگ کا کام ہوا ہے اور کچھ حد تک کام ہونا ہے۔ زمین حاصل کرنے میں ہمیں کافی مسائل پیدا ہورہے ہیں پھر بھی جلد مکمل کرنے کی کوشش کی جائیگی۔

Mr. Speaker:- It is not a discussion on the demand.

وہ جواب دے رہے ہیں۔

شری محمد امان اللہ خان:۔ وہ کیا جواب دیتے ہیں۔

Mr. Speaker:- He will intimate the date to you. Next.

شری محمد امان اللہ خان:۔ روڈ کی کشادگی کا چارمینار سے سلطان شاہی تک اور دارالشفاء سے دبیر پورہ کا کام کب ہوگا۔

Sri M. Narasimha Reddy:- I will inform you.

دبیر پورہ کا کام جلد سے جلد مکمل کیا جائیگا۔

Mr. Speaker:- He has already said about funds and compensation.

شری محمد امان اللہ خان:۔ ہمیں کوئی خاطر خواہ جواب نہیں آیا۔

مسٹر اسپیکر:۔ آپ کو جواب لکھ کر بھیج دینگے۔

شری ایم۔ نرسمہا ریڈی:۔ آپ کو لکھ کر جواب بھیج دونگا۔

Mr. Speaker:- He will send the information in writing to you. Now, Mr. Bal Reddy.

శ్రీ బి. బాల్‌రెడ్డి:- అధ్యక్షా, ప్రభుత్వము పక్షపాత వైఖరి చూపుచున్నది. ఓల్డ్ సిటీ డెవలప్ కావడం లేదు. మునిసిపాలిటీలో ఫండ్సు లేవు. ఫలక్‌నామా, చార్మినార్ రోడ్డు మరమ్మత్తుకుగాను డబ్బులు ఇవ్వడం లేదు. గుంటలతో, మిట్టలతో ట్రాఫిక్ జామ్ అయి ప్రజలకు చాలా ఇబ్బంది కలుగుతున్నది. డబీర్‌పురా బ్రిడ్జి పూర్తి కాలేదు. మునిసిపల్ కార్పొరేషన్ వారేమో ఆర్. అండ్ బి. శాఖకు రోడ్డు మరమ్మత్తు పనులు హేండోవర్ చేశారు. అదే విధంగా మెహదీపట్నం టోలీచౌక్ రోడ్డును ఆర్. అండ్ బి. శాఖకు ఇచ్చినా కూడా ఆరు నెలలు కావస్తున్నా పూర్తి చేయలేదు. గుంటలతో యాక్సిడెంట్సు అవుతున్నాయి.

ఆర్. అండ్ బి. వారేమో మా దగ్గర డబ్బులు లేవని అంటున్నారు. ప్రజలు ఛస్తున్నారు నడవలేక. మెహదీపట్నం టు టోలీచౌక్.....

Sri M. Narasimha Reddy:- Number of main roads have been repaired in the recent past. Work of patching up on a number of roads and damaged roads has also been taken up and the work is in progress. The road work worth about Rs. 1.75 lakhs of rupees in the five constituencies of Charminar, Chandrayanagutta, Yakutpura, Misriganj, Malakpet is in various stages of progress. The work has already been taken up with an estimated cost of more than fifty lakhs of rupees.

(ఇంటరప్షన్స్)

మీరు ఏదయితే పర్టిక్యులర్ రోడ్డు గురించి అడిగారో, ఆ వివరాలు నా దగ్గర లేవు. అక్కడ రోడ్డు పరిస్థితి అధ్వాన్నంగా వుంటే, దాన్ని బాగు చేయడం జరుగుతుంది.

شری ابراھیم بن عبداللہ مسقطی :۔ جناب اسپیکر صاحب۔ روڈ وائیڈنگ کرنے کیلئے اولڈ سٹی میں ۱۳۰ روپیہ فی گز کے حساب سے پیسے حکومت دے رہی ہے ۔ اسلئے روڈ وائیڈنگ کا کام نہیں ہو رہا ہے کیونکہ جب ہم رجسٹریشن کرنے کیلئے جاتے ہیں وہی زمین کو ۱۰۰۰ روپیہ ۱۲۰۰ روپیہ فی گز کے حساب سے فیس لیتے ہیں ۔ پھر کیسے ہمارے مکانات کو حاصل کرنے کیلئے آپ ۱۳۰ فی گز کے حساب سے روپیہ دے رہے ہیں وہ بالکل ناواجبی ہے ۔ ۱۶۹ روپیہ فی گز لینا چاہتے ہیں یہ کہاں کا انصاف ہے ۔ اسلئے کوئی بھی زمین دینے کیلئے تیار نہیں ہے ۔ اسلئے روڈ وائیڈنگ کا کام نہیں ہو رہا ہے ۔ آپ ان لوگوں کو زمین کا معاوضہ مارکٹ کے حساب سے جو چل رہا ہے دیں تو وہ ضرور آپ کو زمین دے دینگے۔

شری ایم ۔ نرسمہا ریڈی :۔ ۱۶۹ روپیہ دے رہے ہیں ۔ میں یہ کہنا چاہتا ہوں کہ روڈ وائیڈنگ کیلئے کافی پیسہ خرچ کرنا پڑ رہا ہے ۔ یہ صحیح ہے کہ اولڈ سٹی میں ایک ہزار روپیہ فی گز دینا بھی کم ہے ۔ گورنمنٹ کو کروڑہا' لاکھوں روپیہ' ہزاروں روپیہ معاوضہ کے طور پر دینا پڑ رہا ہے ۔ آپ اسکا کوئی دوسرا حل بتلائیے ۔ کیونکہ کروڑہا روپیہ زمین کا معاوضہ دینے کیلئے حکومت کے پاس پیسہ کہاں سے آئیگا۔

شری محمد امان اللہ خان :۔ اگر گورنمنٹ کے پاس پیسہ نہیں ہے تو گورنمنٹ چھوڑ دینا چاہئیے ۔

(Interruptions)

شری محمد امان اللہ خان ۔ ۔ آپ کو توجہ دلانا چاہتا ہوں گورنمنٹ نااہل ہے ۔ محترم منسٹر مسٹر نرسمہا ریڈی صاحب میرے حلقہ کا دورہ کئے تھے ان کے ساتھ جنت حسین صاحب بھی تھے ۔ وہاں کے سارے بستیوں والوں نے کہا کہ ہم ٹیکس دینے کیلئے تیار ہیں لیکن کارپوریشن اسسمنٹ نہیں کر رہی ہے ۔ اگر اسسمنٹ کریں تو کارپوریشن کو کروڑہا روپیہ کا ٹیکس مل سکتا ہے جبکہ عوام خود ٹیکس دینے کیلئے تیار ہیں ۔

شری ایم ۔ نرسمہا ریڈی :۔ گورنمنٹ نااہل نہیں ہے بلکہ مجبور ہے دونوں شہروں میں ۸ سو روڈس ہیں ۔

Sri M. Narasimha Reddy:- There is a lot of agitation. You expect a lot of work to be done by the Government. 800 రోడ్సు, 1500 కి.మీ. పొడవు రోడ్డు వెడల్పు చేయవలసి వుంది. టాక్స్ గురించి చెబుతున్నారు. టాక్స్ వసూలు చేయాలని పూనుకుంటూ వుంటే, ఇచ్చేవారెవరున్నారు?

Mr. Speaker:- He has to collect taxes and utilise the taxes.

శ్రీ ఎ. నరేంద్ర:– అధ్యక్షా, ఇది చాలా అవసరమైనది. ఫ్లోటింగు పాపులేషను 9
కూడ ఎక్కువగా ఉంది. 40 లక్షల జనాభా ఉంది. టాక్సు రూపములో డబ్బు కట్టడానికి తయారుగా ఉన్నారు. మీరు టేకప్ చేసి ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? రోడ్డు వైడెనింగు సాధ్యం కాకపోతే ఓవర్ బ్రిడ్జిలు ఏమైనా వేస్తారా? రద్దీ ఉన్న ప్రాంతాలకు పెద్ద పెద్ద బిల్డింగులకు పర్మిషన్ రద్దు చేశాము అన్నారు. ఎప్పుడు చేశారు? పెద్ద పెద్ద బిల్డింగులు చాల ఉన్నాయి. వాటిని కూడ డిస్మాంటిల్ చేస్తారా?

శ్రీ ఎం. నరసింహారెడ్డి:– ఇదివరకు పర్మిషన్ పొంది ఉన్న వాటిని డిస్మాంటిల్ చేయడం కుదరదు గాని ముందు ముందు భవిష్యత్తులో పర్మిషన్సు ఇచ్చేప్పుడు అటువంటి పెద్ద పెద్ద బిల్డింగ్సుకి ఇచ్చేందుకు సిద్ధముగా లేము. ఈ సమస్య చాల పెద్దగా ఉంది. ఈ వేళ ఏ రోడ్డు కూడ కన్జెషన్ లేకుండా లేదు, ప్రతి రోడ్డు కన్జెషన్ ఉంది. సుల్తాన్ బజారులో మనుషులు నడవడానికి వీలులేదు. ఏ రోడ్డు అయినా గాని చాల కన్జెషన్గా ఉంది. మేము చాల వరకు ప్రయత్నాలు చేస్తున్నాము. రోడ్డు వైడెనింగు లేదా ఓవర్ బ్రిడ్జి అన్నారు. మేము 135 రోడ్డులు ఇదివరకే ఐడెంటిఫై చేశాము. 55 రోడ్డులు వైడెనింగు పూర్తి చేసినాము. ఇంకా కొన్ని రోడ్సు ఎక్కడైతే కన్జెషన్ ఉందో వాటిని కూడ వైడెన్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. అది చాల డబ్బుతో కూడిన పని. ప్రతి సంవత్సరము చేస్తూనే ఉన్నాము.

(ఇంటరప్షన్స్)

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ (చాంద్రాయణగుట్ట):– సి.ఎం.గారు వచ్చారు. ఇప్పటి వరకు మినిస్టరుగారు ఫండ్సు లేవని చెప్పారు. మీరు టాక్సు ఎందుకు కలెక్టు చేయడంలేదు. సి.ఎం.గారు ఒక మాట చెబితే అయిపోతుంది? ఎస్యూరెన్సు ఇవ్వాలి.

(ఇంటరప్షన్స్)

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి):– వారు ఏమి ఎస్యూరెన్సు ఇవ్వమంటున్నారో?

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ప్రశ్న వేసిన సభ్యుడు నరసింహారెడ్డిగారు ఉన్నారు. వారిని అడగండి.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, సిటీలో రోడ్లు మేము ప్రభుత్వానికి వచ్చే ప్పటికే, చాల అధ్వాన్నంగా ఉన్నాయి అందరికి తెలుసు. టైము బవుండు క్రింద 14 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి రోడ్లు చాల బాగు చేశాము. కాని ఇంకా వైడెనింగు చేయవలసి నవి ఉన్నాయి. ఈ సంవత్సరం కూడ రూ. 5 కోట్లతో రోడ్లు బాగు చేయడానికి చర్య తీసుకుంటున్నాను అని చెబుతూ ఉన్నాను. అంతేకాకుండా ఇంకా ఎక్కువ సహాయం చేయు డానికి అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ అసెంబ్లీ సమావేశాలు అయిన తరువాత ఒకసారి మరల రెవ్యూ చేసి శ్రద్ధ వహిస్తానని మనవిచేస్తున్నాను.

## చక్కెర ఎగుమతి

164-

*7258- సర్వశ్రీ టి. పురుషోత్తమరావు (వరంగల్లు), జి. ముకుందరెడ్డి (పెద్దపల్లి), జె. రత్నాకరరావు (బుగ్గారం):- చక్కెర పరిశ్రమల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఇతర విభాగాల నుండి ఎన్.ఎస్.ఎఫ్. సేకరించిన చక్కెరను ఎగుమతి చేయు టకు అనుమతి ఇవ్వవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరిన విషయం వాస్తవమేనా;

(ఆ) రాష్ట్రంలో ప్రస్తుతం ఉత్పత్తి అగుచున్న చక్కెర పరిమాణమెంత; మన రాష్ట్రంలో సంవత్సరానికి అంతర్గత అవసరానికి ఎంత కావలని యున్నది; ప్రస్తుతం రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన కోటా ఎంత;

(ఇ) ప్రస్తుతం చక్కెర యొక్క ఎక్స్ ఫ్యాక్టరీ ధర యెంత; పి.డి.ఎస్. క్రింద బహిరంగ మార్కెట్ ధర యెంత; అంతర్జాతీయ మార్కెట్ ధర యెంత?

చక్కెర పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ మహమ్మద్ జానీ):- (అ) అవునండీ.

(ఆ) 1991-92 గానుగాడు కాలంలో రాష్ట్రంలో ప్రస్తుతం 84 లక్షల, 20 వేల 437 క్వింటాళ్ల చక్కెర ఉత్పత్తి అయింది.

1989-90 సంవత్సరంలో రాష్ట్రంలో 5 లక్షల, 81 వేల మెట్రిక్ టన్నుల చక్కెరను వినియోగించటం జరిగింది.

1991-92లో అంటే 1991, ఆగస్టు నుండి 1992 జూలై వరకు కేంద్ర ప్రభుత్వం మొత్తం 3 లక్షల, 26 వేల, 154 మెట్రిక్ టన్నుల లెవీ చక్కెరను విడుదల చేసింది.

(ఇ) ఫ్యాక్టరీ వద్ద ప్రస్తుత చక్కెర రేటు:

(1) వివిధ గ్రేడుల లెవీ చక్కెర ఫ్యాక్టరీ ధర క్వింటాలు ఒక్కింటికి రూ. 585.25లు.

(2) బహిరంగ మార్కెటులో చక్కెర ఫ్యాక్టరీ ధర, ఫ్యాక్టరీకి, ఫ్యాక్టరీకి, ప్రాంతానికి, ప్రాంతానికి మధ్య మారుతూ వుంటుంది. ఆగస్టు నాటికి 1992–93 సంవత్సరానికి నిజాం షుగర్స్ లిమిటెడ్ తెలియబరచిన ధర క్వింటాలుకు రూ. 770.00లు.

(3) 21–1–1992 నుండి ఈ రోజు వరకు ప్రజా పంపిణీ వ్యవస్థ క్రింద చక్కెర ధర కిలోగ్రాము ఒక్కింటికి రూ. 6.90లుగా వుంది.

(4) <u>అంతర్జాతీయ మార్కెట్టు ధర:</u>

7–8–1992 నాటికి వ్హైట్ క్రిస్టల్ షుగర్‌కు లండన్ మార్కెట్టులో రోజు వారి ధర 295–50 డాలర్లు.

శ్రీ టి. పురుషోత్తమరావు:– ఓపెన్ మార్కెట్‌లో లోకల్‌గా ఉన్న ధరకి ఎగుమతి ధరకి డిఫరెన్సు ఎంత? మనం ఎగుమతి చేసే విధానం వల్లనే లోకల్ ధర పెరుగుతున్నదా? దానిని సరి చేయడానికి ఏమైనా ఆలోచిస్తారా?

శ్రీ మహమ్మద్ జానీ:– అధ్యక్షా, చక్కెర ఎగుమతి కొరకు కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రంలో ఉన్న నిజామాబాద్ షుగర్ ఫ్యాక్టరీని పర్మిట్ చేయమని అడగడం జరిగింది. ఇంకా వాళ్ళు మనకు పర్మిషన్ ఇవ్వలేదు. అయితే ఎక్స్‌పోర్టు ధర సుమారుగా 295 డాలర్లు ఉంటుంది, క్వింటాలుకి. దాని కన్వర్షన్ కరెక్టుగా రూపాయలలో లెక్క నాకు తెలియదు. కన్వర్టు చేసుకుంటే తెలుస్తుంది. కాని అది కూడ ఎన్‌కరేజింగుగా లేదు. మన రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే పంచదార ఆ రేటుకి పంపడానికి అది ప్రయోజనకరంగా లేదు.

శ్రీ జి. ముకుందరెడ్డి:– రైతులకు ఏమైనా ప్రత్యామ్నాయంగా రేటు పెంచే అవకాశం ఈ ప్రభుత్వానికి ఉందా?

శ్రీ మహమ్మద్ జానీ:– పంచదార పరిశ్రమలో బాగా లాభాలు వస్తే రైతులకు ఇవ్వ డానికి ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరము లేదు.

శ్రీ జె. రత్నాకరరావు:– కేంద్రం నుంచి ఇచ్చే చక్కెర ఇక్కడ ఉన్న చక్కెర లెవీ ధరకు ఇక్కడ ఉన్న ధరకు ఎంత వ్యత్యాసము ఉంది? అన్ని రాష్ట్రాలకు సమానమేనా లేకపోతే కొన్ని రాష్ట్రాలకు సబ్సిడీ తక్కువ ఉందా?

శ్రీ మహమ్మద్ జానీ:– అలాంటి వ్యత్యాసము పెద్దగా ఉండదు 5, 10 పైసలు తేడా ఉంటుంది రాష్ట్రానికి రాష్ట్రానికి. అంతకంటే ఏమీ ఉండదు. 9.2 ఉ.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. నరసింహారెడ్డి (జహీరాబాద్):– ఎక్స్‌పోర్టు చేసే షుగర్‌కి అనుమతి రాలేదని మంత్రిగారు చెపుతున్నారు, అనుమతి ఎంత త్వరగా వస్తుంది? వస్తుందా, రాదా, చెప్పాలి. ఈ నిజాం షుగర్ ఫ్యాక్టరీలో డిఫరెంట్ యూనిట్స్ ఉన్నాయి. ఏ యూనిట్‌లో దానికే అంటగట్టి బోనస్ రైతులకు ఇస్తారా?

శ్రీ మహమ్మద్ జానీ:– బోనస్ అనేది సెపరేట్ క్వశ్చన్. పరిశీలన చేస్తాము.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం):– మినిస్టర్‌గారు చెప్పినట్లు ఏదో లెవీ ప్రయిస్ డిఫరెన్స్ రూ. 10 కాదు. యు.పి., బీహారులో లెవీ ప్రయిస్, ఆంధ్రప్రదేశ్‌లో లెవీ ప్రయిస్ చాలా డిఫరెన్స్ ఉంది. ఏ ఏ స్టేట్స్‌లో ఎంతెంత లెవీ ప్రయిస్ ఇస్తున్నారో చెపుతారా? మహారాష్ట్రలో ఎంత ఇస్తున్నారు. సరయిన డిటెయిల్స్ చెప్పండి.

శ్రీ మహమ్మద్ జానీ:– డీటెయిల్స్ కావాలంటే ఒక పెద్ద స్టేట్‌మెంటు నా దగ్గర ఉంది. సభ ముందు పెట్టడానికి నాకు అభ్యంతరం లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఏ ఏ స్టేట్స్‌లో ఎక్కువ ఇస్తున్నారో చెప్పండి.

శ్రీ మహమ్మద్ జానీ:– అన్ని స్టేట్స్ లెవీ ధర ఎంత ఇస్తున్నది, కేంద్ర ప్రభుత్వం టేబుల్ మీద పెట్టడానికి నాకు అభ్యంతరం లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఆంధ్రప్రదేశ్‌లో ఎంత ఇస్తున్నారు? బీహారు, యు.పి., మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ – ఈ నాలుగు చెప్పండి చాలు.

మిస్టర్ స్పీకర్:– ఆ ఫోర్ స్టేట్స్‌ది కూడా మీకు పంపిస్తారు, ఏది ఎక్కువ ఉంటుంది అన్నది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– సభకు కూడా తెలియనివ్వండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ మహమ్మద్ జానీ:– వేరే రాష్ట్రాలలో ఎంత ఇస్తున్నది సభ ముందు నేను పెడతాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– నో సర్ – రూ. 10 డిఫరెన్స్ అని చెప్పారు. రూ. 100 డిఫరెన్స్ ఉంది.

(ఇంటరప్షన్స్)

శ్రీ మహమ్మద్ జానీ:– ఏమిటి అధ్యక్షా – ఈ సభకు వేసిన క్వశ్చన్ ఏమిటి, వారు అడగడం ఏమిటి, దబాయింపు ఏమిటి? దబాయిస్తే నా దగ్గర ఆన్సర్ రాదు. దయచేసి....

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– సభ ముందు పెడతాము అన్నప్పుడు నో, నో అంటే ఈ నో, నో, యెస్, యెస్ ఏమిటి. ఇంకో క్వశ్చన్‌కి పోకుండా ఎలాగ? సమాచారం టేబుల్ మీద పెడతాము అన్న తరువాత నేను అడిగిందే కావాలంటే ఎలాగ?

శ్రీ మహమ్మద్ జానీ:– నేను చక్కెర శాఖ మంత్రిని, సివిల్ సప్లయిస్ మంత్రిని కాదు రాష్ట్రాలలో ఉన్న డిస్ట్రిబ్యూషన్ మొత్తాన్ని తీసుకురావడానికి.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– ఇంత పెద్దగా ఏమిటి, మైకులు పగిలితే రావు. మేము డిమాండ్ చేసినదే కావాలంటే ఇబ్బంది అవుతుంది. వేరే క్వశ్చన్స్ అవసరం లేదా?

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర):– రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని అనుమతి కోరింది అన్నారు; ఎప్పుడు కోరారు? దానితోపాటు మన రాష్ట్రం నుంచి ఎగుమతి చేయడానికి ఎంత చక్కెరకు అవకాశం ఉంది? దీనికి అనుమతి ఇవ్వక పోవడానికి గల కారణాలు ఏమిటి?

శ్రీ మహమ్మద్ జానీ:– రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని అడిగింది. ఈ సంవత్సరం మే నెలలో ఆంధ్ర రాష్ట్రములో షుగర్ ఫ్యాక్టరీల దగ్గర మిగులు చక్కెర ఉన్నది, ఇది ఎక్స్‌పోర్ట్ చేసే దానికి నిజాం షుగర్ ఫ్యాక్టరీకి కనుక పర్మిషన్ ఇచ్చి నట్లయితే రాష్ట్రములో ఉన్న మిగతా ఫ్యాక్టరీల దగ్గర కూడా పంచదార పోగుచేసి ఎక్స్‌పోర్టు చేయడానికి వీలుంటుంది, మా దగ్గర ఎక్కువ నిల్వలు ఉన్నాయి, ఆ నిల్వలు క్లియర్ చేస్తే ఫ్యాక్టరీలకు ఆర్థిక పరిస్థితి బాగుంటుంది అనే ఉద్దేశముతో కేంద్ర ప్రభుత్వాన్ని మే నెలలో మేము అడగడం జరిగింది. అయితే ఈ సంవత్సరం వారు 91–92 సీజన్‌కు మిగతా ఏజన్సీలకు పర్మిట్స్ ఇవ్వడానికి అవకాశం లేదు ఒక్క ఇండియన్ జనరల్ ఇండస్ట్రీస్ ఎక్స్‌పోర్ట్ అండ్ ఇంపోర్ట్ కార్పొరేషన్‌కు మాత్రమే పర్మిషన్ ఇచ్చామని వారు జవాబు చెప్పారు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– ఎంత ఎగుమతి చేయడానికి అవకాశం ఉందన్న విషయం అడిగాను..... మైక్ రాదు, నేను హార్ట్ పేషెంటుని, పెద్దగా మాట్లాడలేను.

(ఇంటరప్షన్స్)

నేను అడిగింది రిలవెంట్ క్వశ్చన్. మీరు ఎప్పుడు అడిగారు, ఈ రాష్ట్రములో ఎగుమతి చేయడానికి ఎంత చక్కెరకు అవకాశం ఉందని అడిగాను. ఇర్రిలవెంట్ ఏమి ఉంది?

శ్రీ మహమ్మద్ జానీ:– రాష్ట్ర ప్రభుత్వం 6–5–1992న ఒక ఉత్తరం ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని అడగడం జరిగింది. ఆ తరువాత 3–7–1992న కేంద్ర ప్రభుత్వాన్ని మరల అభ్యర్థించడం జరిగింది. అయితే కేంద్ర ప్రభుత్వం ముందుగా 29 జూన్‌న ఉత్తరం వ్రాస్తూ పరిశీలిస్తామని చెప్పారు. ఫైనల్‌గా ఆగస్టు 11న ఇంకో ఉత్తరం వ్రాస్తూ అది సాధ్యం కాదు. 91–92 సీజన్‌కి అని చెప్పి వారి అభిప్రాయం చెప్పారు. వెంకటేశ్వరరావు గారు అడిగిన ఇంకో ప్రశ్న – దాదాపుగా 4 లక్షల టన్నులు ఎక్స్‌పోర్ట్ చేయడానికి మన దగ్గర ఉన్నది. వారు ఎంతకు పర్మిషన్ ఇస్తే అంతా ఇవ్వడానికి వీలుంటుంది.

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి):– తమరు ఇందాక గమనించారు. మంత్రి గారిని మేము లెవీ ప్రైస్ గురించి అడిగినప్పుడు డిఫరెన్స్ రూ. 10 ఉంది అంటే నాలుగు రాష్ట్రాల గురించి చెప్పమంటే నా దగ్గర సమాచారం ఉంది కావాలంటే మొత్తం చదవ మంటారా అని మిమ్మల్ని అడుగుతూ ఉంటే మేము అడిగిన ఫోర్ స్టేట్స్ గురించి చెప్ప మన్నాము. క్వశ్చన్‌లో కూడా చూడండి. What is the present rate of sugar ex-factory, open market, PDS and the international market? క్లియర్‌గా క్వశ్చన్‌లో ఉన్నప్పుడు సివిల్ సప్లయిస్ మినిస్టర్‌నా అని చెప్పి దాటవేసుకోవడం ఎందుకు అర్థమవ్వా? హౌస్‌ను తప్పు త్రోవను పట్టించే విధంగా రూ. 10 డిఫరెన్స్ అని

చెప్పారు. రూ. 150 ప్రైటిలుకు డిఫరెన్స్ వివిధ రాష్ట్రాలలో ఉంది. దయచేసి నా దగ్గర సమాచారం లేదు పొరపాటు పడ్డానని ఒప్పుకొని తరువాత పెట్టమనండి.

శ్రీ మహమ్మద్ జానీ:- వారు విన్నారో లేదో నేను సమస్తమైన సమాచారాన్ని తీసుకువచ్చి టేబుల్ మీద పెడతాను అనే మాట చెప్పాను.

Mr. Speaker:- He said, he will place it on the Table.

Sri K. Vidyadhara Rao:- He said - సమాచారం మొత్తం ఉంది అన్నారు. లేకపోతే రూ. 10 డిఫరెన్స్ అని ఎట్లా చెప్పారు. ఈ సభ ద్వార్తా పత్రికల ద్వారా రాష్ట్రం అంతా వింటుంది. ఈనాడు మనము ఇచ్చే సమాధానం సభ్యులను తప్పుత్రోవ పట్టించే విధంగా అనడం మంచిది కాదు. రూ. 10 లెవీ డిఫరెన్స్ ఉందని చెప్పారు. దాని మీద చంద్రబాబునాయుడుగారు సప్లిమెంటరీ క్వశ్చన్ వేస్తూ నాలుగు రాష్ట్రాలలో రేటు చెప్పమన్నారు. మోర్ దెన్ రూ. 100 డిఫరెన్స్ ఉంది. రూ. 10 అని ఎట్లా చెపుతారు మంత్రిగారు వెరిఫై చేయకుండా.

శ్రీ మహమ్మద్ జానీ:- నేను సమాచారం తీసుకువచ్చి బల్ల మీద పెడతాను హౌస్‌లో అని చెప్పాను. ఇంకా ఇంతకు మునుపు చెప్పాను. లెవీ విషయములో పెద్దగా తేడా ఉండదు రూ. 10 అటూ ఇటుగా ఉందనే మాట చెప్పడం జరిగింది. హౌస్‌లో పెడతాను అనే మాట చెప్పాను, దానికి నేను కట్టుబడి ఉంటాను. మీరు కావాలంటే సాయంత్రము లోపలే పెడతాను.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- సాయంత్రము లోపల పెడతాను అన్నప్పుడు Now we have to go to another question.

శ్రీ కె. విద్యాధరరావు:- లెవీ ప్రైస్ కేవలం రూ. 10 తేడా ఉంది. వివిధ రాష్ట్రాలలో అన్న మాట విత్‌డ్రా చేయమనండి.

మిస్టర్ స్పీకర్:- దానిని మీకు టేబుల్ మీద పెడతాను అన్నప్పుడు నెక్స్ట్ క్వశ్చన్ - (మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మినిస్టర్‌గారు) - చాలా టైము అయింది.

## కింగ్ కోఠీలో అనధికృత నిర్మాణములు

165-

*7235- సర్వశ్రీ జి. ముకుందరెడ్డి, జె. రత్నాకరరావు, టి. పురుషోత్తమరావు, టి. బాల్‌రెడ్డి, సిహెచ్. విద్యాసాగరరావు, ఎ. నరేంద్ర, టి. రాజేశ్వరరావు, జి. నాగిరెడ్డి (ధర్మవరం):- పురపాలక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాదులోని కింగ్ కోఠి ప్యాలెస్‌లో, 1992, జూలై నెలలో అనధికృత నిర్మాణాలను కనుగొన్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అనుమతి కొరకు దరఖాస్తు చేసికొన్న వ్యక్తులెవరు; అనుమతి మంజూరు చేసిన వ్యక్తులెవరు;

(ఇ) తప్పు చేసిన అధికారులపై తీసికొన్న చర్యలతోపాటు అక్రమ నిర్మాణాలను కూల్చి వేయుటకు తీసికొన్న చర్య ఏమి?

మునిసిపలు పరిపాలన శాఖ మంత్రి (శ్రీ ఎం. నరసింహారెడ్డి):– (అ) అవునండీ.

(ఆ) ప్రస్తుతం ఉన్న కొన్ని గదులకు పైకప్పును (రూఫ్) మార్చడానికి మాత్రమే శ్రీ అసదుల్లా ఖాన్ జి.పి.ఎ. దరఖాస్తు చేసుకున్నారు. హైదరాబాదు నగర పాలక సంస్థ కమీషనరు పైకప్పును (రూఫ్) మార్చడానికి అనుమతిని మంజూరు చేశారు.

(ఇ) అక్రమ కట్టడాలను 12-7-1992 తేదీన కూలగొట్టడం జరిగింది. పొరపాటు చేసిన అధికారులపై చర్య తీసుకునే విషయం పరిశీలనలో ఉంది.

శ్రీ జి. ముకుందరెడ్డి:– అధ్యక్షా, సమాధానంలో ప్రస్తుతం వున్న కొన్ని గదులను కూలగొట్టడానికి అనుమతి యివ్వడం జరిగిందని చెప్పారు. మరికొన్ని గదులను మార్పులు చేయడానికి అనుమతి యిచ్చినట్లు చెప్పారు. అయితే, యీ పరిస్థితిలో వున్న గదులు ఎప్పుడు నిర్మించారు? కూల్చబడిన గదులు యివేనా? ఇవి కాకుండా యింకా అక్రమంగా కట్టడాలు ఏమైనా నిర్మాణం జరిగాయా? అదేవిధంగా, యీ అక్రమ కట్టడాలు తెలిసి వున్నప్పటికి కూడా ఇక్కడ అనుమతి యివ్వడానికి కారణాలు ఏమిటి? 9.30 ఉ.

Sri M. Narasimha Reddy:- The total area of King Koti Palace is about 9 hectares, i.e., Ac. 22.15 gts. An extent of Ac. 13.00 with building was takenover by the Revenue Divisional Officer, Hyderabad, in the year 1979 and the same has been handedover to the Assistant Engineer, R. & B., for King Koti Hospital, Hyderabad. మిగతా 9 ఎకరాలలో 4 ఎకరాల 34 గుంటలలో ఎన్క్రోచ్మెంట్ జరిగింది. అదివరకు పాత కట్టడాలు వుంటే, దాని ప్లాన్ సబ్మిట్ చేశారు. ప్లాన్ సబ్మిట్ చేసి మొదట 4-4-1991న పర్మిషన్ అడిగారు. ఏమి పర్మిషన్ అడిగారంటే, కొంత ఎక్స్ట్రా కట్టడానికి, ఛేంజ్ ఆఫ్ రూఫ్ కొరకు ఎడిషన్స్కు పర్మిషన్ అడిగారు. అది రిజెక్టు చేయడం జరిగింది. దాని తరువాత 19-4-1991న The matter was again examined and permission was granted for change of roof, doors and windows, subject to the following conditions:

(1) that the party should surrender the 5 ft. affected portion of the proposed 60 ft. wide road to M.C.H., free of cost without claiming any compensation, and

(2) that the party should not convert rooms into shops, showrooms at any time in future as per the undertaking.

ఎప్పుడు అయితే యిది జరిగిందో – A complaint petition was received from Princess, Fathima Fazia, paternal grand-daughter of late Nizam. In her petition she stated that Mr. Mukharamjah, one of the heirs of late Nizam, posing himself as sole heir, is illegally disposing of the properties, that already one partition suit has been filed in City Civil Court. On receipt of the complaint, the matter was discussed by the Commissioner, M.C.H., with the concerned Town Planning Officer. టౌన్ ప్లానింగు వారు ఇన్స్పెక్షన్‌కు వెళ్లారు. పోతే, ప్రిన్స్ పర్మిషన్ కావాలి; లోపల జనానా వున్నదని పర్మిషన్ ఇవ్వలేదు. దాని తరువాత డక్కన్ క్రానికల్ ద్వారా ఆ సమాచారం అందినప్పుడు పెద్ద గోడను కూలగొట్టినప్పుడు విహావ్ టేకెన్ ఏక్షన్ టు డిస్మాంటిల్ ది ఎంటైర్ కన్‌స్ట్రక్షన్.

శ్రీ జె. రత్నాకరరావు:– యీ అక్రమంగా కట్టడానికి పర్మిషన్ యిచ్చిన అధికారి ఎవరు? వారి మీద ఏమి చర్య తీసుకున్నారు? పేపర్‌లో వచ్చిన తరువాతనే ప్రభుత్వానికి తెలుసు. అప్పుడు కట్టడాలను కూలగొట్టారు. దానికి బాధ్యులు ఎవరు? యిప్పటికైనా కింగ్ కోఠీకి ప్రభుత్వం రక్షణ కల్పిస్తుందా?

శ్రీ ఎం. నరసింహారెడ్డి:– ఇప్పుడే చెప్పాను అధ్యక్షా. 22 ఎకరాల నుంచి 13 ఎకరాలు ఎక్వయిర్ చేయడం జరిగింది. విత్ బిల్డింగ్స్ ఎక్వయిర్ చేసి అందులో కింగ్ కోఠీ హాస్పిటల్ పెట్టడం జరిగింది. 9 ఎకరాలు వారి పర్సనల్ పొజెషన్‌లో వున్నది. ఇప్పుడు యీ ఎంక్రోచ్‌మెంటుకు సంబంధించింది 4 ఎకరాల 34 గుంటలు వున్నది. అది, పర్మిషన్ యివ్వడంలో పొరపాటు జరగలేదు. కొన్ని కిటికీలు, దర్వాజాలు, రూఫ్ కూలిపోయే పరిస్థితిలో వున్నది. కనుక ఎగ్జిస్టింగు రూఫ్‌ను ఛేంజ్ చేయడానికి పర్మిషన్ యివ్వడం జరిగింది. దాని తరువాత మీకు తెలుసు, కింగ్ కోఠీ గోడలు చాలా ఎత్తుగా వుంటాయి. లోపలి పోవాలని, రెండు, మూడుసార్లు ప్రయత్నం చేశారు. అంత ప్రయత్నం చేసినా ఇన్స్పెక్షన్‌కు వీలు కలుగలేదు. పర్మిషన్ యివ్వలేదు. మళ్లీ నోటీసు కూడా యిష్యూ చేయడం జరిగింది. యీ లోపల గోడ కూలగొట్టారు. కన్‌స్ట్రక్షన్ అయింది; అక్రమంగా కట్టారు కనుక నోటీసు యిచ్చి రూల్సు ప్రకారంగా మొత్తం కట్టడాలను కూలగొట్టడం జరిగింది.

శ్రీ టి. పురుషోత్తమరావు:– ఈ కింగ్ కోఠీ స్థానంలో అక్రమ కట్టడాలు ఉన్నాయి అంటున్నారు – ఎన్ని ఇందులో ఉన్నాయి. కూలగొట్టబడినవి ఎన్ని ఉన్నాయి? పర్మిషన్ యిచ్చినవి ఎన్ని ఉన్నాయి? తరువాత కొంత మంది అధికారులు పొరపాటు చేశారంటున్నారు – ఆ పొరపాట్లు ఏమిటి? ఎంతమంది అధికారులు పొరపాట్లు చేశారు? గుర్తించిన పొరపాట్లు ఏమిటో వివరంగా చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:– కింగ్ కోఠీలో పర్మిషన్ ఒక్క బిల్డింగు కొరకు అడిగారు. అది కూడా కొత్త పర్మిషన్ అని అడగలేదు. షాపింగు కాంప్లెక్సు కొరకు అడుగలేదు. ఎగ్జిస్టింగు బిల్డింగు వున్నదే – దాని ప్లాన్ సబ్‌మిట్ చేశారు. అది కూలే పరిస్థితిలో వున్నది కనుక ఛేంజ్ ఆఫ్ రూఫ్ కొరకు కిటికీలు, డోర్స్ రిప్లేస్ చేయడానికి పర్మిషన్ అడిగారు.

శ్రీ టి. పురుషోత్తమరావు:- ఇందులో ఎన్ని అక్రమంగా వున్నాయి? అందులో కూలగొట్టింది ఎన్ని? ఎన్నిటికి రూఫ్ మార్చడానికి పర్మిషన్ యిచ్చారు? ఇంకా వున్నటువంటి యిండ్లు ఎన్ని? అధికారులు పొరపాటు చేశారన్నారు. ఏమి పొరపాటు చేశారు? ఏ స్థాయిలో అధికారులు పొరపాటు చేశారు. ఏ స్థాయిలో శిక్ష కొరకు పరిశీలనలో వున్నది? ఎప్పటి వరకు అది పూర్తి అవుతుంది?

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- అధికారులు పొరపాటు చేశారని చెప్పలేదు.

శ్రీ టి. పురుషోత్తమరావు:- ఇక్కడ వున్నది ఆన్సర్‌లోనే.....

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- అధికారులపై చర్య తీసుకునే విషయం పరిశీలనలో వుందా అంటే, నేను ఒక్కటే చెప్పుతున్నాను అధ్యక్షా. ఛేంజ్ ఆఫ్ రూఫ్ కొరకు పర్మిషన్ తీసుకున్నారు. దాని తరువాత మొత్తం డిస్‌మాంటిల్ చేశారు.

మిస్టర్ స్పీకర్:- పొరపాటు చేసిన అధికారులు అని వుంటే ఏక్షన్ తీసుకుంటారు.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- పీరియాడికల్ ఇన్‌స్పెక్షన్స్ ఎందుకు చేయలేదు; మొత్తం కట్టడాలు పూర్తి అయ్యాకే యిది ఎట్లా పరిశీలనలోకి వచ్చింది; అని నేను అధికారులను అడిగాను. ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తే ఎప్పటికప్పుడు ఆపడానికి వీలవుతుంది కదా అని అన్నాను. ఫైలులో కూడా వ్రాశాను నేను. ఇది ఒకనాడు ఆలోచించింది కాదు కదా?

మిస్టర్ స్పీకర్:- పొరపాటు జరిగితే ఏక్షన్ తీసుకుంటారు.

(ఇంటరప్షన్)

Sri M. Narasimha Reddy:- That is also under consideration.

శ్రీ బి. బాల్‌రెడ్డి:- ఛేంజ్ ఆఫ్ రూఫ్ అంటున్నారు. కట్టడాలు లేవు. ఛేంజ్ ఆఫ్ రూఫ్‌కు ఎట్లా యిచ్చారు. అధికారులు పొరపాటు చేశారు. నిజాం ప్రాపర్టీలో అక్కడ హాస్పిటల్‌ను పెట్టుకున్నాము. గవర్నమెంటు ఎక్వయిర్ చేసింది. దానిలో బినామీ డాక్యుమెంట్సు చేసి - అసలు అక్కడ రూల్సు లేవు; ఛేంజ్ ఆఫ్ రూఫ్ ఎట్లా యిచ్చారు? రూమ్స్ ఉంటే కదా? కిటికీలు, తలుపులు పెట్టుకోవడానికి పర్మిషన్ ఇచ్చారన్నారు. కాని కాంప్లెక్సు కడుతున్నారు వన్ ప్లస్ త్రీ కడుతున్నారు. ఇట్లా ఛేంజ్ ఆఫ్ రూఫ్ అని చెప్పి కాంప్లెక్సు కడుతుంటే చూసి కూడా టౌన్ ప్లానింగు వారు ఎందుకు చర్య తీసుకోలేదు? మంత్రిగారికి స్పష్టంగా అర్థమయింది. అక్కడ ఇండ్లు లేకుండా, రూమ్స్ లేకుండా వుంటే, కాంప్లెక్సు కడుతూ వుంటే, టౌన్ ప్లానింగు అధికారులపై ఏమి చర్య తీసుకుంటున్నారు? కింగ్ కోఠీ ప్రభుత్వ స్థలమది. అసలు ప్రైవేటు స్థలం ఎంత? ఎంక్రోచ్‌మెంట్ ఎంత అవుతున్నది. నిజాం ప్రాపర్టీ సర్‌ప్లస్ లాండు క్రింద డిక్లేర్ చేయడం జరిగింది. దానిపైన గత అసెంబ్లీలో 304 క్రింద గంటల తరబడి చర్చ జరిగింది. ఫలక్‌నామా ప్యాలెస్, జీబా ప్యాలెస్‌లలో ఎన్నోసార్లు జరుగుతున్నా కూడా ప్రభుత్వం కళ్లు తెరుస్తున్నప్పటికీ,

ప్రభుత్వ దృష్టికి తెస్తున్నా కూడా అక్రమ కట్టడాలు కడుతుంటే, ప్రభుత్వం ఎందుకు ఊరుకుంటుంది? నేను దాన్ని ప్రొటెక్టు చేయమంటున్నాను. దీనికి టౌన్ ప్లానింగు వారు బాధ్యులు కారా?

..40 శ్రీ ఎం. నరసింహారెడ్డి:- నేను ఇప్పుడే చెప్పాను - The total extent of
5. the King Kothi Palace is 22 acres 15 guntas. Out of that 13 acres were acquired by the R.D.O. 13 ఎకరాలు పొసెషన్ తీసుకొని ఓపెన్ ల్యాండ్‌తో సహా బిల్డింగ్స్‌ను కింగ్ కోఠి హాస్పిటల్‌కు ఇచ్చారు. ఇక మిగతా 'ఎ. 9-15 గుంటల భూమి ఓనర్స్' పొసెషన్‌లో ఉంది. వాళ్ళకు ప్రాపర్టీ డిస్‌ప్యూట్స్ ఉన్నాయి. ఆ 9 ఎకరాలలోని ఎ. 4-34 గుంటల భూమిలో ఈ ఎంక్రోచ్‌మెంట్ జరిగింది. పోతే వారు వెనుకటి కాలపు ప్లాన్‌ను సబ్మిట్ చేస్తూ, రూఫ్ ఛేంజింగ్ కొరకు అనుమతి అడిగారు. అట్లాంటప్పుడు అక్కడ పాత బిల్డింగ్స్ లేవని మేము ఎట్లా అనుకొంటాం?

శ్రీ బి. బాల్‌రెడ్డి:- లేవని ప్రూవ్‌చేస్తాం.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- మా దగ్గర ప్లాన్స్ ఉన్నాయి. When we are convinced that change of roof is necessary - అప్పుడు పర్మిషన్ ఇవ్వడం జరిగింది.

శ్రీ ఎ. నరేంద్ర:- పర్మిషన్ కోసం పాత మ్యాప్స్ సబ్మిట్ చేశారు అన్నారు. దానిపై రూఫ్ ఛేంజ్ కోసం పర్మిషన్ ఇవ్వడం జరిగిందని కూడా చెప్పారు. పర్మిషన్ ఇచ్చే ముందు ఒక కమిటీ అక్కడికి వెళ్ళి చూశాక పర్మిషన్ ఇవ్వడం జరిగిందా లేక గుడ్డిగా ఇక్కడ కూర్చుని పర్మిషన్ ఇచ్చారా? ఇకపోతే కేవలం అసదుల్లాఖాన్‌గారే కాకుండా ఇంకెవరైనా ఇలాంటి పర్మిషన్ కోసం అప్లయి చేశారా? ఎవరు అప్లయి చేయకపోతే ఆ ఏరియాలో ఇంకా ఎన్నో బిల్డింగ్స్ కన్‌స్ట్రక్ట్ అవుతున్నాయన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? వీటికి క్లియర్‌గా సమాధానం చెప్పాలి.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- దానిని మాత్రం ఇన్‌స్పెక్ట్ చేయడం జరగలేదు.....

శ్రీ ఎ. నరేంద్ర:- ఇన్‌స్పెక్ట్ చేయడం జరగలేదని సభలోనే ఒప్పుకొన్నారు. అంటే వారు పొరపాటు చేశారని స్పష్టమైంది కాబట్టి వారి మీద ఏమి చర్య తీసుకొన్నారని అడిగితే అది పరిశీలనలో ఉంది అన్నారు. పరిశీలన ఎంత కాలం చేస్తారు? అరగంటో, గంటో, ఒక రోజో, రెండు రోజులో పడుతుంది కాని ఇదేమిటి?

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- పరిశీలన తొందరలోనే చేయిస్తాము, దానిపై డిటెయిల్డ్ రిపోర్టు కూడా మీకు అందజేయడం జరుగుతుంది.

(అంతరాయము)

శ్రీ బి. బాల్‌రెడ్డి:- ఇది ఒక్కటే కాదు, చాలా జరుగుతున్నాయి. ఆఫీసర్స్‌మీద చర్య తీసుకోండి. బిల్డింగ్స్ లేని దగ్గర పర్మిషన్ ఇస్తున్నారు, వారేమో కాంప్లెక్సులు కడుతున్నారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మంత్రిగారి దగ్గర సంపూర్ణమైన సమాచారం ఉంది. మంత్రిగారు మొత్తం నిజాం కాలంనాటి చరిత్ర కూడా చెప్పడానికి సిద్ధంగా ఉన్నట్లు వారు మొదట చెప్పిన ఆన్సర్‌లోనే స్పష్టంగా ఉంది. ఫ్రీ అండ్ ఫ్రాంక్‌గా కూడా మంత్రిగారు సమాధానమిస్తారు. నేను మంత్రిగారిని అడిగేది ఒకటే ప్రశ్న. Sri Asadullah Khan, the GPA holder has applied, he said. I would like to know whether Sri Asadullah Khan is the General Power of Attorney Holder for the Hon. Minister or the Hon. Chief Minister or the Government of Andhra Pradesh. He is General Power of Attorney Holder of whom? The Minister must clear it. Secondly, he said that the action against the erring officials under examination.....

మిస్టర్ స్పీకర్:- ముఖ్యమంత్రిగారికిగానీ, మంత్రిగారికిగానీ పవర్ ఆఫ్ అటార్నీ ఎందుకు ఉంటుంది?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఇది రిలవెంట్ కాబట్టి నేను అడుగుతున్నాను. రోజు ఒక్కొక్క ప్రశ్నకు సమాధానాలు ఇప్పించడం కంటే దీనికి మీరు పూర్తిగా సమయం కేటాయిస్తే ఒకేసారి పరిష్కారమవుతుంది. లేకుంటే ప్రతీసారి శాసనసభలో ఏదో ఒక రూపకంగా ఈ సమస్య వస్తుంది. ఇక Action against the erring officials is under consideration అన్నారు. ఆ అఫీషియల్స్ ఎవరో వారి పేర్లు చెప్పండి. What action has been taken against them? Thirdly, we must congratulate the municipal authorities. అక్కడికి వెడితే మొత్తం చూడ వచ్చు మీరు. నేను ఎన్నోసార్లు చూశాను. ఈ శాసనసభ బిల్డింగ్ మ్యాప్‌ను చూపించి దీనికి రూఫ్ వేస్తాము, రిపేర్ చేస్తామని చెప్పి ఇంకోచోట ఇల్లు కడితే ఎట్లా వుంటుంది? If you go to the spot, it is clear. అక్కడ రూఫ్‌గానీ, గోడగానీ ఏమీ లేదు. మీరు ఇప్పుడు పోయి చూడవచ్చు. పవర్ ఆఫ్ అటార్నీ అని అసదుల్లాఖాన్ మంత్రి గారినీ, ప్రభుత్వాన్నీ ఛీట్ చేస్తుంటే What action you have taken against this Asadullah Khan? Fourthly, for all these properties, Nizam is not the legal heir. It is proved in the High Court and the Supreme Court. అది ప్రూవ్ అయినప్పటికి కూడా This bogus Asadullah Khan is cheating the Government as if he is the Power of Attorney of the Nawab who is not the legal heir of the erstwhile Nizam. బాల్‌రెడ్డిగారు చెప్పినట్లు కోట్లాది రూపాయల ఆస్తులను అమ్మ తున్నారు, ట్రాన్సాక్షన్స్ చేస్తున్నారు. ఈ విషయం గత శాసనసభ సమావేశాల్లో వస్తే - ఆ సందర్భంలో మేము వాకౌట్ చేస్తే ల్యాండ్ గ్రాబర్స్‌పై విచారణ జరపడానికి మీరు ఒక జడ్జిని అపాయింట్ చేశారు. Not even a single case has been referred to that court. Then, what is the fun of appointing a judge. He is likely to dupe. He is going to cheat the Government. What action you are going to take? కాని ల్యాండ్ గ్రాబర్స్‌పై పెట్టిన ఒక్క కేసు కూడా రిఫర్ కాలేదు. కోట్లాది రూపాయల ఆస్తికి లీగల్ హెయిర్స్ ఎవరూ లేరు.

మేము అవి గవర్నమెంట్ ఆస్తులని అంటున్నాం. ఈ ఆస్తులన్నింటి మీదా హౌస్ కమిటీని వేస్తేనేగాని సమస్య పరిష్కారం కాదు. కాబట్టి మంత్రిగారు హౌస్ కమిటీకి ఒప్పుకోవాలి. అక్కడ బిల్డింగ్ లేకున్నా రూఫ్ వేస్తామని చెప్పి కొత్త బిల్డింగ్ కడుతుంటే దానిని డిస్ మాంటిల్ చేశారు. ఇలాంటి వాటిని అరికట్టాలంటే House Committee is essential. I request the Hon. Minister, after answering these four supplementaries, he may kindly agree for the House Committee.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- అధ్యక్షా, అసదుల్లాఖాన్ చీఫ్ మినిస్టర్ జి.పి.ఏ. నా మినిస్టర్ జి.పి.ఏ.నా అన్నారు. చీఫ్ మినిస్టర్ లేదా మినిస్టర్ జి.పి.ఏ. కాదు - He is the GPA of Sri Mir Barquat Ali Khan.

Sri Ch. Vidyasagar Rao:- Who is he?

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- 'హూ ఈజ్ హీ' అంటే ఎట్లా?

Sri Ch. Vidyasagar Rao:- Already we have shown the rulings of the High Court and the Supreme Cour. He is not the legal heir to these properties. These properties are Government properties. Because you are doing, your Police Commissioner is doing business, you have left that problem there. He is misappropriating property worth crores of rupees, exporting antiques worth crores of rupees to foreign countires and you are keeping quiet. Therefore, I am raising this question.

Sri M. Narasimha Reddy:- There are several cases pending in the High Court, City Civil Court and other courts. పురానీ హవేలీ మొదలైన చోట్ల కూడా వారి ప్రాపర్టీస్ ఉన్నాయి. అక్కడ కూడా ఎన్నో ఆబ్జెక్షన్స్ వస్తున్నాయి. నిజాం ప్రాపర్టీస్‌పై ఎన్నో కోర్టులలో కేసులు పెండింగులో ఉన్నాయి. ఎప్పటివరకైతే కేసులు డిసైడ్ కావో అప్పటి వరకూ How can we say he is not the legal heir? అనేది చెప్పగలుగుతామా? ఈ విషయంలో - I don't have any objection for any sort of Committee. But, one thing. I would like to consult the Chief Minister. నిజాం ప్రాపర్టీస్ మీద హౌస్ కమిటీని వేయడానికి నాకు ఎలాంటి అబ్జక్షన్ లేదు. It is Nizam's property. I don't have any objection.

(Interruption)

Mr. Speaker:- He said he did not have any objection for the House Committee.

Sri Ch. Vidyasagar Rao:- I have great respect for the Hon. Minister. అందులో చిన్న ఎమెండ్‌మెంట్ ఉంది. మళ్లీ ముఖ్యమంత్రిగారిని అడుగుతానన్నారు. I request the Hon. Speaker to announce it.

Mr. Speaker:- He is saying that he did not have any objection.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అందులో ఏదో వుంటుంది, మళ్ళీ ప్రాబ్లెం అవుతుంది.

Sri M. Narasimha Reddy:- Why should anybody have objection? If the House Committee wants to go into the details of the Nizam's property, I don't have any objection.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– సర్ప్లస్ ల్యాండ్ ఉంది. నిజాం ప్రాపర్టీస్కి పవర్ ఆఫ్ అటార్నీ వున్నారు. ఇవన్నీ కేసెస్ వున్నాయి. ఇందువల్ల ప్రభుత్వానికి ఈ ఆస్తులను రక్షించడానికి అవకాశం కలుగుతుంది. నిజాం ఆస్తుల మీద, యాంటిక్స్ మీద హౌస్ కమిటీ వేయవలసిందిగా మనవి చేస్తున్నాను. 9.50 ఉ.

మిస్టర్ స్పీకర్:– మంత్రిగారు, తమకు అభ్యంతరం లేదని అంటున్నారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– మీ వుద్దేశం ఏమిటో చెప్పండి అధ్యక్షా.

Mr. Speaker:- I have already said that I have no objection. వారు అభ్యంతరం లేదని చెప్పారు. I have also said that the Minister has no objection. The House Committee is placed. నేను చెప్పినా కాని మీరు క్వశ్చన్స్ రెయిజ్ చేస్తున్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, హౌస్ కమిటీ వేశారా?

మిస్టర్ స్పీకర్:– వేశాను. వారే అన్నాక, నేను ఎందుకు అనాలి?

శ్రీ ఎ. నరేంద్ర:– అధ్యక్షా, చాలా సంతోషం. నిజాం ఆస్తుల మీద యిన్వెస్టిగేట్ చేసి ఎంక్వయిరీ చేయడానికి హౌస్ కమిటీ వేయడానికి అభ్యంతరం లేదు అని అన్నారు. అంతవరకు అంగీకారమే. అసలు ప్రశ్న ఏమి అయిందండీ? ఈ ప్రశ్న హౌస్ కమిటీ పరిధిలోకి రాదు.

Mr. Speaker:- I know it. మీరు మాట్లాడే ముందే, ఈ ప్రశ్న రాక ముందే హౌస్ కమిటీ వేశారు. మీరు ప్రశ్నకు, హౌస్ కమిటీకి సంబంధం లేదని అన్నారు.

శ్రీ పి. నరేంద్ర:– అధ్యక్షా, నిజాం ప్రాపర్టీస్ మీద హౌస్ కమిటీ వేస్తామన్నారు, బాగానే వుంది. కానీ.....

మిస్టర్ స్పీకర్:– ఈ క్వశ్చన్కు సంబంధించింది – The House Committee is placed.

Sri M. Narasimha Reddy:- A report in regard to the erring Officers has been called for if at all there is any erring. It is awaited. As soon as it is received necessary

action will be taken against them and I will bring it to the notice of this House.

## హైదరాబాదును మహానగరంగా ప్రకటించుట

166-

*6361- శ్రీ జి. నాగిరెడ్డి:- పురపాలక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాదు మహానగరంగా ప్రకటించుటకు ఏదేని ప్రతిపాదన కలదా;

(ఆ) అయినచో, అందుకు సంబంధించిన వివరములేవి?

(శ్రీ ఎం. నరసింహారెడ్డి):- (అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ పి. ఇంద్రారెడ్డి (చేవెళ్ల):- అధ్యక్షా, రంగారెడ్డి జిల్లాలోని పురపాలక సంఘాలను కూడా కలుపుకొని హైదరాబాదు మహానగరంగా ప్రకటించాలని ప్రభుత్వం తరఫున విధాన నిర్ణయం తీసుకున్నట్లుగా పత్రికల్లో వచ్చింది. మంత్రిగారు కాదని చెబుతున్నారు. ఏది ఏమి అయినప్పటికీ హైదరాబాదును మహానగరంగా మార్చే కార్య క్రమం వుంటే, రంగారెడ్డి జిల్లాలోని పురపాలక సంఘాలను కలపకూడదని మనవి చేస్తున్నాను. హైదరాబాదు కార్పొరేషన్ పరిధిలో యిప్పటికే 40 లక్షల జనాభా వుంది. అనేక సాధకబాధకాలు వున్నాయి. పాతపట్నం అభివృద్ధి చెందకుండా వుంది. రంగారెడ్డి జిల్లాలోని పురపాలక సంఘాలను కలుపుకుంటే హైదరాబాదు మహానగరం మురికికూపంగా మారే ప్రమాదం వుంది. ప్రభుత్వం ఒక ఆలోచన చేసి మహానగరంగా మార్చే ప్రతిపాదన విరమించుకోవాలని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- మెట్రో సిటీస్ విషయంలో 4 మెట్రోసిటీస్ అని అన్నారు. ఏ ప్రాతిపదిక మీద మెట్రో సిటీస్ అయ్యాయి అనే దానికి గైడ్‌లైన్స్ లేవు. ఈ మహానగరం ప్రతిపాదన పరిశీలనలో యిప్పటివరకు లేదు. యధాతథంగా 1991 సెన్సస్ ప్రకారం ట్విన్ సిటీస్ కార్పొరేషన్ ఏరియాలో 30 లక్షల జనాభా వుంది. మిగతా 9 నగరాలు ఏవయితే వున్నాయో - అందులో 70 గ్రామాలు వున్నాయి - వాటిని కలుపుకుంటే, హైదరాబాదు అర్బన్ ఎగ్లమరేషన్ ఏరియా కలిపితే 44 లక్షల జనాభా అవుతుంది. సెన్సస్ డిపార్ట్‌మెంట్ మాకు యిచ్చిన యిన్‌ఫర్మేషన్ ప్రకారం Class I towns or aggolomerations are referred to as cities. Million plus cities, out of the 23 metropolitan cities in the country. In all, there are about 23 metropolitan cities in the country. దానిలో మన ఆంధ్ర ప్రదేశ్‌లో విశాఖపట్నం, హైదరాబాదు తప్ప మిగతావి మెట్రోపాలిటన్ సిటీస్ క్రిందకు రావు. రంగారెడ్డి జిల్లాలోని 9 మునిసిపాలిటీలను కార్పొరేషన్‌లో మెర్జ్ చేయాలనే ప్రతిపాదన ప్రభుత్వం దగ్గర లేదు.

## టి·టి·డి·కి వచ్చిన బంగారం, వజ్రాలు మున్నగునవి

167–

*6621(టి)– సర్వశ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి (కొవ్వూరు), జి·నాగిరెడ్డి:– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1989, 1990, 1991, 1992 క్యాలెండరు సంవత్సరాలలో తిరుమల, తిరుపతి దేవస్థానమునకు భక్తుల నుండి వచ్చిన బంగారం, వజ్రాలు మున్నగు వాటి పరిమాణాలు ఎంతెంత;

(ఆ) వాటిని ఎక్కడ విక్రయించారు, ఏ ధరకు;

(ఇ) ఎన్·ఆర్·ఐ·లచే బంగారం దిగుమతి (కేంద్ర ప్రభుత్వం నిర్ణయం) టి·టి·డి బంగారం మున్నగువాటి అమ్మకంలో ధర తగ్గుదలకు కారకమైనదా;

(ఈ) భక్తులు శీఘ్రంగా దైవదర్శనం చేసుకొనుటకు వీలుగా తిరుమల గుడిలో 'ఎస్కలేటర్'ను అమర్చెదరా?

ముఖ్యమంత్రి తరఫున వాణిజ్య పన్నుల శాఖా మంత్రి (శ్రీ కె· బాపిరాజు):– (అ) వివరణను సభా సమక్షంలో వుంచడమయింది·

(ఆ) భక్తులు సమర్పించిన బంగారం, వజ్రాల నిలువలను తిరుమల తిరుపతి దేవస్థానం వారు విక్రయించలేదు·

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు·

(ఈ) తిరుమల తిరుపతి దేవస్థానం మండలి ఈ ప్రతిపాదనను విరమించుకుంది·

1989 నుండి 1992 వరకు తిరుమల తిరుపతి దేవస్థానముల వారికి అందిన బంగారం, వజ్రాలు మున్నగువాటి వివరాలతో ప్రశ్న నెం. 6621(టి)ని పురస్కరించుకొని సభా సమక్షంలో వుంచిన వివరణ

| వరుస సంఖ్య | బంగారం వివరాలు | 1989 | | | 1990 | | | 1991 | | | 1992 (29-2-92 వరకు) | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | కి.గ్రా | గ్రా | మి.గ్రా | కి.గ్రా | గ్రా. | మి.గ్రా | కి.గ్రా | గ్రా. | మి.గ్రా | కి.గ్రా | గ్రా. | మి.గ్రా |
| 1. | శ్రేష్టమైన బంగారం | 011 | 147 | 000 | 015 | 519 | 000 | 015 | 466 | 000 | 001 | 903 | 200 |
| 2. | బంగారు ఆభరణాలు | 074 | 381 | 000 | 084 | 126 | 000 | 091 | 150 | 500 | 013 | 683 | 000 |
| 3. | బంగారు వస్తువులు | 002 | 427 | 000 | 004 | 291 | 000 | 004 | 692 | 200 | 000 | 734 | 000 |
| 4. | రాళ్ళు పొదిగిన బంగారం | 019 | 412 | 000 | 022 | 923 | 000 | 023 | 166 | 000 | 003 | 634 | 000 |
| 5. | రాగి కలిసిన బంగారం | 087 | 993 | 000 | 094 | 589 | 000 | 091 | 187 | 020 | 011 | 621 | 000 |
| | మొత్తం | 193 | 360 | 000 | 221 | 443 | 000 | 225 | 660 | 720 | 031 | 575 | 000 |
| 6. | వజ్రాలు | 000 | 692 | 000 | 001 | 272 | 000 | 001 | 312 | 500 | 000 | 166 | 200 |

1-3-1991 నుండి 31-5-1992 వరకు తిరుమల తిరుపతి దేవస్థానం వారికి అందిన బంగారం, వజ్రాలు మున్నగువాటి వివరాలతో ప్రశ్న నెం· 6621(టి)ని పురస్కరించుకొని సభా సమక్షంలో వుంచిన వివరణ

| వరుస సంఖ్య | బంగారం వివరాలు | మార్చి, 1992 | | | ఏప్రిల్, 1992 | | | మే, 1992 | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | కి·గ్రా | గ్రా· | మి·గ్రా | కి·గ్రా | గ్రా· | మి·గ్రా | కి·గ్రా | గ్రా· | మి·గ్రా |
| 1· | శ్రేష్ఠమైన బంగారం | 001 | 022 | 000 | 001 | 053 | 000 | 004 | 259 | 000 |
| 2· | బంగారు ఆభరణాలు | 006 | 260 | 000 | 005 | 842 | 000 | 015 | 920 | 000 |
| 3· | బంగారు వస్తువులు | 000 | 311 | 000 | 000 | 254 | 000 | 000 | 675 | 000 |
| 4· | రాళ్ళు పొదిగిన బంగారం | 001 | 599 | 000 | 001 | 498 | 000 | 004 | 007 | 000 |
| 5· | రాగి కలిసిన బంగారం | 005 | 654 | 000 | 005 | 809 | 000 | 017 | 395 | 000 |
| | మొత్తం | 014 | 846 | 000 | 014 | 461 | 000 | 042 | 256 | 000 |
| 6· | వజ్రాలు | 000 | 131 | 000 | 000 | 047 | 000 | 000 | 163 | 000 |

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:- అధ్యక్షా, మంత్రివర్యులు పద్మనాభంగారి ఆరోగ్యం ఎట్లా వుంది? ఇప్పుడు వారు ఎక్కడ వున్నారు? ఇప్పటి వరకు నెల రోజులు అయినా చూపలేదు. పద్మనాభం గారి పోర్ట్‌ఫోలియో ముఖ్యమంత్రిగారికి కేటాయించినట్లు గవర్నర్ నుండి నోటిఫికేషన్ కూడా రాలేదు. ఇప్పుడు ఏమి అయిందంటే, పద్మనాభంగారు అసెంబ్లీ క్వశ్చన్స్‌ను ఆన్సర్ చేయడానికి ముఖ్యమంత్రిని డెలిగేట్ చేసినట్లు అవుతుంది. A delegate cannot delegate his powers to another person. దీన్ని క్లారిఫై చేయడం అనేది మొదటి ప్రశ్న. నా క్వశ్చన్ వచ్చేటప్పటికి ఒక్కటే ఉప ప్రశ్న అంటున్నారు. అది నా దురదృష్టం, అంతకంటే ఏమీ లేదు. ఇప్పుడు యిక్కడ ఎక్యుములేట్ అయిన బంగారం, వజ్రాలు, ఆభరణాలు, ఎంతో విలువ అయినటువంటివి అమ్మకుండా ఎక్యుములేట్ అయినాయి. అమ్మలేదని మీరు అంటున్నారు. ఎక్కడ దాచారు, ఏమి చేస్తున్నారు వాటిని? వాటి పరిస్థితి ఏమిటి? ఎవరి దగ్గర వున్నాయి? నాలుగు సంవత్సరాలుగా, ఈ నాలుగు క్యాలెండర్ యియర్స్‌లో ఎంత డబ్బు వచ్చింది? ఆ డబ్బును ఎక్కడ దాచారు? ట్రెజరీలో వుందా, లేక నేషనలైజ్డ్ బ్యాంక్స్‌లో వుందా? ట్రెజరీలో వుంటే ప్రభుత్వం వాడుతున్నట్లు లెక్క. లేక ఫెయిర్‌గ్రోత్ సంస్థలో వుందా? ఎస్కలేటర్ విషయంలో ప్రజాభిప్రాయం కారణంగా ఆ ప్రతిపాదనను విరమించుకున్నట్లుగా తెలిపారు. స్పీడుగా దైవదర్శనం చేసుకోవడానికిగాను ఏమి ఏర్పాట్లు చేస్తున్నారు? రద్దీ రోజు రోజుకూ పెరుగుతూ వుంది. అపహరణకు గురికాకుండా బంగారం, వజ్రాలు, మణులు, మాణిక్యాలు ఏ విధంగా కాపాడుతున్నారు? పరకామణి ప్రక్కన ఈ మధ్యనే ఒక మూట దొరికిందట. అది ఏమి చేస్తారు? ఒక ప్రశ్నకు మించి అడగడానికి వీలులేదు కనుక దంచుకున్నాను. మంత్రిగారు ఆన్సర్ దంచకపోతే యిబ్బందిలో పడిపోతాను.

శ్రీ కె. బాపిరాజు:- అధ్యక్షా, ఆయన దంచినందుకు అభ్యంతరం లేదు. నేను దంచలేను. ఒకటి మాత్రం యదార్థం. శ్రీనివాసులు రెడ్డిగారికి అన్నీ తెలుసు. నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిగారికి శ్రీనివాసుడంటే విశ్వాసం వుంది. ఆయన పేరే శ్రీనివాసుడు. ఆ శ్రీనివాసుడికి బంగారం దాచుకునే శక్తి వుంది. గ్రాము బంగారం కూడా ఎక్కడా పోలేదు. వజ్రాలు, మణులు అన్నీ సేఫ్‌గా వున్నాయి. ఏరకమైన ఆందోళన చెందనవసరం లేదని శ్రీనివాసులు రెడ్డిగారికి తమ ద్వారా చెబుతున్నాను. మీరు అడిగిన బంగారం టి.టి.డి. ట్రెజరీలో వుంది. ఈ వివరాలన్నీ "శ్రీనివాసులూ, నీకెందుకయ్యా?"

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, అది కాదు ..... వారు గౌరవ సభ్యుడిని ఏకవచనంలో సంబోధించారు.

Mr. Speaker:- He said it humorously. Leave it.

శ్రీ కె. విద్యాధరరావు:- మంత్రిగారికి హౌస్ గురించి తెలియదు. హౌస్ రూల్స్ గురించి తెలియదు.

10.00. శ్రీ కె. బాపిరాజు:- "విద్యాధరరావుగారూ, మీ నాయకుడు ఉల్లాసంగా నవ్వుతున్నారు. ఆయనను చూసి అయినా నవ్వండి."

శ్రీ కె. విద్యాధరరావు:- ఎప్పుడూ నవ్వుతాము. డబ్బు మంత్రిగారి మీసాలలో దాచారేమోనని మా అనుమానం.

శ్రీ కె. బాపిరాజు:– గోల్డ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మింట్‌లో మెల్ట్ చేయడం జరుగుతుంది. ఏ రకమైన తప్పు జరిగే అవకాశం లేదు. ఇప్పటి వరకూ ఒక్క మిల్లీ గ్రాముతో సహా ఎకౌంట్స్ ఉన్నాయి. ఆ వివరాలు టేబుల్ మీద ఉంచాను. శ్రీనివాసులు రెడ్డిగారికి ఏ రకంగానూ ఆందోళన అవసరం లేదు. మంత్రిగారు ఏమయినారో అన్నారు. మంత్రిగారు సేఫ్‌గానే ఉన్నారు. అమెరికా వైద్యానికి వెళ్ళారు, తిరిగి వచ్చారు. నాకు ఆర్డర్ ఇచ్చారు. శ్రీనివాసులురెడ్డిగారికి తెలుసు. కావాలనే అడుగుతారు. ఆయనకు చాలా బాగా తెలుసు. ఎక్కువ తెలిసే కన్‌ఫ్యూజ్ అవుతారేమో? సభా ముఖంగా చెబుతున్నాను. వారికి ఆందోళన అవసరం లేదు. వెంకటేశ్వరుడి బంగారం, వజ్రాలు అన్నీ సేఫ్‌గా ఉన్నాయి.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:– ఎస్కలేటరుకు ప్రత్యామ్నాయం ఏమిటి? అసలు ఈ నాలుగు సంవత్సరాలలో దేవస్థానానికి వచ్చిన డబ్బు ఎంత? ఎక్కడ దాచారు? నేషనలైజ్డ్ బ్యాంకులోనా? ఫెయిర్ గోత్‌లో ఉందా?

శ్రీ కె. బాపిరాజు:– ఆయన గోల్డ్ గురించే అడిగారు. డబ్బు అంటే ఎట్లా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:– బంగారం, వజ్రాలు మొదలైనవి – ఎక్సెట్రా అన్నాను. ఎక్సెట్రాలోనే అన్నీ వస్తాయి.

శ్రీ కె. బాపిరాజు:– డబ్బు వివరాలు ముందు అడిగితే బాగుండేది.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు:– జె.ఎన్.టి.యు. డబ్బు గురించి అడిగినప్పుడు ఫెయిర్ గోత్‌లో పెట్టారన్నారు. టి.టి.డి. అమ్మకాలకు సంబంధించిన డబ్బు నేషనలైజ్డ్ బ్యాంకులో వేశారా? ఫెయిర్ గోత్‌లో వేశారా? స్పెక్యులేషన్ చేస్తున్నారా? అధ్యక్షా, మీరు మా రెస్క్యూకి రావాలి. చెప్పకపోతే ఎట్లా?

మిస్టర్ స్పీకర్:– డీవియేషన్ లేకుండా జరగాలని అనుకుంటున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:– మెంబర్ అడిగారు.

మిస్టర్ స్పీకర్:– అడిగినా డీవియేషన్ అంటే ఎట్లా? సప్లిమెంటరీ లేదన్నా కూడా.....

శ్రీ కె. బాపిరాజు:– నేషనలైజ్డ్ బ్యాంకులో మాత్రమే పెట్టడం జరిగింది.

## కల్లుగీత కార్మికులకు ఆర్థిక సంస్థ

168–

*7305– సర్వశ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి), ఎన్. రాఘవరెడ్డి (నకిరేకల్), పి. రామయ్య (నిడుమోలు), బి. వెంకటేశ్వరరావు, డి. రాజగోపాల్ (ఆచంట):– ముఖ్య మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలోని కల్లుగీత కార్మికుల సంక్షేమం నిమిత్తం ఆర్థిక సంస్థను ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయం, మరియు 40 లక్షల రూపాయల మొత్తాన్ని విడుదల చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) తాటి, ఈతతోపులను పెంచుట, కుటీర పరిశ్రమలను అభివృద్ధి చేయుట, నష్ట పరిహార మొత్తాన్ని హెచ్చించుట, వృద్ధాప్య పింఛనుల మంజూరు చేయుట, కల్లును నిల్వ చేసి 'పాంకోలాగా' అమ్ముట మున్నగు సంక్షేమ పథకాలకు మంజూరు చేసిన రూ. 40 లక్షల అల్ప మొత్తం సరిపోతుందా;

(ఇ) సదరు కార్యక్రమానికి రూ. 100 కోట్లను మంజూరు చేయుటకు మరియు కార్పొరేషను సభ్యులనందరిని నియామకము చేయుటకు ప్రభుత్వం వాగ్దానము చేసిన విషయం కూడా వాస్తవమేనా; అయినచో, అది ఎప్పటిలోగా కార్యరూపం దాల్చు అవకాశం కలదు?

ముఖ్యమంత్రి తరఫున వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి (శ్రీ కె. రోశయ్య):– (అ) అవునండీ.

(ఆ) ఈ సంస్థ అధీకృత వాటా మూలధనం రూ. 50 కోట్లు. దీనిలో ప్రభుత్వ వాటా రూ. 2 కోట్లు. 1991–92 సంవత్సరానికి ప్రభుత్వం రూ. 40 లక్షల మొత్తాన్ని విడుదల చేసింది. 1992–93 సంవత్సరానికి రూ. 60 లక్షల మొత్తం విడుదల చేయాలని ప్రతిపాదించడమయింది. మరో రూ. 3.20 లక్షల మొత్తాన్ని యాజమాన్య సబ్సిడీగా సమకూర్చడమయింది. మిగిలిన మొత్తాన్ని దశల వారీగా విడుదల చేయాలని ప్రతిపాదించడ మయింది. సంస్థ కూడా తమ సభ్యుల ద్వారా వాటా మూలధనాన్ని ఏర్పాటు చేసుకోవలసి వుంది. అంతేగాకుండా, సంస్థ తన నిధులను మార్జిను పైకంగా వినియోగించి వాణిజ్య బ్యాంకుల నుండి వనరులను సమీకరించుకోవాలి.

(ఇ) లేదండీ.

శ్రీ డి. చినమల్లయ్య:– అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో అధీకృత వాటా మూలధనం రూ. 50 కోట్లు అన్నారు. ఇది వసూలయిందా? డిపాజిట్ చేశారా? చేస్తే ఏ బ్యాంకులో చేశారు? ప్రభుత్వం రూ. 2 కోట్లు మాత్రమే వాటా ఇస్తున్నదన్నారు. రూ. 2 కోట్లు చాలదు. 60 లక్షల జనాభా దీనిపైన ఆధారపడి బ్రతుకుతున్నారు. ఈ కార్పొరేషన్ ఏర్పాటు చేశారు కనుక దీనికి 10 శాతం ఎక్సైజ్ నుంచి వచ్చే ఆదాయంలో అదనంగా కేటాయిస్తారా? ప్రభుత్వం కేటాయించిన దానిలో తాటి, ఈత తోపులకు ఎంత, పరిశ్రమలకు ఎంత? కాళ్లూ, చేతులు విరిగిన వారికి, చనిపోయిన వారికి ఇప్పటి ధరల ప్రకారంగా ఎంత పెంచుతారు? వృద్ధాప్య పింఛను ఇస్తామన్నారు. దీనిని అందులో చేర్చారా? కల్లు కల్లుగానే ఉంటే నిషా చెడిపోతుంది. కనుక పాంకోలా తయారుచేసి, విక్రయించడానికి డబ్బు కేటాయించాలి. తాటి, ఈత తోపులను పెంచడానికి ప్రభుత్వ భూములు లేని చోట, ప్రభుత్వం భూములు కాని ఇస్తుందా? ప్రభుత్వం ఇచ్చే భూములలో మండల రెవిన్యూ ఆఫీసర్స్ ఒక్కొక్క సొసైటీకి అదనంగా రూ. 5 వేలు, రూ. 10 వేలు లంచాలు తింటున్నారు. దీనిని నివారిస్తారా? ఆర్థిక సంస్థ ఏర్పాటు చేశారు. దీనికి ఒకే ఒక ఛైర్మన్‌ను, కొందరు అధికారులను పెట్టారు. ఇప్పుడున్న అన్ని పార్టీలకు అనుబంధ

సంఘాలు ఉన్నాయి. ఆ సంఘాల ప్రతినిధులను ఇందులో చేర్చి, దీనికి పుష్టిని ఇచ్చే ఏర్పాటు చేస్తారా? టి.ఎఫ్.టి.లను టి.సి.ఎస్.లుగా మార్చేందుకు హామీ ఇచ్చారు. ఈ కార్పొరేషన్ ద్వారా దానిని అమలు చెయ్యడానికి హామీ ఇస్తారా? వాణిజ్య బ్యాంకుల నుండి వనరులను సమీకరించుకునేందుకు ఆదేశాలు ఇచ్చారా?

మిస్టర్ స్పీకర్:- లాస్ట్ 2 ప్రశ్నలే పర్టినెంట్.

శ్రీ డి. చినమల్లయ్య:- ఇవన్నీ కార్పొరేషన్‌కు కావాలి. కేటాయింపులు చెప్పాలి. రోశయ్యగారు విజ్ఞులు, చెప్పగలరు.

మిస్టర్ స్పీకర్:- వారు విజ్ఞులు, మీరు ప్రాజ్ఞులు.

శ్రీ కె. రోశయ్య:- చాలా ఇష్యూస్ ఒక సప్లిమెంటరీలోనే అడిగారు. అన్నిటినీ గుర్తు పెట్టుకుని చెప్పడం సాధ్యం కాదు. జిస్ట్ చెబుతాను. ఈ సంస్థ ఏర్పాటయింది ఇటీవలనే. 16-12-1991న. అంటే ఇంకా 9 నెలలకు మించి కాలేదు. ఇంకా ఫుల్‌ఫ్లెడ్జ్‌డ్ సంస్థగా రూపొందడానికి టైం పడుతుంది. రూ. 50 కోట్లు ఆథరైజ్డ్ షేర్ క్యాపిటల్ అన్నాము. గవర్నమెంట్ ఇస్తుందని కాదు. రూ. 50 కోట్లు ఎట్లా వసూలు చెయ్యాలంటే గవర్నమెంట్ రూ. 2 కోట్లు ఇస్తుందని చెప్పాము. ఏ బ్యాంకులోనో, ఫెయిర్ గ్రోత్‌లోనో పెట్టే అవకాశం లేదు. మొదట రూ. 40 లక్షలు ప్రభుత్వం విడుదల చేసింది. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 60 లక్షలు ఇచ్చే ఏర్పాటు చేశాము. మిగతా మరొక రూ. 1 కోటి దశల వారీగా ఇవ్వడానికి ప్రయత్నం చేస్తాము. అంతే కాకుండా షేర్స్ మూలంగా సభ్యు లయిన వారి నుంచి షేర్ క్యాపిటల్ కలెక్ట్ చేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం ఇచ్చే డబ్బు మరియు షేర్ క్యాపిటల్ ద్వారా వచ్చే డబ్బు పెట్టుబడిగా పెట్టి, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ నుంచి వర్కింగ్ క్యాపిటల్, మిగతావి సమకూర్చుకోవాలి. అసలు ఈ కార్పొరేషన్ పెట్టడం ఉద్దేశం గవర్నమెంట్ మాత్రమే భారం వహించకుండా ఇతర ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ నుంచి కూడా కొంత ఆర్థిక సహాయం పొందే అవకాశం ఉంటుందని చేశాము. కేవలం నాన్ అఫీషియల్ ఛైర్మన్ ఉన్నారు. మిగతా 10 మంది అఫీషియల్ మెంబర్స్ ఉన్నారు. మరొక 8 మందిని షేర్ హోల్డర్స్‌గా చేర్చారు. ఇదెప్పుడు సాధ్యం అవుతుందంటే, షేర్ హోల్డర్స్‌ని తీసుకున్న తరువాత ఉంటుంది. దీని ఎయిమ్స్ 10·10
అండ్ ఆబ్జెక్ట్స్ చాలా వున్నాయి. గీత కార్మికులలో ఎవ్వరయినా ప్రమాదవశాత్తు చెట్టు ఉ·
మీది నుంచి పడిపోతే వారికి ఏమిస్తారని అడిగారు. మాకు కూడా తెలుసు. ఇది ఒక డూప్లి కేషన్ అవుతుంది. ఎందుకంటే, The Corporation has proposed to take up the scheme of extending financial assistance to the tappers who become permanently disabled at a cost of Rs. 300 lakhs. There are two aspects to this scheme. One is provision of ex-gratia payment to the tapper who got disabled permanently or temporarily by falling from the tree. At present Government is paying Rs. 10,000/- in case of permanent disability or death or Rs. 2,000/- in case if temporary disability. During the past three years Government have sanctioned - ఇది కార్పొరేషన్ కాదు, గవర్నమెంట్. 1990-91వ సంవత్సరంలో 20 లక్షల రూపాయలు, 1991-92వ సంవత్సరంలో 25 లక్షల రూపాయలు డిజ్ ఎబిలిటీ వున్న వారికి, మిగిలిన వారికి

సహాయంగా కేటాయించడం జరిగింది· ఇది డూప్లికేషన్ అవుతుందేమో అనే ఆలోచన వున్నది· దీనిని, The Corporation has submitted an action plan for the year 1992-93. (1) Supply of Neera Paneeyam in twin cities of Hyderabad and Secunderabad and Visakhapatnam district headquarters, (2) Plantation of excise trees toddy, (3) Financial assistance for rehabilitation of tappers who become permanently disabled, (4) Very important is life insurance scheme for tappers. ఇలాంటి ఆశయాలతో ఈ సంస్థ ఏర్పడ్డది· ఇది ఇంకా సంపూర్ణమైన స్వరూపాన్ని సంతరించుకోవలసిన అవసరం వున్నది·

శ్రీ డి· చినమల్లయ్య:- సర్, నేను క్వశ్చన్····· న్యాయం చెయ్యండి·

మిస్టర్ స్పీకర్:- తమరికి అన్నీ తెలుసు· నేను న్యాయమే చేస్తున్నాను· అది ఎక్సైజ్ డిమాండ్ మీద చర్చ చేయవచ్చు· నాక్కూ తెలుసుకోండి·

## MACHINERY TO CHECK THE ISSUE OF FALSE S.T. CERTIFICATES

169-

*1698-(E)-Q.- Sarvasri P. Jagan Naik (Mulugu), M.B. Chowan (Devarakonda) and D.S. Redya Naik (Dornakal):- Will the Minister for Tribal Welfare be pleased to state:

(a) whether there is any machinery in the State to investigate and punish the persons who have obtained bogus S.T. Certificates and the persons issued such certificates;

(b) if not, whether there is any proposal to constitute such an authority;

(c) whether it is a fact that number of persons have obtained bogus S.T. Certificates and enjoying the benefits that are due to the genuine Scheduled Tribes; and

(d) if so, the number of bogus S.T. Certificates detected so far together with the punishment given to such certificate holders and the action taken against the persons who gave those certificates?

Minister for Tribal Welfare (Sri K. Bhim Rao):- (a) (b) No special machinery for this purpose is available. However, in case of admissions to professional courses a cell

has been constituted in 1979 in the Office of the Commissioner of Tribal Welfare to assist the educational institutions to identify bogus claims of caste certificates at the stage of admission itself. Besides, whenever complaints are received, the District Collectors enquire into the same and cancel the false certificates.

(c) & (d) A statement showing the number of bogus S.T. certificates detected in various faculties by the cell is laid on the table of the House. Action is taken by respective authorities as per Government Orders in G.O.Ms.No. 164, Employment and Social Welfare Department, dt. 15-9-1973 and G.O.Ms.No. 117, Social Welfare (J) Department, dt. 1-7-1989.

STATEMENT LAID ON THE TABLE OF THE HOUSE VIDE ANSWER TO CLAUSE: (C) & (D) OF L.A.Q.NO. 1698 E (STARRED)

| Sl. No. | Subject | No. of caste certificates found to be false since 1982-1983 |
|---|---|---|
| FALSE CLAIMS FOR ADMISSION TO EDUCATIONAL INSTITUTIONS: | | |
| 1. | Medical | 70 |
| 2. | Engineering | 58 |
| 3. | Polytechnics | 47 |
| 4. | Agriculture and Veterinary | 21 |
| 5. | Non-Professional Courses | 26 |
| | Total | 222 |
| FALSE CLAIMS FOR SECURING EMPLOYMENT: | | |
| 1. | Central and State Government Services | 190 |
| | Grand Total | 412 |

శ్రీ పి· జగన్నాయక్:- మిషనరీ అప్పాయింట్ చేసినామంటే వాటికి ఏమయినా పవర్స్ ఇచ్చారా? ఇన్వాల్వ్ అయిన ఆఫీసర్స్ ఎంత మంది మీద చర్య తీసుకున్నారు? ఎస్·సి·, ఎస్·టి·, బి·సి· కమ్యూనిటీ సర్టిఫికేట్స్ జారీ చేయుటకు క్రమబద్ధం చేయు బిల్లును ఇంట్రొడ్యూస్ చేస్తామని శ్రీమతి లక్ష్మీదేవిగారు గత మార్చి నెలలో ఎస్యూరెన్స్ ఇచ్చారు· కనీసం ఈ సెషన్లో అయినా ఆ బిల్లును తీసుకురావడానికి ప్రయత్నం చేస్తారా?

Sri K. Bhim Rao:- Speaker Sir, Government already prepared a Bill. Last time also our Minister for Social Welfare

tried to move the Bill, but could not get time. This time I assure the Hon'ble Members that the Bill will be moved, Sir.

## CONCESSIONS TO FILM INDUSTRY ON ENTERTAINMENT TAX

170-

*2743-Q.- Sarvasri P.Ashoka Gajapathi Raju (Vizianagaram) P. Penchalaiah (Sullurupeta) and P. Indra Reddy:- Will the Minister for Commercial Taxes be pleased to state:

(a) whether it is a fact that to attract the film industry to Andhra Pradesh, the State Government have announced concession in entertainment tax on films produced within the State;

(b) the likely loss to local bodies both Urban and Rural due to this;

(c) whether any steps are taken to compensate the loss of revenue to local bodies; and

(d) if not, the reasons therefor?

Minister for Commercial Taxes (Sri K. Bapi Raju):- (a) Yes, Sir.

(b) A statement is placed on the Table of the House.

(c) & (d) Recently the Government have enhanced the rate of Entertainment tax through promulgation of an Ordinance No. 1 of 1991, and by an Andhra Pradesh Entertainments Tax (Amendment) Act, 1991 Act No. 23 of 1991. The increase in Revenue due to enhancement of rates will compensate the loss of revenue to Local Bodies.

**STATEMENT FOR PART(B) QUESTION NO. 2743 (STARRED) GIVEN NOTICE BY SRI P. ASHOKA GAJAPATHI RAJU, MLA, VIDE ANSWER FOR THE L.A.Q.NO. 2743 (STARRED)**

STATEMENT SHOWING THE LOSS OF REVENUE UNDER A PET ON ACCOUNT OF VARIOUS CONCESSIONS GIVEN BY THE GOVERNMENT DURING 1991-92

| Sl. No. | Name of the Division | Rebate claimed under G.O.Ms.No. 349, dt. 12.5.1988. | | | Rebate claimed under G.O.Ms.No.481, dt. 28.5.1990. | | | Total Rebate given |
|---|---|---|---|---|---|---|---|---|
| | | Above 10 years 50% | Between 5 to 10 years 30% | Total | Low Budget | High | Total | |
| 1. | Vizianagaram | 15.35 | 2.10 | 17.45 | 38.93 | 21.63 | 60.56 | 78.01 |
| 2. | Visakhapatnam | 19.09 | 5.07 | 24.16 | 102.27 | 43.13 | 145.40 | 169.56 |
| 3. | Kakinada | 32.17 | 5.50 | 37.67 | 111.79 | 47.83 | 159.62 | 197.29 |
| 4. | Eluru | 75.32 | 6.94 | 82.26 | 41.66 | 17.28 | 58.94 | 141.20 |
| 5. | Vijayawada | 32.90 | 5.90 | 38.80 | 127.65 | 34.50 | 162.15 | 200.95 |
| 6. | Guntur | 50.28 | 3.49 | 53.77 | 132.48 | 36.15 | 168.63 | 222.40 |
| 7. | Nellore | 49.32 | 9.66 | 58.98 | 78.40 | 14.27 | 92.67 | 151.65 |
| 8. | Chittoor | 17.24 | 1.76 | 19.00 | 22.34 | 8.44 | 30.78 | 49.78 |
| 9. | Kurnool | 42.38 | 8.44 | 50.82 | 79.66 | 36.05 | 115.71 | 166.53 |
| 10. | Warangal | 11.68 | 4.40 | 16.08 | 67.80 | 22.80 | 90.60 | 106.68 |
| 11. | Krimnagar | 4.29 | 1.09 | 5.38 | 59.14 | 25.08 | 84.22 | 89.60 |
| 12. | Adilabad | 0.54 | 0.33 | 00.87 | 8.42 | 3.96 | 12.38 | 13.25 |
| 13. | Nizamabad | 5.19 | 1.57 | 6.76 | 39.06 | 17.12 | 56.18 | 62.94 |
| 14. | Hyderabad (Rural) | 8.54 | 9.11 | 17.65 | 49.58 | 23.93 | 73.51 | 91.16 |
| 15. | Secunderabad | 1.83 | 0.56 | 22.39 | 75.23 | 27.08 | 102.31 | 104.70 |
| 16. | Abids | 11.66 | 4.31 | 15.97 | 39.20 | 3.88 | 43.08 | 59.05 |
| 17. | Charminar | 0.22 | 0.33 | 0.55 | 21.34 | 8.16 | 29.50 | 30.05 |
| 18. | Panjagutta | 0.71 | 0.25 | 0.96 | 26.52 | 7.39 | 33.91 | 34.87 |
| | Total: | 378.71 | 70.81 | 449.52 | 1121.47 | 398.68 | 1520.15 | 1969.67 |

Sri P. Ashoka Gajapathi Raju:- Speaker Sir, when the Telugu Desam Party was in power in the State, Entertainment tax in the State used to be collected about Rs. 40 to 43 crores also in one accounting year, 90% of which was passed to rural and urban local bodies. According to the statement placed by the Minister, in the year 1991-92 because of this tax concession, about Rs. 19,69,67,000/- was denied to the local bodies. Sir, in answer to C and D, he has mentioned that recently the Government have enhanced the rate of entertainment tax through promulgation of an Ordance No. 1 of 1991 and by the A.P. Entertainments Tax (Amendment) Act, 1991 (Act No. 23 of 1991). Sir, how much money in rupees, annas and paise is this going to compensate and what is the total collection of entertainment tax of which 90% will be passed to the local bodies-urban and rural? If there is shortfall how does the Government propose to fill it up, so that the local bodies do not suffer?

Sri K. Bapi Raju:- Speaker Sir, the idea is to encourage film production within the State of Andhra Pradesh. We have been encouraging the production of films which are now above 100. Prior to this only 10 to 15 films were taken in 1988. The idea is to see that more employment is created within the State. Self-employment as well as film industry, in all put together is no doubt more than what is expected. Definitely there is a loss, under G.O.No. 481. It is about Rs. 15,20,00,000/- Apart from that earlier also when the Telugu Desam party was in power they issued G.O. 349 for 10 years old picture, rebate of 50% and similarly there is 30% rebate. This is also causing some effect on entertainment tax and the same has ben thoroughly discussed by the Hon'ble Chief Minister and we are again going to apply our mind to what extent exactly we can forego and how to compensate more effectively, and in due course I am going to meet the Chief Minister along with other officers to give a final structure for this.

## స్వల్పవ్యవధి ప్రశ్న

### గుంటూరులోని భజరంగ్ జూట్ మిల్లు మూసివేత

170-ఎ

7459-డి:- శ్రీ సిహెచ్. జయరాంబాబు (గుంటూరు-2) గౌరవనీయులైన భారీ పరిశ్రమల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

(అ) గత రెండేళ్లనుండి గుంటూరులోని భజరంగ్ జూట్ మిల్లు మూసివేత మాట నిజమేనా?

(ఆ) ఈ మిల్లును తెరిపించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

(ఇ) బి.ఐ.ఎఫ్.ఆర్. సమావేశానికి ప్రభుత్వ ప్రతినిధులెవ్వరు హాజరు కాని మాట వాస్తవమేనా? కానట్లయితే, అందుకు గల కారణాలేమిటి?

భారీపరిశ్రమల మంత్రి (శ్రీ పి. రామచంద్రారెడ్డి):- (అ) అవునండీ.

(ఆ) ఈ మిల్లును తిరిగి ప్రారంభింప చేయటానికి 28.8.91 తేదీన కార్మిక శాఖ మంత్రిగారు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసారు. 15.9.1991 తేదీ నుండి ఈ మిల్లును తిరిగి ప్రారంభించగలమని వాగ్దానం చేసిన యాజమాన్యం, తమ మాటను నిలుపుకోలేక పోయింది. 1947, పారిశ్రామిక వివాదాల చట్టం 25-ఎ విభాగాన్ని అతిక్రమిస్తూ మిల్లు యాజమాన్యం మూసివేతకు పూనుకున్నందున వారిపై అభియోగాన్ని నడపడానికి లేబర్ ఆఫీసర్‌కు అధికారాన్ని ఇస్తూ మహిళా అభ్యుదయం, శిశు సంక్షేమం, కార్మిక (కార్మిక-1) శాఖ, జి.ఓ.ఆర్‌టి.నెం. 565లో ప్రభుత్వం ఉత్తర్వులను జారీచేసింది.

(ఇ) బి.ఐ.ఎఫ్.ఆర్. ఈ కంపెనీని కేసు నెం. 42/89గా రిజిస్టరు చేసింది. 3.7.90 తేదీ గల ప్రొసీడింగులో బి.ఐ.ఎఫ్.ఆర్. ఈ కంపెనీని ఖాయిలా పరిశ్రమగా ప్రకటించింది. 6.3.91 తేదీగల ప్రొసీడింగులో బి.ఇ.ఎఫ్.ఆర్. ఈ కంపెనీ పునరావాస పథకాన్ని రూపొందించడానికి ఐ.డి.బి.ఐ.ని నిర్వహణ ఏజెన్సీగా నియమించింది. ఇటీవల వరకు ప్రస్తుత యాజమాన్యం లేదా కార్మికులు లేదా ఎవరేనీ బయట పార్టీ ఐ.డి.బి.ఐ.కి పునరావాస ప్రణాళికను దాఖలు చేయలేదు. 1992, సెప్టెంబరు రెండవ వారంలో మైనారిటీ షేర్ హోల్డర్నైన శ్రీ బాసుదేవ్ బువాల్కా ఒక పునరావాసన ప్రణాళికను సమర్పించారు. దీనిలో కొంత ప్రాథమిక సమాచారం లభ్యంగా లేదని ఐ.డి.బి.ఐ. తెలియచేసింది. విధాన పరమైన మార్గదర్శక సూత్రాల పరిధిలో కంపెనీకి రాయితీలను విస్తరింపచేయడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం ఐ.డి.బి.ఐ.కి తెలియచేసింది. ఇంతవరకు బి.ఐ.ఎఫ్.ఆర్.కు ఎటువంటి నిర్దిష్టమైన పునరావాస ప్రతిపాదనను ఐ.డి.బి.ఐ. సమర్పించలేదు. అందుచేత పైకారణంగా రాష్ట్రప్రభుత్వం ఈ బి.ఐ.ఎఫ్.ఆర్. సమావేశాలకు హాజరు కాలేదు.

శ్రీ సిహెచ్. జయరాంబాబు:- అధ్యక్షా, ఈ సమావేశాలను కార్మిక శాఖ మంత్రి మరియు భారీపరిశ్రమల మంత్రికూడ ఏర్పాటుచేయడం జరిగింది. కాని ఫలితం మాత్రం శూన్యం. దాదాపు 2500 మంది కార్మికులు గత రెండు సంవత్సరాలుగా ఉపాధికోల్పోయారు. మిల్లు యజమాని కోట్లాది రూపాయలు పి.ఎఫ్. క్రింద కార్మికులకు బాకీ ఉన్నాడు. అలాగే, సెల్స్‌టాక్స్, విద్యుత్ ఛార్జీలు బాకీ ఉన్నాడు. ప్రభుత్వం అతని మీద ఎటువంటి చర్య తీసుకోకుండా, ఉదాసీన వైఖరి అవలంభించడంవల్ల, అతను కార్మికుల సంక్షేమానికి ఏమి కృషిచేయడం లేదు. అట్లాగే, బి.ఐ.ఎఫ్.ఆర్. సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిని పంపించవలసి ఉంది. ప్రభుత్వం కార్మికులకు ఏదైనా సహాయం చేస్తుంది అన్న విశ్వాసాన్ని వారిలో కల్గించాలి. కార్మికులు, యూనియన్ వాళ్ళు మాత్రమే ఢిల్లీ వెళ్ళి పాల్గొంటున్నారు కాని, రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎవరు వెళ్ళటం లేదు. బహుశా రేపు కూడ ఢిల్లీలో బి.ఐ.ఎఫ్.ఆర్. సమావేశం ఉంది అనుకొంటా. కనీసం ఆ సమావేశానికి అయినా రాష్ట్ర ప్రభుత్వం ఎవరినైనా పంపించే ప్రయత్నం చేస్తున్నదా? అట్లాగే ఈ యజమాని మీద కఠిన చర్యలు తీసుకోవడానికి ఏదైనా హామీ ఇవ్వమని నేను కోరుతున్నాను.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- భారతదేశంలో గల జూట్ మిల్లులన్నింటిలో ఈ బాధ ఉందా లేదా అన్నది ఒక పెద్ద ప్రశ్న. ప్లాస్టిక్ సిస్టమ్ వచ్చిన తరువాత, ప్లాస్టిక్ ఇండస్ట్రీస్ వచ్చిన తరువాత జూట్ మిల్లులు దెబ్బతిన్నాయి. రాష్ట్రంలో గల జూట్ మిల్లుల్లో ఏలూరులో ఉన్న ఈస్ట్ ఇండియా జూట్ మిల్లు తప్ప, మిగతా మిల్లులన్నింటిలోనూ ఇవే సమస్యలున్నాయి. దీనికి సంబంధించినంతవరకు పరిశ్రమల శాఖ వారితో నేను ఒక సమావేశం ఏర్పాటుచేసి, ఫ్యాక్టరీ తెరిపించడానికి ప్రయత్నం చేయడం జరిగింది. కార్మిక శాఖ మంత్రిగారు కూడ దీనికొరకు రెండుసార్లు ప్రయత్నం చేశారు. లే అవుట్ ఎందుకు చేశారని ప్రశిస్తూ, ప్రాసిక్యూషన్ నోటీస్ ఇవ్వబడ్డది. ఆ తరువాత ఇందులో ఎవరికైనా ఆసక్తి ఉన్నదా అని కూడ విచారించడం జరిగింది. ఏలూరులో గల ఈస్ట్ ఇండియా కమర్షియల్ కంపెనీ వారికి ఆసక్తి ఉన్నదంటే, వారిని పిలిచి, మాట్లాడటం జరిగింది. ఈ బి.ఐ.ఎఫ్.ఆర్. కేసులో ప్రభుత్వం తరఫున, సేల్స్‌టాక్స్ బాకీల్లోనూ, విద్యుత్ ఛార్జీల బాకీల్లోనూ డిఫర్డ్ పేమెంట్ కొరకు ఒప్పుకొనే సాధారణ రాయితీలు. ఈ రెండు రాయితీలు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చేవి. ఏదైనా పీనల్ ఇంటెరెస్ట్ ఉంటే, దానిని వేవ్ చేయడానికి కూడ సౌకర్యం ఉన్నది అధ్యక్షా. కాని ఐ.డి.బి.ఐ. ముందు ఎవరూ అయినా ప్రణాళికా పెట్టి, ఐ.డి.బి.ఐ. వాళ్లతో ఒప్పించుకొని, తెచ్చుకొన్నట్లయితే, రాష్ట్ర ప్రభుత్వం నుండి ఈ రాయితీలు ఇవ్వడానికి ఏ మాత్రం వెనుకాడబోము. ఈ విధంగా ఇంతకుముందు కొన్ని ఫ్యాక్టరీలకు ఇవ్వడం జరిగింది. ఈ జూట్‌మిల్లు విషయంలో యజమాని అశ్రద్ధవున్నదని మీకు తెలుసు వాళ్లు ఐ.డి.బి.ఐ. ముందు ప్రణాళికను పెట్టడంలో ఏ మాత్రం శ్రద్ధ చూపడం లేదు. దీనికి ఏమైనా మార్గం ఉన్నట్లయితే, దానిని కార్మిక శాఖ మంత్రి దృష్టికి గాని, నా దృష్టికి గాని తీసుకొనివచ్చినట్లయితే, మేము చాల సానుభూతితో పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ సిహెచ్. జయరాంబాబు:- అధ్యక్షా, ఈ మిల్లు యజమాని పి.ఎఫ్. క్రింద 3 కోట్ల రూపాయలు బాకీ ఉన్నాడు. మరి ఆ పి.ఎఫ్.ను వసూలుచేసి, కార్మికులకు ఇప్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొంటుందా? లేదా?

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- అధ్యక్షా, బి.ఐ.ఎఫ్.ఆర్. జరిగినన్ని రోజులు మా ఆఫీసర్స్ వెళ్లారు. ఐ.డి.బి.ఐ. ప్లాన్ తయారుచేసే ప్రతి తేదీకి వెళ్లవలసిన అవసరం లేదు. కనుక పోవడం లేదు. మళ్లీ వాళ్లు ఒక ప్రణాళికను ఇచ్చిన తరువాత, దాని మీద మంచి చెడ్డలు చూడడానికి, ప్రభుత్వం ఆ ప్రణాళికలో కొన్ని రాయితీలు అడుగడానికి వెళతారు. ఇప్పుడు పోవడం వృథా అని పోలేదు. ప్రతి హియరింగ్‌కి పోతూవచ్చారు. ఐ.డి.బి.ఐ. ప్రపోజల్ ఇవ్వగానే బి.ఐ.ఎఫ్.ఆర్. ముందు ఆఫీసర్లు హాజరయి, ప్రభుత్వం ఇచ్చే రాయితీలన్నీ ఇస్తారు.

## సభా కార్యక్రమము

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్ కావాలంటారా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- కావాలనే చెబుతున్నాము అధ్యక్షా. జీరో అవర్ కావాలండీ.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- 304 అయ్యాక, జీరో అవర్ ఇవ్వండి అధ్యక్షా.

(తెలుగుదేశం పార్టీ ఇతర ప్రతిపక్షాల గౌరవ సభ్యులనుండి అభ్యంతరం)

శ్రీ జి.కె. రెడ్డి (నెల్లూరు):- ఈ రోజు తెలంగాణా, రాయలసీమ సమస్యల గురించి చర్చ ఉంది కాబట్టి, ఈ రోజు జీరో అవర్, 304 వాయిదా వేస్తే బాగుంటుందని నేను నిన్న మీ ద్వారా సభ్యులందరికీ మనవిచేయడం జరిగింది. కాబట్టి దానిని ఒకసారి పరిశీలించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, మాదాల జానకీరాం గురించి 304 అడ్మిట్ చేయమని నోటీసు ఇచ్చాము.

Mr. Speaker:- It is under consideration. I am going to post it in this week. I will have to look into the matter.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, మీరు ఎప్పుడు చేస్తారో చెప్పండి.

మిస్టర్ స్పీకర్:- నేను చెప్పాను కదా! నేను ఛాంబర్‌కి వెళ్ళి, లిస్ట్ తెప్పించుకొని చెబుతాను.

(అంతరాయము)

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, దయచేసి అర్థం చేసుకోండి. ఆ మంత్రిగారు వచ్చి దీనిని ఖండించడం కాని, అతని తరఫున ముఖ్యమంత్రి ఈ హౌస్‌లో స్టేట్‌మెంట్ చేయడం గాని చేయలేదు. పేపర్ స్టేట్‌మెంట్స్ ఏమి రాలేదు. మంత్రిగారు ఇక్కడ లేరు. ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు రావాలి. మీరు అయినా దయచేసి 304 నోటీస్‌ను పోస్ట్ చేయండి.

Mr. Speaker:- I will definitely look into the matter. రెండు మూడు రోజుల్లో పోస్ట్ చేయడానికి ప్రయత్నిస్తాను.

శ్రీ ఎన్. శివరామకృష్ణ ప్రసాద్ (మాచెర్ల):- అధ్యక్షా, గురజాల నియోజక 10.30 వర్గంలో తేలుకొండ గ్రామంలో 25 మంది కాంగ్రెసు కార్యకర్తలు బాంబులతో భీభత్సం ఉ. సృష్టించగా, తెలుగుదేశం కార్యకర్త బత్తుల గురవయ్య భయపడి ప్రెసిడెంటు గారింట్లో దాక్కుంటే అతనిని గండ్రగొడ్డళ్ళతో, కత్తులతో ముక్కలుగా నరికేశారు. అట్లాగే మాచెర్ల నియోజకవర్గం దుర్గిమండలంలో సింగు బసవయ్య అనే అతనిని కాంగ్రెసు కార్యకర్తలు నరికేశారు. కొత్తగా అక్కడ పోలీసు సబ్-డివిజన్ పెట్టారు. డి.ఎస్.పి.గారు అవినీతితో సర్యైన న్యాయం చేయ్యడం లేదు. దానిని డి.జి.పి. గారితో చెబితే కూడ ఒక సిన్సియర్ ఆఫీసరును వేయాలంటే ఆయన నవ్వేరు. అట్లాగే అవినీతి జరుగుతోందని సబ్-డివిజన్ పెట్టాక కూడ గురజాల నియోజకవర్గంలో కార్యకర్తలు చంపుతున్నారని చెబితే ఎస్.పి.గారు ఎ.సి.బి. వాళ్ళకి పట్టించండి అని చెబుతున్నారు. అక్కడ సబ్-డివిజన్ పెట్టినప్పటినుంచి న్యాయం జరగడంలేదు. కాబట్టి హోం మినిస్టరుగారు సర్యైన న్యాయం చేయవలసినదిగా కోరుతున్నాను. ముద్దాయిలను వెంటనే అరెస్టు చేయాలని కూడ మనవిచేస్తున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:- మాచెర్ల నియోజకవర్గంలో యిలాంటివి తరచుగా జరుగుతున్నాయి సార్.

శ్రీ టి. సీతారాం (ఆమదాలవలస):- తెలుగుదేశం కార్యకర్తలని నరుకుతున్నారు సార్.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- నేను నోట్‌చేసుకున్నాను సార్. ఇప్పుడు సమయం వృథా చేసే బదులు డిమాండ్సు మీద చర్చ జరగనిస్తే.... డిమాండ్సులో అడిగితే తప్పకుండా సమాధానం చెబుతాను. లేదా నోటీసు యిస్తే అయినా సమాధానం చెబుతాను. నేను నోట్ చేసుకున్నాను అధ్యక్షా. గతంలో 7 సంవత్సరాలు అపోజిషనులో వున్నాను. తమరూ ఉన్నారు. జీరో అవర్‌లో ఎప్పుడైనా మంత్రి లేచి సమాధానం చెప్పడం ఉందా? ఒక్కొక్క మారు ఒక్కొక్క సాంప్రదాయం రాదు.

మిస్టర్ స్పీకర్:- నోట్ చేసుకొని సమాచారం తెప్పించండి.

(అంతరాయము)

He will take action. Better to get it by tomorrow. మైసూరారెడ్డిగారు, మీరు రేపు, ఎల్లుండి వరకు సమాచారం తెప్పించి ఎవరికీ యిబ్బంది లేకుండా చూడండి?

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్):- అధ్యక్షా, రాష్ట్రంలో 345 సెకండరీ పాఠశాలలు పనిచేస్తున్నాయి. 1500 మంది వృత్తి విద్యా ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. వాళ్ళకి పార్టుటైమర్లు అని, ఇన్‌స్ట్రక్టర్లు అని బిరుదు యిచ్చి పూర్తి కాలం పని చేయించుకుంటూ నెలకు 600 రూపాయలు యిస్తున్నారు. ఇది బొండెడ్ లేబరు సిస్టం. నేను కోరేది అసలు ఆ ఉద్యోగాలను స్థిరీకరించి, నెలకడలేని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీవనప్రమాణాలను దృష్టిలో ఉంచుకుని జీవనభృతి నెలకు 1500 లకు పెంచాలని మంత్రిగారిని కోరుతున్నాను. వెంటనే దీన్ని గురించి చర్యలు తీసుకుని ఈ బాండెడ్ లేబరును విముక్తి చేయాలని కోరుతున్నాను. దయచేసి విద్యాశాఖామంత్రి కనీసం సానుభూతితో అయినా వెంటనే చర్యతీసుకోవాలి. నోట్ చేసుకుంటున్నారా, లేదా?

ప్రాథమిక, మాధ్యమిక విద్యాశాఖామంత్రి (డా.పి.వి. రంగారావు):- అధ్యక్షా, నోట్ చేసుకోవడమే కాకుండా ప్రభుత్వం చాలా సానుభూతితో దీనిని పరిశీలిస్తున్నది. మీరు చెప్పిన ట్రైనర్సు అందరికీ 600 రూపాయల చొప్పున యివ్వడం బాగాలేదని కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేకంగా ఒక విజ్ఞాపన చేయడం జరిగింది. ఇది పూర్తిగా కేంద్ర ప్రభుత్వ సాయంతో ఏర్పాటుచేసింది కనుక వారు ఈ అభ్యర్థనను అంగీకరిస్తే తప్పకుండా వారికి సహాయం చేయడానికి ప్రయత్నం జరుగుతుంది.

శ్రీ కె. బొజ్జి (భద్రాచలం):- ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గంలో దమ్మపేట మండలంలో రెసిడెన్షియల్ స్కూలు వుంది. అక్కడంతా ఎస్.టి. విద్యార్థులు 550 మంది ఉన్నారు. ఆగస్టు 23వ తారీఖున అక్కడ లాఠీ ఛార్జి జరిగింది. దమ్మపేట మండలంలో రెసిడెన్షియల్ స్కూలు విద్యార్థులు కోరిందేమంటే మాకు మంచినీరు లేదు,

కరెంటు లేదు, పుస్తకాలు లేవు, పంతుళ్ళు చదువు చెప్పడం లేదు; వారు బైట తిరుగుతూ వుంటారు అని. అలా చెప్పినందువల్ల 23 నాడు 550 మందిని భీభత్సంగా చెల్లాచెదురుగా కొట్టి, అడవుల పాలు జేసి, ఈ నేరం పూడ్చుకోవడం కోసం ప్రిన్సిపాలుగారు, ఎస్.ఐ.గారు దగ్గరుండి ఆ పాకకు పెట్రోలు పోసి నిప్పంటించి తగులబెట్టి, యిప్పుడు అది బర్నింగు కేసుగాచేసి ఆరుగురు విద్యార్థులకు టి.సి.లు యిచ్చి పంపించేసారు. కిషన్ అనే పిల్లవాడి 10.40 మీద బర్నింగ్ కేసుపెట్టి బెయిలు కండిషన్ మీద విడుదల చేశారు. ఈ రకంగా ఎందుకు ఉ. చేయవలసి వచ్చింది. ట్రైబల్ ఫండ్స్‌తో స్కూలు నడుపుతూ, ఈ విధంగా చేస్తున్నారు. మొత్తం 16 మంది టీచర్లు ఉన్నారు. పోయిన సంవత్సరం భాస్కరరెడ్డి అనే ఆయన ప్రిన్సిపాల్‌గా ఉండగా ఆయనను అక్కడనుండి ట్రాన్స్‌ఫర్ చేసివేసి స్వామి అనే హెడ్‌మాస్టర్ ప్రిన్సిపాల్‌గా జాయిన్ అయ్యారు. ఈ 16 మంది టీచర్లు కలిసి, లంబాడీ పిల్లలకు, కోయ పిల్లలకు మధ్య కులబేధాలు పుట్టించి, ఈ రెంటినీ గవర్నమెంట్ ఎస్.టి.గా నమోదు చేసినా, అక్కడ వాళ్ళు రాజకీయం చేసి వాళ్ళను వాడుకొని, రెచ్చగొట్టి అన్యాయం చేస్తున్నారు. ముఖ్యంగా మంచినీరు, కరెంటు, పుస్తకాలు అని అడిగితే వారిని చెల్లాచెదరు చేయడానికి ఏమి జరిగిందంటే వాళ్ళ గురించి పోలీసు వచ్చి లాఠీచార్జి చేసిన తరువాత పెట్రోలు పెట్టి పాకను తగులబెట్టించాడు ప్రిన్సిపాల్. దీనిని బర్నింగ్‌కేసుగా పెట్టి ఎస్.ఐ. ఈ విధంగా చేయాలని చెప్పి చేయించి పిల్లల మీద కేసు పెట్టించాడు. కూర్చోడానికి బెంచీలు లేవు. ఫర్నిచర్ లేదు. గవర్నమెంట్ రెండు లక్షలు ఖర్చుపెట్టి టేకు చెక్కలు యిస్తే మూడు రోజులలో పంచుకున్నారు. కుర్చీలు, బెంచీలు పంచుకొని. పచ్చిమామిడి చెక్కలు తెచ్చి వాళ్ళు చేస్తే, టేకు చెక్కలు ఏమయినాయని అంటే హాస్టల్ టేకు అట్లాగే వుంటుంది మామిడి చెక్క కాదని పిల్లలకు చెప్పడం, ఆ పిల్లలు కోపానికి రావడం, ఆ విధంగా పోలీసు లను పిలవడం జరిగింది. ఈ కేసులో ఎస్.ఐ.టి. బాబురావు అనే ఆయన సారా లారీలు ఆపి డబ్బులు అడుక్కునే ఎస్.ఐ., డి.ఎస్.పి. బాబయ్య జిల్లా మంత్రిగారి పేరు చెప్పుకొని – ఫిబ్రవరి 4వ తేదీన కరెంటు షాక్ యిస్తే ఏడుగురిలో ఒకడు చచ్చిపోయాడు. ఆరుగురు ఇంకా తేరుకోలేదు. అలాంటి పోలీస్ ఆఫీసర్ అన్యాయంగా ఈ గిరిజన పిల్లలను అధోగతి పాలు చేసాడు. కాబట్టి ఈ విషయంలో వెంటనే న్యాయం జరగాలి. ఆ పంతులుగారు ఉంటే ఈ గిరిజనులకు విద్యరాదు. ట్రైబల్ ఫండ్స్ తింటూ, కోయ లంజాకొడుకులకు చదువు ఎందుకు? గొడ్లను కాసుకునే వాళ్ళు, మీకు అన్నం పెడ్తుంది కాక మీ దగ్గర కూర్చొని చదువు చెబుతానా అని ఈ విధంగా అంటున్నాడు. గవర్నమెంట్ యిచ్చే బియ్యం పిల్లలకు పెట్టకుండా బస్తాలకొద్దీ తిని, వాళ్ళను నాశనం చేస్తున్నారు. వెంటనే ఎస్.ఐ. మీద చర్య తీసుకోవాలి. డి.ఎస్.పి. మీద చర్య తీసుకోవాలి. ట్రైబల్ ఫండ్స్ తింటూ ట్రైబల్స్‌ను ఈ విధంగా ఏడ్పించడం మంచిది కాదు. దీనికి సమాధానం హోం మినిస్టరుగారు చెప్పాలి, విద్యామంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

---

Mr. Speaker:- The Minister for Tribal Welfare will note it and take necessary action. Sri M. Narasimha Reddy noted the points. He will do justice in this regard. మీకు సమాధానం రావాలని ఇనస్ట్రక్షన్స్ యిచ్చాను. I have already said it. I have already told to do justice.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- తమరు స్పందించి ఇనస్ట్రిక్షన్స్ యిచ్చినందుకు ధన్య వాదాలు. ఆయన గిరిజనుడు. గిరిజనులపై జరిగే అన్యాయం చెప్పారు. దయచేసి, ఇప్పటి కిప్పుడు చెప్పమనడంలేదు. గిరిజన మంత్రిగారిని, పోలీసు మంత్రిగారిని, ఇన్ఫర్మేషన్ తెప్పించుకొని కనీసం రేపయినా చెప్పమనండి.

Mr. Speaker:- I hve already said it. I have already told to do justice. The matter is over.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- మీరు చెప్పమంటే చెబుతాను. లేకుంటే లేదు అధ్యక్షా. నాదగ్గర ఇన్ఫర్మేషన్ ఉంది కాబట్టి చెబుతానన్నాను. లేకుంటే ఎందుకు చెబుతాను?

మిస్టర్ స్పీకర్:- రేపటికి సమాధానం చెప్పండి. ఈ విషయాన్ని ఇక్కడితో వదిలి వేద్దాము. Let him get much information.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఇన్ఫర్మేషన్ ఉన్నా దుర్మహార్గమా సార్? The Hon'ble Speaker is so kind enough to provide us with the opportunity. I am on a Point of Order. ఈ అంశం పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవదీసే ఈ అంశం ప్రస్తావించవలసిన ప్రాముఖ్యతగల అంశం. దీంట్లో శాసనసభ గౌరవానికి భంగం కలిగించే రీతిగా మంత్రిగారి ప్రవర్తన, మంత్రిగారి మీద వచ్చిన ఆరోపణలు ఉన్నాయి కాబట్టి పాయింట్ ఆఫ్ ఆర్డర్, నైతిక విలువలను పరిరక్షించడం కోసం శాసనసభలో ప్రజాస్వామిక, మౌళిక విలువలను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉంది. ఈ అంశాన్ని సావధానంగా వినాలని మనవిచేస్తున్నాను. మాదాల జానికరాంగారికి వచ్చిన పరిస్థితి. వారికే గాదు. ప్రతిపక్ష సభ్యులకు వచ్చినా కూడా, అందరికీ తలు వంచుకోవాల్సిన సమస్య ఈనాడు ఈ శాసనసభలో మాదాల జానకీరాం, గనుల శాఖమంత్రి, ఈ మంత్రిపైన బెంగుళూరు సి.బి.ఐ. వాళ్ళు ఇన్వెస్టిగేషన్ చేసి, ఎఫ్.ఐ.ఆర దాఖలు చేసి, గత రెండు సంవత్సరాల నుండీ రాష్ట్ర ప్రభుత్వ పర్మిషన్ కోసం కేవలం మాదాల జానకిరాం He is accused in the criminal case. He is also accused in three cases which are pending before the Additional Sesisons Judge in Bangalore. The State Government has refused to give permission to C.B.I. Is it not an insult for the people of A.P.? దీనికోసం పర్మిషన్ తీసుకుంటే, సి.బి.సి.ఐ.డి. రెఫ్యూజ్ చేయడం వలన వాళ్ళు ఢిల్లీ అథారిటీస్‌ను అప్రోచ్ అయి మేము ఇన్వెస్టిగేషన్ చేయలేక పోతున్నాము. We are unable to interrogate the concerned Minister who is involved in the misappropriation of crores of rupees. అని వాళ్ళు సెంట్రల్ గవర్నమెంటుకు రాస్తే ఇంతవరకు జవాబు లేదు. రాష్ట్ర ప్రభుత్వానికి; రాష్ట్ర పోలీసు యంత్రాంగానికి దరఖాస్తు యిచ్చినా కూడా ఖాతరు చేయడంలేదు. ఎఫ్.ఐ.ఆర్.లో విజయా బ్యాంకులో డబ్బులు 4 కోట్ల రూపాయలు వారు మిస్‌ఎప్రోప్రి యేట్ చేశారు. దండుకున్నారని అభియోగం. ఇంతేకాకుండా షోలాపూర్‌లో వున్న బ్యాంకులో 20 కోట్ల రూపాయలు నాబార్డ్‌కు చెందిన ఎమవుంట్ ఇతను, సాయిబాబా అని

ఎ.పి. గెస్ట్‌హౌస్‌లో ఉండే అతను, ఇంకో ఫిలిమ్ ప్రొడ్యూసర్ రూ. 20 కోట్లు తీసుకున్నారు. నాబార్డ్‌కు సంవత్సరానికి పౌల్ట్రీ ఫారమ్ పెట్టడానికి ఇంత డబ్బు సరిపోతుంది. దీనిని వీరు వాడుకున్నారు. ఆ బ్యాంక్ మేనేజరు ఆత్మహత్య చేసుకున్నారు. బెంగుళూరు వాళ్లు సి.బి.ఐ. ఇన్వెస్టిగేషన్ చేస్తే You are not giving permission. మరి ఎం.ఎల్.ఏ.ల మీద కేసులు విత్‌డ్రా చేసుకొని వారిని ప్రొటెక్టు చేస్తున్నారు. మర్డర్ కేసులు ఉన్న వాళ్లమీద కూడా విత్‌డ్రా చేసుకున్నారు. ఊరుకున్నారు. మరి గనుల శాఖమంత్రి, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించవలసిన మంత్రి..... He has been *** for the last four days. He is not only *** but also....

Mr. Speaker:- No. He might have gone after taking permission.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మరి కృష్ణ పుష్కరాలకు పోయారంటే ఒప్పుకుంటాను, వారికి పుణ్యం వస్తుందంటే ఒప్పుకుంటాను సార్. I am telling that he is *** because I have got information. I am having the information that he has been *** by the C.B.I. ఈ శాసనసభలో ఒక మంత్రి మీద ఇటు వంటి అభియోగం ఉంది. మూడు ఎఫ్.ఐ.ఆర్.లు బెంగుళూరు సెషన్స్ కోర్టులో పెండింగ్‌లో వున్న తరువాత కూడా ఉద్వాసన యివ్వకపోతే, ఈ రాష్ట్ర ప్రభుత్వంలో కంటిన్యూ అయితే ప్రజలకు, శాసనసభలో అవినీతిపరులైన మంత్రి ఉంటే, శాసనసభలో శాసనసభ్యుడిగా ఉండ డానికి తలవంచుకోవాల్సిన పరిస్థితి ప్రజలలో ఉంది. మీద్వారా కోరుతున్నాను. వెంటనే ముఖ్యమంత్రిగారు రావాలి, బహుశా వారి ఛాంబర్‌లో తాపీగా కూర్చొని వింటుంటారు. వారు వెంటనే శాసనసభలోకి వచ్చి మంత్రిగారిని తన క్యాబినెట నుండి డిస్మిస్ చేస్తున్నట్లుగా చెబితేనే ఈనాడు ప్రభుత్వం మీద కాని, ప్రజలలో శాసనసభ్యుల మీద గౌరవం ప్రజలలో నాలుగు కాలల పాటు నిలవాలంటే ఇటువంటి చర్యతీసుకోవాల్సిన అవసరం ఉంది. అధ్యక్షా, 10.: 304 మీద ఇంతకుముందు గౌరవనీయులు విద్యాధరరావుగారు చెప్పారు. 304 వచ్చేసరికి ఉ. ఆలస్యం అవుతుంది. 304లో చర్చించవలసిన అవసరం లేదు. ఏ మేరకు దుర్వినియోగం చేసినాడు, ఏ బ్యాంకులో డబ్బులు పెట్టుకున్నాడు అని పోస్ట్‌మార్టం చెయ్యాల్సినటువంటి నీచ స్థాయికి రావలసిన అవసరంలేదు. ప్రభుత్వపరంగా ఒక స్టేట్‌మెంట్ ఇచ్చి, వెంటనే, మంత్రిని బర్తరఫ్ చేస్తున్నారని చెబితే తప్ప, మంత్రిగారి చేతిలో గనులు ఉన్నాయి, మణులు వున్నాయి అధ్యక్షా, మరి ప్రొటెక్షనే కాదు.

మిస్టర్ స్పీకర్:- మీరు దాని గురించి చెప్పుకుపోతే, మరి నేను ఎప్పుడు చెప్పాలి? ఆఖరు దానికి 20 నిముషాలు మీరే చెబితే, నేను సమాధానం ఎప్పుడు చెప్పించను? మీ జీరో అవర్ అయిపోయింది. కూర్చోండి, నేను చెబుతాను.

Sri D.K. Samarasimha Reddy:- I am not intervening. ఇప్పుడు గౌరవ సభ్యులు ఇంకొక అమాత్యవర్యుని గురించి సభలో ప్రస్తావించారు. వారికి హక్కు

*** Expunged as ordered by the Chair.

ఉంది, జీరో అవర్‌లో ప్రస్తావించడానికి. లేకపోతే, 304 నోటీసు ఇవ్వడానికి, దానిని మేము కాదు అనడం లేదు కాని ప్రస్తావన అనే నెపంతో అన్‌వాంటెడ్ వర్డ్స్, రికార్డులో దొర్లితే బాగుండదు అధ్యక్షా. ఇప్పుడు గౌరవ సభ్యుని వాళ్ళ గురించి వేరే విషయాన్ని ఏద్కైనా చెప్పమనండి గాని మినిస్టర్ *** అయినాడని ఒకటి, తరువాత *** అయినాడని చెప్పడం ఒకటి. That is all not proper. They are not in good spirit. Kindly expunge those things from the records.

Mr. Speaker:- Now, let me tell. మీరు అడిగిన దానికి సమాధానం నా దగ్గర కూర్చునప్పుడు జీరో అవర్‌ను 4 సార్లు యుటిలైజ్ చెయ్యవలసిన అవసరం లేదు.. లెట్ మి టెల్ - జీరో అవర్ అంటారు, దాన్లో ఇది కావాలంటారు....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, మీరు స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

మిస్టర్ స్పీకర్:- మీరు ఒక్క నిముషం ఆగండి. మీరు స్టేట్‌మెంట్ ఇచ్చినా - మీరు ఇవ్వాలన్న డిమాండు చేయకుండా, 17వ తారీఖు వరకు పర్మిషన్ తీసుకుని పోయినారు కనుక *** అని రానేకూడదు. *** అనే పదం నేను ఎక్స్‌పంజ్ చేస్తున్నాను. *** లేకుండా పర్మిషన్ ఇచ్చారు అని అడిగితే వేరే ఉండేది, రెండోది - ఎస్, 17వ తారీఖు వరకు ఇంతకుముందు 8 రోజులు క్రిందనే అప్లైచేసి తీసుకున్నారు - రెండోది వినండి - మీకు వినే అలవాటు లేకుంటే ఏమి చేస్తాము? He is coming on 18th instant.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, నాకు తెలుసు సార్, కేస్ నాకు తెలుసు కూడా, ఆ విషయం చెప్పారు. అధ్యక్షా, ఈ శాసనసభ స్పీకరుగారికి నేను ఏద్రి ఆపాదించ దలచుకోలేదు కాబట్టి నేను మెన్షన్ చేయలేదు. నాకు తెలుసు అధ్యక్షా, మీరు వినండి సార్.

మిస్టర్ స్పీకర్:- వింటున్నాను, ఎంతసేపు?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మీరు - మీ స్థానంయొక్క గౌరవం కాపాడవలసిన అవసరం కూడా నాకు ఉంది సర్. అధ్యక్షా పేపర్‌లో స్టేట్‌మెంట్ కాదు, మూడు కేసులు....

మిస్టర్ స్పీకర్:- ఐ నో....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, కోర్టులో దాఖలైన తరువాత.... 3 కేసులు జీరో అవర్ కాదు - పాయింట్ ఆఫ్ ఆర్డర్ - శాసనసభ కార్యక్రమాలు న్యాయానికి నడవడానికి వీలు లేదు మంత్రి బర్తరఫ్ అయ్యేంతవరకు.

మిస్టర్ స్పీకర్:- కాదు - అంటున్నాను. ఎందుకంటే శాసనసభ నా చేతిలో ఉంది కాబట్టి...

*** Expunged as ordered by the Chair.

Sri Ch. Vidyasagar Rao:- He has misguided the Hon'ble Speaker. He has obtained permission only to evade the ***

Mr. Speaker:- How can you say 'mis-guided'? Whatever you say is correct?

Sri Ch. Vidyasagar Rao:- Definitely. I have got information. Let me submit it.

Mr. Speaker:- No.

Sri Ch. Vidyasagar Rao:- When the police are trying to apprehend the Hon'ble Minister he has obtained permission from you.

Mr. Speaker:- No. It is not correct. పర్మిషన్ తీసుకున్నది కేసు రాకముందే. పేపర్లలో వచ్చి మీరు అడగకముందే తీసుకున్నారు.

Sri Ch. Vidyasagar Rao:- It has facilitated the Minister to evade the ***

Mr. Speaker:- Simply because cases are pending in the courts.

Sri Ch. Vidyasagar Rao:- Sir, let me complete. It amounted that he has *** with the permission of the Hon'ble Speaker. It is a very serious issue.

మిస్టర్ స్పీకర్:- మీరు మాట్లాడిందే అంటే లాభం లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఇది స్టేట్ గవర్నమెంటు అధ్యక్షా. రాష్ట్ర పోలీసు అధికారుల పర్మిషన్ ఎందుకు రెఫ్యూజ్ చేసినారు సార్? రాష్ట్ర ముఖ్యమంత్రిగాని, రాష్ట్ర అధికారులు గాని, మీరు ఏ విధంగా ప్రొటెక్ట్ చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌కు ఆన్సర్స్ లేవు అని తెలిసి, జీరో అవర్‌లో పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేదని తెలిసి - ఐ హావ్ ఎలౌడ్ 304, నేను ఇప్పుడు చెబుతాను.

*** Expunged as ordered by the Chair.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమిటంటే ఇప్పుడు చెబుతామని చెప్పారు సార్. I do not give any credence to participating in the discusison under 304.

మిస్టర్ స్పీకర్:- బయట జరిగినదానికి మీరు ఏమి చెబుతారు, నెవ్వర్ ఈజ్ ది లిస్ట్. నేను - మీరు కోర్టులో ఉన్నదానిని *** అన్న పదాలు, అనవసరంగా ఈ *** అన్న పదాలు నేను ఎక్స్‌పంజ్ చేస్తున్నాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మీ దగ్గర పర్మిషన్ తీసుకుని పోయినాడు మంత్రిగారు. 304 వలన ఏమౌతుంది అంటే, రెండు మూడు రోజులు గడచిన తరువాత He can obtain some orders from the Court. It also amounted to facilitate the Minister to obtain apropriate orders from the Court. But the thing is how can he take shelter from the Court? How can he take shelter? How can he misuse the powers of the Hon'ble Speaker? సర్, మిమ్మలను నేను నొప్పించడానికి కాదు సర్.

Mr. Speaker:- I am not going to allow anything. మీరు జీరో అవర్‌లో ఆర్గ్యూ చేసుకుంటూ కూర్చుంటే, మిగతా వాళ్ళకు ఎట్లా నడుస్తుందండీ? తెలంగాణా ఇస్యూ మీద ఇంటరెస్టు లేదు, జీరో అవర్ అనే, జీరో అవర్ మెయిన్‌టెయిన్ చేయండి, ఎందుకు ఇస్తారండీ? జీరో అవర్‌లో స్టేట్‌మెంటు ఎందుకు ఇస్తారు?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- సర్, స్టేట్‌మెంట్ కాదు. అధ్యక్షా, తెలుగుదేశం పార్టీకి చెందిన సోదరులు 304 ఇస్తున్నారు అధ్యక్షా, నాకు అభ్యంతరం లేదు. తెలుగు దేశం పార్టీ శాసనసభ్యులు, నాగేశ్వరరావుగారు....

మిస్టర్ స్పీకర్:- ఆయన ఇచ్చినా, మీరు ఇచ్చినా, 304 నా చేతిలో ఉంది. వారు ఇస్తే, 304 నేను చూసి చెబుతున్నాను. ఎట్లా అండి? మీరు ఏది పడితే అది అడిగి స్టేట్ మెంటు అంటే హౌ కెన్? ఎందుకండి, మీరు అడగండి. మీకు ఇవి తెలుస్తే, ఈ దేశం బాగుపడుతుంది. అన్నీ మీకే తెలుసు, ఎవరికి తెలవదు అనుకొంటే ఎట్లా? ఐ యాం నాట్ ఎలవింగ్ ఎనీబడీ. హి హేజ్ నో రైట్. నేను ఎవరికి ఇవ్వను, జీరో అవర్‌లో. అడిగినాక జీరో అవర్‌లో మీకు ఛాన్సు వచ్చి, ఏమి తీసుకుంటే అది తీసుకుంటాను.

(ఇంటరప్షన్స్)

జీరో అవర్ ఉంది. ఓ సూత్రం లేదు, ఒక రూలూ లేదు. దానికి సమాధానం కావాలి, నా ఇష్టం వచ్చినప్పుడు అడుగుతానంటే? వాటీజ్ దిస్? విఠల్‌రెడ్డిగారు, మిమ్మలను నేను మాట్లాడక ముందు మీరు లేచి మాట్లాడి, దుర్వినియోగం చేశారు. ముందు మీరు

*** Expunged as ordered by the Chair.

కూర్చోండి···· మొదలు మీరు కూర్చోండి· మిగతా వాళ్ళకు చెప్పవచ్చు· నా దగ్గర రూలు లేకుండా మిగతా వాళ్ళకు ఏమి నేర్పుతాను?

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- అధ్యక్షా, నాకు మైకు ఉంది, మాట్లాడలేక పోతున్నారు సర్····

మిస్టర్ స్పీకర్:- చాలా ఉత్తమం· ఏది మాట్లాడాలో, అది మాట్లాడితే నయం·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- సర్, నేను ఒకటే అనుకున్నాను సర్· మా పార్టీ ప్రకారం, మాకు కోడ్ ఆఫ్ కాండక్టు ఉంది· We cannot go to the Podium. We cannot stall the proceedings. కానీ ఒకటేమో అనుకున్నాను సర్· స్పీకర్‌గారిని నొప్పించకుండా, ప్రభుత్వంతో ఎస్యూరెన్స్ తీసుకోవాలి· ఇది కేవలం నాకు కాదు, మీకు కాదు· అందరికి సంబంధించింది సర్· 304 క్రింద గౌరవ సభ్యులు వెంకటేశ్వరరావుగారు, విఠల్‌రెడ్డిగారు ఇచ్చినారు· 304లో మీరు అందరికి ఇచ్చినప్పటికీ, నేను కోరుతున్నాను సర్, నేను ప్రార్థిస్తున్నాను· 304 లేట్ అవుతుంది· అంతవరకు, ఇట్ కెనాట్ బి టాలరేటెడ్· ఇప్పుడు ఇమ్మీడియట్‌లీ····

Mr. Speaker:- Vidyasagara Rao garu, hear me. I am not allowing anything now. You can discuss under 304.

Sri Ch. Vidyasagara Rao:- Pending 304 immediately, you have to take action. You can suspend 304.

మిస్టర్ స్పీకర్:- 304 మీరు ఇస్తే సస్పెండు చేస్తారు. మీరు సస్పెండు చెయ్యాలంటే, చేసి పారేస్తారు·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- మినిస్టర్ మస్ట్ బి డిస్‌మిస్డ్ అండి· Pending 304 discussion, he has to be suspended first. Minister must be dismissed. What is this?

మిస్టర్ స్పీకర్:- మీరు వినండి విద్యాసాగరరావుగారు· నా ఛాంబర్‌లోకి పోయి···

(ఇంటరప్షన్)

యు కెనాట్ డైరక్ట్‌లీ స్పీక్ విత్ ది మెంబర్స్· దీనిని 304 ఎప్పుడు అడ్మిట్ చెయ్యాలని? ఛాన్స్ అన్నా ఇవ్వాలి·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- 304 ఇవ్వద్దండి· I am not going to 304. At this point of time, what is the stand of the Government?

మిస్టర్ స్పీకర్:- మీరు ఇప్పుడు చెప్పారు, నేను చీఫ్ మినిస్టర్‌గారిని కూడా అడిగి, ఇట్లావచ్చింది అని అడగాలి కాని మీరు జీరో అవర్‌లో డిమాండు చేస్తే ఛాన్సు రాదు. I will look into it.

(Interruption)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం, బెంగుళూరు అధికారులు మేము ఆయనను ఇంటరాగేట్ చేస్తామంటే, మీరు పర్మిషన్ ఇవ్వకపోతే, అది ఎంత నీచమైన విషయం? హౌ కెన్ యు టాలరేట్ దిస్?

Mr. Speaker:- Not to stall the proceedings....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మేము అవినీతి మంత్రి మీద చర్య తీసుకుంటాము, పదవీచ్యుతుడ్ని చేస్తున్నాను అంటే ఊరుకుంటాము సర్, సి.ఎం.గారిని రమ్మనండి. కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్.... అయ్యా సమరసింహారెడ్డిగారు....

(అంతరాయము)

అధ్యక్షా, ఈ జాయింట్ రెస్పాన్సిబిలిటీ అని ఎప్పుడు అంటారు? అధ్యక్షా మీ రెస్పాన్సిబిలిటీ ఏమిటి?

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్:- కూర్చోండి, నేను చర్యతీసుకుంటాను, మాట్లాడతాను, 304 రేపో, ఎల్లుండో ఎడ్మిట్ చేసేది చేస్తాను, - నాట్ టు మేక్ సచ్ థింగ్స్.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మీరు దయచేసి మీ అధికారం ఉపయోగించి....

మిస్టర్ స్పీకర్:- నేను ఒకటి చెబుతాను వినండి. యు నో రూల్ 281? నేను మైకు ఇచ్చేముందు మీరు నాది వినాలి. మీరు సీట్లో కూర్చోండి, నేను వింటాను. మీరు
1.00 నాకు నోటీస్ ఇవ్వకుండా రెయిజ్ చేసే అవసరం ఉండదు. నోటీస్ ఇచ్చిన వాళ్ళకు 304ది నేను చెప్పాను. రేపట్లో పోస్టింగ్స్ ఇస్తాను. మంత్రి, చీఫ్ మినిస్టర్ ఉండాలి. దాని మీద వాళ్ళకు సమాధానం నేను చెప్పాను. ఇట్ ఈజ్ అండర్ మై కన్‌సిడరేషన్. ఎలా చేసినా కూడా రేపా, ఎల్లుండా అన్నది చూస్తాను. ఇవాళే మాకిది తప్పకుండా పోస్టింగ్స్ కావాలని మీరు డిమాండ్ చేస్తున్నారు. రెండవది, ఈ క్వశ్చన్ అంత ఇంపార్టెంట్ ఈ దేశంలో లేదు అనేదీ మీరే. ఇది తప్ప ఇంకోటి పోస్టింగ్ చేయకండి, 304 అన్నదీ మీరే, ఎన్.ఎన్.క్యూ.లో ఇంతకు తప్ప ఇంకోకటి లేదు అనేది. మీరే. పోస్టింగ్స్ కాగానే ఇది ఎప్పుడు చేస్తారు అనేది కూడా మీరే. దేర్ ఈజ్ నో డిస్‌ప్యూట్ అబౌట్ ఇట్. దేర్ ఈజ్ నో సెకండ్ కాల్. అందుకే మీరు ఇచ్చిన దాని మీద నేను ఇక్కడ మాట్లాడిన తరువాత, వాళ్ళతో మీతో మాట్లాడిన తరువాత ఎప్పుడు పోస్టు చేయాలనేది రేపో, ఎల్లుండో నిర్ణయం తీసుకుంటాను, మంత్రివర్యులు 17వ తారీఖువరకు నాదగ్గర పర్మిషన్, ఇది రాకముందే తీసుకున్నారు. చాలా అర్జెంట్ మ్యాటర్, ఇంటి పనులు కూడా ఎవరికీ అవసరం లేదు అనుకొంటే లాభం లేదు. నేనిదే పరిశీలిస్తున్నాను. 281 క్రింద జీరో అవర్ లేకముందు ఒక మెంబర్ మీద

ఎలిగేషన్ చేస్తే, ఎట్లా? నేను మీకు రూల్స్ నేర్పె అవసరం లేదు. ఎందుకంటే మీరు సీనియర్. బహుశా, అన్ని పుస్తకాలు చదివే ఉంటారు. నేనిప్పుడు చదువుతున్నాను. మీరు నన్ను స్పీకర్ చేసిన తరువాత కొద్దికొద్దిగా నేర్చుకుంటున్నాను. మీరు 281 క్రింద ఏదయితే నోటీస్ ఇచ్చారో, మీరు, దాని మీద ముఖ్యమంత్రిగారూ కూడా మాట్లాడతారు. మాట్లాడవచ్చు. 304 నోటీసు రేపో, ఎల్లుండో పోస్టింగ్ చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- సార్ మీరు మాకు రూల్స్ పెట్టారు....

(అంతరాయము)

304 ద్వారా ఈ డిస్కషన్ డ్యెల్యూట్ కావడానికి వీలులేదు. ప్రభుత్వపరంగా స్పష్టమయిన ప్రకటన రావలసి ఉంది.

Mr. Speaker:- Let me think first, not to stall the proceedings....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మీరు రూల్ నాకు చెప్పారు. అది మాకు వర్తించేది.

మిస్టర్ స్పీకర్:- రూల్ అసెంబ్లీ సభ్యులందరికే వర్తిస్తుంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఏ రూల్ ప్రకారంగా ఏ ప్రస్తావన తీసుకువచ్చేదీ మీరు చెప్పారు. మీకు ఉన్నటువంటి అధికారం గురించి సమరసింహారెడ్డి, నేనూ చెప్ప వలసిన అవసరం లేదు. యూ హావ్ గాట్ రెసిడ్యుయరీ పవర్స్.

మిస్టర్ స్పీకర్:- మీరు ఇద్దరూ చెప్పకుండా ఇంకోటి ఉంది. ప్రొవైడెడ్ ఇఫ్ యూ నీడ్ ఇట్....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఆ రూల్స్ అన్నీ సస్పెండ్ చేసే అధికారం మీకు ఉంది.

మిస్టర్ స్పీకర్:- నో, నో, కొన్ని రూల్స్ అసెంబ్లీలో పెట్టి హౌస్ సస్పెండ్ చేయాల్సి ఉంది. కొన్ని రూల్స్‌లో రెసిడ్యుయరీ పవర్స్ నేను తీసుకోవాల్సి ఉంది. దీని క్రింద లేదు.

(అంతరాయము)

నేను జీరో అవర్‌లో ఒప్పుకోను.

శ్రీ కె. విద్యాధరరావు:- మేము నోటీస్ ఇచ్చాము. నోటీస్ ఇచ్చాక వుయ్ కెన్ మేక్ ఏ స్పెసిఫిక్ ఎలిగేషన్. వుయ్ హావ్ ఆల్‌రెడీ గివెన్ ఏ నోటీస్ The allegation is there against the Minister. ముఖ్యమంత్రిగారు వచ్చి స్టేట్‌మెంట్ చేస్తే, మేము పేపర్సుకి ఎలిగేసన్ ఇస్తే, పత్రికలలో వచ్చింది.

మిస్టర్ స్పీకర్:- మీరు 304 ఇచ్చారు. దాని మీద రెండు, మూడు రోజుల్లో పోస్టింగ్స్ ఇస్తున్నాను. యూ కాంట్ గెట్ తెలంగాణా ఇష్యూ.

Sri K. Vidyadhara Rao:- We have given notice....

మిస్టర్ స్పీకర్:- నేను జీరో అవర్‌ను పోస్ట్‌పోన్ చేస్తాను.

శ్రీ కె. విద్యాధరరావు:- అది కాదు సార్, మేము నోటీస్ ఇచ్చాము.

మిస్టర్ స్పీకర్:- నోటీస్ ఇచ్చారు, దాని మీద నేను చెప్పాను.

శ్రీ కె. విద్యాధరరావు:- ముఖ్యమంత్రిగారు వచ్చి స్టేట్‌మెంట్ ఇవ్వాల్సిన అవసరం ఎందుకు లేదు సార్?

మిస్టర్ స్పీకర్:- ముఖ్యమంత్రి ఇక్కడ ఉండవలసిన అవసరం లేదు కదా! మీరు అడుగుతారు అన్న కల రాదు కదా, వారు ఏదో పని మీద ఉంటే, మీరు అడిగిన దాని మీద సమాధానం నాకు ఇప్పుడే రావాలంటే....

శ్రీ కె. విద్యాధరరావు:- అదికాదు సార్, ముఖ్యమంత్రిగారు ఈ పూట హౌస్‌లోకి వచ్చిన తరువాత ఇప్పిస్తారా?

మిస్టర్ స్పీకర్:- రానివ్వండి, నేను మీతో మాట్లాడతాను నేను ఇప్పుడే ఛాంబర్‌లో మిమ్ముల‌ను పిలిచి మాట్లాడతాను.

శ్రీ కె. విద్యాధరరావు:- ముఖ్యమంత్రిగారు ఏదో పని మీద ఉన్నారన్నారు ఇప్పుడు హౌస్‌లోకి వచ్చాక ఇప్పిస్తారా?

మిస్టర్ స్పీకర్:- నాకు తెలీదు. ముఖ్యమంత్రిగారు ఇప్పుడు ఇక్కడ లేరు, రాగానే మీతోనే మాట్లాడతారు. దేర్ ఈజ్ నో పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఫర్ జీరో అవర్. యు మస్ట్ లెర్న్ ఇట్.

శ్రీ కె. విద్యాధరరావు:- నో సర్....

Mr. Speaker:- There is no point of order in Zero Hour. You must learn it. It is very bad.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- విద్యాధరరావు పదే పదే చెబుతున్నారు మీరు 304 గురించి రెండు రోజులపాటు జరిగే విషయం కాదు. రాష్ట్ర ప్రభుత్వం మీద ఒక ఎలిగేషన్ ఉంది. సి.బి.ఐ. వాళ్ళు ఒక ఎలిగేషన్ చేసారు. అండ్ దిస్ హాజ్ టు బీ రిప్లయ్ బై ది గవర్నమెంట్, ఇదెక్కడ అన్యాయం సార్, హౌ కెన్ ఇట్ బి స్లైడ్ ట్రాక్డ్?

మిస్టర్ స్పీకర్:- యూ మస్ట్ నో ది రూల్ 281·

Sri Ch. Vidyasagara Rao:- It is not proper.

మిస్టర్ స్పీకర్:- మీరు అకాడమిక్ ఇంటెరెస్ట్‌గా వినండి····

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- గవర్నమెంట్ కావాలనే చెప్పడం లేదు· గవర్నమెంట్ ఈజ్ బీయింగ్ సేవ్డ్ ఇట్·

మిస్టర్ స్పీకర్:- అకాడమిక్ ఇంటరెస్ట్‌గా వినండి, మీరు అడిగిన జీరో అవర్‌కి బయటపడలేదు, అడగగానే ముఖ్యమంత్రి చెప్పాలని లేదు···· లెట్ ధి మినిస్టర్ కమ్·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- అధ్యక్షా, సి·బి·ఐ· వాళ్ళు కంప్లెయింట్ చేస్తున్నారు, మన రాష్ట్ర ప్రభుత్వ అడ్మినిస్ట్రేషన్ మీద, మనము ఏ విధంగా నమ్ముతున్నాము ఈ ప్రభుత్వాన్ని····

మిస్టర్ స్పీకర్:- మేము రాయలే, పత్రికలలో వచ్చింది, మీరడుగుతున్నారు·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- రాయలేదని చెప్పమనండీ మేము కూర్చుంటాం· పత్రికలలో వచ్చింది వాస్తవం కాదు, పత్రికలలో బ్రీచ్ అఫ్ ప్రివిలేజ్ మూవ్ చేస్తామని మంత్రిగారిని చెప్పమనండి· పత్రికలలో వచ్చిన సమాచారం సరి అయ్యిందని కాదని చెప్పమనండి·

Sri K. Vidyadhara Rao:- I have given a notice under 304. When there is a grave allegation against the member of the Council of Ministers, it is the duty of the Chief Minister to immediately come and give a statement. It is said that the concerned Minister has not denied the allegation against him. అదీకాకుండా ఈవాళ హౌస్‌లోకి వచ్చి ముఖ్యమంత్రిగారు దాని మీద స్టేట్‌మెంట్ ఇవ్వకుండా వెళ్ళిపోయారు అంటే ఇంతకన్నా దురదృష్టం ఏమీ లేదు· నేను ఇంకొకటి చెబుతాను· ముఖ్యమంత్రిగారు ఏదో పని ఉండి రాలేకపోయారు· ఈ వేళ కనుక హౌస్‌లోకి వస్తే ది మూవ్‌మెంట్ ఈజ్····

(ఇంటరప్షన్)

Mr. Speaker:- Let him ask first....

Sri K. Vidyadhara Rao:- When the Chief Minister is trying to shield a corrupt Minister, it is an allegation against the Chief Minister....

మిస్టర్ స్పీకర్:- మీరు జీరో అవర్‌లో ఇది రెయిజ్ చేసే ప్రశ్న కాదు· నోయింగ్ ఎవిరీ లా బ్రే ఎవిరీబడీ· మీరు అడుగుతూ ఉంటే అంతకన్నా ఏమీ చెప్పేది లేదు· మీకు

అన్నీ విషయాలు తెలిసి అడిగితే ఎవరూ చెప్పరు. జీరో అవర్‌లో ఏమడగాలో తెలుసుకోవాలి.

Sri K. Vidyadhara Rao:- Why we are demanding a statement it.. ముఖ్యమంత్రిగారు ఏ.సి.బి. ఎంక్వయిరీకి అడ్డుపడుతున్నారని ఆరోపణలు వచ్చాయి. It is a severe allegation against the Chief Minister. He should come to the House and clarify his stand.....

మిస్టర్ స్పీకర్:- లెట్ హిమ్ కమ్, హీ మే ఆనసర్, ఎందుకు వేగిర పడతారు? ముఖ్యమంత్రిగారు వచ్చిన తరువాత స్టేట్‌మెంట్ యివ్వవచ్చు; లేక ఇవ్వకపోవచ్చు. మీరు అడిగిన తరువాత ఏదీ ముఖ్యమంత్రిగారు ఇవ్వడం లేదని అడగాలి, దానిని పట్టుకొని అడిగే అవసరం లేదు. For Zero Hour only one.... You cannot get....

(అంతరాయము)

Mr. Speaker:- If you do not understand Zero Hour, I cannot help. నేను జీరో అవర్‌ని జీరో అవర్‌గా కన్‌సిడర్ చేస్తాను. నేను ఇంకో తీరుగా కన్‌సిడర్ చేయను. జీరో అవర్‌కి లీడర్ ఆఫ్ ది అపోజిషన్ కాన్సీ వాళ్ళు గానీ జీరో అవర్ పర్టిక్యులర్స్ యుటిలయిజ్ చేయడానికి ఇచ్చారు. కానీ దాని తరువాత మీరు నోటీస్ ఇచ్చి మాట్లాడామనండీ, ముఖ్యమంత్రితో మాట్లాడతామని అనండి. కానీ జీరో అవర్ జీరో అవర్ కొరకు ఉంటుంది. ఐ డోంట్ లైక్ టు క్రియేట్ ఏ బాడ్ ఎక్జాంపుల్.

11.10 ఉ. శ్రీ ఎన్.టి. రామారావు (హిందుపూర్):- అధ్యక్షా, ఇది చాలా సీరియస్ మ్యాటర్ అధ్యక్షా. serious in the sense it is the most prestigeous point for this Government itself and for the Hon'ble Members who are seated there. It is the Central Bureau of Investigation which clearly told that the Chief Minister is coming in the way of investigation. He is trying to hide. ఇది వారికి గౌరవం ఉంటే వాళ్ళకు ఆత్మాభిమానము ఉంటే వాళ్ళయొక్క మంచితనము కాపాడుకోమనండి ఎందుకని కప్పిపుచ్చుతున్నారు. ఏమి ముఖ్యమంత్రిగారు రాకుండా ఉంటారా అని అడుగుతున్నాను. మా అందరికి ప్రిస్టేజ్ వుంది సార్ వాళ్ళు అవినీతి అని చెపుతుంటే వారు తప్పుకోవడానికి ఎందుకు ప్రయత్నిస్తున్నారు. ఆ ముఖ్యమంత్రికి ఏ మాత్రం పరువు ప్రతిష్ఠ ఉందా ఈ ప్రభుత్వానికి అని అడుగుతున్నాను. ఏ మాత్రం పరువు ప్రతిష్ఠ ఉన్న ముఖ్యమంత్రిగారిని రమ్మనండి సభకు. It is the allegation of the Central Government.

మిస్టర్ స్పీకర్:- ఒకటి అడుగుతున్నాను పేపర్‌లో ఎలిగేషన్ రాంగానే చేయమనడం, అడిగే అవసరం లేదు. 304 నోటీసు యిచ్చారు. ఈ విషయం మీద దాని మీద రెండు మూడు రోజులలో నేను డెసిషన్ తీసుకుంటాను, దాని మీద జీరో అవర్‌లో అడుగుతున్నప్పుడు రూలు తెలపకపోవడం కూడా మంచిది కాదు. మెంబర్స్ నోటీసు ఇచ్చి మాట్లాడాలి కాని జీరో అవర్‌లో మాట్లాడే అధికారం లేదు.

శ్రీ ఎన్.టి. రామారావు:— అధ్యక్షా, నోటీసు ఇచ్చాం వాళ్ళు కాంగ్రెస్ పార్టీ వాళ్ళు అవినీతికి పాలుపడుతున్నారు.

(INTERRUPTIONS)

Mr. Speaker:- The House should come to the order. మన లీడర్స్‌ను కోరుతున్నాను, ఏమిటంటే ముఖ్యమంత్రిగారు ఇక్కడ లేరు దాని విషయమ్మై నేను కూడా అడగవలసి వస్తుంది; మీరు కూడా కొద్దిగా ఓపిక పట్టండి. రూలు 281 మీకు అవసరం లేదు, ఏరూలు అవసరం లేదు, జీరో అవర్‌లో పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేపుతాము, అంటే ఏ రూలు క్రింద మరి? why should all these Rules? క్వశ్చన్ అవర్‌లో కూడా లేని రూలు పెడదామనుకొంటే let me think over the point. నేను వచ్చే రెండు మూడు, రోజులలో నోటీసు ఏమ్మైనా ఉంటే దాని మీద నేను అడ్మిట్ చేస్తాను. అడ్మిట్‌చేసి పోస్టు పోనింగ్ ఇచ్చేది ఉంది. రెండోది మీరు జీరో అవర్‌లో కనీసం ఏ నోటీసు ఇవ్వాలని? 281 చదువుకోండి. ఆయన ఇక్కడ లేరు పిలిపించే అటువంటి మాటర్ లేదు. Let me discuss the matter and tell you.

శ్రీ ఎన్.టి. రామారావు:— మేము నోటీసు ఇచ్చి మాట్లాడుతున్నాము ఇది నెంబర్ వన్. నెంబర్ టూ it is their own Congress Government which is in the Centre. వాళ్ళు కరెప్టు అని దానిని కాపాడుకోవలసిన బాధ్యత, మన రాష్ట్రం యొక్క ప్రతిష్ఠ కాపాడుకోవల్సిన బాధ్యత ఈ ప్రభుత్వముప్మై ఉంది అందుకే తప్పుకొంటున్నారు సార్.

మిస్టర్ స్పీకర్:— నేను నోటీసు ఇచ్చిన దానిని అడ్మిట్ చేసాను, పోస్ట్పోంగ్ క్రింద ఉంది అన్నాను, జీరో అవర్‌లో లేచి అడుగుతానంటే ఎట్లా? బాధ్యత ఉండాలి. 304 ఇచ్చారు ఐ హావ్ అడ్మిటెడ్.

శ్రీ ఎన్.టి. రామారావు:— అధ్యక్షా, తమకు మనవిచేస్తున్నాను. మన శాసనసభకే అగౌరవం సార్, కేంద్రప్రభుత్వం సి.బి.ఐ. ఇన్వెస్టిగేషన్ మీద ముఖ్యమంత్రిగారు అడ్డుపడుతున్నారు. కేవలం అవినీతితో కుళ్ళిపోయిన ప్రభుత్వంగా రుజువు ఔతోందని మనవిచేస్తున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:— అధ్యక్షా, తమరు అడ్మిట్ చేశామంటున్నారు. మరి నేను జీరో అవర్‌లో మాట్లాడతాను. ఒక మంత్రి విషయం తమ దృష్టికి తీసుకురావాలి. ఒక మంత్రి విషయం పేపర్‌లలో బాహాటముగా వస్తున్నప్పుడు ప్రభుత్వం 'సుయో మోటో' తనంతట తాను వస్తున్నప్పుడు — ఈ విషయాల క్రింద క్లారిఫై చేయవలసిన అవసరం ప్రభుత్వం ప్మైన ఉంటే, అటువంటి బాధ్యత వుంటే, ఆ బాధ్యత ప్రభుత్వము వారు విస్మరిస్తున్నారు. అటువంటప్పుడు, ముఖ్యమంత్రి ముందుకు రావలసిన అవసరం ఉన్నప్పటికి కూడా, ప్రభుత్వం ముందుకు రవాడం ఏమీ చెప్పడం లేదు. చెప్పడానికి నికారరిస్తోంది అంటే ఈ విషయంలో అన్ని వాస్తవాలే. వారికి చెప్పడానికి ఏమీ లేదు అనే విషయం ధృవీకరించబడినట్లుగా భావించబడుతుంది అధ్యక్షా. అటువంటప్పుడు ఈ ప్రభుత్వం పరిపాలన సాగించే అర్హత కోల్పోయినట్లుగా భావించబడుతుంది అధ్యక్షా. మరి ఆ ప్రభుత్వానికి పాలించే అర్హత లేనప్పుడు ఈ అసెంబ్లీ ఎట్లా కొనసాగుతుంది అధ్యక్షా? ఏదో చెప్పాలి కదా?

తమరు రూలింగ్ ఇవ్వాలి. నిజమే ఒక విషయం తమరు గమనించాలి అధ్యక్షా. ప్రభుత్వం పైన వస్తున్నాయి ఆరోపణలు. కోట్లాది రూపాయలు మంత్రులు తింటున్నారు అని వస్తున్నాయి. ఇది కూడా జాయింట్ రెస్పాన్సిబిలిటీనా అందరూ కలిసి తిన్నాము కాబట్టి చెప్పడం లేదు అంటారా, నాకు అర్థము కావడం లేదు. ప్రభుత్వం స్పందించవలసిన అవసరం ఉంది. ప్రభుత్వముపై ఇన్ని ఆరోపణలు వస్తుంటే ప్రజలు ఏమనుకొంటారు? ఈ విషయాన్ని ప్రక్కను పెట్టినట్లయితే న్యాయం చేసిన వాళ్లము కాము. అధ్యక్షా ఇది ప్రభుత్వం చేసిన పొరపాటుగా ప్రజలకు తెలియాలి. పత్రికలలో వస్తుంటే ఏమనుకొంటారు మెంబర్స్ అసెంబ్లీలో ఏమి మాట్లాడరు, పత్రికలలో మంత్రులు డబ్బులు తీసుకొంటే పట్టించు కోవడం లేదని అనుకుంటారన్నది గమనించాలి మరి మీరు మా రెస్క్యూకి రావాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం తన బాధ్యతను ఎందుకు విస్మరిస్తోంది? పత్రికలలో ఇంత గొప్పగా వస్తే దయచేసి మా రెస్క్యూకి రావాలి మంత్రులు ఇన్ని తప్పులు చేసినా కూడా ఈ మంత్రులుగా కొనసాగడానికి అవకాశం ఉందా మీరు చెప్పండి అధ్యక్షా.

శ్రీ ఎన్.టి. రామారావు:- అధ్యక్షా, మీరు దయచేసి ఆలోచించి చెప్పించాలి, ఈ విషయం గురించి మీ అభిప్రాయం ఏమిటి? ప్రభుత్వం అభిప్రాయం ఏమిటి? ముఖ్య మంత్రిగారి అభిప్రాయం ఏమిటి చెప్పించాలి అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:- జీరో అవరులో ఎవరు అయితే లేస్తారో వారే మాట్లాడాలి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, తమరు మాట్లాడుతున్నప్పుడు పర్వర్టెడ్ అన్నారు.

మిస్టర్ స్పీకర్:- నేను ఆ విధంగా అనలేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- సరే సార్ అది రికార్డులలోకి పోదు. మరి I am only emphasising the value based politics. మనము రాజకీయ నాయకులము సార్, ప్రభుత్వం మీద నేను అనేది ఒకటే సార్. ప్రభుత్వము మీద సి.బి.ఐ. వాళ్ళు ఒక ఎలిగేషన్ పెట్టినారు వాళ్ళు డిన్నై చేస్తే అయిపోతుంది. గవర్నమెంటు డిన్నై చేయాలి. Let the Government deny the three F.I.Rs which have been
11.20 ఉ. lodged against the Minister. Let them deny. అధ్యక్షా, నేను ఒక సజెషన్ యిస్తాను. ఫార్మల్ రిప్లయ్ ప్రభుత్వం యిస్తే I am prepared to resumt my seat. ఫార్మల్ రిప్లై ఏమిటంటే మీకు తెలుసు, ఒకటి ఫ్యాక్టు, మంత్రిగారు మిమ్మల్ను అప్రోచ్ అయినారు. కొన్ని రోజులు నేను ఉండడంలేదని చెప్పినారు. అయితే ఒక పాయింట్ because you have permitted him he has gone. దాని ప్రకారంగా ప్రభుత్వం డిన్నై చేయాలి. సి.బి.ఐ. వాళ్ళు మొత్తం ఎంటైర్ స్టేటు అడ్మినిస్ట్రేషన్ తమకు సహకారం ఇవ్వడంలేదు అని మన ప్రభుత్వం మీద కంప్లయింటు ఇస్తున్నారు. కంప్లయింటు ఇచ్చిన విషయం ప్రజలు అందరికి తెలుసు. బెంగుళూరు నుంచి స్టేటుమెంట్సు వస్తున్నాయి. ఇప్పటికి కూడా మేము ఎన్నో సార్లు ప్రయత్నం చేసినాము. Even interrogation of him, the State Government is preventing. Sri Madala Janaki Ram is Accused No. 1 in three cases pending before the Bangalore Court. Let the Government deny.

Sri D.K. Samarasimha Reddy:- I would like to make an appeal to the Hon. Members. It is very simple. I am not coming in the way of any of the Hon. Members of Opposition raising any issue in the House. You have rightly pointed out as to how and the manner in which it has to be raised. It is an issue pertaining one of the Hon. Member of this House. The Hon. Leader of Opposition has already given a notice under Rule 304 and you have admitted it. They wanted to know what happened to the notice under Rule 304.

Mr. Speaker:- They have already asked it.

Sri D.K. Samarasimha Reddy:- As my friend Sri Vidyasagar Rao has pointed out, let us confine ourselves only to the extent of the notice....

(Cries of No, No, from the Opposition)

I have not completed. Don't you have patience to hear me? మీకు మంచి మాటలు చెప్పినాను. మిమ్ములను మెచ్చుకొన్నా మీకు తృప్తి లేదా అయ్యా? My appeal is very simple. తమరు అనుమతి యిచ్చినారు: నేను చెబుతున్నాను, మనవిచేస్తున్నాను గౌరవనీయులైన సభ్యులతో let us not base our conclusions on surmises and conjectures. Until and unless we have got something concrete before us, some substantial evidence before us, let us not bring it before the House. Let us not base it on the basis of something that has appeared in the newspaper. Now a days....

(Interruptions)

Mr. Speaker:- Let him complete.

Sri D.K. Samarasimha Reddy:- Now-a-days, the tendency has been I am not saying anything against anybody... dog biting man is not news and man biting dog appears to be a big news. Unfortunately, that has become the tendency. Let us not fall prey to such type of tendency. When the Hon. Member has gone out of station with the permission of the Hon. Chair the Hon. Chair must come to the rescue of the Hon. Member. Allowing this type of things to go on in the absence of the

Hon. Member does not speak good of the House. I appeal to all the Hon. Members. They have raised this issue, whether it is correct or not we do not know. Therefore, you please expunge that issue. Let us go to the next issue. Let us not denigrate ourselves by raising all types of things. They are saying, 'this Government, this Government'. It is our Government. Everyone of us is part of this Government. Everyone of us have got a responsibility in this Government. Let us not denigrate this House.

మిస్టర్ స్పీకర్:- విద్యాసాగరరావుగారూ, మంత్రిగారు చాలా స్పష్టంగా సలహా ఇచ్చినారు· జీరో అవర్లో····

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- అధ్యక్షా, మంత్రిగారు సలహా ఇచ్చినారు· శ్రీ జానకిరామ్‌గారికి ఇవ్వమనండి మాకు సంబంధంలేదు· మంత్రిగారు ఏమి అంటున్నారు?

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌లో కూడా మీరు····

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- అధ్యక్షా, *** అంటున్నారు మంత్రిగారు· *** మొదలు····

Sri D.K. Samarasimha Reddy:- No, no, I take objection.

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌లో it is not good. Phrase is separate. It is expunged జీరో అవర్లో కూడా అడిగేటటువంటి ప్రొసీజర్ పెట్టారు· లేదన్న పొజిషన్ రూల్సు తెలుసు·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- అధ్యక్షా, ప్రజలకు తెలియాలి అసలు అసందర్భంగా చర్చ జరుగుతున్నది· ఈ సమయం వట్టిగా పోతుందని· ఎవరివల్ల పోతుందని, ఏవిధంగా పోతుంది ప్రజలకు తెలియాలి·

*** Expunged as ordered by the Chair.

శ్రీ ఎన్·టి· రామారావు:- అధ్యక్షా, మన తెలివితేటలు అన్ని we are using on too technical points. మేము 304 రూలు క్రింద నోటీసు ఇచ్చాము· తమరు దీని విషయం తప్పకుండా పరిశీలిస్తామని చెప్పారు· ఇంతవరకు రాలేదు· కాబట్టి జీరో అవర్లో రైజ్ చేశాము· ఎందుకంటే ప్రభుత్వం యొక్క నైతిక ప్రవర్తనకు సంబంధించి నది· ముఖ్యంగా రాష్ట్ర ప్రతిష్ట, శాసనసభ గౌరవము, ప్రభుత్వయొక్క మర్యాద కాపాడు కోవలసిన అవసరం ఉంది· పైగా ఇక్కడ లీడర్ ఆఫ్ ది హౌస్, ముఖ్యమంత్రిగారు తన ఛాంబర్లో ఉండి కూడా రాకపోవడం అనేది దురదృష్టం, ప్రజలందరు వింటున్నారు· ఈ రోజు ఐదున్నర కోట్ల ప్రజానీకమును ఏవిధంగా తప్పుకు తిరుగుతుందో ఈ ప్రభుత్వం···

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, మూడు కేసులు ఎఫ్·ఐ·ఆర్· ఫైల్ చేసారు· సి·బి·ఐ· డిపార్టుమెంటు···· మీ ప్రభుత్వం కేంద్రంలో ఉన్నది· మీ మీదనే కంప్లెయింటు యిచ్చింది· మీరు మర్యాద కాపాడుకోమని అడుగుతూ ఉంటే ఆలోచనలు లేని మనుషులు వీళ్ళు ప్రభుత్వాన్ని పాలించ డానికి అర్హులా అండి· అయ్యా, ప్రజలందరూ వింటున్నారు···· వి ఆర్ గోయింగ్ ఆన్ టూ టెక్నికల్ పాయింట్స్·

(Repeated interruptions)

—

Mr. Speaker:- No, no. Nothing like that. I have not allowed anybody.

శ్రీ ఎన్·టి· రామారావు:- అధ్యక్షా, ఇది ప్రజలందరి డబ్బు· వీళ్ళ అబ్బసొత్తు కాదు·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- అధ్యక్షా, జీరో అవర్ మరచిపోండి· మన యొక్క గౌరవానికి సంబంధించినది·

శ్రీ ఎన్·టి· రామారావు:- అధ్యక్షా, మంత్రిగారు ఇప్పుడే చెప్పారు·

Sri D.K. Samarasimha Reddy:- You must give me an opportunity, if you are allowing him.

మిస్టర్ స్పీకర్:- నేను ఎలా చేయడంలేదు కూర్చోండి· I have said, nothing will go on record.

11.30 ఉ. శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా,....

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- మీరు కూర్చోండి. మీరు సలహా ఇచ్చారు. రూలింగు ఇవ్వనివ్వరు, తెలంగాణా సబ్జెక్టు రానివ్వరు, మిగిలిన సబ్జెక్టులకు పోనివ్వరు.

శ్రీ టి. సీతారాం:- చీఫ్ మినిస్టరును రమ్మనండి.

మిస్టర్ స్పీకర్:- ఆ అలవాటు వదలిపెట్టండి. చీఫ్ మినిస్టరుగారిని ఇప్పుడు రమ్మనే అవసరం నాకు లేదు.

(ఇంటరప్షన్స్)

హౌసును 15 నిముషములు వాయిదా వేస్తున్నాను.

(The House then adjourned at 11.31 a.m.

సభ తిరిగి మధ్యాహ్నం 12.50 గం.లకు సమావేశమైనది

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

## సభా కార్యక్రమము

శ్రీ ఎన్.టి. రామారావు:- ఆ ఇష్యూ మీద ఇందాక డిస్కషన్ జరుగుతూ ఉండగా సభను ఎడ్జర్న్ చేశారు. మేము అడిగిన దాని మీద తమరి నిర్ణయం చెప్పండి.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- 18 నాడు - ఆ క్వశ్చను ఎలా చేస్తూ - మినిస్టరుగారు ఉంటారు. చీఫ్ మినిష్టరుగారు ఉంటారు. వారు చెప్పేది వారు చెతుబారు. 18 నాడు 304 ఎడ్మిట్ చేశాము. Let us leave it at the point. Now discussion on 304.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, తమ నిర్ణయానికి కట్టుబడి ఉంటాం. ఎప్పుడూ ప్రతిపక్ష నాయకులు లేచినా - ఈ కామెంట్స్ ఏమిటి? అధ్యక్షా, ఈ కామెంట్స్ ఆపు చేయించండి....

Mr. Speaker:- It is a good point. Everybody should know it. నేను చెబితే ప్రతి శాసనసభ్యుడు నాకు గర్వము అని బాధపడతారని నేను చెప్పలేదు. నారమ్సు తెలుసుకోండి, రూల్సు తెలుసుకోండి. అందరం పాటించుదాము. Now 304....

## రూలు – 304 క్రింద ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన విషయము:– ధర్మవరంలోని పోలీసు స్టేషనులో హింసించుటవలన శ్రీ వెంకటేశు మరణం గురించి.

శ్రీ జి. నాగిరెడ్డి:– అధ్యక్షా, అదిలాబాదు నుండి అనంతపురందాకా, శ్రీకాకుళం నుండి చిత్తూరుదాకా ఈ ప్రభుత్వము వచ్చిన తరువాత అంటే రెండున్నర సంవత్సరముల కాలంలో అనేక లాకప్‌డెత్‌లు జరిగాయి. కానీ ధర్మవరంలో 31–8–92వ తేదీన జరిగిన లాకప్ డెత్‌కు వచ్చిన తిరుగుబాటు ప్రజలలో వచ్చిన స్పంధన మరెక్కడారాలేదు. ఇందుకు దారితీసిన కారణాలు ఏమిటనేది, ఆ దీనగాథను మీరు, ఈ సభ, ప్రభుత్వమూ, ఆలకించాలని మనవి చేస్తున్నాను.

అనంతపురం జిల్లాలో తాడిపత్రి, ధర్మవరం, రాయదుర్గం మున్నగు ప్రాంతాలలో పోలీసు వ్యవస్థ అధికార పార్టీకి కీలుబొమ్మగా వ్యవహరించి, లేని వాడికి ఒక న్యాయం, వున్నవాడికి ఒక న్యాయం, అధికారంలో వున్న వానికి ఒక న్యాయం, లేనివానికి మరొక న్యాయం చేస్తూ వుండడంవల్ల, ఈ పరిస్థితులు తిరుగుబాటుకు దారితీసిందని నేను మీ దృష్టికి తెస్తున్నాను.

28–8–92వ తేదీన ధర్మవరం పట్టణంలో గీతానగర్ అనే ప్రాంతములో నివశిస్తున్న మొండి వేంకటేశ్వరులు ఏలియాస్ సోమయ్య అనే వ్యక్తిని పోలీసుల, టేప్‌రికార్డరును దొంగతనం చేశారనే నెపంపై అరెస్టుచేసి, మూడు రోజులు లాకప్‌లోవుంచి, అతన్ని తీవ్రంగా హింసించడం జరిగింది. రోజూ, అతని కోసము, పోలీసు స్టేషనుకు వెళ్లి తిండి వగయిరా అందించే ఆయన భార్య వీరమ్మతో అతను తన కష్టాలను చెప్పుకొని ఎంతో బాధపడడం, ఈ పోలీసు స్టేషన్‌లోనన్ను చాలా చిత్రహింసలు పెడుతున్నారు, నన్ను చంపినా ఆశ్చర్యము లేదు అని ఆయన చెప్పడం, తరువాత, ఆమెను పోలీసు స్టేషన్‌కు రావద్దు, వస్తే నీకు కూడా ప్రమాదం జరిగే అవకాశముందని ఆమెను హెచ్చరించడం జరిగింది. ఆ తరువాత రెండు రోజలకు వీరమ్మ అక్క ఆదెమ్మ ఆయనకు తిండి తీసుకొని పోవడం జరిగింది. కారియర్‌లో రోజూ అన్నము తీసుకొని పోవడంవల్ల, వెంకటేశ్వరులు రోజూ నన్ను తీవ్రంగా కొడుతున్నారు, నాబాధను ఎవరికీ చెప్పుకోలేకపోతున్నాను, ఏ విధంగానైనా, నాకు సహాయం చేసి, విడిపించండని ఆదెమ్మతో చెప్పుకోవడం జరిగింది. 31వ తేదీన అమానుషంగా మొండి వెంకటేసు పోలీసుల చేతుల్లో చిత్రహింసలు అనుభవించి, చనిపోవడం జరిగింది. చనిపోయిన తరువాత, ఆ శవాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, ప్రభుత్వ డాక్టరుచేత శవానికి ట్రీట్‌మెంట్ ఇప్పిస్తూ, వీరమ్మ దగ్గరకు సంతకం కోసము పోలీసులు వెళ్లడం జరిగింది. పోలీసులు అక్కడకు వెళ్లినప్పుడు, మొండి వెంకటేసు భార్య వీరమ్మ అనుమానంతో ఆసుపత్రికి రావడం, చచ్చిపోయిన శవానికి సెలైన్ ఎక్కిస్తూవున్న డాక్టరును చూచి, ఆశ్చర్యముతో కోపముతో, బాధతో డాక్టరును తిట్టి, ఆ శవాన్ని అక్కడ నుండి లాక్కొని, దాన్ని ఒక తోపుడు బండిలో వుంచుకొని, పోలీసు స్టేషనువైపు వెళుతూ, ప్రజలను చూచి, "అయ్యా ఈ విధంగా అన్యాయం జరిగింది. నా భర్త కేవలం చిన్న రేపు రికార్డర్‌ను దొంగతనం చేశాడనే నెపంతో పోలీసు స్టేషనులో చితక్కొట్టారు, చావగొట్టారు, చచ్చిపోయాడు". పోలీసులకు చెబుతూ, నాకు న్యాయం చేయండని ప్రజలకు అపిల్ చేయడం జరిగింది. ఆ విధంగా ఆమె ప్రజలకు అపీల్ చేస్తూ, తోపుడు బండి మీదున్న శవాన్ని తోసుకుంటూ, పోలీసు స్టేషనువైపు వస్తూవుంటే, కళా జ్యోతి అనే సెంటరులో గుమిగూడిన వాళ్ళు ఈ పరిస్థితిని చూచి దిగ్భ్రాంతి చెంది, ఆమెకు సహాయంగా పోలీసు స్టేషనువైపు వెళ్లడం జరిగింది. పోలీసు స్టేషనుకు వెళ్లి ఆమె తన

పరిస్థితిని చెబుతూ, ఇక్కడ నాకు అన్యాయం జరిగింది, ఈ పట్టణంలో ఎంతో మంది అధికార పార్టీకి సంబంధించిన వాళ్ళు రేప్ చేస్తూ వుంటే, మానభంగాలు చేస్తూ వుంటే, దోపిడీలు చేస్తూ వుంటే, స్వయాన ఎం.ఎల్.ఎ. తమ్ముడు ఇక్కడ ఎన్నో మానభంగాలు చేస్తే, భర్త ముందు భార్యను, తండ్రి ముందు కూతురును రేప్ చేస్తే, దీన్ని పట్టించుకోలేని పోలీసులు కేవలం ఒక టేప్ రికార్డరును దొంగతనం చేశారనే మిషతో నా భర్తను చితకబాధి, చంపారు, దీన్ని మీరు ఎదుర్కోండి, మీకూ భార్యలు వున్నారు, మీకే రేపు ఇదే రావచ్చు అని ఒక ప్రక్క ప్రజలకు అపీల్ చేస్తూ, పోలీసు స్టేషన్‌కు వెళ్ళి, అక్కడున్న సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌నుగానీ, ఎస్.ఐ.ని గాని ఆమె నిలదీసి అడగడం జరిగింది. నిలదీసి అడుగుతూ వుంటే, అక్కడున్న ప్రజలు గుమిగూడి, ఆడామగా, పిల్లలుపెద్దలు స్టేషన్ దగ్గరకు వచ్చి పోలీసు స్టేషనులో వున్న అధికారులను నిలదీసి ప్రశ్నించడం జరిగింది. ఈ విధంగా ప్రశ్నిస్తూ వుంటే, ఒక పోలీసు కానిస్టేబుల్ అమానుషంగా వీరమ్మను కాల్చివేయడం జరిగింది. ఒక గుండు వీరమ్మ శరీరంలోకి వెళ్ళినా, వస్తున్న రక్తాన్ని ఆపుకొంటూ, ప్రజల్లోకి వెళ్ళి, నాకు అన్యాయం జరిగింది. ఇది నాకొకదానికే కాదు, రేపు ఈ అన్యాయం రేపు మీలో ఎవరికయినా జరగవచ్చు, లేని వానికి ఒక న్యాయం, వున్న వానికి ఒక న్యాయం, అధికారికి ఒక న్యాయం, అనధికారికి ఒక న్యాయం జరుగుతున్నది, ఈ అన్యాయాన్ని ఎదుర్కోవలసిన ......

(శ్రీ కె. ఎర్రన్నాయుడు అధ్యక్ష స్థానములో వున్నారు)

బాధ్యత మనందరి మీదుంది. ఇక్కడున్న వ్యవస్థను కూల్చాల్సిన పరిస్థితివుంది. సరిదిద్దవలసిన పరిస్థితి వుంది. పోలీసు వ్యవస్థను ప్రక్షాళన చేయవలసిన పరిస్థితులు వున్నాయి. మీరు ఉద్యమించండని ప్రజలకు పిలుపు ఇస్తూ, మీరు ఉద్యమించకపోతే, నా ఆత్మకు శాంతి వుండదు అని ఆమె చెబుతూ, ఈ వ్యవస్థ కూలిపోవాలి, ఈ ప్రభుత్వము కూలిపోవాలి అని ఆమె నినాదంచేస్తూ ప్రజలకు అపీల చేసింది. ఆ విధంగా ఆమె అపీల్ చేసినప్పుడు, పోలీసులు మరోకసారి ఆమెను కాల్చడం జరిగింది. రెండో గుండు ఆమె గెండెలకు సూటిగా దూసుకు వెళ్ళడంవల్ల, ఆమె అక్కడికక్కడే మరణిస్తూ, భర్త శవంపై పడి చచ్చిపోవడం జరిగింది. ఆమె నిండుచూలాలు. అంతకు ముందు అక్కడ ఆమె 2-3 సంవత్సరాలలోపు పిల్లలను కూర్చో బెట్టి, నాన్నా మీ నాన్న చచ్చిపోయాడు, మీ నాన్న అంత్యక్రియలు చేసే వరకు మీరు కూర్చోండి. ఈ పోలీసుల భరతం పట్టేవరకు మీరు కూర్చోండని వాళ్ళను అక్కడే కూర్చో బెట్టి, పోలీసు స్టేషన్‌వైపు వెళ్ళడం, అక్కడ కాల్పుల్లో ఆమె చచ్చిపోయిన తరువాత ఆమె భర్త శవం మీద పడిపోయిన తరువాత, అక్కడున్న ప్రజలు ఆగ్రహోదగ్రులై ఒక్కసారిగా ఆ పిల్లల దగ్గరకు పోయి, నాన్నా ఇంతకు ముందు మీ నాన్న చచ్చిపోయాడని మీ అమ్మ చెప్పింది కదా. ఇప్పుడు మీ అమ్మ కూడా చచ్చిపోయింది, మీకు దిక్కెవరూ లేరు అని చెప్పి, వెంటనే కొన్ని వేల మంది ప్రజలు పోలీసు స్టేషన్‌పై దాడి చేశారు. పోలీసులు దాడి చేసినప్పుడు పోలీసులు విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. దాదాపు 132 రౌండ్స్ కాల్చారు. తమ దగ్గరున్న తూటాలు అయిపోయేదాకా కాల్చారు. అన్ని రౌండ్స్ కాల్చినా ప్రజలు వెనకకంజ వేయకపోగా, మమ్ములను కాల్చండని చొక్కాలను విప్పి వాళ్ళకు గుండెలను చూపించడం జరిగింది. ఇది ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే ఒక అపూర్వఘట్టమని మనవి చేస్తున్నాను.

తరువాత రెండు గంటలు ఈ విధంగా పోలీసులకు, ప్రజలకు ఘర్షణ జరుగుతున్నప్పుడు అనంతపురం నుండి ఎస్.పి.గారు అదనపు బందోబస్తుతో రావడం జరిగింది. వెంటనే పోలీసులు మా దగ్గర గుండ్లు అయిపోయాయి, అని ఎస్.పి.గారికి చెబితే, ఎస్.పి.గారు అక్కడనుండి వచ్చిన అదనపు బందోబస్తు వారితో కాల్పించడం జరిగింది. మరల కాలుస్తూ వుంటే ప్రజలు పోలీసు స్టేషన్ ఎదురెల్లి తమ గుండెలను గుండ్లకు ఎదిరివ్వడం జరిగింది. పోలీసుకాల్పులల్లో ఇద్దరు మరణించడం మిగతావారు దాదాపు 50 మందికి తీవ్రమ్మైన 1.10
గాయాలు తగలడం జరిగింది. నేను ప్రభుత్వానికి మనవి చేసేది ఏమి అంటే, మీ ద్వారా మ.
ప్రభుత్వాని డిమాండు చేసేది ఏమి అంటే అనంతపూరు పోలీసు డిపార్టుమెంటుని ప్రక్షాళన చేయవలసిన అవసరం ఉంది. అక్కడ అధికార పార్టీకి ఒక న్యాయం ఉంది. అనధికారులకు ఒక న్యాయం ఉంది. పేద వాడికి ఒక న్యాయం ఉంది, గొప్పవాడికి ఒక న్యాయం ఉంది. మరి ఈ పరిస్థితులలో పోలీసు డిపార్టుమెంటును పూర్తిగా ప్రక్షాళన చేయవలసిన అవసరం ఉంది. ముఖ్యంగా ధర్మవరంలో వచ్చిన తిరుగుబాటు ఒక సంకేతములాగ తీసుకోవాలి, ఈ తిరుగుబాటు జిల్లా అంతా వస్తుంది, జిల్లా ప్రజలంతా ఉద్యమించే పరిస్థితి వస్తుందని చెప్పి నేను మీకు మనవి చేస్తున్నాను. కాబట్టి ధర్మవరములో వచ్చిన ఈ పరిస్థితిని ప్రశాంత పరచాలని అంటే ఏ పరిస్థితిలోపలా చచ్చిపోయిన వారికి ఒక్కొకరికి లక్ష రూపాయలు కాంపెన్‌సేషన్ ఇస్తూ ఇందుకు బాధ్యులు అయిన పోలీసు వారిని అందరిని కూడ సస్పెండ్ చేయవలసిన అవసరం ఉందని చెప్పి నేను డిమాండు చేస్తున్నాను. అంతేకాకుండా ఈ సంఘటనలు ఏ పరిస్థితిలో దారితీశాయో, ఏ పరిస్థితిలో ఈ సంఘటనను ఈ విధంగా జరిగేటట్లు తీశాయో దానిని గురించి జుడిషియల్ విచారణ జరిపించాలని నేను ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నాను. అంతేకాదు అక్కడ అది లాకప్‌డెత్ కాదు అని చెప్పి అంటున్నారు ఇది లాకప్‌డెత్తే అని చెప్పి నేను అంటున్నాను. ఎందుకంటే ఎస్.ఐ. గారు ఒక స్టేటుమెంటులో పత్రికలకు చెప్పేటప్పుడు ఒకసారి ఫిట్సు వచ్చి చచ్చిపోయింది అన్నారు. ఇంకొకసారి ఫిట్సు కాదు బ్రెయిన్ హేమరేజ్ వల్ల చచ్చిపోయినాడు అని చెప్పి చెప్పడం జరిగింది. అంతేకాదు అధ్యక్షా, ఆ అస్పత్రికి లేకపోతే పరిసరాలకు ఓ.పి.డి.ఆర్. వారు నిజనిర్ధారణ కమిటిగా వెళ్లి పరిశీలించినప్పుడు, పరిశోధించినప్పుడు అనేకమ్మైన ముఖ్యాంశాలు బయటపడ్డాయి. ముఖ్యంగా అక్కడ ఆస్పత్రిలో ఆ రోజు 31-8-1992వ తేదీన జనరల్ ఎడ్మిషన్ రిజిష్టరులో అక్కడ ఆస్పత్రిలో ఎడ్మిట్ చేసుకున్న వ్యక్తులలో 1391 నంబరు నాగరత్నమ్మ వైఫ్ ఆఫ్ చలపతి అనే పేరుతో ఎడ్మిషన్ రిజిష్టరులో ఉంది. ఈ ఎడ్మిషన్ మధ్యాహ్నము 2-30కి జరిగింది. దీని క్రింద 1392 నెంబరుతో మొండి వెంకటేశ్వర్లు సన్ ఆఫ్ ముత్యాలప్ప 12-10 ని.లకు ఎడ్మిషన్ చేసుకుంటే 1-30 గంటలకు చనిపోయినట్లు నమోదు చేయబడింది. పైన 1391 నాగరత్నమ్మ పేరు వ్రాసినప్పుడు నీలం రంగు పెన్నుతో వ్రాయడం జరిగింది. 1392 నమోదు చేసింది నల్ల ఇంకు బాల్ పెన్నుతో వ్రాయడం జరిగింది. ఒకసారి నల్ల ఇంకు బాల్ పెన్నుతో శ్రీ మొండి వెంకటేశ్వర్లు పేరు వ్రాసిన తరువాత వాళ్లకు హఠాత్తుగా గుర్తు వచ్చి 2-30కి అది నమోదు చేశాము కదా అని చెప్పి అది గుర్తు వచ్చి వెంటనే నల్ల ఇంకు బాల్ పెన్నుతో పైన ఉన్న 2-30 గంటలు అనేది 11-30 గంటలకు మార్చి వేయడం జరిగింది. వెంటనే మీరు ఆ రిజిష్టరుని సీజు చేసినా కూడ, ఆ రిజిష్టరుని పరిశీలించినా కూడ వాళ్లు చేసిన

తప్పు ఇది కదా, ఇది తప్పుడు నమోదు అనేది తేలిపోతుంది అని మనవిచేస్తున్నాను. అదే విధంగా ఇక్కడ వారి రక్తబంధువులు కూడ ఉన్నారు. రక్తబందువులను అందరిని కూడ విచారిస్తే అది ఖచ్చితముగా లాకప్ డెత్ అనేది తేలుతుంది అని చెప్పి నేను మీకు మనవి చేస్తున్నాను. కాబట్టి అటువంటి పరిస్థితులలో మనం పోలీసు వ్యవస్థను ప్రక్షాళన చేయవలసిన అవసరం ఉన్నది. అక్కడ ఉన్న పోలీసులను ప్రక్షాళన చేయవలసిన అవసరం ఉంది, ధర్మవరంలో ఇంకొక విచిత్రమైన సంఘటన ఏమిటంటే ఎవరైతే కాల్పులు జరిపారో ఎవరైతే విచక్షణా రహితంగా ప్రవర్తించినారో వాళ్లని మాత్రము ట్రాన్సఫరు చేయలేదు. వాళ్లని కాకుండా ఎవరైతే నిజాయితీగా ప్రవర్తించినారో ఎవరైతే కాల్పులు జరపలేదో ఆ పోలీసు కాన్స్టేబుల్సుని అక్కడ నుంచి ట్రాన్స్ఫర్ చేయడం జరిగిందని చెప్పి నేను మీకు మనవిచేస్తున్నాను. ఈ పరిస్థితులలో ఖచ్చితంగా పోలీసు వ్యవస్థను ప్రక్షాళన చేసే తీరాలి. ఇది ధర్మవరంలో, తాడిపత్రిలో కూడ అని మనవిచేస్తున్నాను. నా మూడు డిమాండులను ప్రభుత్వం అంగీకరించాలని కోరుతున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):- అధ్యక్షా, మొన్న ఢిల్లీలో మన ప్రధాన మంత్రిగారు, అట్లాగే మన ముఖ్యమంత్రిగారు ఇతర ముఖ్యమంత్రులు కొంతమంది కలిసి మానవ హక్కుల కమిషన్ని హ్యూమన్ రైట్సు కమిషన్ ఏర్పాటు చేయాలి అని అన్నారు. అందులో అటువంటి లాకప్ డెత్సుకి సంబంధించినటువంటి విషయాలలో కూడ భవిష్యత్తులో జరగకుండా ఉండాలి, పోలీసుల ప్రవర్తనలో ~~మానవ~~త్వం వచ్చేటట్లు ప్రేమ అభిమానాలు ఉండేటట్లు రావాలి అని పెద్ద ప్రకటన చేశారండి. అది ఎప్పుడు ఆచరణలోనికి వస్తుందో మనం అంతా వేచి చూస్తూ ఉన్నాము. దానిని బలపరచాల్సినదే. కాని ఆంధ్రదేశంలో ఈ ప్రభుత్వపాలనలో ఏదో ఒక మూల లాకప్ డెత్లు సర్, ప్రతి రోజు అంటే ఒకవేళ ఆశ్చర్య కరమేమో వారానికి ఒక సారి అయినా సరే ఎక్కడో ఒక చోట లాకప్ డెత్లు జరుగుతూ ఉన్నాయి. నిన్న జరిగిన తరువాత మళ్లీ నిజామాబాదుది వచ్చింది సర్. ధర్మవరం పట్టణంలో అధర్మం రాజ్యం ఏలుతోంది. దానిని ధర్మవరము అనే దానికంటే అధర్మవరము అంటే చాలా బాగుంటుందని అనుకుంటున్నాను. ఈ ధర్మవరం పట్టణాన్ని అధర్మవరం పట్టణంగా చేయడంలో పాలక పార్టీ, మంత్రులు, యంత్రాంగం సర్వస్వం కూడ ఇందులో ఇమిడి ఉంది సర్. ఈ ఇన్సిడెంటుకి కొన్ని రోజుల ముందు అక్కడ జరిగినటు వంటి సామూహిక మానభంగాల గురించి విన్నాము. ఎక్కడనుంచో బ్రతకడం కోసం వచ్చినటువంటి ఇద్దరు యువతులు సినిమా చూస్తూ ఉంటే సినిమా జరుగుతూ ఉండగా బలవంతంగా తీసుకువెళ్లి అధికార ప్రాబల్యము ఉంది కదా అని నిర్దాక్షిణ్యంగా చెరిచి వేసినటువంటి ఘటనలను విన్నాము. నోటీసు ఇచ్చాము. ఎప్పుడో వచ్చినప్పుడు మాట్లాడతాము. అందుకని వాటి జోలికి పోవడం లేదు. అది జరిగిన తరువాత ఎంత ధైర్యం ఉండాలండి అటువంటి పనులు చేయడానికి పోలీసులకు? దానిమీద ఏమి చర్య తీసుకోలేదు. వారిని అరెస్టు చేయించాలి అంటే సత్యాగ్రహాలు ధర్నాలు కావలని వచ్చాయి, మొదటి ఘట్టము మీద గాని దీనిమీద కాజు ఒకటే. ఏదో ట్రాన్సిస్టరు దొంగతనము జరిగింది. దొంగతనమును కంట్రోలు చేయవలసిందే మాకు ఏమీ అభ్యంతరము లేదు. ఆ పేరు మీద ఇప్పుడు ట్రాన్సిస్టరు కంటే ప్రాణం ఎంత విలువ అయింది అనేది అర్థం అవుతుంది, ఇప్పుడు ఎక్స్గ్రేషియా ఎంతో ఇస్తాము అంటున్నారు కదా కలెక్టరు దగ్గర నుంచి దానికి ఉన్న విలువ ఏమిటి? ఒక్క ప్రాణం కాకుండా ఇంకో ముగ్గురుకి ప్రాణాలు పోయినాయి. ఒక ఇద్దరికి బులెట్ గాయాలు తీవ్రముగా తగిలాయి, ఇంకా 50 మందికి

గాయాలు తగిలినవి అని వారి రిపోర్టులోనే అంగీకరించారు సర్. అందుకని ఈ అధర్మం రాజ్యం ఏలడానికి ప్రభుత్వ పక్షం బాధ్యులే, మంత్రులలో సహా ఇందులో జోక్యము చేసుకోవడం వల్ల పోలీసు విచ్చలవిడిగా మనం ఏమి చేసినా పరవాలేదు అనేటటువంటి నిర్ణయానికి రావడం వల్లనే ఈ చర్యలు జరిగాయి అనే అభిప్రాయం నాకు ఉంది. సర్ ఇప్పుడు టైమింగ్స డేట్సు మేము 30వ తారీకు అరెస్టు చేశాము అంటున్నారు. ఎందుకంటే 24 గంటలలో దాఖలు చేయాలి కాబట్టి. 28వ తారీకునే అరెస్టు చేశారు సర్. 28వ తారీకు అరెస్టు చేసి కొట్టారు. 29వ తారీకు భార్య వెడితే భోజనం నువ్వు తీసుకు రావద్దు నిన్ను కూడ ఏదైనా చేస్తారు అని అంటే ఇంకొకరిని పంపించారు. 30వ తారీకున. వాళ్లని కూడ బెదిరించారండి. ఈ పండుగరోజు వినాయకచవితి, రోజు అందరూ విఘ్నేశ్వరుడుకి పూజ చేస రోజున ధర్మవరంలో విఘ్నేశ్వరుడి పూజ ఈ రకంగా చేశారు. నలుగురు ప్రాణాలను బలి గాని ఆ పోలీసులు ఈ చర్య తీసుకున్నారు. హృదయ విదారకమైనటువంటి ఘటన, నేను ఒకందుకు సంతోషిస్తున్నాను. వాళ్లు పోలీసు కాల్పులలో చచ్చిపోయిన ఐ యామ్ ఎప్రిషియేటింగు దిస్, వారి ఇన్‌ఫర్మేషన్ ఏమో గాని నా ఇన్‌ఫర్మేషన్ ప్రకారం ఒక వీరనారి ఉందని తన భర్త శవాన్ని చూసిన తరువాత హాస్పిటలులో ఉన్నారు అదే చెప్పారు ఆరోగ్యం బాగాలేదని సంతకాలకు వచ్చారు. నేను సంతకము చేయను అని పోలీసు స్టేషనుకి వెడితే, హాస్పటలుకి తీసుకువెళ్లారు, హాస్పటలుకు వెళ్లింది. అప్పటికే స్ట్రెచర్‌మీద పడుకోబెట్టారు, అంతా అయిపోయింది, అది తోసుకుంటూ ఒక ఆడ మనిషి బజారులో జనానికి అందరికి చెబుతూ నా భర్తని చంపారు అయ్యా అన్యాయంగా అని, ఆమె ఏమి లక్షధికారి కాదు లేకపోతే ఒక పార్టీ మనిషి కాదు మా పార్టీయో ఇంకొక పార్టీయో ఉంటే జనాన్ని పోగుచేశారని అనడానికి వారు పార్టీలెస్. పార్టీ కూడ లేదు. పూసలు అమ్ముకునే వారు. అందుకని వారికి ఏదో బ్యాక్‌గ్రవుండు ఉండి జనం పోగు అయ్యారు అనే సమస్య కాదు. అన్యాయం అని ధర్మవరం పట్టణంలో ఇంకా ధర్మం కోసం నిలబడేటటువంటి ప్రజలు పోలీసు స్టేషనుకి వచ్చారు. సర్ ఇటీజ్ ఎ ఫాక్ట్. ఇందులో మేము అంగీకరించలేదు. నేను పొద్దున్న 1·20
అడిగితే మంత్రివర్యులకు చెప్పాను. ఆమె కోపతాపాలతో ఎస్.ఐని కూడా కొట్టింది – మ. వీరనారి అంటున్నాను. I am praising her. ఎందుకంటే తన భర్త ప్రాణాలు తీసుకున్నటువంటి ఎస్.ఐ.ని కొట్టింది కోపతాపాలతో, నీవు నా భర్త ప్రాణాలు తీసావని. పాయింట్ రేంజ్ పెట్టి – ఏమి ప్రొవకేషన్, ఒకవేళ తీసుకువెడితే అరెస్టు చేయవచ్చు, లేకపోతే ఇంకా వారిని కొట్టినట్లు నాలుగు దెబ్బలు కొట్టవచ్చు, పాయింట్ రేంజ్‌తో కాల్చారు. ఇది ఏదో యాధృచ్ఛికంగా కాల్పులలో భార్య చనిపోవడం కాదు. She was purposefully killed by the police. It is a cold blodded murder. వారు వేల మంది జనం ఉన్నప్పుడు కాల్చి పారేశారు. అందుకని ఒకే రోజు భర్తతో పాటు భార్య సహగమనం అంటే మళ్లీ మేము వ్యతిరేకం సతీ సహగమనానికి. కాని ఆమె వీరనారిగా ఉండి పోరాడినందుకు ఫలితం మన గవర్నమెంటులో సేమ్ డే కాల్చి పారేసారు. దానితోపాటు ఈ కాల్పులలో ఎదురు ఉన్నటువంటి ప్రజలు అన్యాయం అడగడానికి వెళ్లినటువంటి పేదప్రజలు, ఆ ఊపిరికి సంబంధించిన వారు, ఇంకో ఊరి వారు చచ్చిపోయారు. అంటే పోలీసు కాల్పులలో ముగ్గురు చచ్చిపోయారు. వీరు చంపడం వల్ల వేంకటేశ్ చచ్చిపోయాడు. దీనికి టైమింగ్స్, ఇవన్నీ సరే. జుడీషియల్ ఎంక్వయిరీ వేశారు. ఎందుకంటే దాని సీరియస్‌నెస్ గుర్తించినట్లుగా కనిపిస్తూ ఉంది. ఆ సీరియస్‌నెస్ తతిమా

వాటిల్లో కనిపించడం లేదు. I am appreciating. వారిక్కే వారు ఎనౌన్స్ చేశారు గవర్నమెంటు జుడీషియల్ ఎంక్వయిరీ వేసింది మా గొంతులు పోకుండా మాకు మైకు ఇవ్వకపోయినా అరవకుండా వేసినందుకు సంతోషం, నాకు సంతోషం. ప్రయిమా ఫేసి కేసు ఉందని జుడీషియల్ ఎంక్వయిరీ వేసిన తరువాత ట్రాన్స్‌ఫర్ చేశామంటే ఎట్లాగ? They must be suspended on the spot if you are sincere. మీకు ఏ రకమైన అభిప్రాయం లేకపోతే If you do not want to shield them, let they be suspended immediately. మీ చిత్తశుద్ధి, మీరు అందులో ఆ పాపములో భాగం పంచుకోవద్దు. మీ ప్రభుత్వం క్లీన్‌గా ఉండాలనే అభిప్రాయం The officers concerned must be suspended. The C.I., S.I. and the Constables involved should be suspended immediately. ఒకవేళ జుడీషియల్ ఎంక్వయిరీలో తేలింది అనుకుంటే లెట్ దెమ్ కమ్. సస్పెన్షన్ అంటే జీతభత్యాలు అన్నీ వస్తాయి కదండి! కాని వారికి అట్లా ఉంచి ఏదో ట్రాన్స్‌ఫర్ చేశామనే పేరు మీద ఉంచడం వల్ల ఇప్పుడు రేపు చెప్పే ఎవిడెన్స్ కూడా ఎవరూ చెప్పరు. భయమే కదండి – అధర్మ పట్టణములో వీరనారి వస్తే చచ్చిపోయింది. ఇంకా ఎవరైనా వస్తే అలాగే చంపుతారనే అభిప్రాయం ఉంది. లేకపోతే రేప్స్ చేస్తారు ఏదైనా చేస్తారు. అందుకని నేను కోరేది ఆ ఆఫీసర్స్‌ని తక్షణమే సస్పెండ్ చేయించాలి. నేను ప్రొద్దున్న మైసూరారెడ్డిగారితో కూడా చెప్పాను, ఆవేదనతో చెప్పాను. నాకు మా ఇన్ఫర్‌మేషన్ ప్రకారంగా మనుష్యులను పంపించి – ఇప్పుడు కూడా ఉన్నారు మా గదిలో తెలుసుకోవడం జరిగింది వాస్తవం ఏమి జరిగిందని. అందుకనే నేను ఆవేదనతో చెప్పాను. వారికి ఎక్స్‌గ్రేషియా ప్రకటించడములో ఈ ప్రభుత్వం ఎందుకు వెనక్కిపోవాలి? మీకు ఇష్టమైన వారైతే దొంగలు తోడు పోతారు. గతములో రు. 50 వేలు, లక్ష రూపాయలు ఇచ్చారు, to whose who do not deserve. Here you have committed a murder. You have killed a person. లక్ష రూపాయలు ఎవరైతే అందులో చనిపోయారో వారికి ప్రభుత్వం చెల్లించితే ఆ పని కూడా చేసి ఉంటే I could have appreciated, Sir. సరే జుడీషియల్ ఎంక్వయిరీ ఉంది. అసలు ఈ పోలీసు ఆఫీసర్స్ ఎవరైతే ఇందులో ఇన్‌వాల్వ్ అయి ఉన్నారో వారి మీద కేసులు పెట్టాలి. ఏదో కేసులు పెట్టాము, వారంతా అన్‌లాఫుల్ ఇంకా ఇతరంగా ప్రజలను వేధించడం కోసం కేసులు. ప్రజలు స్పందించారు. ప్రజలు అట్లా స్పందించాలి. లేకపోతే ఈ మానవ హక్కుల కమిషన్ ఆర్డర్‌లోకి రాదు. పి.వి. నరసింహారావుగారు పెద్దలు చెప్పినా, జనార్ధనరెడ్డిగారు చెప్పినా, నాలాంటి వారు అయినా, మీ లాంటి వారు చెప్పినా ఇది ఆచరణయోగ్యం అవ్వాలంటే ప్రజలలో చైతన్యము రావలసిన అవసరం ఉంది. ఈ తప్పులు చేసే వారిని ఎదిరించేటటువంటి పరిస్థితి రావలసిన అవసరం ఉంది. అప్పుడు హ్యూమన్ రైట్స్ కమిషన్‌కి అర్థం ఉంటుంది. నేను మిమ్ములను కోరేది – ఎందుకంటే ఉపన్యాసం ఇవ్వడం కాదు I do not want to waste your time, Sir. ఇది 24 గంటల్లో అరెస్ట్ చూపెట్టలేదు. He was arrested on 28th. He was killed on 31st by torture. He was killed. టార్చర్ దాని వల్ల He was killed. ఈ ఫైండింగ్స్ అన్నీ తప్పుడు ఫైండింగ్స్, వారిని షీల్డ్ చేయడం కోసం చేసినటువంటి ప్రయత్నం. హాస్పిటల్ ఫైండింగ్స్ తప్పు వ్రాయించారు. ఇటువంటి వాటికి పోకుండా, ప్రభుత్వం

ప్రతిష్ఠకు పోకుండా - నేను నిష్పక్షపాతముగా చెప్పదలచుకొన్నాను. ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇప్పటికైనా ఈ రొంపిలోంచి, ఊబిలోంచి బయటకు రావాలంటే You come out with certain facts. ఇది ఏమి ఆన్సర్ - మాకు ఇచ్చినటువంటి ఆన్సర్ చూస్తే They want to shield them. జుడీషియల్ ఎంక్వయిరీ వేసి మేము కేసు పెట్టాము ప్రజల మీద అని చెప్పడం ఏమిటి? మా పోలీసుల మీద కేసు పెట్టామంటే నేను అప్రీషియేట్ చేసే వాడిని. ఈ అధర్మం ధర్మంగా మార్చడం కోసం మీలాంటి వారు మా రక్షణకు వచ్చి ప్రభుత్వాన్ని స్పందింపచేసి, చచ్చిపోయినా వారు ఎట్లాగు రారు కాబట్టి వారికి చిన్న పిల్లలు ఉన్నారు, తలొక లక్ష రూపాయలు ఆ పిల్లల పేరు మీరు బ్యాంకులో వేయాలి. వేసి ఇక్కడికి వస్తే ఆయనను కాంప్లిమెంట్ చేసే వాడిని నేను. కొన్ని కోట్ల రూపాయలు దుర్వినియోగం అవుతున్నాయి, అనేకం రోజూ పేపర్స్‌లో చూస్తున్నాము, అవినీతి, లంచగొండితనం, వారు తింటున్నారు, వీరు తింటున్నారు అని. ఇటువంటి పేద ప్రజలు, అన్యాయానికి గురియినటువంటి పేద ప్రజలు, ఆర్ఫన్స్‌గా మిగిలిన పిల్లలకు తలొక లక్ష రూపాయలు ఇస్తే పొరపాటు ఏమిటి? దానిలో అయినా ప్లస్ మార్క్స సంపాదించండి తతిమా వాటిలో మైనస్ మార్క్స ఉన్నప్పుడు. నేను కోరేది మూడు. ఆ పోలీసుల మీద కేసు పెట్టాలి ఇప్పటికే రుజువు అయినటువంటి వారి మీద. లక్ష రూపాయలు చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి. అట్లాగే రు. 25 వేలు టు ది ఇన్‌జ్యూర్డ పెరసన్స్. ఎందుకంటే నేను విన్నది బులెట్ గాయాలు తగిలినవారు నలుగురో, ఐదుగురో, వారికి రు. 25 వేల చొప్పున ఇవ్వాలి. తరువాత ఈ కేసు ఏ మధ్య పెట్ట పరిస్థితి లేకుండా కాస్త కావలసినటువంటి ఏర్పాట్లు చేయమని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ ఎట్‌లీస్ట్ సరయిన, ఫ్లయింగ్ కలర్స్‌తో బయటకు రావడం కోసం స్టేట్‌మెంటు ఇవ్వమని మీ ద్వారా హోమ్ మంత్రిగారిని కోరుతున్నాను. నేను మళ్లీ స్ట్రెస్ చేసి చెపుతున్నాను. ఇది ఏదో యాదృచ్ఛికంగా జరిగిన కాల్పులు కాదు, పాయింట్ రేంజ్‌గా కాల్చారని రుజువు చేయడానికి కావలసిన ఆధారాలు ఉన్నాయి. ఒకవేళ కావలసి వస్తే మేము కూడా సహాయం చేస్తాము.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, నాకంటే ముందు మాట్లాడినటువంటి ఆ నియోజకవర్గం శాసనసభ్యుడు నాగిరెడ్డిగారు, నాగేశ్వరరావుగారు చాలా వివరాలు చెప్పారు. నేను ఆ వివరాలలోకి పోను. ఈ పోలీసు రిపోర్టు అనేది కొత్త కాదు. 25 సంవత్సరాల నాడు నేను చదివాను. అలహాబాదు హైకోర్టు న్యాయమూర్తి ముల్లా అనే ఆయనగారు ఒక తీర్పు ఇచ్చారు. ఇండియన్ పోలీస వ్యవస్థ మొత్తాన్ని బందిపోట్లకు, దొంగతనాలకు, మానభంగాలకు, ఖూనీలకు మూర్తీభవించింది ఇండియన్ పోలీసు వ్యవస్థ అని కాస్త ఘాటైన తీర్పు ఇచ్చారు. కారణం ఏమిటంటే జైళ్లలో పెట్టి కాల్చి చంపారు నిర్దాక్షిణ్యంగా. అది కోర్టు దాకా పోతే ఆ తీర్పు ఇచ్చారు. ఈ వేళ ఉన్న పోలీసు ఆఫీసర్స్ అంతా అలాంటి వారని నేను అనను. నేను హోమ్ మినిస్టర్‌గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ కట్టుకథలు అనేకం చెప్పవచ్చు. పోలీసు స్టేషన్స్‌లో పెట్టి ఈనాటికి కూడా కొన్ని కేసులు నిర్దుష్టముగా చెప్పగలను నేను, చంపినవి. దానిలోకిపోను. కేసుకు సంబంధించే పరిమితం అవుతాను. ఇనుప చెక్కలకు అటూ ఇటూ చెక్క ఉంటుంది, బోల్టులు బిగిస్తారు? నరాలు అన్నీ పీకి వాడు పనికి రాకుండా పోయాడు. చచ్చిపోయిన ఉదాహరణ

అది నోటీసు ఇచ్చి ప్రభుత్వానికి వ్రాసాను తరువాత చెపుతాను. ఇది దుర్మార్గంగా నేరాలు రాబట్టడానికి హింసించి చంపే కట్టు కథలు రిపోర్టు చేసి ఈ రకమైన పద్ధతులలో హత్య చేసేటటువంటి పద్ధతి వారు ఇచ్చారు. అందుకని ఈ పరిస్థితిని అంతా చూసి, అంతర్జాతీయంగా చూసి మన ప్రధానమంత్రిగారు మానవ హక్కుల కమీషన్ నిన్న వచ్చింది పేపర్స్‌లో – ఈ లాకప్ డెత్స్ సీరియాస్‌గా లాకప్‌లలో పెట్టి అరెస్టు చేసనట్లు చూపించారు, ఇష్టం వచ్చినట్లు బాది హింసించి చంపారు. ఇక్కడ ఒక సమస్య ఏమిటంటే గౌరవనీయులైన ఆరోగ్యశాఖ మంత్రిగారు కూడా ఉన్నారు. డాక్టర్స్, ఆ డాక్టర్స్‌లో కూడా కొంతమంది ఎంత దుర్మార్గంగా ఉన్నారో దీనిలో కనపడుతోంది. ఆ డాక్టరు ఆయన ఏదో మూర్ఛ నుంచి గుండె ఆగి చచ్చిపోయాడని రిపోర్టు ఇచ్చాడు. అంటే ఇలాంటి కట్టుకథలను ఇప్పించడములో పోలీసులు, లేకపోతే మీ సంగతి చూస్తాము అంటారు. ఏమి చేస్తారో, నిన్న కాక మొన్న నా జిల్లాలో జరిగినవి అనేక ఉదాహరణలు నేను ఇవ్వగలను. అందుకని సబ్జక్టుకి సంబంధించి నేను పరిమితం అవుతాను, మానవతా దృష్టితో ఆలోచించండి. నాగేశ్వరరావుగారు చెప్పినట్లు వీరనారీమణి – ఇక్కడ స్త్రీలు కూడా ఉన్నారని నేను మనవిచేస్తున్నాను. అమానుషంగా, దారుణంగా మానభంగాలు చేసినటువంటి వారిని ఆ సోదరి శిక్షించింది. నేను ఆమెను వీరనారిగా పొగుడుతున్నాను. ఆ స్థితి రానంత కాలం ఈ పోలీసు వ్యవస్థలో మార్పు రాదని నేను మనవిచేస్తున్నాను. ప్రభుత్వం దీనిని షీల్డ్ చేయకుండా – వారికి ఇద్దరు పిల్లలు, అమ్మాయి పుట్టుకతో అంధురాలు, నాలుగు సంవత్సరాల పిల్లవాడు. 3, 4 సంవత్సరాల పిల్లలు దిక్కులేని పరిస్థితిలో ఉన్నారు. అందుకని నేను ఇంతకంటే ఎక్కువ వివరాలు చెప్పవలసిన అవసరం లేదు. దీనిని షీల్డ్ చేయమని పోలీసు మంత్రిగారు చెపితే చేశారని, ఎవరో చెపితే చేశారన్నది నా అభిప్రాయం కాదు.

(సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు.)

1.30 ఇలాంటి దౌర్జన్యాలను అరికట్టవలసిన అవసరం ఉంది. హంతకులు, ఖూనీకోర్లు ఉండి
మ. భక్షక వ్యవస్థగా మారిన ఈ రక్షకులను కఠినాతికఠినంగా శిక్షించాలనీ, వారిని వెంటనే సస్పెండ్ చేయాలని మనవిచేస్తున్నాను. వారిని షీల్డ్ చేయకుండా సెక్షన్ 302 క్రింద కేసు పెట్టాలనీ, అదేవిధంగా బాధితుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, దిక్కులేని ఆ పిల్లలను ఆశ్రమ పాఠశాలలో చేర్పించి ఉచితంగా విద్యగరపడమే కాక వారి జీవితాలను బాగు చేయడం కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ప్రభుత్వం ఎవరినీ షీల్డ్ చేయవద్దు. ఆడవాళ్లను బహిరంగంగా ఆటోలో ఎక్కించుకొనిపోయి మానభంగం చేసి ఎవరైనా నోరెత్తితే కాల్చి చంపుతారు అక్కడి దొరలు. ఆ దొరలకు కోపం వస్తే కొరికి చంపుతారు లేకపోతే నరికి చంపుతారు. అదీ పరిస్థితి. ఈ రకమైన పద్ధతులలో దుర్మార్గమైన వ్యవస్థ కొనసాగుతున్నది. పోలీసులు కూడా అంతగా బరితెగించారని మనవిచేస్తూ ఇప్పటికైనా వారిపై సెక్షన్ 302 క్రింద కేసు పెట్టేందుకు హోం మంత్రిగారు చర్య తీసుకోవాలనీ, వారిని తక్షణమే సస్పెండ్ చేయాలనీ, బాధితుల కుంటుంబాలకు సరైన ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరుతూ సెలవుతీసుకొంటున్నాను.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి (అలంపూర్):– అధ్యక్షా, పోలీసు అకృత్యానికి ఇదొక మంచి ఉదాహరణ. పోలీసులు లాకప్‌లో ఒకరిని కొట్టి చంపారు, ముగ్గుర్ని కాల్చి చంపారు. అసలు పోలీసులు టెర్రరిస్టులలాగా,నక్సలైట్లలాగా జనం మీద పడి చంపుతుంటే ఈ ప్రభుత్వం చేతకాకుండా, వారిపై ఎలాంటి చర్య తీసుకోకుండా నేరాన్ని ప్రజల మీదకే మోపి ప్రజలపై కేసులు పెట్టడం ఎంతవరకు సబబో ఆలోచించాలి. మీరు ఇచ్చిన రిపోర్టులో వున్న కొన్ని అంశాలకే అనుమానానికి దారితీసేటట్లు ఉన్నాయి. ఫిట్స్ వచ్చి షాక్‌తో చనిపోవడం జరిగిందన్నారు. ఫిట్స్ ఏ విధంగా వచ్చాయి? అసలు ఇంతకు ముందు అతనికి పిట్స్ వస్తుండేవా? అంతకుముందు ఫిట్స్ వస్తుంటే అతను చనిపోవడానికి అవకాశం లేదు. ఫిట్స్ వచ్చి షాక్ వల్ల చనిపోయాడన్నారు. షాక్ అంటే కార్డియక్ షాకా లేక సెరబ్రల్ షాకా? ఇదేమీ తేల్చలేదు. ఇది టెక్నికల్ పాయింట్, సెరబ్రల్ షాక్ వస్తే ఏ విధంగా వచ్చింది? అసలు పోస్ట్‌మార్టం చేశారా? అందులో సెరబ్రల్ షాక్ లేదా కార్డియాక్ షాక్ వల్ల చనిపోయాడని తేలిందా? ఈ విషయాలన్నీ చెప్పవలసిన అవసరం ఉంది. పోస్ట్ మార్టం చేసిన డాక్టర్ ఏమి చెప్పారంటే మృతుడు మూర్ఛవల్ల షాక్‌తో చనిపోయాడని ప్రైమరీ ఒపీనియన్ చెప్పాడు. అందువల్ల మీరు ఫోరెన్సిక్ ఎక్స్‌పర్ట్‌తో రిపోస్ట్‌మార్టం చేయించి ఏ షాక్‌తో చనిపోయాడో చెపుతారా? ఇక బాడీపై ఇంజూరిస్ లేవన్నారు. పోలీసులు థర్డ్ డిగ్రీ మెథడ్స్ ఉపయోగించి ఏ విధంగా కొడతారో అందరికీ తెలుసు, పైకి దెబ్బలు కనపడవు,. కాని వారు షాక్‌తో చనిపోవడం ఖాయం. ఇంజూరిస్ లేవన్నారు. ఇండైజెస్టెడ్ ఫుడ్‌ను, విసరాను కెమికల్ ఎనాలిసెస్‌కు పంపించడం జరిగింది. ఎవరైనా సరే లాకప్‌లోకి వచ్చేవారు పాయిజన్ తీసుకొని చనిపోవడానికి సిద్ధంగా వస్తారా? చనిపోవడానికి ఇంకెక్కడా స్థలం లేనట్లు పోలీసు స్టేషన్లో అయితే ప్రశాంతంగా ఉంటుంది. పోలీసులముందు చనిపోవడానికి సిద్ధంగా ఉన్నామని వస్తారా? ఇదంతా అబ్‌సార్డ్‌గా ఉంది. మేము దెబ్బలు కొట్టలేదు, వాడంతట వాడే పాయిజన్ తీసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని చిత్రీకరించడానికే మీరు చేసే ప్రయత్నం ఇది. అందువల్ల ఫోరెన్సిక్ ఎక్స్‌పర్ట్‌తో రీపోస్ట్‌మార్టం చేయించవలసిన అవసరం ఉంది. కార్డియక్ లేక సెరబ్రల్ ఫిట్స్‌వల్ల చని పోయాడా అనేది తేల్చవలసి ఉంది. ఇక ముగ్గురిని కాల్చి చంపారు. చనిపోయిన కుటుంబాల వారికి లక్ష రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వవలసిందిగా మేము డిమాండ్ చేస్తున్నాం. మిగతా కేసులలో ఇచ్చారు. అంతేకాక కొందరిపై కేసులు కూడా పెట్టారు. అక్కడ ఇంకా హింసలు కొనసాగుతున్నాయనే నాకు అనుమానంగా ఉంది. ఇప్పటికే కొంతమందిని లాకప్‌లోకి తీసుకొని హింసిస్తూ ఉండి వుంటారు. అందువల్ల

నేరస్థులైన పోలీసులపై ఏ సెక్షన్ క్రింద కేసులు పెట్టబోతున్నారో చెప్పాలి ఇక భార్యా భర్తలు చనిపోయారు. వారికి ఉన్న ఇద్దరు పసి పిల్లలు అనాధలయ్యారు. వారి పోషణా బాధ్యతను ప్రభుత్వమే తీసుకొని , వారిని ఎడాప్ట్ చేసుకొని విద్య గరపాలి. వారు పెరిగి పెద్ద అయ్యేంతవరకూ పోషణ కోసం కొంత డబ్బును కార్పస్‌ఫండ్‌లా బ్యాంకులో వేయాలి. తప్పు చేసిన పోలీసులపై కేసు రిజిష్టరు చేయాలి. కేవలం ప్రజలమీద కేసులు రిజిష్టరు చేశారు. ఇప్పటికైనా నేరం చేసిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేసి వారిపై ఛార్జిషీటు ఫైలు చేసి కేసులు పెట్టండి.

---

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, ఈ సంఘటన చూస్తుంటే చాలా అన్యాయం జరిగినట్టుగా కనపడుతోంది. వెంకటేష్ అనే వ్యక్తిని పోలీసువారు 30-8-92 న అరెస్టు చేశారు. అయితే అతను పోలీస్ కస్టడీలో 24 గంటలు ఉన్నాడు కాబట్టి అతను ఆరోగ్యంగా ఉన్నాడనేది రుజువు అవుతున్నది. కాని మరుసటి రోజున అంటే 31-8-92న మధ్యాహ్నం 12.30 గం.లకు అతనికి ఫిట్స్ వస్తే హాస్పిటల్‌కు తీసుకువెళ్ళి అడ్మిట్ చేయడం జరిగిందని చెప్పారు. హాస్పిటల్‌కు తీసుకువెళ్ళి అతనికి ట్రీట్‌మెంట్ ఇస్తున్న సందర్భంలో చనిపోవడం జరిగిందని చెప్పారు. అనుమానానికి తావు ఎందుకు కలుగుతోందంటే అతన్ని హాస్పిటల్‌కు తీసుకువెళ్ళే ముందుగానీ, హాస్పిటల్‌లో అడ్మిట్‌చేశాక గానీ ఆయన భార్యకు 'అమ్మా, మీ భర్త ఆరోగ్యం బాగులేదు కాబట్టి హాస్పిటల్‌లో చేర్చాం" అని ఒక్క మాట చెప్పినట్టు ఎక్కడా కనిపించడంలేదు. దీనిని బట్టి అర్థమయింది ఏమిటంటే అతను చచ్చిపోయాకగానీ, లేక అతను చనిపోయే పరిస్థితిలో వున్నప్పుడు హాస్పిటల్‌కు తీసుకువెళ్ళడం జరిగింది, ఇది నిర్ధారణ అవుతున్నది. ఆయన చనిపోయిన తరువాత అసలు జరిగిందేమిటో తెలుసుకొందా మని అతని భార్యా, కొంతమంది జనం పోలీసు స్టేషన్‌కు వెడితే ఫైరింగ్ జరిపారు. ఫైరింగ్ జరిపినప్పుడు ఆయన భార్యకు బుల్లెట్ తగిలి మరణించడం జరిగింది అన్నారు. అప్పుడు మాబ్ వుందంటున్నారు కదా, అలాంటప్పుడు ఫైరింగ్‌చేస్తే ఆయన భార్యకే బుల్లెట్ ఎట్లా తగులుతుంది? ఆమె కాక మరో ఇద్దరు కూడా చనిపోవడం జరిగింది. ఫైరింగ్ జరిపితే కాళ్ళకు ఫైర్ చేస్తారు కాని ఇక్కడ అట్లా జరగలేదు. ఒకేసారి ముగ్గురు చనిపోయారంటే దీని అర్థం ఏమిటి? పోలీసులు ఎందుకిట్లా ప్రవర్తించారు? పోలీసువారు
1.40 ఎన్నో మర్డర్స్ చేసినట్లుగా తెలుస్తుంది. ఎన్నో మర్డర్స్ చేసి ఇంత మందిని చంపి,
మ. జనంపై కేసులు బుక్ చేస్తున్నారు. పోలీసు వారు నేరం చేయలేదని చెప్పుతున్నారు. ఇది ఎంతవరకు సమంజసంగా వున్నది. యిది న్యాయానికి చాలా దూరంగా వున్నది. పోలీసు వారిపై కూడా కేసులు బుక్ చేయవలసిన అవసరం ఎంతైనా వున్నది. తప్పకుండా కేసులను బుక్ చేయాలని కోరుతున్నాను. చనిపోయినవారి పిల్లల పోషణ బాధ్యత ప్రభుత్వం స్వీకరించాలి. తగిన డబ్బు యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట):- దారుణమైన సంఘటన. వాస్తవానికి ప్రభుత్వం కూడా తీవ్రంగా ఆలోచించవలసిన అవసరం వున్నది. పోలీసు అనేది ప్రభుత్వాన్ని కాపాడే ఒక

ముఖ్యమైన అంగం. అదేవిధంగా చట్టాలను అమలుపరచవలసిన ప్రధానమైన అంగం. అలాంటి దానికి యిప్పుడు పట్టిన దుర్గతి ఎలాంటిదో కాస్త తీవ్రంగా ఆత్మ పరిశీలన చేసుకోవాలి. యీ కేసులో వెంకటేశులను చంపేశారు. అది ఖచ్చితంగా దెబ్బలు కొట్టి చంపింది. ఆ తరువాత ఆవేశంతో పోయిన ప్రజల మీద విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు; చనిపోయినతని భార్యను కూడా కాల్చారు. అట్లాగే, నాగరాజు, నాగార్జునను కాల్చారు. గాయపడ్డ మరొక వ్యక్తి సూర్యనారాయణ కోలుకుంటున్నారు అని చెప్పారు. ఒకటి మాత్రం ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ఈ రోజున పోలీసుల మీద బాధ్యత ఒకవైపు, మరొకవైపు రాష్ట్రంలో ప్రభుత్వం వుంటుందో, ఊడుతుందోననే తీవ్రమైన టెర్రరిస్టుల కార్యకలాపాలు జరుగుతున్న యీ తరుణంలో .....

(ఇంటరప్షన్)

ఆషామాషీగా అనుకుంటే అభ్యంతరం లేదు. యిలాంటి సందర్భంలో ప్రజల సానుభూతి పొంది, యీ టెర్రరిస్టులను అదుపుచేయడానికి, యీ వ్యవస్థను కాపాడడానికి బాధ్యత కలిగిన పోలీసు డిపార్టుమెంటు చేసిన పని యిది. దానికి అనుగుణంగా వుందా లేక దానికి ప్రతికూలంగా వున్నదీ ఆలోచించాలి. ఈ రోజున టెర్రరిస్టుల చేతిలో చనిపోతున్న పోలీసుల దగ్గరికి ప్రజలు పోయి సానుభూతి చెప్పలేని విధంగా పోలీసు డిపార్టుమెంటు ప్రజల నుంచి వేరుపడి పోయింది. అది కాస్త దృష్టిలో పెట్టుకుని చూస్తే మీరు ఎక్కడ వున్నారో తెలుస్తుంది. మా అటువంటివారు రక్షణ, పోలీసు సహాయం కోరతాముగాని, అదే పోలీసు చచ్చిపోతే అయ్యో అనడానికి మనసు ఒప్పని తీవ్రమైన వ్యతిరేకత జనంలో పెరిగి వున్నది. యీ వ్యతిరేకత ఎందుకు పెరిగింది. అంటే యిటువంటి చేష్టలు, పనులు చేయడం వల్ల. పోనీ, గతంలో జరిగింది. పాలక వర్గాల వారు ఉపయోగించుకుని పోలీసు డిపార్టు మెంటును రౌడీల గ్యాంగుగా, లంచగొండి గ్యాంగుగా తయారుచేసి, పనికిరాకుండా చేశారు. గతంలో జరిగింది. అది యిప్పటికి కూడా కొనసాగించాలా? ఇప్పటికే దీన్ని అదుపులోకి తీసుకోకూడదా? ఈ సంఘటన సందర్భంగా తీసుకోవలసిన చర్యలు ఏమిటని తీవ్రంగా ఆలోచించాలి. మీరు ఎవరినైనా ముట్టుకుంటె, చర్య తీసుకుంటె, పోలీసు డిపార్టుమెంటు వారు ఎవరూ మిగలరనే దృష్టితో చూస్తే చేయగలిగింది ఏమీ లేదు. ఖచ్చితంగా హత్య జరిగింది. దానికి సంబంధించిన పోలీసుల మీద హత్యా కేసులు, పెట్టాలి. జనరల్‌గా సస్పెన్షన్లతో కాదు. హత్యానేరం కేసులు పెట్టాలి. పోలీసులు భవిష్యత్తులో యిటువంటి తప్పుడు పనులు చేయకుండా హెచ్చరిక చేయాలి. లేకుంటె, అసలుకు మోసం వస్తుంది. ప్రజల సానుభూతి రాదు. పోలీసు డిపార్టుమెంటుకు ప్రాణాలు యిచ్చి నిజాయితీగా ఎట్లాగూ పోతాడు. మిగతావారు వాడిని, వీడిని దెబ్బలు కొట్టి, లంచాలు కాజేసి, చిత్రహింసలు పెట్టి మీ ప్రభుత్వాన్ని, మిమ్మల్ని ఎందుకూ పనికిరాకుండా చేసే ప్రమాదకర పరిస్థితి మిగులుతుంది. అది దృష్టిలో వుంచుకుని తక్షణమే అరెస్టు చేయాలి. చనిపోయిన వారి కుటుంబంలోని పిల్లల రక్షణ మంత్రులు చెప్పినట్లు చేయాలి. లక్ష రూపాయలు చొప్పున ఎక్స్‌గ్రేషియా యివ్వండి? గాయపడిన వారికి కూడా తగినంతగా డబ్బు యివ్వండి? చేసిన తప్పును సమర్థించుకునే వైఖరితో పోలీసు డిపార్టుమెంటు మనగలుగుతుందా? అది బాగుపడదు. మంత్రులు మాట్లాడితే కాదు; చిత్తశుద్ధి లేనంత కాలం, మీరు కూడా యీ పోలీసు డిపార్టుమెంటును బాగుచేయలేరు.

 రూలు–304 క్రింద ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన విషయం : ధర్మవరంలోని పోలీసు స్టేషనులో హింసించుట వలన శ్రీ వెంకటేశు మరణం గురించి.

డా.ఎం.వి. మైసూరారెడ్డి:– అధ్యక్షా, వారికి తెలిసి వుంటుంది .....

శ్రీ కె. విద్యాధరరావు:– చదవనవసరం లేదు ..... ఆన్సర్ చెప్పండి? టైమ్ వేస్టు .....

డా.ఎం.వి. మైసూరారెడ్డి:– నేను చదివి అన్ని చెప్పుతాను సార్ ... టైమ్ వేస్ట్ చేయాలని వుంటే అంతమంది ఎందుకు మాట్లాడాలి? ఒకరు యిద్దరు మాట్లాడి నన్ను అడిగితె బాగుండేది.

30–8–92న ధర్మవరం పట్టణానికి చెందిన 35 సంవత్సరాల పోమయ్య అనే మొండి వెంకటేసును దొంగతనం కేసుకు సంబంధించి పరీక్షించటానికి గాను పోలీసు స్టేషనుకు తీసుకువచ్చారు. 31–8–92 తేదీ 12.30 గంటల సమయంలో సదరు వెంకటేషుకు ఫిట్సు రాగా అయినను వెంటనే ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించటం జరిగింది. చికిత్స జరుగుతుండగా, ఆయన అదే రోజున ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించారు. అయితే పోలీసులు ప్రశ్నిస్తున్నప్పుడు, పోలీసులు చిత్రహింసలు పెట్టడం వల్ల పోలీసు లాకప్‌లో ఎం. వెంకటేశు మరణించినట్లు పట్టణంలో పుకారు వ్యాపించింది. 31–8–92న మధ్యాహ్నం 2.30 గంటల ప్రాంతలో మృతుని భార్య శ్రీమతి వీరమ్మతో పాటు దాదాపు 2 వేల మంది వ్యక్తులువున్న పెద్ద గుంపు పోలీసు స్టేషనుపై దాడి చేసి, పోలీసు స్టేషను స్టాండుకు నిప్పు పెట్టి రాళ్ళు విసిరారు. పోలీసు స్టేషనుకు వస్తున్న ఫైరు ఇంజనుకు కూడ గుంపు నిప్పు పెట్టింది. రాళ్ళు విసరడం వలన పోలీసు ఇన్‌స్పెక్టరుకు, పోలీసు సబ్–ఇన్‌స్పెక్టరుకు మరి కొంతమంది కానిస్టేబుళ్లకు గాయాలు తగిలాయి. పరిస్థితి అదుపు తప్పడంతో పోలీసులు గుంపుపై కాల్పులు జరిపారు. ఫలితంగా మృతుని భార్య శ్రీమతి వీరమ్మ బుల్లెటు గాయాలతో మరణించింది. మరో ముగ్గురు వ్యక్తులకు కూడ బుల్లెటు గాయాలయ్యాయి. పోలీసు కాల్పుల్లో గాయపడినట్టి ధర్మవరం నివాసి శ్రీ ఎ. నాగార్జున (20 సంవత్సరాలు) 31–8–92 తేదీన అనంతపురం ప్రధాన కార్య స్థాన ఆసుపత్రికి తరలిస్తుండగా మరణించాడు. గాయపడిన మరో వ్యక్తి శ్రీ వి. నాగరాజ్ ప్రధాన కార్యస్థాన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 31–8–92 తేదీన సాయంత్రం 8.25 గంటలప్పుడు మరణించాడు. గాయపడిన మూడవ వ్యక్తి శ్రీ సూర్యనారాయణ ప్రభుత్వ ప్రధాన కార్యస్థాన ఆసుపత్రిలో కోలుకుంటున్నాడు.

1–9–1992 తేదీన శ్రీ వెంకటేషు మృతదేహంపై శవపరీక్ష జరిగింది. ఎట్టి గాయాలను కనుగొనలేదు. మృతుడు మూర్ఛవలన షాక్‌తో మరణించినట్లు వైద్య అధికారి తాత్కాలికంగా అభిప్రాయపడ్డారు. అయినప్పటికే, మృతుని జీర్ణకోశంలోని భాగాన్ని రసాయన పరీక్ష కోసం పంపడం జరిగింది.

ఐ.పి.సి. 149 విభాగంతో పాటు 147, 148, 324, 307 విభాగాల క్రింద నేరం నెం. 129/92 లో పోలీసులు ఒక కేసును రిజిస్టరు చేశారు. ధర్మవరం పట్టణంలో ఏ విధమైన తదుపరి అవాంఛనీయ సంఘటన జరుగకుండా అరికట్టడానికై పోలీసు పికెట్లను

ఏర్పాటు చేసి, గట్టి నిఘాను వుంచడమైంది. మృతుని కుటుంబ ఆర్థిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటూ సముచితమైన ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని చెల్లించడమవుతుంది. ఆ మేరకు ప్రతిపాదనలు కలెక్టరు నుండి అందవలసి వున్నాయి.

ఈ సంఘటనను గురించి న్యాయ విచారణ జరిపించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని సభకు ఇదివరకే తెలియజేయడమయింది. ఈ విషయంలో ఉత్తరువులను సత్వరమే జారీ చేయడం జరుగుతుంది. తరువాత ధర్మవరం, నాగిరెడ్డిగారు మాట్లాడుతూ పోలీసు డిపార్టుమెంటునే ప్రక్షాళనం చేయాలని అన్నారు. అనంతపురంలో జరిగిన విషయాలు 1985 నుంచి చెప్పుతాను. రేపులు, మర్డర్లు, రేడింగ్సు అన్నీ ఒకసారి చెప్పుతాను ....

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్:- ఏక్షన్ టేకెన్ ఇన్‌డీస్ రిగార్డు .....

డా. ఎం. వి. మైసూరారెడ్డి:- వారు చెప్పుతున్నంతవరకు నేను ఊరికనే కూర్చున్నాను. ఏమీ మాట్లాడలేదు.

శ్రీ ఎం. ఓంకార్:- పాయింటు ఆఫ్ సబ్‌మిషన్ .....

మిస్టర్ స్పీకర్:- ఆయన కంప్లీట్ చేయాలా వద్దా?

డా. ఎం. వి. మైసూరారెడ్డి:- అనంతపురం పోలీసు వ్యవస్థ గురించి లాకప్‌డెత్ గురించి మిగతా విషయాల గురించి నాకు అయితే పరిమితం వారికి అయితే పరిమితం లేదా?

శ్రీ ఎం. ఓంకార్:- ఇది ఏ పార్టీతో సంబంధం లేకుండా చూడాలి. సాధారణ సంఘటన దొంగతనం సంఘటనలు, ఎంతో దారుణం అయినప్పుడు నలుగురు చనిపోయిన కేసులో సంచలనం సృష్టించే సమస్యగా వున్నా మంత్రిగారు ఏదో సభలో కొత్తవి, పాతవి సందర్భానుసారంగా చెప్పి వుండవచ్చు.

మిస్టర స్పీకర్:- అందరు చెప్పవచ్చు కాని రిప్లయి యివ్వవద్దు అన్నారు.

శ్రీ ఎం. ఓంకార్:- వారు నిగ్రహం వహించాలి. 1988 నుండి పెడతామంటున్నారు. 1.5 కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటినుండి పెట్టమనండి. పద్ధతి ఏమిటి? ఒకరు దారి మ. తప్పితే మరొకరు తప్పడం ఏమిటి? హుందాగా వ్యవహరించడం మంచిది.

మిస్టర్ స్పీకర్:- ఒకరు దారి తప్పితే ....

డాక్టర్ యం. వి. మైసూరారెడ్డి:- దారిలో పెట్టే బాధ్యత మీది సర్. జరిగిన విషయాలను గురించి క్లుప్తంగా వారు మాట్లాడితే సరిపోయేది. మొత్తం పోలీసు వ్యవస్థను గురించి అందరు చెప్పారు. వారు చెప్పింది గురివింద గింజ సామెతగా వుంది.

శ్రీ కె. విద్యాధరరావు:— అప్పటికప్పుడు రెండువేల మంది వచ్చారు.

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి:— అధ్యక్షా, ఏ భాషలో మాట్లాడానో రికార్డులు తీసి చూడండి. నేను ఒక్క మాట మాట్లాడలేదు. నాకు సమయం యిచ్చారు, నేను సమాధానం యిస్తున్నాను. రిప్లయ్ వినే వోపిక వారికి వుండాలి.

మిస్టర్ స్పీకర్:— ఓంకార్‌గారు ఒకరు తప్పు చేస్తే యింకొకరు చేయకూడదని అన్నారు.

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి:— పోలీసులు చనిపోతే ఒక్కరు కూడా కంటతడి పెట్టేవారు లేరు అని అన్నారు. పరిమితులు దాటి వారు మాట్లాడారు. ఈ విషయాలన్నీ వారందరూ లేవనెత్తకపోతే బాగుండేది. అధ్యక్షా, 1987 సంవత్సరం నుండి చెబుతాను. అనంతపురం జిల్లాలో 1987 సంవత్సరంలో 16 రేప్స్, 80 మర్డర్స్, 345 రైడ్స్ జరిగాయి. 1988లో 17 రేప్స్, 92 మర్డర్స్, 430 రైడ్స్ జరిగాయి. 1991లో 20 రేప్స్, 121 మర్డర్స్, 264 రైడ్స్ జరిగాయి. 1992 లో 12 రేప్స్, 117 మర్డర్స్, 173 రైడ్స్ జరిగాయి అధ్యక్షా.

(ఇంటరప్షన్స్)

అనంతపురం జిల్లాలోని పోలీసు యంత్రాంగం గురించి చెప్పారు కాబట్టి, తెలియజేశాను. తరువాత అదిలాబాదు నుండి అనంతపురం వరకు, శ్రీకాకుళం నుండి చిత్తూరు వరకు లాకప్ డెత్స్ గురించి చెప్పారు. 1985లో 25, 1986 లో 20, 1987లో 24, 1988లో 18, 1991లో 15, 1992లో 17 లాకప్ డెత్స్ జరిగాయి అధ్యక్షా.

(యింటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:— సబ్జెక్టు కన్ఫైన్ అయి మాట్లాడండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:— అధ్యక్షా, మైక్ యివ్వడానికి మూడుసార్లు చెప్పవలసి వచ్చింది. అధ్యక్షా, నేను చాలా రెస్పాన్సిబుల్‌గా మాట్లాడాను.

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి:— వారు అడిగిన దానికి అలాగే సమాధానం చెబుతాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:— అధ్యక్షా, రెడిమేడ్ ఆన్సర్ మంత్రిగారు తీసుకువస్తారని నేను ఊహించలేదు. బయటకూడా వారిని కలిశాను. మర్యాదగా మాట్లాడుకున్నాము. అరమరికలు లేకుండా మాట్లాడుకున్నాము. న్యాయం జరగడానికి ప్రయత్నించవలసిందిగా

శ్రీ కె. విద్యాధరరావు:– అప్పటికప్పుడు రెండువేల మంది వచ్చారు.

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి:– అధ్యక్షా, ఏ భాషలో మాట్లాడానో రికార్డులు తీసి చూడండి. నేను ఒక్క మాట మాట్లాడలేదు. నాకు సమయం యిచ్చారు, నేను సమాధానం యిస్తున్నాను. రిప్లయ్ వినే ఓపిక వారికి వుండాలి.

మిస్టర్ స్పీకర్:– ఓంకార్‌గారు ఒకరు తప్పు చేస్తే యింకొకరు చేయకూడదని అన్నారు.

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి:– పోలీసులు చనిపోతే ఒక్కరు కూడా కంటతడి పెట్టేవారు లేరు అని అన్నారు. పరిమితులు దాటి వారు మాట్లాడారు. ఈ విషయాలన్నీ వారందరూ లేవనెత్తకపోతే బాగుండేది. అధ్యక్షా, 1987 సంవత్సరం నుండి చెబుతాను. అనంతపురం జిల్లాలో 1987 సంవత్సరంలో 16 రేప్స్, 80 మర్డర్స్, 345 రైడ్స్ జరిగాయి. 1988లో 17 రేప్స్, 92 మర్డర్స్, 430 రైడ్స్ జరిగాయి. 1991లో 20 రేప్స్, 121 మర్డర్స్, 264 రైడ్స్ జరిగాయి. 1992 లో 12 రేప్స్, 117 మర్డర్స్, 173 రైడ్స్ జరిగాయి అధ్యక్షా.

(ఇంటరప్షన్స్)

అనంతపురం జిల్లాలోని పోలీసు యంత్రాంగం గురించి చెప్పారు కాబట్టి, తెలియజేశాను. తరువాత అదిలాబాదు నుండి అనంతపురం వరకు, శ్రీకాకుళం నుండి చిత్తూరు వరకు లాకప్ డెత్స్ గురించి చెప్పారు. 1985లో 25, 1986 లో 20, 1987లో 24, 1988లో 18, 1991లో 15, 1992లో 17 లాకప్ డెత్స్ జరిగాయి అధ్యక్షా.

(యింటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– సబ్జెక్ట్ కన్ఫైన్ అయి మాట్లాడండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, మైక్ యివ్వడానికి మూడుసార్లు చెప్పవలసి వచ్చింది. అధ్యక్షా, నేను చాలా రెస్పాన్సిబుల్‌గా మాట్లాడాను.

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి:– వారు అడిగిన దానికి అలాగే సమాధానం చెబుతాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, రెడిమేడ్ ఆన్సర్ మంత్రిగారు తీసుకువస్తారని నేను ఊహించలేదు. బయటకూడా వారిని కలిశాను. మర్యాదగా మాట్లాడుకున్నాము. అరమరికలు లేకుండా మాట్లాడుకున్నాము. న్యాయం జరగడానికి ప్రయత్నించవలసిందిగా

కోరుతున్నాను. 1987 - 88 సంగతులు వద్దు. You take the credit. I am appealing from the opposition benches. గంటన్నర అక్కడ నుండి యిక్కడకు వచ్చాము. భోజనం చేయకుండా అయినా డీల్ చేయాలనేది అభిప్రాయం. వెనక్కువోతే, మూడుగంటలు పట్టినా చర్చలకు మేమూ సిద్ధమే. We are also prepared.

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి:- అధ్యక్షా, వెనక్కు పోవాలని, యింకొకరిని డీల్ చేయాలనేది నా అభిప్రాయం కాదు. రెండు నిముషాలు ఓపికపడితే అన్నీ చెబుతాను. వారు మాట్లాడిన విధానాన్ని బట్టి రిప్లయ్ చెబుతున్నాను. వారు ఒక్క సబ్జెక్టుకే కన్ఫైన్ అయి వుంటే నేను కూడ కన్ఫైన్ అయి వుండే వాడిని. వారు చాలా చెప్పారు. పోలీసు వ్యవస్థను గురించి చెప్పారు కాబట్టి నేను కూడా చెప్పవలసి వచ్చింది. చెప్పకపోతే తప్పు క్రిందకు వస్తుంది.

శ్రీ పి. నాగేశ్వరరావు:- పోలీసు వ్యవస్థ మొత్తం గురించి అనలేదు సర్. పోలీసు ఆఫీసర్స్‌లో మంచివారు కూడా వున్నారు. మంచి వారిని పని చేయునివ్వరు. ఎక్కడికో పంపుతారు.

మిస్టర్ స్పీకర్:- కావలసింది చెప్పండి. He is saying what are the steps the Government are going to take.

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి:- మిగతా విషయాలకువచ్చి అసలు విషయాలను చెప్పడంలేదని బాధపడుతున్నారు కాబట్టి చెబుతాను. మొండి వెంకటేశ్వర్లు....

Sri P. Nageswara Rao:- There are very good Police Officers also. We are going on record that there are very good Police Officers.

Dr. M.V. Mysoora Reddy:- He is a peptic ulcer patient and suffering from headache and he is treated by Kullayappa since one year. He is a rowdy sheeter No. 155 of Adiki Police Station, Ananthapur district. He was convicted in four property offences in the year 1981.

(Interruptions)

మిస్టర్ స్పీకర్:- సమాధానం వినండి. ఏది చెప్పినా వినకపోతే ఎట్లా?

Dr. M.V. Mysoora Reddy:- Crime No. 29/81 under Sections 454 and 380, IPC. Crime No. 31/81 under Sections 454 and 380 IPC. Crime No. 32/81 under Section 379 IPC. Crime No. 34/81 under Sections 454 and 380 IPC of Adiki Police Station. He was convicted and released under CC No. 67/81, dated 9.7.81 by the JFMC, Tadipatri.

(Interruptions)

మిస్టర్ స్పీకర్:- ఆన్సర్ యివ్వకుండా ఎలా? మీకు ఆన్సర్ వినడం యిష్టంలేదా? వారిని సమాధానం చెప్పనీయండి· చంపుతాము అని అనలేదు·

డాక్టర్ యం·వి· మైసూరారెడ్డి:- నేను అనలేదు· సమాధానం చెబుతున్నాను·

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- మాట్లాడనివ్వరు, సమాధానం దానివ్వరు· మీరే సమాధానం చెప్పండి·

Dr. M.V. Mysoora Reddy:- Sir, he committed a theft of sewing machine from a bunk of Kalyan Jyothi Circle in Dharmavaram Town and shold it in Burgula village under Jaladurgam Police Station, Kurnool district. Committed two snatching offences of Thalibottu with chain along with one Vadde Gangulu at Pallavi and Chakravarthy Theatres at Dharmavaram and sold to Vadde Gangulu. Took cycle for hire from Peera and sold it to one Ediga person in Gadigapadu village in Adigi Police Station. Committed theft of cycle at a garden in Peddapet village and sold it to one Pullanna in Tadipatri Town·Committed theft of radio from a house breaking its door-lock at a village near krishnapuram under Bukkavaram Police Station limits and sold it to a bunk vendor in Zonnalakantapalli village under Mundiguppa Police Station limits. ఈ విషయాలన్నింటిని దృష్టిలో వుంచుకునే ప్రభుత్వం జ్యుడిషియల్ ప్రోబ్ చేసింది అధ్యక్షా· పోలీసు ఫైరింగ్ మరియు లాకప్ డెత్ విషయంలో జ్యుడిషియల్ ప్రోబ్‌వేశాము· ఈ విషయాలన్నింటిని వెలుగులోకి తీసుకురావాలని, కప్పిపుచ్చకూడదని, ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో జ్యుడిషియల్ ప్రోబ్ వేసిందని మనవి చేస్తున్నాను· ఇక్కడున్న పోలీసు

అధికారులందరిని బదలీ చేయడం జరిగింది. Nine P.Cs of Dharmavaram Police Station were transferred as they evaded the responsibility of responding to the situation in the town although they were at their houses. S.I. Anthonappa of Dharmavaram Police Station was also transferred. The C.I. Saibpera was already transferred out. పోలీసు స్టేషనులో వున్న అందరినీ బదిలీ చేయడం 2.00 జరిగింది. తరువాత, చనిపోయిన కుటుంబాలలోని వారి పిల్లలను అనాధ శరణాలయాలకు మ. కాకుండా, వీరిని చదివించడం కోసం ప్రభుత్వం వీరిని రెసిడెన్షియల్ హాస్టల్స్‌లో చేర్పించి చదువులు చెప్పించడానికి చర్యలు తీసుకుంటోంది అధ్యక్షా. కలెక్టర్ గారి రిపోర్టును బేస్ చేసుకొని చనిపోయిన వారి కుటుంబాలకు రూ. 10,000, గాయపడిన వారికి రూ. 2,000 ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం కూడా జరిగింది. జ్యుడిషియల్ ప్రోబ్‌లో తేలిన దాన్ని బట్టి, అధికారుల తప్పు వుంటే తప్పకుండా శిక్షించడం జరుగుతుందని హామీ యివ్వడం జరిగింది.

మిస్టర్ స్పీకర్:- ఇప్పుడు రోశయ్యగారు స్టేట్‌మెంట్ చేస్తారు.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- నో, నో, వినండి సర్.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, క్లారిఫికేషన్.

మిస్టర్ స్పీకర్:- జ్యుడిషియల్ ప్రోబ్ అన్న తరువాత కూడా క్లారిఫికేషన్స్ ఏమిటండీ? ఎందుకు పర్మిషన్ యివ్వాలి?

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, క్లారిఫికేషన్స్ అవసరం లేదా?

మిస్టర్ స్పీకర్:- జ్యుడిషియల్ ప్రోబ్ వుంది. ఎక్స్‌గ్రేషియా యిచ్చారు.

శ్రీ కె. విద్యాధరరావు:- ప్రైసా ఎక్స్‌గ్రేషియా యిస్తే సరిపోయిందా?

Mr. Speaker:- When there is a judicial probe what is the necessity for further discussion? Again, I have to give to all. What do you need then?

శ్రీ టి. వెంకటేశ్వరరావు:- శ్రీ రోశయ్యగారు ఏ సబ్జెక్టు మీద చెప్పబోతున్నారో, నాకు అర్థం కాలేదు. క్లారిఫికేషన్ కొరకు మాకు టైమ్ యివ్వాలి కదా. ఇప్పుడు హోం మినిష్టర్‌గారు రిప్లయ్ యిచ్చారు. మాకు అభ్యంతరం లేదు. మాకు కొన్ని అభిప్రాయాలు వున్నాయి. మాకు క్లారిఫికేషన్స్ కొన్ని కావాలి. రోశయ్యగారిని తమకు ఏ సబ్జెక్టు మీద చెప్పమన్నారో మాకు అర్థం కావడం లేదు.

మిస్టర్ స్పీకర్:- అది వేరే సబ్జెక్ట్. నాలుగున్నర గంటల దాకా క్లారిఫికేషన్సేనా?

 రూలు-304 క్రింద ప్రభుత్వం దృష్టికి తేసుకువచ్చిన విషయం . ధర్మవరంలోని పోలీసు స్టేషనులో హింసించుట వలన శ్రీ వెంకటేశు మరణం గురించి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, రోశయ్యగారిని అడుగుతున్నాము. వారు తృప్తిపడితే ఆగిపోతాము. హోం మినిష్టర్‌గారయినా తృప్తిగా వున్నారని నేను అనుకోను. పోలీసుల హై హ్యాండెడ్ బిహేవియర్ గురించి మా అభిప్రాయాలు చెబుతున్నాము. I also know the law. Comeup with the some genorosity. ప్రజల మీద కేసులు పెట్టారు. ప్రజల మీద పెట్టిన కేసులను విత్‌డ్రా చేసుకోవాలి. ఎక్స్‌గ్రేషియా కేవలం రూ. 10 వేలు మాత్రమే అంటున్నారు. ప్రభుత్వానికి లేకపోతే మనమైనా మన జీతభత్యాల నుండి యిద్దాము. అదయినా ఈ శాసనసభలో అడిగితే యిచ్చారు. అనుకూలమైన వారికి యిచ్చారు. బీద వారు అన్యాయంగా చనిపోయారు. భార్య, భర్త ఒకే రోజు చనిపోయారు. బిడ్డలను చూసే దిక్కులేదు. ఆర్ఫన్ స్కూల్లో పెడతామని అంటున్నారు. ప్రభుత్వమును కొంత అయినా స్పందించవలసిందిగా కోరుతున్నాను. స్పందించకపోతే ఎట్లా? ఎంగిలి మెతుకులు వదలించినట్లుగా రూ. 10 వేలు వద్దు. Come out generously. సస్పెన్షన్ గురించి చెప్పలేదు. ఆ పాయింట్ గురించి తడమలేదు. మంచి పోలీసు ఆఫీసర్సు కూడా వున్నారు. మేము మొత్తం పోలీసు వ్యవస్థను తిట్టడం లేదు. మొత్తం పోలీసు వ్యవస్థ అట్లా వుంటే ఈనాడు దేశం ఈ మాదిరిగా కూడా వుండేది కాదు. పలుకుబడి కలవారు దీనివెనుక వుండి చేయిస్తున్నారనేది మా అభియోగం. మేము మూడు పాయింట్స్ అడిగాము. హృదయం విప్పి మాట్లాడవచ్చు కదా. ప్రతి వారికీ తెలుసు. పూసలు అమ్ముకునే వారికి అరగంటలో రెండు వేల మంది ఎలా పోగవుతారు? అది స్పాంటేనియస్ యాజిటేషన్. రోశయ్యగారిని తరువాత స్టేట్‌మెంట్ చేయమనండి. ఇక్కడ అన్యాయం జరుగుతోంది. అవసరం లేని వాటికోసం గంటలు గంటలు ఖర్చు చేస్తాము. అందరి మాటలు విని, వారి హృదయం కరిగి, వారికి న్యాయం జరగాలి.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, రెండు, మూడు విషయాల్లో మంత్రిగారు క్లారిఫికేషన్ యివ్వాలి. ఇతనికి అనారోగ్యంగా వుందని డాక్టర్ స్టేట్‌మెంట్ యిచ్చారని అన్నారు. ఆ డాక్టర్‌గారు టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అన్న మాట వాస్తవమా, కాదా? (2) 1987లో ఫైరింగ్‌లో కాలికి గాయం అయిందని మదనపల్లికి చెందిన పురుషోత్తమ రెడ్డికి, చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరువాత తిరుపతికి పిలిపించి రూ. 25 వేలు కాంపెన్‌జేషన్ యిచ్చిన మాట వాస్తవమా, కాదా? కేవలం గాయం అయితే రూ. 25 వేలు యిచ్చారు. ఈనాడు, దురదృష్టం ఏమంటే దారుణంగా నలుగురు పోలీసు కాల్పుల్లో చనిపోతే .....

శ్రీ యం. రాంరెడ్డి:- పురుషోత్తమరెడ్డిని చంపింది మీ పార్టీ వాళ్ళు.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, మబ్బురామిరెడ్డిగారు చంపారు అని అంటున్నారు. ఆయన పోలీసు ఫైరింగ్‌లో గాయపడితే రూ. 25 వేలు యిచ్చారు. ఈనాడు నలుగురు చనిపోయారు. దొంగతనం జరిగింది. దొంగతనం జరిగితే అక్కడ స్పాంటేనియస్‌గా 2 వేల మంది జనం గుమికూడి పోలీసు స్టేషన్ మీద దాడి చేశారని వారు చెప్పారు. చనిపోయిన వారికి కేవలం రూ. 10 వేలు యివ్వడం ఏమి న్యాయం? వాడు దొంగ

కావచ్చు. There are ways of punishing him. But, this is not the way. అతనికి ఫిట్స్ వచ్చి చనిపోతే రెండు వేల మంది వచ్చి పోలీసు స్టేషన్ మీద దాడి చేస్తారా అధ్యక్షా? అక్కడ ఏమీ జరగకపోతే దారుణంగా ఫైరింగ్ చేస్తారా? నలుగురిని కాల్చి చంపుతే రూ. 10 వేల చొప్పున యివ్వడం న్యాయం కాదు. దయచేసి ప్రభుత్వం ముందుకు వచ్చి లక్ష రూపాయలను పిల్లల పేరిట ఫిక్స్ చేయాలని కోరుతున్నాను. చనిపోయిన వారి కుటుంబాలకు లక్ష రూపాయల చొప్పున యివ్వవలసిందిగా మనవిచేస్తున్నాను. ఈ విషయాల్లో క్లారిఫికేషన్ కావాలి.

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి:- అధ్యక్షా, వారు అడిగిన సమాచారం నా వద్ద లేదు. దీనికి సంబంధించిన సమాచారం కాదు అది.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- తెప్పించండి సర్.

మిస్టర్ స్పీకర్:- నాగేశ్వరరావు అడిగిన దానికి ముందు రిప్లయ్ రానివ్వండి.

శ్రీ కె. విద్యాధరరావు:- ప్రజల మీద పెట్టిన కేసులను విత్‌డ్రా చేయాలి.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:- అధ్యక్షా, హోం మినిష్టర్‌గారు లాకప్ డెత్‌ను యాక్సెప్ట్ చేస్తున్నారా, లేదా? రిపోర్టు కొంత అనుమానాస్పదంగా వుంది.

మిస్టర్ స్పీకర్:- ముందు అడిగిన వారికి సమాధానం రానివ్వండి.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథరెడ్డి:- లాకప్ డెత్ అయినట్లయితే, అందుకు బాధ్యులైన పోలీసులను ప్రాసిక్యూట్ చేయాలి. చెప్పమనండి సర్. ఇందులో మాకు కొన్ని అనుమానాలు వున్నాయి.

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి:- అధ్యక్షా, జ్యుడిషియల్ ప్రోబ్‌లో అన్నీ తెలుతాయి. ఇక్కడ చర్చించవలసిన అవసరం లేదు. వాటన్నింటి విషయంలో ప్రభుత్వం ముందుకు వచ్చి జ్యుడిషియల్ ప్రోబ్ వేసింది.

మిస్టర్ స్పీకర్:- జ్యుడిషియల్ ప్రోబ్ వల్ల విషయం తెలుతుంది కదా.

డా.ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:- జ్యుడిషియల్ ప్రోబ్ అని చర్చించకుండా వదిలేద్దా మంటారా? 2.10 మ.

మిస్టర్ స్పీకర్:- జ్యుడిషయల్ ప్రోబ్‌ని డైల్యూట్ చేస్తారా? మంత్రిగారిని సమాధానం చెప్పనివ్వండి.

రవీంద్రనాథ్‌రెడ్డి:- అట్లా కాదు. లాకప్ డెత్ అవునా, కాదా చెప్పమనండి.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- ఒకసారి జ్యుడిషియల్ ప్రోబ్ వేసిన తరువాత ఇక్కడ చర్చించె అవసరం లేదు. రెండు సమస్యల మీదా వేశాను. అన్ని విషయాలు బయటకువస్తాయి.

మిస్టర్ స్పీకర్:– చెప్పినా వినకపోతే ఏం చెయ్యాలి? మంత్రిగారూ, ప్రజల మీద కేసుల గురించీ, కంపెన్సేషన్ గురించి చెబుతారా?

డా. ఎం. వి. మైసూరారెడ్డి:– కాంపెన్సేషన్ గురించి అడిగారు. కలెక్టరు రిపోర్టు తెప్పించి, దానిని బేస్ చేసుకుని, సభ్యుల సూచనలు బేస్ చేసుకుని తప్పకుండా పరిశీలిస్తాను.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– పరిశీలించడం అంటే పాజిటివ్ యాక్షన్ ఉంటుంది.

శ్రీ కె. విద్యాధరరావు:– ఇదేం న్యాయం?

మిస్టర్ స్పీకర్:– ఏది న్యాయమో మీరు చెప్పండి.

(ఇంటరప్షన్స్)

పరిశీలనా వద్దు. ప్రోబ్ మీద డిస్కస్ చేయ్యాలి. ఏమిటిది?

శ్రీ పి. నాగేశ్వరరావు:– వారికి ముఖ్యమంత్రిగారు పర్మిషన్ ఇచ్చి ఉండాలి. లేకపోతే వారయినా చెప్పాలి. ఇది బాధాకరమైన విషయం. ఇచ్చేది ఎంతో ఒకేసారి చెప్ప మనండి. గ్లూకోజ్ ఇంజక్షన్ ఇచ్చినట్లు చెప్పడం ఏమిటి? ఇచ్చేది హృదయం విప్పి చెప్ప మనండి.

డా. ఎం. వి. మైసూరారెడ్డి:– గౌరవ సభ్యుల సూచనలు దృష్టిలో పెట్టుకుని కలెక్టరు రిపోర్టు తెప్పించుకుని, సానుభూతితో ఇస్తానని చెప్పాను. అర్థం చేసుకోవాలి వారు. చనిపోయిన వారికి రు. 10 వేలు ప్రకటించాము. ఇంకా ఎక్కువ కావాలి అంటున్నారు. కలెక్టరు రిపోర్టు తెప్పించి, దానిని బేస్ చేసుకుని, సభ్యుల సూచనలు దృష్టిలో ఉంచుకుని తప్పకుండా, సానుభూతితో పరిశీలిస్తాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:– దీనికి రిపోర్టు అవసరం లేదు. లేకపోతే దీనికి కూడా జ్యుడిషియల్ ఎంక్వయిరీ వెయ్యమనండి.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– సమాధానం ఇంకా పూర్తిగా రాలేదు. జ్యుడిషియల్ అనగానే ప్రోబ్ రాలేదు అంటారు. ఎట్లా? ఎక్కువ కాంపెన్సేషన్ ఇస్తారా అంటే కలెక్టరు రిపోర్టు బేస్ చేసుకుని పరిశీలిస్తామన్నారు. పూర్తి కాకముందే పది మంది లేచి అడుగుతారు. ఇది అలవాటయిపోయింది. వినే ఓపిక లేకపోతే ఎట్లా? ఓపిక ఉంటే సమాధానాలు వస్తాయి. రవీంద్రనాథ్‌రెడ్డిగారూ, కూర్చోండి. కూర్చుంటే వినిపిస్తుంది. సీటింగ్ ఎరేంజ్‌మెంట్ చేసింది కూర్చోడానికి. కేసులు ఎత్తివేస్తారా అంటే ఇంకా సమాధానం రాకముందే లేవడం

ఏమిటి? లాకప్‌డెత్ విషయంలో జ్యుడిషియల్ ప్రోబ్ ఉందన్నా ఇంకా మాట్లాడుతాము అంటే ఎట్లా? బాగాలేదు. కేసులు ఎత్తివేసే దానిలో ఏం చెబుతారో సమాధానం రాలేదు

డా. ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:- చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్:- చెప్పమంటారా? మీరు ఎట్లా అంటే అట్లాగే.

శ్రీ పి. రామయ్య:- రెస్పాన్సిబుల్ ఆఫీసర్స్‌ను సస్పెండ్ చేయ్యాలి.

మిస్టర్ స్పీకర్:- అన్నీ ఉంటాయి. చెప్పనివ్వరు. మీరెక్కడ అగుతారు? తెగనివ్వరు. అడిగే వాడికి చెప్పేవాడు ఎప్పుడూ లోకువే. ఎట్లాగండీ?

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- ఏం చెప్పాలి? జ్యుడిషియల్ ప్రోబ్ వేశాము. లాకప్ డెత్, పోలీస్ ఫైరింగ్ రెండిటి మీదా వేశాము. చనిపోయిన వారి పిల్లలకు చదువు విషయంలో ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటుంది అన్నాము. రు. 10 వేలు ఎక్స్‌గ్రేషియా అంటే చాలదు అన్నారు. కలెక్టరు రిపోర్టు ఆధారంగా సభ్యుల సూచనలు దృష్టిలో ఉంచుకుని చేస్తాము. పోలీసులు కాల్చారు. చూడాలి కదా? ఆఫ్ హ్యాండ్‌గా పోలీసు స్టేషన్ మీదకు వెళ్లి కేసులు ఎత్తేయాలని అంటే ఎట్లా? ఎట్లా చెబుతాము?

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. నాగేశ్వరరావు:- విజయవాడలో 2,500 కేసులు ఎట్లా ఎత్తివేశారు? దానికి వారికేం అధికారం ఉంది?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- తమాషాగా ఉందా? ప్రజల పైన కేసులు పెట్టింది వారే.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- మనం నడవనివ్వం అనేది తెలిసిపోయింది. కానివ్వండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మీ ద్వారా అడుగుతున్నాము.. గతంలో కేసులు ఎత్తేసిన సంఘటనలు ఉన్నాయి. ఎట్లా చేశారు? మంత్రిగారు చెప్పేదానిని బట్టి జ్యుడిషియల్ ప్రోబ్ కూడా సరిగ్గా జరగకుండా కావలసిన ఏర్పాట్లు మంత్రిగారు గట్టిగా చేస్తున్నారు. ఎట్లాగండీ? జనం స్పాంటేనియస్‌గా వెళ్లారు. ప్రజలు పోలీసు-స్టేషనుకు వెళ్లారు. వెడితే వారిపై కేసులు పెడతారా? భర్తను చంపిన తరువాత, కాల్చిన తరువాత, ఆ దోషం కప్పిపుచ్చుకునే నిమిత్తం చేసేందుకు ప్రయత్నం తప్ప ఏముంది? కరప్టెడ్ ఆఫీసర్స్‌ని పెట్టుకుని ఇవన్నీ చేస్తారా? పదే పదే జరుగుతోంది. సిరీస్ ఆఫ్ కేసెస్ ధర్మవరంలో ఉన్నాయి. ఇదొకటే కాదు. అయినా సరే మంత్రిగారు వెనక్కిపోవద్దు. కనుకనే జ్యుడిషియల్ ప్రోబ్ వేశారు కనుక దాని జోలికి పోకుండా అడిగాము. ఈ విధంగా

జరిగింది, న్యాయం ఆలోచించండి. ఆర్ఫన్స్‌కి ఇవ్వండి అన్నాము. డబ్బు లేదా? చెప్పమనండి. మనందరం కొంత జీతాల నుండి తగ్గించి ఇద్దాము. గవర్నమెంట్ అంత బ్యాంక్రప్టసీగా ఉందా? మొదట మాకు ఇచ్చిన రిప్లయ్‌లో రు. 10 వేల విషయం లేదు. ఇప్పుడు రు. 10 వేలు అన్నారు. రికార్డు చూడండి. ధర్మవరంలో మన తరఫున కమిటీ వేస్తే రు. 10 లక్షలు వసూలు చేసి ఇస్తారు. చేద్దాం.

మిస్టర్ స్పీకర్:– సమాధానం అంతకంటే రాకపోతే ఏం చెయ్యాలి? చెప్పండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:– హోంశాఖ మంత్రిగారి పరిధిలో ఉండేదే కోరుతున్నాము. ఇంకా హృదయపూర్వకంగా ఇస్తే ఈ ప్రభుత్వానికి ఏమీ నష్టం రాదు. చాలా చోట్ల దుర్వినియోగం అవుతోంది. 150 శాతం కాంట్రాక్టర్లకు ఇస్తున్నాం. ఎందుకు వీరికి ఇవ్వరాదు?

డా.ఎం.వి. మైసూరారెడ్డి:– ఏవో విషయాలు మాట్లాడితే ఎట్లా? దీనికి కొన్ని న.. ఉన్నాయి.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె విద్యాధరరావు:– ఏం నార్మ్స్ చెప్పండి?

డా.ఎం.వి. మైసూరారెడ్డి:– వారు మాట్లాడేటప్పుడు నేను కూర్చున్నాను. వారి గవర్నమెంట్‌లో ఏం చేశారో చెప్పమనండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:– మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు మా రెస్క్యూకి రావాలి.

మిస్టర్ స్పీకర్:– మీరు అడిగిన దానికి సమాధానం ఇంతకంటే రాదు. చెయ్య వలసిందేమిటి? నేను మిమ్మల్ని అడుగుతున్నాను. ఇట్లాగే మాట్లాడుకుంటూపోవాలా? మీ డ్యూటీ ఏమిటి అని అన్నాను. ఒక్క మాట వినండి. కాంపెన్సేషన్ విషయంలో కలెక్టరు రిపోర్టును బేస్ చేసుకుని, సభ్యుల సూచనలు దృష్టిలో ఉంచుకుని కన్సిడర్ చేస్తామన్నారు. లాకప్ డెత్‌కి కూడా ప్రోబ్ ఉందన్నారు. ఇంతకంటే రాకపోతే ఏం చేద్దాము? ఇట్లాగే సాయంత్రం నాలుగున్నర గంటల వరకూ కూర్చుందామా? ఏం యాక్షన్ నేను అడుగుతున్నాను. చెప్పండి.

శ్రీ కె. విద్యాధరరావు:– కేసుల గురించి చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్:– ప్రోబ్ ఉంది. ఏం చెయ్యాలో చెప్పండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:– ప్రజల మీద పెట్టిన కేసులు విత్‌డ్రా చెయ్యమని అడిగాము. చెయ్యకపోతే చెయ్యము అని చెప్పమనండి అట్లాగే.

డా. ఎం. వి. మైసూరారెడ్డి:– ఈ విషయాలన్నీ జ్యుడిషియల్ ప్రోబ్‌లో ఉన్నాయి. అందులో వస్తాయి. ఇప్పటి వరకూ ఎవరినీ అరెస్టు చెయ్యలేదు.

మిస్టర్ స్పీకర్:– జ్యుడిషియల్ ప్రోబ్ అయ్యే వరకూ ఎవరినీ అరెస్టు చేసేది లేదా?

డా. ఎం. వి. మైసూరారెడ్డి:– రెండు విషయాల పైనా వేశాము. అందులో వస్తాయి కదా?

శ్రీ ఎ. మాధవరెడ్డి:– జ్యుడిషియల్ ఎంక్వయిరీ ఉన్నప్పుడు కూడా విజయవాడలో కేసులు ఎత్తివేయలేదా? ఏమిటి ఇంత మొండితనం?

మిస్టర్ స్పీకర్:– ఇష్టం ఉన్నప్పుడు మాట్లాడుతారు. వారు సమాధానం చెప్పాలి వాటికి? మీరు లిమిట్స్ దాటి వెళ్లరాదు.

(ఇంటరప్షన్స్)

ఎంతసేపు మాట్లాడినా ఇస్తాను.

డా. ఎం. వి. మైసూరారెడ్డి:– తెలుగుదేశం ప్రభుత్వ కాలంలో ఎన్నో లాకప్ డెత్స్ జరిగాయి. అప్పుడేం చేశారో చెప్పమనండి. వాటినే తూచా తప్పకుండా చేస్తాము.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– పోలీస్ స్టేషన్ మీద దాడులు జరగలేదు.

డా. ఎం. వి. మైసూరారెడ్డి:– ఆ రోజులలో కూడా జరిగాయి. జవాబు చెప్పాను. అప్పుడేం నార్మ్స్ ఉన్నాయో చెప్పమనండి, అవే పాటిస్తాను. వారు అడిగే వరకూ జ్యుడిషియల్ ప్రోబ్ వెయ్యలేదు. నేను వేశాను. వారు అడగకుండా.

మిస్టర్ స్పీకర్:– తిరిగి సెషన్ నాలుగున్నర మొదలవుతుంది. అప్పటి వరకూ మాట్లాడండి.

శ్రీ కె. విద్యాధరరావు:– 7 సంవత్సరాల తెలుగుదేశం పాలనలో లాకప్ డెత్స్ జరిగాయన్నారు. కానీ ఈ విధంగా స్పాంటేనియస్‌గా జనం పోలీస్‌స్టేషన్ మీద దాడి చెయ్యలేదు. ఈ రోజు కబుర్లు చెబుతున్నారు. సెక్షన్ 307 క్రింద కేసు పెట్టి, ఎవరినీ ఇంత వరకూ అరెస్టు చెయ్యలేదు అని చెప్పి, ఎవరిని మోసం చేస్తారు?

డా. ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:– అధ్యక్షా, ....

మిస్టర్ స్పీకర్:– కూర్చోండి. నాలుగున్నర వరకూ సమయం ఇస్తాను. అన్నాను కదా? ఎందుకు?

డా. ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:– నా నిరసన ప్రకటిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:– చెప్పండి. నిరసన అని మళ్లీ టైం తీసుకుంటే ఎట్లా?

డా. ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి:– నేను ఎప్పుడూ ప్రొసీడింగ్స్‌కు అడ్డురాలేదు.

మిస్టర్ స్పీకర్:– నేను అప్రిషియేట్ చేస్తున్నాను.

డా. ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:– జ్యుడిషియల్ ప్రోబ్ చేశారు. సంతోషం. దాని మీదే ప్రభుత్వానికి సూచన ఇస్తున్నాను. వాస్తవాలు బయటకు వాస్తాయి. లాకప్ డెత్ జరిగిందా లేక ఏమిటి అన్నది తెలుస్తుంది. దానికి అవసరం అయ్యేది చెబుతున్నాను. పోస్ట్‌మార్టం రిపోర్టు ఫైండింగ్‌లో షాక్ అన్నారు. ఫిట్స్ అన్నారు. అయితే ఎవరయితే పోస్ట్‌మార్టం చేశారో, ఆ డాక్టరు ......

డా. ఎం.వి. మైసూరారెడ్డి:– ఇవన్నీ స్క్రూటినీ చేస్తారు. నిజాలు బయటకు వస్తాయి. సభ్యులు ప్రాక్టీస్ చేసే డాక్టరు కావచ్చు. నేను చేయ్యలేదు అనుకుంటాను. ఇంతకంటే సమాధానం చెప్పలేను.

2.20 డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:– జ్యుడిషియల్ ప్రోబ్‌కు అవసరమైన విషయం
మ. చెబుతున్నాను. ఇంకా హెల్ప్‌ఫుల్‌గా ఉంటుందని చెప్పుతున్నాను.

మిస్టర్ స్పీకర్:– అంటే ఇంతకు ముందు చెప్పలేదా?

డా. ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:– చెప్పాను. మీరు లెక్కలోకి తీసుకోవడంలేదు. నేను ఒక్కటే చెబుతున్నాను సార్.

Mr. Speaker:- I cannot help......

డా. ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:– నేను ఒక్కటే చెబుతున్నాను సార్. రీ–పోస్ట్‌మార్టమ్ చేయించండి. ఫోరెన్సిక్ నిపుణులతో పరీక్ష చేయించండి. అది జ్యుడిషియల్ ప్రోబ్‌కు ఉపయోగపడుతుంది.

మిస్టర్ స్పీకర్:– మీరు చెప్పింది వారు వ్రాసుకున్నారు.

శ్రీ కె. విద్యాధరరావు:– సార్, సెక్షన్ 307 క్రింద కేసు పెట్టి మేము ఎవరిని అరెస్టు చేయలేదని చెబుతున్నారు. అసెంబ్లీ అయ్యేంతవరకు చేయకపోవచ్చు. అసెంబ్లీ అయిన వెంటనే వారు అరెస్టు చేస్తారు.

మిస్టర్ స్పీకర్:– వారు ఏమి చెప్పారు? జ్యూడిషియల్ ప్రోబ్ ఉంది అందుకే అరెస్టు చేయలేదని చెప్పారు.

శ్రీ కే. విద్యాధరరావు:– అధ్యక్షా, సెక్షన్ 307 క్రింద కేసు రిజిష్టరు చేశారు. అరెస్టు చేయకపోవడం అనే ప్రశ్న లేదు.

మిస్టర్ స్పీకర్:– అవి అన్నీ జ్యుడీషియల్ ప్రోబ్‌లో వస్తాయి.

శ్రీ కే. విద్యాధరరావు:– జ్యుడిషియల్ ప్రోబ్‌కు ప్రయివేటు కేసుకు సంబంధం లేదు. They have filed a criminal case. Officers have been transferred. They filed a case against the public. మేము అడుగు తున్నది జ్యుడీషియల్ ప్రోబ్‌కు సంబంధించినది కాదు. జ్యుడిషియల్ ప్రోబ్ అగెనెస్ట్ లాకప్ డెత్ అండ్ ఫైరింగ్.

Mr. Speaker:- There are two issues which you stated. One is enhancement of compensation. Second is withdrawing the cases.

శ్రీ కే. విద్యాధరరావు: Exactly, Sir.

మిస్టర్ స్పీకర్:– మీరు అడిగినప్పుడు సమాధానం వచ్చిన తరువాత, మీ పార్టీ ఏమిటి అని అడిగి, అది వచ్చేదాకా నిలుచుంటాము అంటే ఎట్లా? వాట్ ఈజ్ దట్.

( శ్రీ ఎం. ఓంకార్, శ్రీ పి. రామయ్య, శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు మాట్లాడానికి లేచి నిలబడ్డారు.)

Everything is in judicial probe. (డా. ఎం.వి. మైసూరారెడ్డిని ఉద్దేశించి) ప్రజల మీద పెట్టిన కేసు గురించి వాళ్ళు అడిగారు. దానికి మీరు, జ్యుడీషియల్ ప్రోబ్ ఉంది, కలెక్టరు రిపోర్టు వచ్చిన తరువాత నష్టపరిహారం పెంచవలసి వస్తే, పెంచుతామనే మాట మీరు అన్నారు.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:– అవును సార్ ఆ మాటే చెప్పాను.

మిస్టర్ స్పీకర్:– వాళ్ళ మీద పెట్టిన కేసుల సంగతి ఏమిటి అని వారి ప్రశ్న.

Dr. M.V. Mysoora Reddy:- It is part of judicial probe. అందులో వాస్తాయి.

మిస్టర్ స్పీకర్:– నో....నో కేసు రిజిష్టరు గురించి అంటున్నారు.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:– సార్, పోలీసు ఫైరింగ్‌కు దారి తీసిన పరిస్థితుల మీద కూడ జ్యుడిషియల్ ప్రోబ్ అంటే ఇది కూడ పార్ట్ అవుతుంది కదా అధ్యక్షా.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– సార్ ఈ ఇష్యూ మీద నేను మాట్లాడలేదు. సొల్యూషన్ రాలేదనే అభిప్రాయం మీకు ఉన్నట్లుగా స్పష్టంగా కనపడుతున్నది. మీరు హ్యూమన్ రైట్స్ కమీషన్ మీద జరిగే చర్చలను ఈజీగా తీసుకోవడానికి వీలు లేదు. ఇటువంటి లాకప్‌డెత్‌లు మీలాంటి మాలాంటి వాళ్ళకు రావడం లేదు. కాని హోమ్ మినిష్టర్‌గారి స్టేటుమెంట్‌లో తెలుగుదేశం ప్రభుత్వం చేసిన లెక్కలు, భాగాహారాలు, గుణకారాలు చెప్పినట్లు చూస్తే, మీ పని, నా పని కూడ ఖాళీ అయ్యే ప్రమాదం ఉంది. అందులో ఏమి సందేహం లేదు.

మిస్టర్ స్పీకర్:– వాట్ ఈజ్ ది సొల్యుషన్?

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:– నాట్ ఓన్లీ సొల్యుషన్ బట్ డిమాండ్ ఈజ్ ఆల్‌సో దేర్. ఇప్పుడు పేద ప్రజానీకమే లాకప్‌డెత్‌లకు గురి అవుతున్నారు కాబట్టి, లాకప్‌డెత్‌లు ఆటోమేటిక్‌గా జ్యుడీషియల్ ఎంక్వయిరీలోకి రావాలి. సంబంధిత అధికారులను ఆటోమేటిక్‌గా సస్పెండ్ చేయాలి. అటువంటి పాలసీ పెట్టాలి. ప్రజలు బాధ పడుతున్నారు...

మిస్టర్ స్పీకర్:– మీరు సజేషన్ చెప్పారు. మళ్లీ కంటిన్యూ చేస్తే ఎట్లా?

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా తమ ద్వారా సభకు మనవి చేసేదిమిటంటే, ఏ విషయానికైనా ఫైనాల్టీ ఉండాలి. 304 నిబంధన క్రింద నోటీసు ఇచ్చారు. నాయకులందరూ కూడ వారి అభిప్రాయాలు చెప్పారు. ప్రభుత్వం తీసుకోనే చర్య కూడ చెప్పారు. కాని ఫైలు ఇక్కడకు తీసుకొనివచ్చి, మేము చెప్పినంత నష్టపరిహారము ఇవ్వండి. కేసులు తీసేయండి, అధికారులను సస్పెండ్ చేయండి అంటే ఎట్లా? అటువంటప్పుడు మంత్రిగారి రిప్లయి ఎందుకు? మీరే చేయండి. అధ్యక్షా సాయంకాలం సమావేశం ఉందని తమరు చెప్పారు. ఇంకా కంటిన్యూ అవుతున్నది.ఇదికన్‌ట్యూనేషినా? లేక లంచ్ బ్రేక్ చేస్తారా? చేయకపోతే మేమే ఏదో సర్దుబాటు చేసుకొంటాము అధ్యక్షా. అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:– ఎస్.....వన్ మినిట్. నాగేశ్వరరావుగారు మీరు మాట్లాడండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:– సార్ మాకూ డెమక్రాటిక్ ప్రాసెస్ తెలుసు. మేము వారిలాగా తొందరపడటం లేదు. ఈ ప్రభుత్వానికి కళ్ళు లేవు, చెవులు లేవు. మూగతగుడ్డిది కుంటిది అని ఏది అయితే డిసెండెట్స్ వారు చెపుతున్నారో, ఇట్ ఈజ్ ప్రూవ్డ్ బియాండ్ డౌట్, అపోజిషన్ తరపున మేము అదే అభిప్రాయపడుతున్నాము. కళ్ళు ఉండి కూడ చూడడానికి ఇష్టం లేదు. చెవులుండి వినడానికి ఇష్టం లేదు. నిజం తెలిసినా మాట్లాడానికి ఇష్టం లేదు. ఈ ప్రభుత్వ వ్యవహారానికి నిరసనగా మా పార్టీ వాకౌట్ చేస్తున్నాది.

(సి.పి.ఐ. పార్టీ గౌరవ సభ్యులు వాకౌట్ చేశారు)

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, బహుశా అధికారపక్ష సభ్యుల్లో కూడ కొంచెం మానవత్వం ఉన్న వాళ్ళు వాకౌట్ చేస్తారేమో చెప్పమనండి. మేము కోరింది ఏమిటి అధ్యక్షా, సంబంధిత అధికారులను సస్పెండ్ చేయండి, ఎక్స్‌గ్రేషియా పెంచమని అడుగుతున్నాం. ఈ చిన్న విషయాన్ని వినలేని పరిస్థితిలో ఉంటే ఎట్లా? బ్రూటల్‌గా కాల్చి చంపడమే ఈ ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యం. న్యాయం చేయాలని లేదు. దీనికి నిరసనగా మా పార్టీ తరఫున మేము వాకౌట్ చేస్తున్నాం.

(సి.పి.ఐ.(ఎం) గౌరవ సభ్యులు వాకౌట్ చేశారు)

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, అనంతపూర్ ఘనత ఏమిటంటే సబ్ కోర్టు కొంతమంది దోషులకు అరెస్టు వారెంట్‌లు ఇస్తే, వారికి సెక్యూరిటీ ఇచ్చి, లంచాలు ఇచ్చి, ప్రత్యర్థుల మీద కాల్పులు జరిపే ఘనత ఈ ప్రభుత్వానికి ఉంది. ఉదాహరణకు, మద్దెల చెరువు మాజీ ఎం.ఎల్.ఏ. నారాయణరెడ్డి కుమారుడు సూర్యనారాయణరెడ్డికి కళ్యాణ దుర్గం సబ్‌కోర్టు అరెస్టు వారెంట్ ఇస్తే, అరెస్టు చేయకుండా, వాళ్లకు సెక్యూరిటీ ఇచ్చిన ఘనత ఈ ప్రభుత్వానికి ఉంది. ఇటువంటి నేరాలు అనంతపూర్‌లో జరుగుతుంటే, ధర్మవరంలో ఒకేసారి 2,000 మంది ప్రజలు స్పందించి, పోలీసు స్టేషన్ మీద పడితే, ప్రజల మీద కేసులు పెట్టి, మళ్లీ జ్యుడిషియల్ ఎంక్వయిరీలో ఉందని చెప్పి ప్రజలను మోసగించాలని చూస్తున్నారు. జ్యుడిషియల్ ఎంక్వయిరీలో ఉంటే, కేసులు ఎందుకు రిజిష్టరు చేసినట్లు? మిమ్మల్ని, మమ్మల్ని అందర్నీ తప్పుదారి పట్టిస్తున్నారు. నాగేశ్వరరావుగారు అన్నట్లు ఈ ప్రభుత్వానికి కళ్ళు లేవు, ఉన్న వాస్తవాలు అంగీకరించ డానికి సిద్ధంగా లేదు. ఎంత దౌర్భాగ్య స్థితికి దిగజారిపోయిందండీ? చనిపోయిన వ్యక్తికి కడుపునొప్పి ఉందని చెప్పి, ఒక టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ డాక్టరుతో సర్టిఫై చేయించి, దాని ఆధారంగా ఈవేళ వాళ్ళు ప్రజలను తప్పుదారి పట్టించడానికి చూస్తున్నారు. ఈ ప్రభుత్వం న్యాయాన్ని అంగీకరించడానికి, అవకతవకలు జరిపిన వారిని శిక్షించడానికి కూడ సిద్ధంగా లేనందుకు నిరసన తెలియజేస్తూ, మా పార్టీ వాళ్ళు వాకౌట్ చేస్తున్నాం.

(తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యులు వాకౌట్ చేశారు.)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, చాలసేపటి నుండి రోశయ్యగారు, మిగతా సభ్యులందరూ, మేము ఎప్పుడు వాకౌట్ చేస్తామా, ఎప్పుడు ఇంటికి వెళ్లి భోజనం చేద్దామా అని ఆలోచిస్తున్నారే తప్ప, సమస్యలను పరిష్కారించాలనే ఉద్దేశం లేనట్లు కనపడుతున్నది. ఒక సజెషన్ ఒక డిమాండ్ మాత్రమే నేను చెప్పుతాను. అధ్యక్షా లాకప్ డెత్ విషయంలో ఒక గంటసేపు చర్చను తీసుకొనిపోయిన తరువాత, ఆ సమస్యను డౌల్యూట్ అయ్యే పరిస్థితి తీసుకొని రావద్దు. ఎంతసేపు చర్చించాము అన్నది సమస్య కాదు ఇక్కడ. దానికి సొల్యూషన్ ఏమిటి? ప్రస్తావనే కాదు, దానికి పరిష్కారాన్ని కూడ ఆలోచించాలి నేను మనవి చేసేదేమిటంటే, భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడ లాకప్‌డెత్‌లు జరిగినా, అవి ఆటోమేటిక్‌గా జ్యుడిషియల్ ఎంక్వయిరీలో వచ్చే విధంగానూ, సంబంధిత అధికారులను సస్పెండ్ చేసే విధంగానూ పాలసీ డిసిషన్ తీసుకోవడం ఒకటి. రెండవది, ఆంధ్రప్రదేశ్

చరిత్రలో ఒక గర్భిణి స్త్రీ తన భర్త మరణానికి వ్యతిరేకంగా పోలీస్ స్టేషన్‌కు వెళ్ళితే, కాల్చి చంపిన దుస్సంఘటన ఎక్కడ జరుగలేదు. కాబట్టి దానికి సంబంధించిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయమని అడుగుతున్నాను. ఆ విధంగా చేయడానికి ఒప్పుకోవడం లేదు కాబట్టి దానికి వ్యతిరేకంగా మేము వాకౌట్ చేస్తున్నాం.

(బి.జె.పి. గౌరవ సభ్యులు వాకౌట్ చేశారు.)

2.30 ม. శ్రీ ఎం. ఓంకార్:- ఈ నేరస్థులైన పోలీసు అధికారులను హత్యా నేరంపై, హత్యాప్రయత్న నేరంపై అరెస్టు చేయవలసివుంది, చేయలేదు. ప్రజలపై పెట్టిన కేసులను ఉపసంహరించలేదు. ఎక్స్‌గ్రేషియా అధికం చేయడానికి తమంతతాముగా వారు ముందుకు రాలేదు. ఈ మూడు కారణాలపై నా అసమ్మతిని తెలియజేస్తూ నేను వాకౌట్ చేస్తున్నాను.

(శ్రీ ఎం. ఓంకార్ వాకౌట్ చేశారు.)

شری محمد امان اللہ خان:۔ اتنے گھنٹے بحث ہونیکے بعد بھی ھوم منسٹر صاحب تلگو دیشم حکومت کے زمانے میں کتنے لاک اپ ڈیتھ ہوئے ان کا حساب کتاب بتا رہے ہیں بیچاری جو حاملہ تھی اسکے شوہر کو مار ڈالے کہکر معلوم کرنے کیلئے پولیس اسٹیشن آئی تھی۔ اسکو فائرنگ کرکے ختم کردیا گیا تھا۔ ایکس گریشیا کم سے کم ایک لاکھ روپیہ دینے کا منسٹر صاحب وعدہ نہیں کررہے ہیں اسلئے میں اور میری پارٹی واک آوٹ کرتی ہے۔

శ్రీ జి. నర్సయ్య (ఎల్లందు):- ఇంతవివరంగా చర్చించడానికి అవకాశం వచ్చినందుకు సంతోషిస్తున్నాను. ఎంత తేలికగా, దిగదుడుపుగా వీరు వ్యవహరించారో మన రాష్ట్ర ప్రజలు అందరూ గమనిస్తున్న ఈ పరిస్థితులలో ఒక చిన్న పేద కుటుంబాన్ని అతి దారుణంగా చంపినట్లు కనిపిస్తూంటే దానిని పక్కకు పెట్టి, గతంలో వాళ్ళు ఏదో చేశారనే మొండి వైఖరితో వ్యవహరించడం సరైనది కాదని నా నిరసనను వ్యక్తం చేస్తూ వాకౌట్ చేస్తున్నాను.

(వాకౌట్ చేశారు)

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- ఇప్పుడే విషయాన్ని తేలికగా తీసుకోకుండా న్యాయం జరగాలనే ప్రతి ఒక్కరి సామాజిక న్యాయం కావాలనే ఎవరూ అడక్కుండానే జుడీషియల్ ప్రోబ్ ఈ ప్రభుత్వం వేసింది. తర్వాత ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం జరిగింది. ఇద్దరు పిల్లలూ అనాథలు కాకూడదనే ఉద్దేశంతో వాళ్ళు తప్పుదోవ పట్టకూడదనే, సన్మార్గంలో పడాలనే ప్రభుత్వం చదువులు చెప్పించి ప్రత్యేక శ్రద్ధ వహించడం జరిగింది. దెబ్బ తగిలినవారికి ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం జరిగింది. తర్వాత గౌరవ శాసనసభ్యులు, ప్రతిపక్ష నాయకులు చెప్పిన దానిని దృష్టిలో వుంచుకుని కలెక్టరు రిపోర్టును పెట్టుకుని ఈ యిద్దరికి సంబంధించిన ఎక్స్‌గ్రేషియా గురించి కూడ ఆలోచిస్తున్నామని చెప్పాము. కేసులూ అవీ జుడీషియల్ ప్రోబ్‌లో వున్నాయి. వాటిని దృష్టిలో పెట్టుకుని పరిష్కారం

చేస్తాము. తర్వాత ఒక ఉదాహరణ అధ్యక్షా. రంగా హత్య తర్వాత ఎన్ని విషయాలు జరిగితే ఎన్నివేల కేసులు వేల మంది మీద బనాయించారు; ఆ రోజు ఆ తల్లి కళ్ళ వుండి చూస్తూనే వుంది, నోరుండి మాట్లాడ లేకపోయింది, చెవులుండి విందో వినలేకపోయిందో తెలియదు. వీరంతా ఆ రోజు ఏమి చేస్తున్నారు? ఈ పెద్ద మనుషులు కారంచేడు సంఘటన మీద ఏమి మాట్లాడారు? అవన్నీ లేకుండానే ఒక ఫైరు యింజనును, పోలీసు స్టేషనును కాల్చివేస్తే కేసును విత్‌డ్రా చేయాలని అంటున్నారు, వారికి కళ్ళు, చెవులు, నోరు వున్నాయి గాని, కేవలం ప్రచారం కోసం వాకౌట్ చేశారు. ప్రభుత్వం స్పందించ వలసినదానికంటే ఎక్కువ స్పందించింది అధ్యక్షా.

## వైద్య, ఆరోగ్యశాఖామంత్రి ప్రకటన
## ప్రకాశం జిల్లాలో ఆబ్కారీ వేలంపాటల వాయిదా గురించి.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, జీరో అవర్‌లో ప్రకాశం జిల్లా ఆక్షన్స్ గురించి ప్రస్తావించడం జరిగింది. I promised that I will make a statement.

The auctions in Prakasam district were scheduled to start on 14.9.1992. The officials and the Joint Collector gathered in the auction hall. Due to agitation by ladies outside the auction hall, the auction was postponed to 9.00 P.M. in the evening. The Joint Collector announced this in the auction hall. Notices were also put up in the office of the Excise Superintendent and in the auction hall to this effect.

These facts have been ascertained from the Collector, Prakasam district. I am to submit to this House that everything is in order and there is nothing wrong. So, there is no need to cancel these auctions.

Mr. Speaker:- Now the House is adjourned to meet again at 4.30 P.M. today.

(The House then adjourned at 2.35 P.M.)

సభ తిరిగి సాయంత్రం 4.34 గంటలకు సమావేశమైనది

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు.)

## లఘుచర్చ: తెలంగాణా అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ.

మిస్టర్ స్పీకర్:- ముఖ్యమంత్రిగారూ, తెలంగాణా యిస్యూమీద సమాధానం చెప్పండి.

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి):- అధ్యక్షా, గత కొన్ని రోజులుగా తెలంగాణా ప్రాంత అభివృద్ధి గురించి గౌరవసభ్యులు మాట్లాడడం జరిగింది. చాలా విషయాలు సభదృష్టికి తీసుకురావడం జరిగింది. దీనిలో ఉన్న కొన్ని రాజకీయ పోకడల గురించి నేను మాట్లాడదలిచాను మొదలు. గౌరవసభ్యులు కొంతమంది మాట్లాడుతూ, ఎవరో అనుకొంటున్నారు, పదవులు లేనప్పుడు ఇటువంటి సమస్యలు లేవనెత్తడం అలవాటై పోయింది అంటున్నారు, కాదని వారే చెప్పారు. నేను కూడా చెబుతాను. ఈ ఉపన్యాసం చేసిన ఏవ్యక్తులు గాని ఇందులో రాజకీయం మనసులో పెట్టుకొని, వ్యక్తిగత ప్రయోజనాలు మనసులో పెట్టుకొని మాట్లాడలేదు అనేమాట ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఇటువంటి అపోహకు మీరు కూడా తావివ్వవద్దని మనవి చేస్తున్నాను. ఎవరయినా కొంతమంది ఎందుకు తెలంగాణా, ఎందుకు రాయలసీమ, ఎందుకు కోస్తా ఇట్లా ఎందుకు వెనుకబడిన ప్రాంతాలన్నింటి గురించి ఎందుకు మాట్లాడలేదు అనేమాట నాతో వ్యక్తిగతంగా చెప్పిన వాళ్లు ఉన్నారు. కొంతమంది చెప్పారు. నర్సిరెడ్డిగారు ఈ సభలో చెప్పారు. మేము మా - విషయాలు ఇతరప్రాంతాల వ్యక్తులు కూడా విని వాటిల్లో మాకు ఇది న్యాయం, ఇది అన్యాయం అనుకుంటే బాగుంటుంది అనే దృక్పధంతో చెప్పినారు. అది సహృదయంతో చెప్పడం జరిగింది. నేను కూడా అంగీకరిస్తున్నాను. కాకపోతే నర్సిరెడ్డి లాంటి తలపండిన పెద్దలు ఈ సభలో మాట్లాడకూడని విషయం మాట్లాడారు అనే బాధ తప్ప, అందరం అన్ని ప్రాంతాలకు, అన్ని ప్రాంతాలలో ఉన్న వెనుకబడిన ప్రాంతాన్ని బాగుపరచుకోవాలి. వారి వారి నియోజకవర్గాలు బాగుపరచుకోవాలి అని మాట్లాడడంలో తప్పులేదు అని సవినయంగా మనవి చేస్తున్నాను. దీంట్లో తప్పుపట్టడానికి ఆస్కారం లేదని మనవి చేస్తున్నాను. ఈ శాసనసభకు ప్రజలచేత ఎన్నుకోబడి ఇక్కడకు వచ్చి మనం మన ప్రాంతాలకు న్యాయం చేస్తున్నాము అనే ఆత్మసంతృప్తి ఉండాలనే ధోరణితో మాట్లాడారని భావిస్తున్నాను. ఏది ఏమయినా ఒకటి నాకు గౌరవసభ్యులు, పార్లమెంటు సభ్యులు తెలంగాణా ఫోరమ్ పేరుతో మెమొరాండం యిచ్చినారు. నేను మొదటే చెప్పాను. మెమొరాండానికి నేను సభముందు యిచ్చి నివేదిక రిప్లై కాదు. ఇక బ్రాడ్‌గా మీ ముందు కొన్ని విషయాలు ఉంచడానికి ఒక మెటీరియల్ ఉండాలి కాబట్టి నేను మెటీరియల్ ఉంచాను. దానిని నేను తరువాత ఫోరమ్ వారిచ్చిన నివేదికకు రిప్లయికి టైమ్ పడుతుంది కాబట్టి వాటిని పరిశీలనకు నేను అందివ్వడం జరిగిందని చెప్పాను నేను యిచ్చిన మెటీరియల్ తప్పుల తడక అన్నారు. చిత్రగుప్తుడి లెక్కలు అన్నారు. నేను ఈ విషయంలో క్లారిఫై చేయదలచుకున్నాను. స్టాటిస్టికల్ డిపార్ట్‌మెంట్‌వారు యిచ్చిన స్టాటిస్టిక్ అబ్‌స్ట్రాక్ట్ - నేను ప్రభుత్వానికి వచ్చిన తరువాత, లేకపోతే మరొకరు ప్రభుత్వానికి వచ్చిన తరువాత తయారుచేసినవి కావు. 1956 నుండి కాన్సికూట్యటివ్ గవర్నమెంట్స్ చేసిన స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ట్ ఆధారంగా చేసుకొని ఈ ఫిగర్స్ మీ ముందు ఉంచాము. ఈ ఫిగర్స్ సరికాదు అనుకొంటే అధ్యక్షా, తమరు నామినేట్ చేయండి. మూడు ప్రాంతాల నుండి ఇద్దరు ముగ్గురిని మీరు నామినేట్ చేయండి. అధికారులను మీకు అప్పగిస్తాను. మీరు చేసి ఇది తప్పు అని అంటే నాకు అక్షేపణ లేదు. ఈ విధంగా తయారుచేయండి అని గాని నేను ఎవరికి ఆదేశాలు యివ్వలేదు. దీని గురించి ఎట్లాంటి అపోహలు అక్కరలేదు. I will place the whole Government at your disposal.

దీనిపై మూడు ప్రాంతాలకు ఫిగర్స్ యిచ్చాము కాబట్టి మూడు ప్రాంతాల నుండి తమరు నామినేట్ చేయండి. ఇదరిద్దరిని నామినేట్ చేయండి. దీని లెక్కలు తయారు చేసిన అధికారులను ఆదేశిస్తాను. వారు ఆ సభ్యులతో కూర్చొని ఈ ఫిగర్స్‌లో తప్పులున్నాయి ఈ ఫిగర్స్‌లో తప్పలు లేవు అంటే నేను, ఈ సభ్యులు సంతోషిస్తాము అని మనవి చేస్తున్నాను. దీని కొరకు తెలంగాణా నుండి వచ్చాను అంటే – ఎక్కడ వున్నదండీ తెలంగాణా, ఎక్కడ వుంది ఆంధ్ర. దీని ప్లానింగ్ సెక్రటరీగా వచ్చిన మోహన్ కందా 40 సంవత్సరాల నుండి ఇక్కడ వున్నారు. నేను సర్టిఫికెట్ తేనక్కరలేదు. ఇది చరిత్ర చెప్పే సత్యం మూడున్నర దశాబ్దాల నుండి మనం అందరం ఒక్కటిగా వున్నాము. పైగా అధికారి ఏ ప్రాంతం నుండి వచ్చినాతాను చేసిన తప్పుకు జవాబు చెప్పవలసిన బాధ్యత ఆయనమీద ఉంది కాబట్టి మీరే నిర్ణయించండి. ఇందులో ఎటువంటి అపోహలకు తావుండకూడదని నా మనవి. నేను సహృదయంతో యిచ్చాను. దానిలో నేను యిచ్చిన కొన్ని విషయాలు ఆంధ్ర కంటె రాయలసీమ కంటే పెద్దగా మీరు బాగుపడిపోయారు అని యివ్వలేదు. అదే నేను చెప్పదలచిన సత్యం. ఇది వెనుకబడిన ప్రాంతం. కాని ప్రోగ్రెస్ లేదనడానికి వీలులేదు. ప్రోగ్రెస్ ఉంది. కానీ అది ఇంకా ఎక్కువ తపనను అంగీకరిస్తానని మనవి చేస్తున్నాను. అన్ని ప్రాంతాలతో సమానంగా రాలేదు అనే విషయం రాలేదు అంటే నేను దానికి అంగీకరిస్తాను. ఈ ఫిగర్స్‌లో తప్పులు ఉంటే సవరించుకోడానికి సిద్ధంగా ఉన్నాను. టిపోగ్రాఫిక్ ఎర్రర్స్ ఉంటాయి గానీ అది కూడా సవరణను మీకు అందజేశాను. ఈ ఫిగర్స్ బేస్‌గా ఉంది. అందువల్ల దీనిలో 4.40
ఎవరు కూడా దాచిపెట్టుకోవలసింది లేదు. దాచిపెట్టుకుంటే దాగేవి కాదు అని తమకు సా.
అందరికి మనవి చేస్తున్నాను. ఇకపోతే, నేను ఇప్పుడే చెప్పినట్లు, డెవలప్‌మెంటు అయిపోయింది తెలంగాణాలో, ఇంకేమీ డెవలప్‌మెంటు అక్కర లేదు అని నేను అనడం లేదు. చేయవలసింది చాలా ఉంది, 6 పాయింట్ ఫార్ములానే నిర్దేశిస్తుంది. రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి పరిచేదానికి రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి అధ్యక్షుడిగా ఒక డెవలప్‌మెంట్ బోర్డు వేయమని చెప్పడం జరిగింది. దాని డెవలప్‌మెంట్ బోర్డుకు బి.పి.ఆర్. విఠల్ ఉపాధ్యక్షుడిగా ఈ రాష్ట్రం పనిచేస్తుంది. మూడు ప్రాంతాల ముగ్గురు మెంబర్లను పెట్టాము. రాష్ట్ర అభివృద్ధికి కావలసిన చర్యలు తీసుకొనడానికి అంతా సరైనటువంటి పథకాలు వేస్తుంది. ఇక ప్రతిది, ప్రతి మిత్రుడు, ప్రతి సభ్యుడు, ఈ విధంగా డెవలప్ చేయండి. ఇది జరుగలేదు, ఇది జరిగింది అంటే, అవి అన్నింటిని నేను గ్రహించి ఉన్నాను. వాటి అన్నింటి గురించి నేను చర్య తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నాను. వారు చెప్పింది దురుద్దేశంతో చెప్పినారు అని నేను అనుకోవడంలేదని మనవి చేస్తున్నాను. ఇరిగేషన్, పవర్, రోడ్స్, ట్రాన్స్‌పోర్టు, సోషల్ వెల్‌ఫేర్, హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ ఉన్నాయి. ఒకసారి ఒక గౌరవ సభ్యుడు మనవి చేసినాడు, తెలంగాణాలో షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు ఎక్కువ మంది ఉన్నారు, కాని బడ్జెట్ ఎలొకేషన్ తక్కువ ఉందని. రాష్ట్రంలో ఉన్నటువంటి షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల జనాభా, తెలంగాణాలో 41 శాతం ఉంది. బడ్జెట్ ఎలొకేషన్ 41.5 శాతం. తప్పు జరుగలేదు కాని అది చాలదు, ఇంకా ఎక్కువ చేద్దామని అంటే, నేను అంగీకరిస్తాను. ఈ ప్రాంతంలో షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు ఇంకా అభివృద్ధి పడాలి, కొన్ని ప్రాంతాల్లో ఇంకా అభివృద్ధి కాలేదు కాబట్టి ఈ ప్రాంతాలు అభివృద్ధి పరిచేదానికి ఏమైనా చర్య తీసుకుందామనండి, ఐ యాం వన్ టు సజెస్టు. నేను స్టేట్స్ రి–ఆర్గనైజేషన్ కమిటీ నుంచి, పెద్ద మనుష్యుల ఒప్పందం నుంచి, ఆ తరువాత మళ్ళ మనం చేసినటువంటి రీజినల్ కమిటీ

నుంచి, ఆ తరువాత 6 పాయింట్ ఫార్ములా వరకు చరిత్ర తిరుగతోడి, – ఇక్కడ తెలియని వారు లేరు, ఆ చరిత్ర గురించి – స్టూడెంటుగా కొంతమంది ఉన్నారు, నాటి రాజకియాల్లో కొంతమంది ఉన్నారు, వీటన్నిటిలో సంతకం పెట్టినటువంటి గౌరవ సభ్యులు ఉన్నారు. పెద్దలు, ఇక్కడ ఈ సభలో లేకపోయినా, ఈ రాష్ట్ర అభివృద్ధి కోసం దోహదం చేసిన అనేకమంది పెద్దలు ఉన్నారు. వీటన్నిటిని తిరుగుతోడి, చరిత్రను పునరావృతం చేసి, అనవసరంగా నేను మానిపోయిన గాయాలను రేపదలచుకోలేదు. ఒకటిగా ఉన్నాము, ఒకటిగా ఉందాము, సంతోషం ఏమిటంటే, ఏ సభ్యుడు మాట్లాడినా, ఏ పార్టీకి చెందిన సభ్యుడు మాట్లాడినా, కలిసి ఉందాము, కలిసి బ్రతుకుదాము, తారతమ్యాలు సర్దుకుంటాము అనే మాటగా చెప్పినారే కాని, మరొక విధంగా చెప్పలేదని అనడానికి నాకు సంతోషంగా కూడా ఉంది. ఇది గమనించదగిన సత్యమని తమకు అందరికి మనవి చేస్తున్నాను. దాని జోలికి పోకుండా, ఎక్కువగా ఇదిగో, ఇంత ఖర్చు పెట్టినాము, మీకు మాట్లాడేహక్కు లేదని కూడా నేను చెప్పడం లేదు.

ఉదాహరణకు, నేను చెప్పాలంటే, 1990–91 ఎలొకేషన్ చెప్పాలంటే 41 పర్సెంట్ ఆఫ్ ది బడ్జెట్ తెలంగాణా కోసమే పెట్టాము. 1992 చూస్తే, 40 శాతం పెట్టాము. ఎన్ని పెట్టినా కొన్ని సత్యాలు మనం కాదు అనడానికి లేదు. శ్రీశైలం లెఫ్ట్ బాంక్ కెనాల్ నెగ్లెక్టు కాబడిందని గతంలో ఆ తెలంగాణాకు చెందిన శాసనసభ్యులతోనే నేను వ్యక్తిగతంగా చెప్పాను. మరి కొన్ని వనరులు ఉన్నాయి. ఈ ప్రాంతంలో ఆ వనరులను వాడుకొనడానికి తగినటువంటి ప్రయత్నాలు చేస్తే బాగుంటుందని కూడా చెప్పాను. ఇటీవల తెలంగాణా మిత్రులు నా దగ్గరకు వచ్చినప్పుడు కూడా చెప్పాను. ఐ విల్ స్టిల్ స్టేండ్ బై ఇట్. మరొక సత్యం చెబుతున్నాను. అధ్యక్షా. ఇటీవల 14వ తేదీన మన ప్రధాని, మన రాష్ట్రానికి చెందినటువంటి వ్యక్తికి చెప్పాను, నేను తమకు ఇక్కడ చెప్పినాను, నేను వారితో కొన్ని విషయాలు నివేదిస్తాను అని చెప్పినాను. నేను మాట్లాడినప్పుడు కూడా, వారికి చెప్పడం జరిగింది. ఈ తప్పులు కొన్ని జరిగినాయి, వాటిని సర్దుకోవడానికి, కొన్ని చర్యలు తేసుకోవడానికి మీ ఆశీర్వాదం కావాలి అంటే, హి అస్యూర్డ్ మి – దట్ ఐ విల్ స్టాండ్ బై యు. యు గో ఎహెడ్ – అని చెప్పినారు. ఇది నాకు ఎంతో సంతోషం కలిగించింది. నన్ను చెప్పమంటారా, శాసనసభలో అంటే, చెప్పు అని చెప్పడం జరిగింది. ఎందుకంటే, ఒక ప్రధాని చెప్పే మాటలను నేను సులువుగా ఇక్కడ ఏదో చెప్పడం మంచిది కాదు. అందులో ముఖ్యంగా శ్రీరాంసాగర్ లెఫ్ట్ బాంక్ కెనాల్‌కి ఇవ్వవలసిన హైడ్రో క్లియరెన్సు ఎన్విరాన్ మెంటల్ క్లియరెన్సు, తమరు సహాయం చెయ్యాలి అంటే, నేను చేస్తాను అన్నారు. ఈ సభకు నేను హామీ ఇస్తున్నాను. దానికి కావలసిన చర్యలు తీసుకొని, దానిని కొనసాగించ వలసిన చర్యలు చేపట్టడమే కాదు, హెడ్ రెగ్యులేటర్ల కొరకు కూడా గత పర్యాయం ఇదే సభలో మాట్లాడినాను. ఎన్విరాన్మెంటల్ క్లియరెన్సు రాలేదు. దానికి కొంత ఖర్చు పెట్టి నిలిపివేశారు. హైడ్రోకోడ్లర్ పని – వాటిని గురించి అని ఈ రోజే వాటికి వేసినటువంటి స్పెషల్ కమిటీ హనుమంతరావుగారి అధ్యక్షతననాకు ఈ రోజునే రిపోర్టు సబ్మిట్ చేశారు. ఆయన ఇచ్చినటువంటి రిపోర్టు ప్రకారం, ఎన్విరాన్మెంటల్ క్లియరెన్సు లేని దగ్గర ఈ హెడ్ రెగ్యులేటర్ కడితే, ఒక వేళ ప్రభుత్వానికి వచ్చే నష్టం. రూ. 35 లక్షలు ఖర్చు పెట్టారు, ఫరవాలేదు కాని, రూ. 35 లక్షలు ఖర్చు పెట్టిన హెడ్ రెగ్యులేటర్, ప్రభుత్వం

అక్కడే కట్టాలని పట్టు పడితే, ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్సు టైగర్ ప్రాజక్టు క్రింద వచ్చే ప్రసక్తే లేదు· కాబట్టి వారు వేరేదగ్గర కట్టడం న్యాయమని చెప్పినారు· మ్యాపులు పరిశీలించడం జరిగింది·

శ్రీ సి· నర్సిరెడ్డి:- తెలుగుదేశం ప్రభుత్వం, ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్సు లేకుండానే కట్టినారు సర్· శ్రీశైలం ప్రాజక్టులో ఈ ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్సు లేనిదే అక్కడ రెగ్యులేటర్ కట్టినారు· ఇక్కడ కూడా కట్టవచ్చు కదా?

శ్రీ ఎన్· జనార్దనరెడ్డి:- అక్కరలేదు అంటున్నాను· దోమలపెంట అనే ప్రాంతంలో, శ్రీశైలం ఏరియాలోనే ఈ హెడ్ రెగ్యులేటర్ కట్టినందువల్ల మనకు ఎలాంటి ఇబ్బంది ఉండదు అని, టెక్నికల్ A Friendly Committee of the environmentalists has decided, where the Forest Officers are also members. No less a person like the former C.C.F., Sri Pushpakumar is a member in that. అందువల్ల, దాని గురించి అక్కరలేదు· దీనికి కావలసిన నిధులు నేను ఈ సంవత్సరమే మంజూరు ఇచ్చి, దాని కోసం ఉన్నటువంటి 3 కోట్ల రూపాయలతో ప్రారంభించడానికి ప్రయత్నం చేస్తున్నాము, చేస్తాము· అంతేకాదు, దానిలో టన్నెల్ కోసం ప్రభుత్వం నిర్ణయించింది, టన్నెల్‌ద్వారా సాగే కాని, లిఫ్ట్‌ద్వారా కాదని ఈ టన్నెల్‌కు కూడా ఈ డిసెంబరు నెలాఖరులోపల దానికి ఇవ్వవలసినటువంటి ప్రాజక్టు ఫార్ములేషను క్లియరెన్సు అన్ని సాధించి, దానిని కూడా సాగిస్తాము· ఈ లోపల కెనాల్సును ఎందుకు నిలిపినారు, నిలపడం జరుగకూడదని చెప్పినారు· దానికి కావలసిన నిధులు కూడా సమకూర్చి, ఆ పనులు సమకూడేటట్లు చేస్తానని మీ ద్వారా ఈ సభకు తెలియజేస్తున్నాను· ఇక శ్రీశైలం ఎడమ గట్టు కాలువ·····

(అంతరాయం)

నేను ఏదో కొంచం సేపు మీకు జవాబు చెప్పాలనుకుంటే, మధ్యలో లేస్తే, ఐ యాం నాట మేన్· నర్సిరెడ్డిగారికంటె వాక్కు ఉంది· ఆయన పెద్దవాడు, తల నెరిసిపోయింది· అందువల్ల ఈ కార్యక్రమాలు జరుగుతాయి అని అంటున్నాను· ఓపిక పట్టి చూడండి, నేను చెప్పాను, ఏమి రూపకల్పన జరుగుతుందో లేదో అని నేను మనవి చేస్తున్నాను· నేను మరొకటి అడిగాను ప్రధానమంత్రిగారిని – అది హై లెవెల్ ఫడ్ల ఫ్లో కెనాల్· దానికి టెక్నికల్ శాంక్షన్ కూడా నేను ఇవ్వడం జరిగింది· ఇప్పటివరకు ఇవ్వలేదు, టెక్నికల్ శాంక్షన్ ఇచ్చి, దానికి రూ· 10 లక్షలు బడ్జెట్‌లో ప్రొవిజన్ పెట్టి, ఈ రెంటికి కూడా నిధులు రాష్ట్ర ప్రభుత్వంతో జరపాలంటే ఎంత చేసినా జరుగదు కనుక ఎక్స్‌టర్నల్ అసిస్టెన్సు కోసం కూడా నేను అడగడం జరిగింది· ఆయన వెంటనే ఫైనాన్సు సెక్రటరీతో చెప్పి, "Explore the possibilities of getting some external assistance outside the plan for these two projects" అని చెప్పడం జరిగింది· ఆ కార్యక్రమాలద్వారా మనం ఈ ప్రాంతంలో ఉన్నటువంటి అసంతృప్తికి, ఇరిగేషన్ పనుల ద్వారా న్యాయం చేసినటువంటి వాళ్ళం అవుతామని నేను మనవి చేస్తున్నాను· అలాగే శ్రీరాంసాగర్ ప్రాజక్టు సెకండ్ స్టేజ్· ఫస్టు స్టేజ్ మీకు తెలుసు, గౌరవసభ్యులు

చెప్పినారు, అనుకొన్నది ఒకటి, దానిని చేసేసింది ఒకటని. అది కరెక్టుకాదు. మొదట అనుకొన్నది శాంక్షన్ ప్రాజెక్టు 1963–64లో 66 టి.యం.సి.లు 5,70,000 ఎకరాలకు 113 కిలోమీటర్ల కాలువత్రవ్వాలని నిర్ణయించాము. కాని దానికి ఉన్నటువంటి స్కోప్ 140 టి.యం.సి.లకు పెంచి, 10.25 లక్షల ఎకరాలకు 284 కి.మీ. కాలువ త్రవ్వాలని నిర్ణయించడం జరిగింది. స్టేజ్ 2 – యు విల్ బి..... You will be happy to know that hydrological clearance has been given by the
4.50 Government of India yesterday. ఇవన్నీ ప్రయత్నం చేయకుండా జరిగినటు
సా. వంటివి కాదు. మీరు మీ ఆందోళన ఏ విధంగా ఈ సభలో వ్యక్తీకరించారో నా ఆందోళన దీనికి న్యాయం చేయాలని ఈ ప్రాంతంలో అని చెప్పి, ఈ ఆందోళనను అధికారుల మీద కేంద్రప్రభుత్వం మీద చేయడం జరిగింది. యదార్థానికి 14వ తేదీ ప్రధాని మీటింగ్‌లు పెడుతున్నారంటే డిపార్ట్‌మెంట్‌లు అన్నీ కదిలాయి కేంద్రంలో. షుగర్ డెవలప్‌మెంట్ ఫండ్స్ లోంచి ఇవ్వమని అడిగితే ఇన్ని సం.లు కూర్చున్నటువంటి ప్రభుత్వం ఏడు కోట్ల రూపాయలు నిన్న మంజూరు చేసి కాగితం నాకు ఇచ్చినారు. అలాగే శ్రీకాకుళము దగ్గర నుంచి నేషనల్ హైవే రోడు శాంక్షన్ చేసి మరొక కాగితం ఇచ్చారు. అలాగే, రాయలసీమ ప్రాంతంలో బుగ్గవంక మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టు క్లియర్ చేసి ఇచ్చారు. వారు ఒక గంట సేపు కూర్చొని, ప్రధాని ఒక గంట సేపు కూర్చొని ఈ రాష్ట్రంలోని సబెక్ట్స్ మాట్లాడి ఏ డిపార్ట్‌మెంట్ ఎవరితో మాట్లాడాలి, ఏ డిపార్ట్‌మెంట్ ఎవరిలో చేయాలి అనేదానికి మళ్లీ త్వరలోనే నిన్ను పిలుస్తాను అని నాకు చెప్పడం జరిగింది. నిజమే, చాలా మంది ఊహించేటట్లు కేంద్రంలో మన ప్రధాని ఉన్నారు, మన ప్రాజెక్టులకు శాంక్షన్ తీసుకొని నిధులతో ప్రాంతీయ అభివృద్ధిని, ప్రాంతాల అభివృద్ధిని సాధించుకుందామనే మాటగా ఆలోచించే ప్రయత్నం చేస్తున్నారు. వారు కూడా దానికి అనుగుణంగా కృషి చేస్తున్నారు. ఇకపోతే, జూరాల ఉంది. వారు అంటున్నారు. వాటన్నిటికీ మీ కలెక్షన్స్ లేకుండానే అక్కడ అయిపోయింది, ఇక్కడ కాలేదు. జూరాలకు ఇంతవరకూ ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ రాలేదు. కానీ జూరాలకు ఈ సంవత్సరం 1993 జూన్‌కి ఇవ్వడానికి సిద్ధం అయిన ప్రాజెక్టు ఇవ్వలేదే. అయినా మనము చూస్తున్నామే కానీ ఈ సభలో ఇలా బహిరంగంగా చెప్పే విషయాలు కావు ఇవి. జూరాల మీకు ఉన్నటువంటి అనుమానం వల్ల కెపాసిటీ ఆఫ్‌ది రిజర్‌వాయర్ ఎలోకేషన్ 17.54 టి.యం.సి. వాటర్‌ని మనము వాడుకోవడానికి 10.54 కెపాసిటీ చాలని ఇంజనీర్లే నిర్ణయించారు. అందుకని ఎలోకేట్ వాటర్‌ని వాడుకోవడానికి అవకాశం లేకుండా రిజర్‌వాయర్ లేదు. దాని వల్ల వచ్చే నష్టాలు లేవు. బహుశా నేను చెప్పడానికి ఈ రోజు సబబు కాదు. ఆనాడు కెపాసిటీయే 17.54 ఉంటే, ఆనాడు ముంపు ఉండేది అంతా కర్నాటకలో, కనుక వాళ్ళు ఒప్పుకొని ఉండేవాళ్ళు కాదేమో? అందువల్ల దీని వల్ల వచ్చే నష్టం లేదని గతంలో నేను చెప్పడం జరిగింది. ఇప్పుడు కూడా మనవి చేస్తున్నాను. ఇకపోతే, కొన్ని కొన్ని చిన్న చిన్న ప్రాజెక్టులు ఉన్నాయి. వాటన్నిటికీ కూడా నేను త్వరలోనే అధికారులను పంపిసాధించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాను. ఆల్విన్ గురించి, ఇంకా కొన్ని ఇండస్ట్రీస్ శాంక్షన్ గురించి చెప్పారు. ఇండస్ట్రియల్‌గా ఈ ప్రాంతము ఆంధ్రరాష్ట్రంలో ఎక్కువ ముందుకు పోయింది.

శ్రీ యం. ఓంకార్:– ఇచ్చంపల్లి వాటిని ప్రస్తావించలేదు.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:– ఇచ్చంపల్లిని గురించి ఓంకార్‌గారు ఏంచెప్పారంటే, దీనిని సాల్వ్ చేశామని చెప్పారు. కాదది. దీనికి మూడు రాష్ట్రాలు ఇన్‌వాల్వ్ అయినాయి కాబట్టి మూడు రాష్ట్రాలకు సంబంధించి హై పవర్ కమిటీని సెంట్రల్ వాటర్ పవర్ కమీషన్ మూడు రాష్ట్రాలవాళ్ళని పిలిచి అంగీకరింపచేసి తిరిగి మళ్ళీ ప్రాపర్‌గా ఆ కమిటీని కాన్‌స్టిట్యూట్ చేసిన తరువాత మిగతా చర్యలు ప్రారంభిస్తారు. నేను ఇప్పుడే చెప్పాను. ప్రధాని దగ్గర మాట్లాడిన దానిలో ఇచ్చంపల్లి ఒకటి. అలాగే పోలవరం ఒకటి. ఇవన్నీ మాకు ఉన్నటువంటి కార్యక్రమాలు. వీటిని సాధించుకోవడానికి మనము దశలవారీగా ప్రారంభించాలి. ఫేజన్ అప్ చేయాలి. త్వరపడి ముందుకు పోవాలని చెబుతున్నాను. ఇండస్ట్రియల్‌గా ఈ ప్రాంతం అంతా బాగయిపోయిందని అనను. సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎక్కడ ఉంటుందో, అక్కడ ఇండస్ట్రీస్ రాకతప్పదు. ఇండస్ట్రీస్ అంతా పటంచెరు, ఈ ప్రాంతంలో ఉన్నాయి కదా అని ఆ కుత్సితబుద్ధిలో ఎవరూ చూడవద్దని మనవి చేస్తున్నాను. కారణం సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉన్నది ఇక్కడ అందువల్ల తప్పు లేదు. పది మందికి ఉద్యోగాలురావచ్చు, మరికొన్ని ఉద్యోగాలు స్టేట్ లెవెల్, నేషనల్ లెవెల్‌లో తీసు కోవచ్చు. అంత మాత్రాన మనము దీనిని ఈ ప్రాంతంలోనే వచ్చినాయి అని నేను అనను. చారిత్రాత్మకమయినటువంటి ఆల్విన్, ఆజాంజాహీ మిల్స్ గురించి చెప్పినాను. వీటిని ప్రభుత్వం నిర్లక్ష్యం ఏయాలని ఎక్కడా లేదు. ఆల్విన్ సరిఅయినటువంటి పరిస్థితిలో లేక నెలకు కొన్ని కోట్ల రూపాయలు నేను జీతాలు ఇస్తూవచ్చాను. ప్రయోజనం లేక దానిని ఏ విధంగా రెక్టిఫై చేద్దామని 15 కోట్ల రూ.లు అప్పుగా కూడా ప్రభుత్వం ఇచ్చింది. అయినా లోపాలు ఉన్న విషయం సత్యం. మనము మ్యానేజ్ చేయలేదు. ఆల్విన్ ఎక్కడికీపోదు. దానిలోని ఉద్యోగుల ఒక్కరికి కూడా స్వస్తి చెప్పడానికి ఈ ప్రభుత్వం ఒప్పుకోదు. దానిని అభివృద్ధి పరచడానికి ఏమి చర్యలు తీసుకోవాలో ఆ చర్యలు తీసుకొంటు న్నాము. సింగరేణిని గురించి నేను మీకు చెప్పాలి. ట్రైయ్‌పార్టైట్ అగ్రిమెంట్ ప్రకారం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, సింగరేణి కంపెనీ, రాష్ట్ర ప్రభుత్వం మూడూ కలిసి ఒక అగ్రిమెంట్‌కి వచ్చి దానిని నిర్వహిస్తున్నాయి. దానిలో గత సంవత్సరం మనకురావలసిన రాయితీలో యాభై తొమ్మిది కోట్ల రూపాయలు ఇన్‌వెస్ట్ చేయడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకుంది. దానివల్ల మనకు ప్రయోజనాలు ఏమీ లేవు. మన గవర్నమెంట్‌కి సంబంధించి ఒక అధికారిని యం.డి.గా వేయడం తప్ప అక్కడ వచ్చే బొగ్గులో పది తులాల బొగ్గుని కూడా మన రాష్ట్ర ప్రభుత్వము ఎవరికి ఎలాట్ చేయడానికి హక్కు లేదు. అయినా చాలా వరకు అటువంటి విషయాలను తుంగలోతుక్కి వాళ్ళు తీసుకోమనే మాటనే చెప్పలేము. అందుకని దానిని కూడా ప్రోత్సహిస్తున్నామని మనవి చేస్తున్నాను. అలాగే అజాంజాహి మిల్స్ గురించి పురుషోత్తమరావుగారు చెప్పినారు. అది యన్.టి.పి.సి. తీసుకొన్నది వారికి తెలుసు. దాని గురించి వారు కేంద్రప్రభుత్వం దగ్గర వెళ్ళి చెప్పడం జరిగింది. ఏ ఇన్‌స్టిట్యూట్ నుంచి అయినా, ఆ ప్రాంతం నుంచి అయినా, ఏ ప్రాంతం నుంచి అయినా పని చేస్తున్నటువంటి ఇండస్ట్రియల్ వర్కర్‌కి నష్టం కలగడానికి వీలు లేదు. నష్టం జరగకుండా చూస్తామని మనవి చేస్తున్నాను. పురుషోత్తమరావుగారు మీరు నాకు చెప్పినారు ప్రధానికి మేము సమర్పించామని. దాని గురించి చర్య తీసుకొంటాము. రాష్ట్ర ప్రభుత్వం ఎంతవరకూ సహాయం చేయాలి అన్నది, అంతవరకూ చేసిందని మనవి చేస్తున్నాను. సిటీ వాటర్ గురించి చెప్పాను. సిటీ వాటర్ గురించి ఒక హై లెవెల్ పవర్ కమిటీ వేసి దాని ద్వారా కృష్ణా నది నీరుని సిటీకి తీసుకురావడం అన్న నిర్ణయం

తీసుకోవడం జరిగింది· పది కోట్ల రూపాయలు బడ్జెట్‌లో పెట్టడం, లాండ్ ఎక్విజిషన్ నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది· ఇది జరుగుతుంది· అంతేకాదు, ఇపుడు మంజీరా నుంచి నీళ్ళు తీసుకురావడానికి సుమారు ఎనభై కోట్ల రూపాయలు వరల్డ్ బ్యాంకు సహాయం చేస్తున్న టీమ్‌తో కూడా నేను ఈ విషయం చర్చించాను· మీ స్కీమ్‌లోకి మళ్ళీ వరల్డ్ బ్యాంక్ స్కీమ్‌లో దీన్ని తీసుకురావడం అంటే వారు కూడా దీనిని స్టడీ చేసి మేము వరల్డ్ బ్యాంక్‌కు చెప్పి దీనికి సహాయం చేయడానికి అవకాశం ఉంది· తప్పకుండా చేస్తాము· దీనిని సాధిస్తాము· తీసుకురాక తప్పదు· అక్కడ మంజూరు కావడంవల్ల నీళ్ళు వ్యవసాయానికి కొంతవరకూ ఉపయోగపడుతుందని, అవకాశం ఉంటుందని హైలెవెల్ కమిటీవారు అన్నారు· ఇలాగే ఏ సమస్యనూ నెగ్లెక్ట్ చేయడానికి వీలు లేదు· దానిని టాటా కన్సల్టెన్సీకి ప్రాజెక్ట్ ఫార్ములేషన్‌కి అప్పజెప్పడం జరిగింది, క్రింద దొరికే నీళ్ళను గురించి· అందువల్ల ఆ
5·00 కార్యక్రమాన్ని నేను మనవి చేస్తున్నాను· యన్·టి·పి·సి·కి 10 టి·యమ్·సి· నీళ్ళు
సా· సంవత్సరానికి యివ్వడం వల్ల ఆ ప్రాంతం వ్యవసాయానికి ఇబ్బంది పడేటటువంటి పరిస్థితి ఉంది· యన్·టి·పి·సి·కి శ్రీరాంసాగర్ నుండి నీళ్ళను ఇస్తే ఆయకట్టు డెవలప్‌మెంటు కుంటుపడుతుందని 1993 వరకు 3 టి·యం·సి· మాత్రమే ఇస్తున్నాము· 1993 కల్లా వాళ్ళు they have to make their own arrangments.దీని వల్ల ఆయకట్టు అధికారులకు నష్టము జరుగలేదు, జరుగనివ్వమని తమరి ద్వారా మనవి చేస్తున్నాను· ఇక పోతే పవర్ స్టేషన్ చెప్పినారు· పవర్ స్టేషన్ పిట్ హెడ్ క్రింద ఎన్ని రావలెనో అన్నిటికోసం మనము పోరాడుదాము· పిట్‌హెడ్ పవర్ స్టేషన్ ఇన్ సింగరేణి కాలరీస్‌లో కాని మనకు తయారు అయ్యే బొగ్గులో 85 శాతము వరకు మనకే దాదాపుగా ఖర్చు అవుతోంది· ఈ రోజు పవర్ స్టేషన్ ఎక్కడ ఉన్నా పవర్ స్టేట్ గ్రిడ్ క్రిందనే ఉన్నది· యన్·టి·పి·సి· ఉత్పత్తి నేషనల్ గ్రిడ్‌కేపోతుంది ఈ సత్యం మీకు తెలియనిది కాదు· అందుకనే పోలవరం ఖచ్చితంగా నేషనల్ ప్రాజక్టు క్రింద తీసుకోమంటే నేషనల్ ప్రాజక్టు వద్దు నేషనల్ ఫండెడ్ ప్రాజక్టు క్రింద తీసుకొందామన్నాను కారణం, once it is made a National Project, we are not eligible for 100% power. అలాగే పవర్‌కి నేషనల్ థర్మల్ ప్రాజక్టు క్రింద తీసుకొంటే మనకు షేర్ వస్తుంది అట్లా కాకుంటే మన రాష్ట్రంలో తయారు అయ్యే బొగ్గు చాలదు· We have to import from Indonesia. అందుకని ఇంపోర్టు అంటుండగానే సీకోస్టు బేసిన్ కావాలి అంతే గాని దీంట్లో మరో తత్వము లేదు· ఇక్కడ మనము కోల్ ఓపెన్ సిస్టమ్ పెట్టి ఓపెన్ మైనింగ్ సిస్టమ్ ద్వారా అభివృద్ధి పరిచినపుడు ఈ ప్రాంతములో కొత్తగూడెము ప్రాంతములోనికి రావడానికి అవకాశాలు ఉన్నాయి· ఏది ఏమి అయినప్పటికి పవర్ స్టేషన్ ఇంక్రీజ్ కావాలి· అది ఎక్కడ ఉన్నా ఏ ప్రాంతములో ఉన్నా, the benefit will go to all parts of people. కాకపోతే పవర్ స్టేషన్ అక్కడ ఉన్నందువల్ల స్థానికంగ వచ్చే ఎంప్లాయిమెంటు ఏమి ఉండదు ఏది అయినా లోయర్ లెవల్ ఎంప్లాయిమెంట్ ఉంటే ఉంటుంది· అందుకని పిట్‌హెడ్ స్టేషన్ ఎంకరేజ్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వము ఒక పాలసీ క్రింద నిర్ణయము తీసుకోవడం జరిగింది· ఆ ప్రకారం జరుగుతోందని మనవి చేస్తున్నాను· ఇకపోతే ఇటువంటి ప్రాంతాలలో ప్రాంతీయ ప్రజలకు అనుమానాలు రాకుండా ఉండడానికి వాచ్‌డాగ్ సిస్టమ్ డెవలప్ చేయాలి అందరకు· ఇది జరుగుతున్నది ఎవరో చెపితే

కాకుండా ఉదాహరణముగా ఇరిగేషన్ విషయంలో నేను ఒకటి అనుకొంటున్నాను. I will appoint an Advisor to the Government on Telangana Waters. నేను చెప్పినటువంటిది ఆలోచనలు కానివ్వండి రాబోయే ఆలోచనలు కానివ్వండి వీటన్నిటికి రూపకల్పన ఇచ్చేటటువంటి ప్రభుత్వ నిర్ణయాలకు సలహాదారుగా కూడా ఒక వ్యక్తి ఉండాలని అనే ఆలోచన చేస్తున్నాను. దాని ద్వారా ఎప్పటికప్పుడు అనుమానాలు నివృత్తి చేయడమే కాకుండా ఎప్పటికప్పుడు ప్రభుత్వాన్ని జాగృతి చేయడం అవసరమేమోనని చెపుతున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:- ఎవర్ని పెట్టాలనుకుంటున్నారు?

శ్రీ యన్. జనార్ధనరెడ్డి:- మిమ్మల్నే పెట్టాలనుకొంటున్నాను. లేకపోతే ఆలోచనకు రూపకల్పనచేసి మీరు ఏమి అయినసలహా చెపితే తీసుకొంటాను. మీకు కావలసినది మీ ప్రాంతం అభివృద్ధి సంతృప్తి కాన్ఫిడెన్స్ రావడానికి పనిచేస్తున్నది. అలాగే చాలామంది మిత్రులు అన్నారు రీజినల్ కమిటీ రీజినల్ కమిటీ అని, అధ్యక్షా చరిత్రలో భాగము రీజినల్ కమిటీ పోయి సిక్స్‌పాయింటు ఫార్ములా వచ్చింది. ఈరోజు సిక్స్ పాయింట్ ఫార్ములాకి ఎక్కడ అయినా అన్యాయం జరిగిందంటే, I am prepared to take action. అందువల్ల రీజినల్ కమిటీ అనేది మనము it is a retrograde step నేను అందుకనే చెప్పినాను చరిత్రను మళ్ళీ వెనుకకు తీసుకోవడం మంచిది కాదు. ఇకపోతే ఏమి చేద్దాము ఈ వాచ్‌డాగ్ సిస్టమ్‌పై పెద్దలతో మాట్లాడి ఈ రాష్ట్రంలో విషయాలు తెలిసిన ప్రధాని శ్రీ పి.వి. నరసింహారావు ఉన్నారు వారితో మాట్లాడి చర్యతీసుకోవడం జరుగుతున్నది. నేను ఒకటే అస్యూరెన్సు ఇవ్వదలచుకొన్నాను మిత్రులకు, తెలంగాణా ప్రాంతములో అభివృద్ధి పడిపోయింది అని నేను అనడంలేదు అనేమాటగా చెపుతున్నాను. తెలంగాణా ప్రాంతములో వెనుకబడినటువంటి ప్రాంతాలు చాలా ఉన్నాయి అభివృద్ధి జరగడంలేదు అంటే నేను ఒప్పుకోవడం లేదు కేవలం అభివృద్ధి ఇంకా కావాలి స్పీడ్ అప్ కావాలంటే నేను అంగీకరిస్తాను. ఇరిగేషన్ విషయంలో అయితే నేమి, అన్ని రంగాలలో చర్యలుతీసుకొని ముందుకు పోవడం జరుగుతున్నది. అలాగే విద్యారంగములో కూడా ముందుకు పోవడం జరుగుతున్నది. డిబేట్స్‌లోకి వెళ్ళి ఎప్పటికప్పుడు నా దృష్టికి తీసుకువచ్చి మాట్లాడిన విషయాలన్నింటిని కూడా నా దగ్గర రికార్డు చేసుకొన్నాను. అందువల్ల నేను చెప్పినటువంటి దానిని విశ్వాసం ఉంచండి. ఒక సంవత్సరములో ఈ మాటలు కార్యరూపము దాల్చకపోతే అనండి. నేను ఇంకోటి చెపుతాను. నా మీద అని నేను అనుకోవడంలేదు చరిత్రలో భాగంగా ఈ రోజు ముఖ్యమంత్రిగా నేను ఉన్నప్పుడు నా ఈ విషయాలు చెప్పినానే కాని, I do not think really..... మీరు ఎవరూ నన్ను అక్యూస్ చేస్తున్నారు అనుకోను ఇది చరిత్రలో జరిగినటువంటిది. ఈ యాదార్థ విషయాలను మనము హృదయం విప్పి మాట్లాడుకోవడంలో తప్పులేదు. ఆ విధముగానే హృదయము విప్పి మాట్లాడుకొనడానికి ఇంతకంటే సభ మరొకటి లేదు, వీటన్నిటిని పరిశీలించి న్యాయం చేయడం జరుగుతుంది. Have confidence in this Government and we will show real results soon.. అని హోమ్ ఇష్యూ సెలవు తీసుకొంటున్నాను.

5.10 శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, ముఖ్యమైన విషయాలు కొన్ని ముఖ్యమంత్రిగారు
సా. ...ారు. 6 పాయింట్ ఫార్ములాకు అన్యాయం జరిగితే రెక్టిఫై చేస్తామని వారు చెప్పారు. 6 పాయింట్ ఫార్ములాను గురించిన యిన్ఫర్మేషన్ కొంత మా దగ్గర వుంది. వారికి పాస్ ఆన్ చేస్తాము.

Sri N. Janardhana Reddy:- I will be too glad to take it.

శ్రీ సి. నర్సిరెడ్డి:- 130 మంది జెయీస్ అండ్ డెప్యూటీ యింజనీర్స్ యిన్ తెలంగాణా ఏరియా.....

శ్రీ యం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, నాకు అవకాశం కావాలి.

మిష్టర్ స్పీకర్:- ఒకేసారి పదిమంది అడిగితే ఎలా?

శ్రీ కె. విద్యాధరరావు:- హౌస్‌ను కండక్ట్‌చేసే విధానం లేదా అధ్యక్షా?

మిష్టర్ స్పీకర్:- ఒకేసారి పదిమంది మాట్లాడితే ఏమి చేయాలి?

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, మైకు నాకు యిచ్చారు.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, మేము అడిగితే మీరు అవకాశం యివ్వడం లేదు.

శ్రీ సి. నర్సిరెడ్డి:- నాకు మాట్లాడే హక్కు లేదా?

మిష్టర్ స్పీకర్:- విద్యాధరరావుగారూ, తరువాత అవకాశం యిస్తాను. మీరు కూర్చోండి.

శ్రీ కె. విద్యాధరరావు:- మైకు ఎలా తీసుకోవాలో, నాకు తెలుసు.

మిష్టర్ స్పీకర్:- చెప్పేది ఒకటి చేసేది ఒకటి.

Sri K. Vidyadhara Rao:- Sir, it is your duty, first to give opportunity to speak, to the main opposition party.

(Interruptions)

మిష్టర్ స్పీకర్:- రఘుమారెడ్డిగారూ, ఎవరయితే మాట్లాడలేదో వారికి మొదట క్లారిఫికేషన్స్‌కి అవకాశం యివ్వమన్నారు. I have to look into that.

Sri K. Vidyadhara Rao:- You must give first opportunity to the Leader of the main Opposition party.

(Interruptions)

మిష్టర్ స్పీకర్:- మాట్లాడని వారికి యిటునుండి కూడా యిస్తాను.

శ్రీ కె. విద్యాధరరావు:- ఇక్కడ యిచ్చాకే అటు యివ్వాలి.

శ్రీ డి. శివరామరాజు (అత్తిలి):- మావాళ్ళు చాలామంది వున్నారు.

మిస్టర్ స్పీకర్:– మైకు పగిలిపోయే అంత గొంతు వుంది· వేరే మైకు అక్కరలేదు· ఎవరికి యివ్వాలి· రఘుమారెడ్డి ఆల్‌రెడీ మాట్లాడారు· ఎవరు మాట్లాడతారో తేల్చుకోండి· విద్యాధరరావుగారూ, నేను మాధవరెడ్డిగారికి అవకాశం యివ్వాలనుకుంటున్నాను· అందరికీ ఒకేసారి ఏవిధంగా అవకాశం యివ్వగలను?

శ్రీ కె· విద్యాధరరావు:– మాధవరెడ్డిగారికి అవకాశం యివ్వండి· వారు మాట్లాడతారు·

శ్రీ ఎ· మాధవరెడ్డి (భోన్గిర్):– అధ్యక్షా, మైకు రావడంలేదు·

శ్రీ సి· నర్సిరెడ్డి:– మేము కూర్చోవడానికి సిద్ధంగా వున్నాము· వారికే అవకాశం యివ్వండి·

శ్రీ ఎ· మాధవరెడ్డి:– అధ్యక్షా, రెండురోజులుగా తెలంగాణాకు సంబంధించిన శాసనసభ్యులు తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన యిరిగేషన్, ఎడ్యుకేషన్, పవర్ తదితర విషయాలను గురించి, వివిధరంగాల్లో వెనుకబడివున్న విషయాలను గురించి చాలా వివరంగా ప్రభుత్వదృష్టికి తీసుకురావడం జరిగింది· ఈనాడు ముఖ్యమంత్రిగారి సమాధానాన్ని గురించి ఎన్నో ఆశలు పెట్టుకున్నాము· తెలంగాణా ప్రాంతానికి చెందిన యన్·ఆర్·టి·సి·, యస్·ఆర్·యస్·పి· హై లెవెల్ కెనాల్, ఎడ్యుకేషన్, పవర్ వీటన్నింటి విషయంలో చెబుతారని అనుకున్నాము· వారి సమాధానాన్నిబట్టి చూస్తే తెలంగాణా యింటరెస్టును వారు లెక్కపెట్టనట్లుగా వుంది· వారి సమాధానంలో ఈ విషయాలను గురించి క్లియర్‌గా ప్రస్తావనలేదు· క్లియర్‌గా జవాబు రాలేదు· ఇరిగేషన్ గురించి అడిగాము· ఎన్నో విషయాలను చెప్పాము· నిధులను గురించి చెప్పాము· నాలుగు నెలల క్రిందట నల్గొండ శాసనసభ్యులకు ఎస్యూరెన్సు యిచ్చారు· కెనాల్స్ మొదలుపెడతామని అన్నారు· ఎంత డబ్బు కేటాయించింది వివరంగా చెప్పే పరిస్థితిలో లేరు· థర్మల్ పవర్ స్టేషన్స్ గురించి అడిగాము· మణుగూరు విషయం అడిగాము· ఆ విషయంలో ఏమీ చెప్పలేదు· అదిలాబాద్, కరీంనగర్ ప్రాంతాలలో బొగ్గువుంది· థర్మల్‌పవర్ స్టేషన్ మణుగూరులో యివ్వడానికి ఎన్నో అవకాశాలు వున్నాయి· గతంలో ఈ విషయంలో ఆలోచించడం జరిగిందని కూడా చెప్పాము· శ్రీరాంసాగర్ హైలెవెల్ కెనాల్ విషయంలో జనగామ ప్రాంతంలో వేలవుతుందని చెబితే, బడ్జెటులో ఫండ్స్ ఏమి కేటాయిస్తున్నామో, బయటనుండి, ఎంత వస్తుందో వివరంగా చెప్పడం జరిగింది· ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు ఎస్యూరెన్సు యివ్వడం జరగలేదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను· అదే విధంగా నాగార్జునసాగర్ ఆటమిక్ థర్మల్ స్టేషన్ గురించి కూడా ప్రపోజల్ వుంది· ఆ విషయం గురించి కూడా మాట్లాడాము· ఆ విషయం ఏ మాత్రం చెప్పడం జరుగలేదు· ఎడ్యుకేషన్ విషయంలో అడిగాము· జూనియర్ కాలేజెస్, డిగ్రీ కాలేజెస్, మెడికల్, ఇంజనీరింగ్, ఎగ్రికల్చరల్ కాలేజెస్ విషయంలో తెలంగాణా ప్రాంతానికి అన్యాయం జరిగింది· పి·జి· సెంటర్స్ విషయంలో కూడా అన్యాయం జరిగింది· ఇవన్నీ చాలా వివరంగా శాసనసభ్యులు చెప్పారు· ఆ విషయాలు గురించి ముఖ్యమంత్రిగారు ఏమాత్రం సమాధానం చెప్పలేదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను· వీటన్నింటిని గురించి వివరంగా చెప్పవలసిన అవసరం వున్నది· అవసరమైతే మరలా అవకాశం తీసుకొని చెప్పవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను· హైదరాబాదు పట్టణంలో జనాభా రోజు రోజుకూ పెరిగిపోతున్నది· మంచినీటి కొరత తీవ్రంగా ఏర్పడుతున్నది· ఆ విషయంలో ఏమీ

చెప్పలేదు. జంటనగరాలకోసం అదనంగా నిధులను కేటాయించాలని చాలామంది శాసన సభ్యులు కోరారు. ఎన్నో విషయాలు వున్నాయి. అన్ని పార్టీలకుచెందిన శాసనసభ్యులు ఎంతోమంది వివరంగా చెప్పడం జరిగింది. తెలంగాణా ప్రాంతపు వెనుకబడినతనాన్ని యిబ్బందులను దృష్టిలో వుంచుకొని, అదనంగా డబ్బును తెలంగాణా ప్రాంతానికి కేటాయించి న్యాయం చేయాలని కోరడం జరిగింది. ఈ విషయాలన్నింటిని ముఖ్యమంత్రిగారు వివరంగా చెప్పి, మనస్పర్థలను, ఏవయినా అవకతవకలు వుంటే వాటిని తొలగించవలసిన అవసరంవుంది. మేము సమైక్య ఆంధ్రరాష్ట్రంకోసం మాట్లాడేవారమేతప్ప వేరే వుద్దేశంతో మాట్లాడడంలేదు. వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధిచేసి, జరిగిన అన్యాయాలను సరిదిద్దాలని మరొకసారి ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

డైరీ డెవలప్‌మెంట్ విషయం అడిగాము. మొత్తం యూనియన్స్ ఆంధ్రరాష్ట్రంలో 10 వుంటే, తెలంగాణాలో ఒకటే వుంది. దానికి మదర్ డైరీ లేదు. హైదరాబాదులో మదర్ డైరీ వుంది. హాండ్‌ఓవర్ చేయాలంటే వారు ఒప్పుకోవడం జరిగింది. ఆ విషయం గురించి చెప్పాలి. మిగతా శాసనసభ్యులు చెప్పిన మిగతా విషయాలను కూడా వివరంగా చెబితే బాగుండేది. వారు కేవలం మమ్మల్ని సమాధానపరచే మాటలు చెబితే, దానితో సరిపోదు. తెలంగాణా ప్రజలు క్షమించరు. మాకు యిబ్బందికరమ్మైన పరిస్థితి ఏర్పడుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ బి. జనార్ధన్ (చెన్నూర్):- అధ్యక్షా, ఉపన్యాసాలు చెప్పకుండా ముఖ్య మంత్రిగారిని సూటిగా కొన్ని ప్రశ్నలు అడుగుతాను. తెలంగాణాలో వున్నటువంటి గోదావరి ఖని, పెనుగొండ ప్రాంతాలలో లిఫ్ట్ యిరిగేషన్ స్కీమ్సును ముఖ్యమంత్రిగారు శాంక్షన్ చేస్తారా? అదే విధంగా, తెలంగాణాలో భూసమస్య చాలా పెద్ద ఎత్తున వున్నది. భూసమస్య పరిష్కారంకోసం ల్యాండ్ రీసర్వే చేయిస్తారా? కరీంనగర్, అదిలాబాద్ జిల్లాలను కలుపుతూ గోదావరిఖని, మంచిర్యాల్ పట్టణాలను కలుపుతూ గోదావరినదిపై ఒక వంతెనను నిర్మిస్తున్నారు. ఇప్పటికి 20 సంవత్సరాలు కావస్తున్నా యింకా పూర్తికాలేదు. దానికి కావలసిన నిధులను కేటాయించి ఆ వంతెనను పూర్తి చేస్తారా? చెన్నూరు పట్టణంలో బొగ్గు వుంది. నీరు వుంది. అక్కడ యన్.టి.పి.సి. పెట్టడానికిగాను కేంద్రప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం వ్రాయడం జరిగింది. అది కేంద్రం పరిశీలనలో వుంది. యన్.టి.పి.సి.ని అదిలాబాద్ జిల్లాలోని చెన్నూరులో పెట్టడానికి ముఖ్యమంత్రిగారు సుముఖంగా వున్నారా? అదేవిధంగా తెలంగాణా ప్రాంతంలో అదనంగా నాలుగు జిల్లాలు కావాలని శాసనసభ్యులు, మేమంతా అడిగాము. నాలుగు జిల్లాలు ఎక్కడెక్కడ యివ్వాలనేది కూడా చెప్పాము. అదిలాబాదు జిల్లాలోని మంచిర్యాల ప్రాంతాన్ని ఒక జిల్లాగా చేయవలసిందిగా ముఖ్యమంత్రిగారిని సభాముఖంగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- సి.పి.ఐ., సి.పి.ఐ.(యం) సభ్యులు ఎవరన్నా మాట్లాడండి.

5.20 సా. శ్రీ డి. చినమల్లయ్య:- అధ్యక్షా, శ్రీరాంసాగర్ రెండవదశ గురించి ముఖ్య మంత్రిగారు చెప్పారు. శ్రీరాంసాగర్ వరదకాలువ కూడా ప్రకటించారు. వరదకాలువ మూడు జిల్లాల కరువునివారించే కాలువ. దీని ఎస్టిమేషన్ ఎంత? ఏ ఏ ప్రాంతాలకు పారకం ఉంది? దీనికోసం రూ. 10 లక్షలు కేటాయించామన్నారు. ఎస్టిమేషన్ తయారు చెయ్యడం జరుగుతుందన్నారు. అది వారి ముందుకు వచ్చిందా? వెంటనే ప్రకటించి, ప్రారంభిస్తారా?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- తెలంగాణా మొత్తంమీద మాట్లాడాను. ప్రత్యేక వివరాలు కావాలంటే మాకు వ్రాయమనండి. రిప్లయ్ ఇస్తాను. 6 పాయింట్ ఫార్ములా క్రింద వయొలేషన్ అన్నారు. చర్చ తీసుకుంటాము. మాదవరెడ్డిగారు అన్నారు. ఉదయం కూడా చెప్పారు. మదర్ డ్వైరీని యూనియన్‌కు ఇచ్చే విషయం అంగీకరించాను. ఇస్తాను కానీ ఎంప్లాయిస్ నుంచి వ్యతిరేకత వస్తున్నది, మీరు చూసుకోండి అన్నాను. ఇండివిడ్యువల్‌గా చెబితే చర్చ తీసుకుంటాను. బ్రాడ్‌గా విషయాలు చెప్పాను. జనార్ధన్‌గారు భూసంస్కరణ గురించి అడిగారు. చర్చ తీసుకుంటాము. అన్నీ నోట్ చేసుకుంటాము. ఎస్.ఆర్.బి.సి. వివరాలు ఇర్రిగేషన్ క్రింద చెప్పాము. ప్రాజెక్ట్‌వైజ్ వివరాలు కావాలంటే ఇర్రిగేషన్ డిమాండ్ ఉంది. దానిమీద మాట్లాడేటట్లు చెయ్యమనండి.

శ్రీ డి. చినమల్లయ్య:- 6 పాయింట్ ఫార్ములాలో తెలంగాణావ్యక్తి సి.ఎం.గా ఉంటే ఆంధ్ర నుంచి డెప్యూటీ సి.ఎం., ఆంధ్ర నుంచి సి.ఎం. ఉంటే తెలంగాణా వ్యక్తి డెప్యూటీ సి.ఎం.గా ఉండాలని ఉంది. ఆ నిర్ణయాన్ని అమలు చేయడంలేదు. దానికి చర్య తీసుకుంటారా?

డా.ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:- 6 పాయింట్ ఫార్ములా ప్రకారం 1981 సెన్సెస్ ప్రకారం తెలంగాణా పాప్యులేషన్ 38 శాతం. 38 శాతం బేసిస్‌మీద ఈ మెడికల్ కాలేజెస్ కానీ స్టేట్‌వైడ్ ఇన్స్టిట్యూషన్స్ కానీ సీట్స్ ఎలొకేట్ చెయ్యాలి. దానికి భిన్నంగా 1981 నుంచీ 36 శాతం ప్రకారంగా సీట్స్ ఎలొకేట్ చేస్తున్నారు. దానివల్ల తెలంగాణా స్టూడెంట్స్ మెడికల్ కాలేజీ అడ్మిషన్స్‌లో కానీ స్టేట్‌వైడ్ ఇన్స్టిట్యూషన్స్‌లలోకానీ నష్టపోతున్నారు. చాలావరకు అన్యాయం జరిగింది. 1991 సెన్సెస్ ప్రకారంగా 39.2 శాతం వచ్చింది. దీని ప్రకారంగా కనీసం 3 శాతం పెరగాలి. కానీ ఈ సంవత్సరం కూడా ఎలొకేషన్ 36 శాతం ప్రకారంగానే చేశారు. దీనిని సవరిస్తారా? లేదా? మూడు ప్రాంతాలలో వెనుకబడిన ప్రాంతాలున్నాయి. ఇర్రిగేషన్, ఎడ్యుకేషన్, మిగతా రంగాలలో వెనుకబడి ఉన్నాయి. ముఖ్యమంత్రిగారు చెప్పారు. రీజనల్ బోర్డు అనేది హిస్టారికల్, వెళ్ళిపోయింది అన్నారు. ఈ డెవలప్‌మెంటల్ ప్రోగ్రామ్స్‌ను ఐడింటిఫై చేసేందుకు ఒక బోర్డు వేస్తూ, ఛైర్మన్‌ను వేస్తారా? మెయిన్ గ్రీవెన్సెస్ ప్రధానంగా చెప్పాము. వివరించాము. ఇరిగేషన్, ఇండస్ట్రీస్ గురించి చెప్పాము. ఒక సంవత్సరం వెయిట్‌చేసి చూడమన్నారు. ముఖ్యంగా 6 పాయింట్ ఫార్ములా ఇంప్లిమెంటేషన్ ప్రమోషన్స్ విషయంలో, ఎంప్లాయిమెంట్ ఆపర్చ్యూనిటీస్ విషయంలో కూడా తెలంగాణా ప్రజలు అన్యాయానికి గురి అవుతున్నారు. నాలుగు సంవత్సరాల రెసిడెంట్ సర్టిఫికేట్ ఇస్తే ఉద్యోగాలలో వేస్తున్నారు. ఆంధ్రకు చెందిన ఆఫీసర్స్‌వల్ల వేరందరూ సెలెక్టు అవుతున్నారు. తెలంగాణాలో చదువుకున్నవారికి అన్యాయాలు జరుగుతున్నాయి. దీంతో వీరు నిరుద్యోగ సమస్యవల్ల తీవ్రవాదానికి శరణ్యం అంటున్నారు. ఇంజనీర్స్ ప్రమోషన్స్‌లలో కానీ, మిగతా వాటిలో కానీ, ఉద్యోగావకాశాలలో కానీ, వారిమీద కంట్రోల్ పెట్టడానికి, ఏదయినా ఒక చెక్ పెడతారా? సూపర్‌విజన్ చేసేటట్లుపెట్టి, ప్రమోషన్స్, అపాయింట్‌మెంట్స్ ఇస్తారా?

శ్రీ సి. నర్సిరెడ్డి:- ముఖ్యమంత్రిగారు ఈ 6 పాయింట్ ఫార్ములాలో ఏదయినా అన్యాయం జరిగితే సరిచేస్తామన్నారు. ఎంప్లాయిస్ ఇచ్చిన రిపోర్టు అన్యాయం జరిగిందని ఉంది; దీనిని తమరి ద్వారా వారికి పంపుతున్నాను.

(గౌరవ అధ్యక్షులవారికి రిపోర్టు పంపడం జరిగింది)

110 persons, JEs, Deputy EEs allotted to zone 5 and 6 in Telangana; Draftsmen and Tracers were promoted as Deputy Asst. Engineers in Zone 5 and 6, No. 60; 10 Andhra Work Inspectors promoted as Deputy ACOs in Zone 5 and 6; 80 Andhra Junior Engineers allotted Zones 5 and 6 in Telangana region. No Telangana Engineer is in Andhra Zone. Andhra Engineers are illegally appointed and promoted in Telangana never worked in Telangana Zone. Their names are shown in Telangana area and they are working in their native places. The President and Secretary of Andhra Engineers Association were promoted in Zone 5, Telangana region, but they never worked in Telangana. They got these promotions against Telangana vacancies. ఇవి ఉన్నాయి దయచేసి వారు చూసి నిజంగా న్యాయ్యం ఉంటే సరిచేయాలి. ఎడ్యుకేషన్‌కి సంబంధించి కాలేజెస్ విషయానికివస్తే వారు ఇచ్చిన లిస్టు ఇది. పేజి నెం. 11లో ఇచ్చారు. నెంబరాఫ్ డిగ్రీ కాలేజెస్‌లో ఆంధ్ర రీజియన్‌లో 282 ఉన్నాయి. 12 జిల్లాలలో 282 అంటే జిల్లాకు 22 డిగ్రీ కాలేజీలు ఉన్నాయి. అదే తెలంగాణాలో హైదరాబాదు మినహాయించి, 94 మాత్రమే ఉన్నాయి. 9 జిల్లాలకు 94 అంటే, జిల్లాకు 9 ఉన్నట్లు. ఆంధ్రలో జిల్లాకు 22 ఉంటే, తెలంగాణాలో జిల్లాకు 9 ఉన్నాయి. అసమానతలను తొలగిస్తారా? ఒక రోజే చేయాలనికాదు. ఇది దృష్టిలో ఉంచుకుని నిజం ఉంది కునక సంవత్సరమో, రెండు సంవత్సరాలో పెట్టుకుని సరిచేస్తారా?

హైకోర్టు జడ్జీల విషయంలో తెలంగాణా వారు ముగ్గురే ఉన్నారు. ఇరవై రెండు మందికి ముగ్గురే ఉన్నారు. 26 కాబోతోంది, సంఖ్య ఇంకా పెరుగుతుంది. అప్పుడయినా తెలంగాణాకు ప్రాముఖ్యత ఇచ్చి, దామాషా ప్రకారం తెలంగాణా వారిని పెంచే ప్రయత్నం చేస్తారా? అడ్వకేట్ జనరల్‌గా ఇంతవరకూ ఒక్కరికి కూడా ఇవ్వలేదు. వచ్చేసారయినా ఇచ్చే ప్రయత్నం చేస్తారా?

భీమా, జూరాల ప్రాజెక్టుల గురించి చెప్పారు. వారితో మాట్లాడుతాను. ఈ చర్చలో చెప్పినా లాభంలేదు. ఒక్కమాట చెబుతాను. అప్పుడప్పుడు సరిగ్గా జరుగుతోందా లేదా అనేది చూడడానికి ఒక కమిటీ ఉంటే నష్టం లేదు. అన్ని ప్రాంతాలకు ఉన్నా అభ్యంతరంలేదు. తెలంగాణాకు రీజినల్ కమిటీ రివ్యూవేస్తే నష్టమేమిటి? కావాలంటే అన్ని ప్రాంతాలకూ వేయండి. అందరం కలిసి ఉండాలి. రెండు, మూడు నెలల క్రితం ఒక లెటర్ ప్రభుత్వానికి వ్రాశాను. ఇరిగేషన్, ఎడ్యుకేషన్, మెడికల్ డిపార్ట్‌మెంట్స్‌లో డిస్ట్రిక్ట్‌వైజ్ ఎలాట్‌మెంట్

ఎంత, ఎంత రిలీజెస్ చేశారు, ఎంత ఖర్చయింది అని వ్రాస్తే ఈరోజుకీ సమాధానం
రాలేదు. వీటన్నిటికీ ముఖ్యమంత్రిగారు దయచేసి ఆలోచించి, నిర్ణయం చెబుతారా?

శ్రీ ఎం. ఓంకార్:- అధ్యక్షా, మళ్ళీ చర్విత చరణం చెయ్యడం మంచిదికాదు. బేసిక్
ఇష్యూస్‌మీద ముఖ్యమంత్రిగారు స్పందించలేదు. వెనుకబడిన ప్రాంతాలకు కల్పించబడిన
సదుపాయాలు ఏవయితే ఉన్నాయో, అవి వెనుకబాటుతనం దూరం అయ్యేవరకూ
కొనసాగాలి. ఇదివరకు తెలంగాణా రీజినల్ కమిటీ ఉండేది. రద్దు చేశారు. తిరిగి ఆ కమిటీ
కావాలని కోరుతున్నాను. వెనుకబడిన ప్రాంతాలను సరిగ్గా చూసి, వాటిని అభివృద్ధి
చెయ్యడానికి – ఇరిగేషన్ విషయంలో కానీ ఏదయినా కానీ ఒక అధికారిని పెడితేకాదు.
స్టాట్యుటరీ పవర్సుతోసహా ఒక కమిటీ ఉండవలసిందే. దానిని తెలంగాణా రీజినల్ కమిటీ 5·30
అనండి, తెలంగాణా డెవలప్‌మెంట్ కమిటీ అనండి, యింకో పేరు పెట్టండి. మాకేమి సా.
అభ్యంతరంలేదు. వెనుకబడ్డ ప్రాంతాలకు ఏర్పాటుచేసిన స్కీమ్సు వగైరాలు చూసేదానికి
ఒకరిద్దరు అధికారులు వేసే ప్రతిపాదన పనికిరాదు. పెద్ద మనుష్యులు ఎగ్రిమెంటు అయిన
తరువాత ఆ ప్రాంతానికి లభ్యముకావలసిన నిదులు లభ్యముకాలేదు. ఆ ప్రాంతము
ప్రాజెక్టులకు కేటాయించిన నిధులు వేరే ప్రాంతాలకు తరలించారు, అని సీరియస్
ఎలిగేషన్సు చేయడం జరిగింది. 7వ పంచవర్ష ప్రణాళికలో కేటాయించిన లెక్కలు
చెప్పాము. 91వ సంవత్సరపు కేటాయించిన బడ్జెట్‌లో శ్రీరాంసాగరు ప్రాజెక్టు గురించి
కేటాయించిన నిదులు తగ్గించి వాటిని మిగతా ప్రాంతాలలో ఖర్చుపెట్టిన వివరాలు చెప్పాము.
వీటన్నింటిని సరి చేయాలి. తెలంగాణా ప్రాంతానికి కేటాయించబడిన నిధులు అమలు
జరుపకుండా పోయినవి. తెలంగాణా ప్రాంతానికి జరిగిన నష్టాన్ని పూరించడానికి
యిదివరలో కేటాయించిన డబ్బు పూర్తిగా కావలసిందే. రాష్ట్ర ప్రభుత్వము కేంద్ర
ప్రభుత్వమునుంచో తెస్తుందో ఎక్కడ నుంచి అయినా తెచ్చి కేటాయించిన డబ్బు ఖర్చు
పెట్టాలి. అవకతవకలు చూసేదానికి రీజినల్ కమిటీ ఏర్పాటు అవసరం ఉంది. గ్లేరింగుగా
జరిగినటువంటి తప్పులు చూసే దానికి ఆర్థిక నిపుణులతోను, రాజకీయానుభవం కలిగిన
వ్యక్తులతోను ఒక కమిటీని ఏర్పాటు చేయాలి. ప్రాజెక్టులు గురించి చెప్పారు. కొన్ని
ప్రాజెక్టులు గురించి మాత్రమే చెప్పారు. నేను ఇచ్చంపల్లి ప్రాజెక్టు గురించి గుర్తు
చేసేవరకు ముఖ్యమంత్రిగారు దాని గురించి చెప్పలేదు. గోదావరి నదిమీద 18 మీడియం
ప్రాజెక్టులు శాంక్షను అయినవి. వాటిగురించి ముఖ్యమంత్రిగారు ఏమీ మాట్లాడలేదు.
వెనుకబడ్డ ప్రాంతాలకు జరిగినటువంటి నష్టము తీర్చాలంటే దానికి కావలసిన నిధులు
విషయంలో రాష్ట్రప్రభుత్వము, కేంద్ర ప్రభుత్వము రెండు ప్రభుత్వాలు కలసి చేయవలసి
ఉంటుంది. ఒక సంవత్సరం కాలం టైము యివ్వండి అని ముఖ్యమంత్రిగారు అన్నారు.
ఒక సంవత్సరంకాదు, వారు ఎంతకాలము అయినా ఉండవచ్చు. ప్రభుత్వము అనేది
కంటిన్యూయస్ బాడీ. వ్యక్తులు ఈవాళ ఒకరు ఉండవచ్చు. రేపు మరొకరు ఉండవచ్చు.
వివిధప్రాంతాలపట్ల దురభిమానం కలగకుండా ఉండవలసిన అవసరం ఉంటుంది. జరిగిన
అన్యాయాన్ని సరిచేయాలి. ముఖ్యమంత్రిగారు సంతృప్తికరమైన సమాధానం యివ్వలేదు.
వారు చెప్పినది సంతృప్తికరంగా లేదు.

శ్రీ కె. సాయిరెడ్డి (హుజూరాబాద్):- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఏదో ప్రకటన
చేస్తారని ప్రారంభంలో ఆశతో ఎదురు చూసినాము. ఆశ నిరాశయినది. ఆరు వారాల

క్రిందటనే తెలంగాణాకు చెందిన శాసనసభ్యులము అన్ని పార్టీలకు చెందినవారము మెమోరాండము యిచ్చినప్పుడు ఒప్పందము నిర్వీర్యము, చేసినారని అందులో చెప్పడం జరిగింది పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు రెండు మెమోరాండములు యివ్వడం జరిగింది. యింతవరకు చర్చ జరిగినప్పుడు ఆ విషయాలు గురించి చెబుతారని శాసన సభ్యులంతా ఎంతో ఆశతో ఎదురు చూస్తేవాటి గురించి ఏమీ పట్టించుకోలేదు. ముఖ్యమంత్రిగారి సమాధానంలో ఏమీ చెప్పలేదు. ముఖ్యమంత్రిగారికి తగిన సమయం యివ్వాలనే ఉద్దేశ్యంతోనే ఆరువారాలకు ముందుగానే వివరణలతో మెమోరాండము యివ్వడం జరిగింది. 6 పాయింటు ఫార్ములా ఏ విధముగా వైలేట్ చేయబడిందో చాలా వివరంగా వారికిచ్చిన మెమోరాండంలో వివరించడం జరిగింది. 6 పాయింటు ఫార్ములా వారి దగ్గర కాపీ ఉంటుందో లేదో అనే ఉద్దేశ్యంతో 6 పాయింటు ఫార్ములా ప్రతిని ప్రింటుచేసి ఒక కాపీ వారికి యివ్వడం జరిగింది. ముఖ్యమంత్రిగారి సమాధానంలో 6 పాయింటు ఫార్ములా ఎట్లాగు వైలేట్ అయినదో కాపీ తెప్పించుకుని చూస్తానని చెప్పారు. 1988 సంవత్సరములో చర్చ జరిగినప్పుడు అప్పటి ముఖ్యమంత్రిగారు ఇక్కడ రూరల్ యూనివర్సిటీ, మెడికల్ కాలేజీ, ఇంజనీరింగు కాలేజీల ప్రారంభము చేస్తామని, దీని గురించి 1989 సంవత్సరంలో నిర్ణయం తీసుకోవడం జరిగింది. అది పాటించబడలేదు. అది పాటించబడలేదని గవర్నమెంటు మారినా యివి అమలు చేస్తారా లేదా అని ఈ చర్చలో పాల్గొన్న శాసనసభ్యులు కోరినారు. దానిగురించి ఏమీ ప్రస్తావించలేదు. మీడియం ఇరిగేషను స్కీమ్సు – సర్వే చేయబడి, ఎస్టిమేట్ చేయబడి, క్లియరెన్సు పొందినటువంటి స్కీమ్సు ఎన్నో ఉన్నాయి. అప్లాండు ఏరియాస్‌లో తీసుకోవలసినవి తీసుకోవడంలేదు. నత్తనడకలాగ ఉంది. జూరాల, భీమా, యస్.ఆర్.యస్.పి. గురించి కోరడం జరిగింది. కమిటీలు ఏర్పాటుచేసి సూపర్విజను చేయడానికి బోర్డులు ఏర్పాటుచేసి ఏమైనా చర్యలు తీసుకుంటారని మేము ఆశించాము. వీటిమీద ప్రకటన చేస్తారని ఆశించాము. నిరాశ మాకు ఎదురు అయినది. శ్రీరాంసాగరు సెకండ్ స్టేజ్ గురించి ప్రకటించారు. కరువు ప్రాంతాల గురించి ఇందిరాగాంధీగారు మూడు జిల్లాలకు సంబంధించినటువంటి పథకం యిది. మూడు జిల్లాల గురించి ఈ ప్రాజెక్టు గురించి ప్రకటన చేసి ఓటిఆన్ ఎకౌంట్ ప్రజెంట్‌చేసి 10 లక్షల రూపాయలు ప్రకటన చేశారు. వందకోట్లో, 150 కోట్ల రూపాయలో యిస్తున్నామని ముఖ్యమంత్రిగారు ప్రకటిస్తారని, వెనుకబడ్డ ప్రాంతం ప్రజలకు ఎంతగానో న్యాయం చేస్తారని మేమంతా ఆశించాము. మధ్యాహ్నము కూడా ముఖ్య మంత్రిగారు ఏదో ప్రకటన చేస్తారని మాకు ఆశ కలగగానే శాసనసభ్యులం అందరం వారికి అభినందించాలని కూడా అనుకున్నాము. కాని చివరకు మాకు నిరాశ ఎదురు అయినది. వెనుకబడ్డ ప్రాంతాలగురించి 10, 15 మీడియం ఇరిగేషను స్కీమ్సు క్లియరెన్సు దొరకక, ఫారెస్టు క్లియరెన్సు దొరకక ఎంతో కాలంనుంచి పెండింగులో ఉన్న మాట వాస్తవం. మన ప్రాంతంలో తమరికి తెలుసు – తమరు స్పీకరు అయిన తరువాత – ఒక జూనియర్ కాలేజి యిచ్చినారు. ఏటూరు నాగారంలో పాలిటెక్నిక్ ఇంజనీరింగు కాలేజి యిచ్చినారు. అన్ని పార్టీల సమైక్యతనే చర్చలో పాల్గొన్నప్పుడు కోరినారు. కేంద్ర ప్రభుత్వము నుంచి ఫైనాన్షియల్ ఎసిస్టెన్సు తీసుకుని వస్తారని, అందుకొరకు ఒత్తిడి తెస్తారని ఆశించినాము. కానీ మీరు దీనిగురించి ఏమీ పట్టించుకోలేదు. సమైక్యంగా రాష్ట్రం ఉండాలంటే వెనుకబడ్డ ప్రాంతాలు అభివృద్ధి చెందాలి. అందుగురించి చర్యలు

తీసుకోవాలి. అటువంటిది ఏమీలేదు. కాని నామటుకు నేను – ప్రత్యేక తెలంగాణా వాదిని. 1969 సంవత్సరములో భారీ పరిశ్రమల శాఖామాత్యులు శ్రీ పి. రామచంద్రారెడ్డిగారు, నేను రెండు నెలలు జైలులో ఉన్నాము. ఈ ప్రాంతాలకు అన్యాయం జరిగింది. సమైక్యంగా ఉండాలంటే తెలంగాణాకు అన్యాయం జరిగింది కాబట్టి న్యాయం చేయాలని, అన్ని పార్టీలకు చెందిన శాసనసభ్యులు చెప్పడం జరిగింది. వారు ఏదో ప్రకటన చేస్తారని మేము అంతా ఊహించాము. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంకు కెనాలు, పోచంపాడు ప్రాజెక్టు, – మొదలైన ప్రాజెక్టులు ముఖ్యమంత్రిగారు, ప్రధానమంత్రి శ్రీ పి.వి. నరసింహారావుగారు ఒప్పుకున్న స్కీమ్సుకు డబ్బు యిస్తారని ఆశించినాము. ఆ ప్రాంతాలు అభివృద్ధి చెందకపోతే, జరిగినటువంటి అన్యాయం సరిచేయకపోతే మరొకసారి ఉద్యమం ప్రారంభమైతే అధ్యక్షా తమరికి తెలియనిది కాదు – తెలంగాణాలోని శాంతిభద్రతల పరిస్థితి గురించి తెలియనిదికాదు. వారము రోజుల క్రిందట ఉస్మానియా యూనివర్శిటీలో తెలంగాణా లిబరేషను ఫ్రంటు అని ఒకటి ఫారము అయినది, వారు మా దగ్గరకు వచ్చినారు. అందులో విద్యార్థులు, నిరుద్యోగులు, పి.హెచ్.డి.లు ఉన్నారు. వారు మా దగ్గరకు వచ్చి నాన్ లోకల్ పీపుల్‌కు 8 మంది లెక్చరర్సు పోస్టులు యిచ్చినారని చెప్పినారు. 8 మంది లెక్చరర్సును జోన్ 5 లో ఎపాయింట్ చేసినారు. దానికి సంబంధించిన ప్రొసీడింగ్సు నా దగ్గర ఉన్నవి. తెలంగాణాకు సంబంధించినవారిని యిద్దరును లెక్చరర్సుగా ఎపాయింట్ చేస్తే వారిని తన్నితరిమి వేసిన సంగతి తమరికి తెలియనిదికాదు. ఆ యిద్దరిని తన్ని తరిమివేసిన సంగతి యిక్కడ గుర్తు చేస్తున్నాను. నాదగ్గర వివరాలు ఉన్నవి. దీనికి చర్చ అవసరంలేదు. కొంతమందితో సమావేశాన్ని ఏర్పాటు చేయండి. మాకు అన్యాయము 5.40
జరిగిందని ఈ సందర్భంగా ఒప్పిస్తామని మనవి చేస్తున్నాను. రీజినల్‌బోర్డు గురించి సా. మీకేదో ఇబ్బందిగా వుందని అన్నారు. ప్రెసిడెన్షియల్ ఆర్డరు కావలెను. కానిస్టిట్యూషనల్ అమెండ్‌మెంట్ కావలెను. కనీసం మీరు కేంద్రానికి రెకమెండ్ చేయండి. రెకమెండ్ చేయకపోయినా మీరు చేస్తే మాకేమీ అభ్యంతరమేమీ లేదనే మాట వ్రాయండని మనవి చేస్తున్నాను. తెలంగాణా రీజినల్ కమిటీ తిరిగి మాకు కావాలి. సిక్స్ పాయింట్ ఫార్ములా వయోలేట్ అయింది. అందువల్లనే మాకు రీజినల్‌కమిటీ కావలెనని అంటున్నాము. మా తెలంగాణా మెంబర్సు అందులో సభ్యులుగా వుంటారు. వాళ్ళందరూ మా ప్రాంతాల సమస్యలు, ఉద్యోగుల పరిస్థితిని చూసుకొనడానికి, పరిశీలన చేయడానికి అవకాశ ముంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. పురుషోత్తమరావు (సిరిపూర్):– అధ్యక్షా, గౌరవనీయ ముఖ్యమంత్రిగారు వారి ప్రసంగములో కానీ, తెలంగాణాలో గానీ, ఆంధ్రప్రదేశ్‌లోగానీ, భారతదేశములోగానీ అతి పెద్ద ఫ్యాక్టరీ అయిన సర్ సిల్కు ఫ్యాక్టరీ గురించి ఒకమాట కూడా చెప్పలేదు. అన్ని పార్టీల సభ్యులు సర్ సిల్కు విషయంలో ఎస్యూరెన్స్ ఇవ్వాలని ప్రతి ప్రసంగములో వారు కోరారు. ఏడువేల కార్మికులు ఉపాధి కోల్పోయిన రామగుండంలో రెండవ ఫ్యాక్టరీ ఇది. నిజాం ప్రభుత్వంలో 50 సంవత్సరముల క్రిందట నిర్మించినటువంటి ఫ్యాక్టరీ ఇది. ఆ ఫ్యాక్టరీని ఎప్పుడు ఓపెన్ చేస్తారో ముఖ్యమంత్రిగారిని చెప్పవలసిందిగా మీద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎం. నరశింహులు (ఆలేరు):– అధ్యక్షా, తెలంగాణాలో జరిగిన ఈ అన్యాయం 1969లో వచ్చిన ఈ అన్యాయం విప్లవాత్మకమైన ఆ విధానము రాకుండా వుండటానికి

విశాలాంధ్ర కొనసాగడానికి తెలంగాణా శాసనసభ్యులంతా ఎన్నడూ లేనివిధంగా ఒకటై జరిగే నష్టము ఎంతనేది తెలంగాణా ప్రాంతములో వున్నటువంటి నిపుణులంతా చెబితే, వాటిని క్రోడీకరించి, ఆ మేరకు ఏర్పాటుచేసి, ప్రధాన మంత్రిగారికి, ముఖ్యమంత్రిగారికి సమర్పించడం జరిగింది. ముఖ్యంగా ముఖ్యమంత్రిగారు చేయవలసిన అతి ముఖ్యమైన పని ఏమంటే, తెలంగాణ ఎం.ఎల్.ఏ.లనుగాని, ఇతర పెద్దలను గానీ పిలిచి, ఎంత అన్యాయం జరిగిందో ఒకసారి ఆలోచనచేసి, ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేస్తే, బాగుండేది. ఆవిధంగా తెలంగాణా ఎం.ఎల్.ఏ.లను అవమానపరచే విధంగా చేయడం జరిగిందనేది నేను భావిస్తున్నాను. ఇది మంచిదేనా అని అంటున్నాను. జరిగిన లోపాలను సరిచేయడానికి ముఖ్యమంత్రిగారు అనేవారు అన్నిప్రాంతాలకు సంబంధించిన ముఖ్యమంత్రిగా వ్యవహరించడమేకాక, మనసులలో వుండే బాధలను తొలగించేవిదంగా వుండాలితప్ప, తప్పించుకొనేవిధంగా ఏదో ఈ అసెంబ్లీలో బడ్జెటు సమావేశములో అడిగితే సరిపోతుందను కుంటే, ఈ క్వశ్చన్స్ అండ్ ఆన్సర్స్ అక్కరలేదు. ఎంత అన్యాయం జరిగిందో మన [illegible]కిరావుగారు, మాట్లాడిన చాలా మంది సభ్యులు తెలంగాణా ప్రాంతానికి 10 వేలకోట్ల [illegible]సం జరిగిందని చెబుతున్నారు. ఇది నిజం కాదా? ఎక్స్‌పర్ట్సతో నిజంగా ఒక కమిటీ ఏర్పాటుచేసి, వైట్ పేపరును సబ్‌మిట్‌చేసి, అసెంబ్లీ సమావేశములోనే పంచితే ముఖ్యమంత్రిగారికి ఎంతో గౌరవము వచ్చేది. ఈనాడు ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఇందిరాగాంధీగారు 1983లో వాగ్దానము చేశారు. రాజీవ్‌గాంధీగారు వాగ్దానము చేశారు. ఎంతోమంచి [illegible]శేయులు, మీ పార్టీ, మీరు నమ్ముకొన్న పెద్దలు, చేసిన వాగ్దానాలు ఏమైనవి? తెలంగాణకు పోల్చుకుంటే శ్రీశైలం ఎడమకాలువ పరిస్థితి ఏవిధంగా వుందో చెప్పక్కరలేదు. తెలంగాణా ఎం.ఎల్.ఎ.లమీద, నాయకులమీద తీవ్రమైన ఆరోపణలున్నాయి. ఈ ఆరోపణలు ఉండకుండా వుండాలంటే, మా కోరికలను సాధించు కోవలసిన అవసరముంది. లేకపోతే ఈ అసెంబ్లీలో మాట్లాడే అవసరం కూడా లేదని మనవిచేస్తున్నాను. ఇప్పుడు ఎంత అన్యాయము జరిగిందో ఎక్స్‌పర్ట్సద్వారా ఒక కమిటీని ఏర్పాటుచేసి, ఒక వైట్ పేపరును సబ్‌మిట్ చేయవలసిన అవసరముంది. 1988లో సమరసింహారెడ్డిగారు తెలంగాణా ఎం.ఎల్.ఏ.లు అందరు కూడా జరిగింది అన్యాయమని చెప్పినప్పుడు, నిజంగా అప్పుడున్న టి.డి.పి. ప్రభుత్వము నాలుగు కాలేజీలను ఒకటి రూరల్ యూనివర్సిటీ నల్గొండలో, అదేవిధంగా మెడికల్ కాలేజీ నిజామబాదులో అగ్రికల్చర్ యూనివర్శిటీ కరీంనగరులో, ఇంజినీరింగ్ కాలేజి ఈ విధంగా 3-4 ప్రకటించడం జరిగింది. వీటి విషయంలో ప్రభుత్వము అప్పుడు ఏ ప్రభుత్వమున్నా ఆ తరువాత ఏ ప్రభుత్వము వచ్చినా, వాటిని కంటిన్యూ చేయవలసిన అవసరముంది. ఖచ్చితంగా వున్నటువంటి పరిస్థితులలో ముఖ్యమంత్రిగారు దీన్ని ఆషామాషీగా చూడవలసిన అవసరంలేదు. తెలంగాణా ప్రాంతమే కాదు, రాయలసీమలో అన్యాయం జరిగినా, ఆంధ్ర ప్రాంతములో అన్యాయం జరిగినా చూడవలసిన అవసరముంది. కానీ ఇక్కడ ఎం.ఎల్.ఏ.ల మంతా ఏకమై, మెమొరాండమును ఇచ్చినప్పటికి కూడా ఖాతరు చేయకుండా, తప్పుడు తడికెల స్టేట్‌మెంట్‌ను అసెంబ్లీలో ఇచ్చి, మీరు ముగించుకొనిపోయే పద్ధతిలో వుంటే, చర్చకు సమాధానము ఈ విధంగా వుంటే, ఇందుకు కారణం ఎం.ఎల్.ఏ.ల లోపమా? ప్రభుత్వ లోపమా అనేది ప్రజలే ఆలోచిస్తారు. నల్గొండ జిల్లా శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్, ఫ్లడ్ ఫ్లో కెనాల్, కరీంనగర్, వరంగల్, నల్గొండ, జిల్లాలకు ఇందిరాగాంధీ ప్రామిస్ చేసినటువంటి ప్రాజెక్టులకు మొత్తం నిధులు కేటాయించి, ఎప్పటిలోగా పూర్తి చేస్తారో చెప్పాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇంకో విషయం ఎన్ని కాలేజీలు వేరేచోట ఉన్నాయి? ఇక్కడ తెలంగాణాలో ఎన్ని కాలేజీలున్నాయి? అదేవిధంగా ఆసుపత్రులు విషయం ఎక్కడెక్కడ ఎన్నెన్ని ఉన్నాయో, లెక్కవేసి, అసెంబ్లీలో ఒక ప్రకటన చేయవలసిందిగా కోరుతున్నాను. అప్పుడు మీకు పేరు వస్తుంది. అవకతవకలు జరిగాయి. ప్రాంతీయ అసమానతలు రాకుండా ఉండటానికి ప్రయత్నించేసే విధానాన్ని ముఖ్యమంత్రిగారు ముందుకు వస్తే బాగుంటుంది. ఈ బాధ్యత ప్రభుత్వంపై ఉందని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ వి. జగపతిరావు (కరీంనగర్):– అధ్యక్షా, తెలంగాణా లెజిస్లేటివ్ ఫోరమ్ సబ్‌మిట్‌చేసిన మెమోరాండమును ప్రధానమంత్రిగారికి, ముఖ్యమంత్రిగారికి ఇవ్వడం జరిగింది. ఇచ్చిన తరువాత, అసెంబ్లీలో మాకుండే హక్కు, ప్రజలతో ఎన్నుకోబడిన హక్కును వినియోగించుకొని, తెలంగాణాపై చర్చకు ముఖ్యమంత్రిగారిని, తమరిని కోరడం జరిగింది. దానికి తమరు ఇప్పుడు సమయం ఇచ్చారు. ఈ చర్చకు ఎందుకు ప్రాధాన్యత ఉందంటే, గత సంవత్సరం బడ్జెటు సెషన్, మరల తదుపరి తెలంగాణాపై చర్చ జరిగింది. దానికి కారణం ఏమంటే 8వ పంచవర్ష ప్రణాళికకు కేంద్ర ప్రభుత్వము ద్వారా ఎప్రూవల్ రాకముందే తెలంగాణాకు గతములో జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలని పదేపదే ఇక్కడ చెప్పడం, మెమోరాండం ద్వారా కానీ కోరడం జరిగింది. ఇంత కోరిన తరువాత కూడా, తెలంగాణాకు సంబంధించిన ఆకాంక్షలను, వారి డిమాండ్సు ఏమీ కూడా 8వ ప్లాన్‌లో ఇన్‌కార్పొరేట్ చేయకుండా, 8వ ప్లాన్ అప్రూవ్ అయి వచ్చింది. దానిలో ఉన్న తప్పొప్పు లను తమరు సవివరంగా ముఖ్యమంత్రిగారికి చెప్పడం జరిగింది. ఈరోజు కూడా చెప్ప డానికి సిద్ధంగా ఉన్నాము. ఈరోజు చర్చ మొదలయిన తరువాత, చాలామంది తెలంగాణా లెజిస్లేటర్సుతో ఫోరంపెట్టిన తరువాత, కొందరి మధ్య గుసగుసలు మొదలయ్యాయి. రాయలసీమ వారయినా, సర్కారు వారయినా, ఎవరయినా గానీ, మేమేదో అవాంఛనీయ మైన పని చేస్తున్నామని పొరపాటున అక్కడక్కడా వినిపిస్తున్నాయి. తమరి దృష్టికి రాకపోవచ్చు. తమరు చాలా గొప్పవారే, కానీ లాబీల్లో, ప్రెస్‌లో, ప్రజలలో మేము ఏదో చేయబోతున్నామని ఉంది. మేము ఏమీ చేయడంలేదు. మాకు రావలసిన ఆర్థిక హక్కులను వాటి పరిరక్షణ కొరకు, తెలంగాణా రీజినల్ కమిటీ చెప్పిన ప్రకారం, భార్గవా కమిటీ చెప్పి[illegible] ప్రకారం, ఆంధ్ర అసెంబ్లీలో బెజవాడ గోపాలరెడ్డిగారు, నీలం సంజీవరెడ్డిగారు ఇచ్చి[illegible] హామీల ప్రకారం పెద్ద మనుషుల ఒప్పందం, కాని కానిస్టిట్యూషనల్ అమెండ్‌మెంట్ గానీ వాటిల్లో పొందుపరచిన ఆర్థిక రక్షణలను మాత్రమే కోరుతున్నాము. సమ భాగస్వామ్యాన్ని కోరుతున్నాము, మాకు ఇచ్చే....

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:– జగపతిరావుగారూ, పెద్దమనుషుల ఒప్పందం గురించి మాట్లాడుతున్నారా? ఇప్పుడు మనముండేది సిక్స్‌పాయింట్ ఫార్ములా, దానిలో ఏమైనా లొసుగులుంటే చెప్పండి. తమరు అన్ని విషయాలు తెలిసినవారు. దాన్ని గురించి మాట్లాడి అపోహాలు ఎందుకు తేవాలని మనవిచేస్తున్నాను.

శ్రీ వి. జగపతిరావు:– చాలా సంతోషము. ముఖ్యమంత్రిగారు ఈ విషయం క్లారిఫయి చేసినందుకు – వారు చాలా పెద్ద మనుషులు, ఆంధ్ర రాష్ట్రానికే అధిపతి. కానీ ఈ రోజు కూడా ప్రెసిడెన్షియల్ ఆర్డర్ రద్దు కాలేదు. తెలంగాణా రీజినల్ కమిటీ రద్దు కాలేదు. యిచ్చిన హామీలు రద్దుకాలేదు. జెంటిల్‌మెన్ అగ్రిమెంటు అట్లాగే ఉంది. The

5.50 సా. Gentlemen's Agreement is surviving, the Presidential Order is surviving to-day. They are not annulled. They are alive. Therefore, Sir,.....

Mr. Speaker:- Now it is clarification time. You have already spoken not less than 40 minutes on the subject previously.

Sri V. Jagapathi Rao:- Kindly, don't disturb me for five minutes. ఇంతకుముందు చరిత్రపుటలలో వచ్చే పద్దులు, అవి చరిత్ర పుటలు కాదు, చరిత్ర సత్యాలు....

(ఇంటరప్షన్సు)

ఇక్కడ నేను ఒక్కమాట చెప్పబోతున్నాను. 1969 వరకు ఒక చరిత్ర 1973 నాటి వరకు తెలంగాణ, ఆంధ్ర లెక్కలు అన్నీ వేయబడ్డాయి భార్గవ కమిషన్ ద్వారా 63 కోట్ల రూపాయలు ఇవ్వబడ్డది. తరువాత 1973 నుండి 1992 వరకు ఈ 19, 20 సంవత్సరాల దీర్ఘకాలం లోపల దాదాపు రూ. 24,303 కోట్లు 8వ ప్లాను కలిపి, ఇప్పుడు 8వ ప్లాను అధ్యక్షా, 5వ ప్రణాళికలో రూ. 1445 కోట్లు మరి మధ్యలో ఒక సంవత్సరము వచ్చింది 459 కోట్లు, 6వ ప్రణాళిక రూ. 3,237 కోట్లు, 7వ ప్రణాళిక రూ. 5,976 కోట్లు. ఇప్పుడు 8వ ప్రణాళిక మీరు ఎప్రూవ్ చేసింది రూ. 13,186 కోట్లు. రూ. 24,303 కోట్ల ఇంటర్నల్ స్టేటు డెట్సు మరి దీంట్లో ఉన్నాయో లేదో నేను లేవు అని అనుకొంటున్నాను, అవి 10 వేల కోట్లు ఎక్సటర్నల్ డెట్సు ఒక పది వేల కోట్ల రూపాయలు ఉన్నాయి. అవి కూడ లేవు అనుకొంటున్నాను. ఉంటే పోయింది, లేకపోతే రూ. 34 వేల కోట్లు. ఈ రూ. 34 వేల కోట్లలో మీరు ఒప్పుకున్న ప్రకారంగానే 6 పాయింటు ఫార్ములా ప్రకారంగానే 5 శాతం తెలంగాణా అభివృద్ధి కొరకు వేరే తీసిపెట్టి మూడు శాతం రాయలసీమ ప్రాంతానికి తీసిపెట్టి రెండు శాతం కోస్టల్ ఆంధ్ర అప్ ల్యాండు కొరకు తీసిన తరువాత ఈ 10 పర్సంటు బ్యాక్‌వర్డు ఏరియా కొరకు తీసిన తరువాత మిగతా నిధులను పాపులేషన్ ప్రకారంగా వాడాలి. మా లెక్క ప్రకారంగా పాపులేషన్ 38 పర్సంటు వారి లెక్క ప్రకారంగా 33 పర్సంటు కాబట్టి పది పర్సంటు ఆఫ్‌ది టోటల్ 34 వేల కోట్లలో మొదలు ఈ పద్దులు సెపరేటుగా పెట్టి తెలంగాణా బ్యాక్‌వర్డుసెస్ కొరకు ఆ పద్దులు సెపరేటుగా పెట్టిన తరువాత పాపులేషన్ మీద డబ్బులు తీయండి తీసిన తరువాత అయ్యా మీరు దేనిమీద ఖర్చుపెట్టారో అప్పుడు నేను మొన్న చెప్పాను కాబట్టి నేను చెప్పిన దాంట్లో అసత్యము లేదు. మీరు ఉదాహరణకి ఇరిగేషన్ విషయంగా చెప్పారు. ఇరిగేషన్ విషయం కూడ అధ్యక్షా,. ఈ పేపరు పదేపదే చెబుతున్నాను, అసెంబ్లీలో ఇచ్చిన పేపరే ఇది. నాలుగు మాసాల క్రితము అసెంబ్లీలో, రాయలసీమ ఇరిగేషన్, తెలంగాణా ఇరిగేషన్, కోస్టల్ ఆంధ్ర ఇరిగేషన్ మీద ఒక పేపరు ప్రభుత్వం వైపునుంచి మాకు ఇక్కడ సప్లయి చేశారు. దాని ప్రకారంగా అధ్యక్షా, ఎనెగ్జరు 1లో 12 లక్షల, 99 వేలు హెక్టార్లు ఆంధ్ర ప్రాంతంలో ఓన్లీ 96,000 తెలంగాణా ప్రాంతంలో రెండవ ఎనెగ్జరులో 2 లక్షల 21 వేల హెక్టార్లు ఆంధ్ర ప్రాంతంలో 40 వేల హెక్టార్లు మాత్రం తెలంగాణా ప్రాంతంలో, మూడవ ఎనెగ్జరులో ఇక్కడ 10 లక్షల 22 వేల హెక్టారులలో 2 లక్షల 20 వేలు

తెలంగాణాలో, 8 లక్షలు ఆంధ్రలో. 21 లక్షల 84 వేల హెక్టార్లు ఆంధ్ర ప్రాంతంలో చేపట్టిన ప్రాజెక్టులు ఈ మూడు ఎసెగ్జర్సులో ఉన్నాయి. దీంట్లో తెలంగాణాలో 1 లక్ష 56 వేల హెక్టార్లు మాత్రమే. ఈ పేపరు ముఖ్యమంత్రిగారికి సమర్పిస్తున్నాను. పేపరు పంపించారు. మీరు తెలంగాణాలో పంప్‌సెట్లలో నెత్తురుతో స్వంత డబ్బుతో వాళ్ళ పంపుసెట్లు పర్చేజి చేసుకుని ఎలక్ట్రిసిటీ పర్చేజి చేసుకుని పారించుకుంటే అది పది లక్షల ఎకరాలు తెలంగాణా ఖాతాలో మీరు వ్రాశారు. వ్రాసి ఇక్కడ 53 శాతము అని అన్నారు.

(ఇంటరప్షన్స్)

According to this paper, 21.84 lakh hectares of the completed projects, proposed projects and on-going projects are there in which Telangana has got only 1.5 lakh hectares. They said bundle of lies... తమరు నమ్మలేదు. తమరు ఇచ్చిన డాక్యుమెంట్స్. ఎలక్ట్రిసిటీలో ఇక్కడ 58 పర్సంటు ఉంది మీరు 53.7 పర్సంటు తెలంగాణాలో పవర్ కన్‌జమ్‌షన్ అన్నారు.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- కమిటీ వేస్తానన్నాను కదా.

శ్రీ వి. జగపతిరావు:- టోటల్ పవర్ కన్‌జమ్‌షన్ 53.7 పర్సంటు 1991లో ఉన్నట్లు మీరు చూపించారు. తెలంగాణాలో ఉన్నట్లు తమరు చూపించారు.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, నేను చెప్పాను. మేము కమిటీ వేస్తాము. తప్పులు ఏమైనా ఉంటే....

శ్రీ వి. జగపతిరావు:- తప్పులు కాదు అవి మహా తప్పులు.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- మీరు చెప్పారు. ఉపన్యాసంలో కూడ చెప్పారు. అవి పరిశీలిస్తాము.

శ్రీ వి. జగపతిరావు:- అధ్యక్షా, 36% of power consumption is here, but not 53.7%. This paper I am giving to you, Sir. ఇకపోతే ఇక్కడ ఎలక్ట్రిసిటీ బోర్డులో 14 వేల కోట్లు అని చెప్పాను. జనరేషన్ ప్రాజెక్టుల పైన కొత్తగా చేపట్టిన జనరేషన్ ప్రాజెక్టులపైన రూ. 14 వేలు కాకపోతే పది వేల కోట్లు, పదివేల కోట్లు కాకపోతే 8 వేల కోట్లు. అయ్యా నేను రోశయ్యగారు బడ్జెట్ సమర్పించి నప్పుడు వారి పేరుతో ప్రమురించిన బడ్జెట్ పుస్తకము చదివినాను. అవి అన్నీ లెక్కవేస్తే రూ. పది వేల కోట్లు అయింది. అవి అన్నీ టిట్‌హెడ్సు. దీనికి ఒరిస్సాకెళ్ళి కోల్ తీసుకు వస్తాము అని చెప్పారు. ఒక ప్రాజెక్టు కొరకు ఫారిన్ నుంచి కోల్ తీసుకువస్తామని చెప్పారు. ఇక్కడ ఎంతో కోల్ ఎవైలబుల్‌గా ఉంది. తెలంగాణాలో మనకు ఉన్న ప్రాజెక్టులు జనరేషన్, ఉత్పత్తి సెంటర్సు అని ప్రారంభము చేసినప్పుడు కనీసం 1970 నుంచి 1992 వరకు ఒక్క జనరేషన్ యూనిట్ అయినా తెలంగాణాలో ప్రారంభం చేయండి. రూ. 10 వేల కోట్లు అది అంతా బరువు మేమే మోయ్యాలి కదా అన్నారు. దీని మీద మీరు క్లారిఫికేషన్ ఇంకా ఇవ్వలేదు. అధ్యక్షా, నేను ఫ్లడ్ విషయం కూడా చెప్పాను. ఫ్లడ్ విషయంగా ప్రభుత్వం ప్రమురించిన పుస్తకాలు మీ ముందుకు తీసుకువచ్చాను. హౌసు ముందుకు

తీసుకువచ్చాను. దీంట్లో 83లో, 86లో, 88లో, 89లో, 90లో ఈ ఐదు సంవత్సరాలు కలిసి 1558 కోట్ల రూపాయలు ఫ్లడ్ డామేజి జరిగినప్పుడు ఫ్లడ్ కమీషనరుగారు, ముఖ్యమంత్రిగారు పుస్తకాలు ప్రచురిస్తే ఆ పుస్తకాలు పట్టుకొచ్చి హౌసులో పెట్టాను. రూ. 1558 కోట్లు ఫ్లడ్ డామేజి జరిగితే ఒక కోటి రూపాయలు కూడ మనకు ప్రపంచ బ్యాంకు నిధులుగాని కేంద్ర నిధులుగాని రాలేదు అధ్యక్షా. ఎందుకు మాకు హార్టుబర్ను అవుతోంది అంటే మీరు సైక్లోన్ రిలీఫ్ కొరకు డబ్బులు పట్టుకొచ్చారు. చాలా సంతోషం. రూ. 713 కోట్లు తీసుకువచ్చిన రోజున కనీసం తెలంగాణా ఫ్లడ్ డామేజి క్రిందకి ఒక 500 కోట్లు అయినా ఇస్తాము అని ఉంటే Telangana people would have been very much satisfied. This I have pointed out, but రిప్లయి రాలేదు. తమరి దగ్గర నుంచి, రెండవది అధ్యక్షా, క్షామ ప్రాంతాల అభివృద్ధి ప్రణాళిక క్రింద మీరు రాయలసీమకి రూ. 1100 కోట్లు, అనంతపూర్‌ని సెలెక్టు చేశారు. ఆ రోజు కూడ అభినందించాము. ఈ రోజు కూడ అభినందిస్తున్నాము. One of the biggest things you have done. Why you have not selected one district? Sir, I have shown it in a table that Mahaboobnagar Nalgonda and Ranga Reddy Districts are much more backward economically in terms of irrigation, education etc. But sofar in your reply you have not said that one of the Telangana districts will be selected for backward area development like Ananthapur District. బ్యాక్‌వర్డ్ ఏరియా డెవలప్‌మెంటు క్రింద రూ. 1100 కోట్లు అనంతపూరు మాదిరిగా ఆంధ్రకి ఇప్పిస్తామని చెప్పి తమరు రిప్లయిలో చెప్పారు. ఇంకా తరువాత డ్రౌట్ ఎమర్జన్సీ క్రింద నేను చాలెంజి చేశాను. డ్రవుట్ ఫండు తెలంగాణాకి దాదాపు ఆరుసార్లు వచ్చినాయి. డ్రవుట్ ఫండు వచ్చినా కూడ డైవర్షన్ జరిగింది అని చెప్పి నేను జి.ఓ.లు యుతంగా సభముందు పెట్టాను. కాని దాని మీద నేను సభా కమిటీ వేయమని అడిగాను. ఈ రోజు రాయలసీమ ప్రాంత నిధులను, కోస్టల్ ఆంధ్ర నిధులను మేము అడగడంలేదు. తెలంగాణా ప్రాంతానికి రావలసిన పాప్యులేషన్ ప్రకారం
6.00 రావలసిన గ్రాంటు–ఇన్–ఎయిడ్‌గాని సెంట్రల్ ఎయిడ్‌గాని లోన్సుగాని ఎక్స్‌టర్నల్ లోన్సుగాని
సా. వాటిలో ప్రపోర్షనేట్ షేర్ అడుగుతున్నాము. మీరు బ్యాక్‌వర్డ్ ఏరియాస్ కొరకు ఎడిషనల్‌గా ఏమైనా డెవలప్‌మెంటుకి ఇస్తే చాలా సంతోషపడతాము. కాని ఎడిషనల్ లోన్ కాదు మేము అడుగుతున్నది. It is only for the development. తరువాత మేము ఎలక్ట్రిసిటీ విషయంలో తెలంగాణాకు ఎలక్ట్రిసిటీ బోర్డు కావాలని చెప్పి కోరాము. దాని విషయములో తమరు సమాధానం చెప్పలేదు. తరువాత తెలంగాణా ఇరిగేషన్ డెవలప్‌మెంటు బోర్డు కావాలని చెప్పినాము. ఎందుకు చెప్పినాము అంటే 37 మధ్యతరహా ప్రాజెక్టులు పెండింగులో ఉంటే 8వ ప్రణాళికలో ఒక్కటి కూడా మీరు షరీక్ చేయలేదు. 11 పెద్దతరహా ప్రాజెక్టులు ఉంటే ఒక్కటి కూడా 8వ ప్రణాళికలో షరీక్ చేయలేదు. కాబట్టి మేము తెలంగాణా ఇరిగేషన్ డెవలప్‌మెంటు బోర్డు ఎందుకు అడుగుతున్నాము. అంటే మాకు ఉండే నిధులలో ఏవి ప్రయారిటీవి, ఏవి ముందుగా కంప్లీట్ చేయాలి, ఏవి వెనుక కంప్లీట్ చేయాలి, వీటికొరకు ఎక్స్‌టర్నల్ ఎయిడ్ తీసుకోవాలి అనే నిర్ణయం చేసుకొనే అధికారం మాకు ఉండాలి అని. స్వయం ప్రతిపత్తి కావాలని, లేకపోతే వేరే స్టేట్‌లో మేము ఫంక్షన్ చేస్తామని చెప్పి అనడంలేదు. ఎందుకంటే, there are certain Coporations within the State. అది ఒక మహా స్టేట్. కేరళ బడ్జెట్‌కంటె ఎక్కువ బడ్జెట్‌దానిది.

అటువంటి ఎలక్ట్రిసిటీ బోర్డులో ఏమి జరుగుతోందో మాకు ఎవరికీ తెలియదు. కాబట్టి ఈరోజు తెలంగాణాలో సెపరేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు కావాలని చెప్పి కోరుతున్నాము. రాష్ట్ర ప్రణాళికలో ఇప్పుడు నేను చెప్పిన ప్రకారంగా రూ. 34 వేల కోట్లు ఏవయితే 5వ ప్రణాళిక నుండి 8వ ప్రణాళిక వరకు డబ్బులు వచ్చాయో దానిలో పాపులేషన్ ప్రకారంగా బ్యాక్‌వర్డ్ ఏరియా కొరకు ఇచ్చేటటువంటి నిధులు మొత్తం భార్గవా కమిషన్‌లాంటి కమిషన్‌వేయాలి. శ్వేతపత్రం పబ్లిష్ చేయాలని చెప్పి కోరాము. దాని విషయములో సమాధానం చెప్పలేదు. ఇక రీజనల్ కమిటీ, అది చరిత్రకాదు. It is not the History, Sir.

(Interruptions)

మిస్టర్ స్పీకర్:- కంప్లీట్ చేయండి.

శ్రీ వి. జగపతిరావు:- ఒక్క నిముషం. తరువాత 8వ ప్రణాళికలో కొంత సేవింగ్స్ ఉందని చెప్పి తెలిసింది. దాదాపు 400, 500 కోట్ల రూపాయలు. బహూశా దీనికి కేటాయింపులు జరగకుండా ఆగిపోయింది. కనీసం ఈ రూ. 400, 500 కోట్లు ఇంత మొత్తుకుంటూ ఉంటే ఆ రూ. 400 కోట్లు ఎస్.ఆర్.ఎస్.పి.యో, ఎస్.ఎల్.బి.సి.యో, ఇంకా ఏద్కైనా ఫ్లడ్‌ఫ్లో, కనీసం దీనికి కేటాయింపులు లేనటువంటి ఒక రూ. 400, 500 కోట్లు ఇస్తే తప్పదు లెక్కలు తరువాత చూసుకుందాము. ఒకవేళ మీరు ఆంధ్ర ప్రాంతములో మా సర్‌ప్లస్ ఎక్కువ వాడుకుంటే తప్పకుండా మీరు వాపసు ఇస్తారు. మీరు వాపసు ఇవ్వకుంటే మేము ఊరుకోము. ఇదివరకు భార్గవ కమిషన్‌లాగ ఇప్పుడు కూడా మళ్లీ ఒక కమిషన్ వేయవలసిందే, మా లెక్కలు మాకు పారవెయ్యవలసిందే. కాబట్టి కనీసం అడ్‌హాక్‌గా ఒక రూ. 400, 500 కోట్లు ఏమైనా మీరు ఇస్తారని చెప్పి చాలా ఆశపడినాము. ఇక డ్రింకింగ్ వాటర్ సప్లయి విషయముగా మేము పదేపదే చెప్పక్కరలేదు. ఈ డ్రింకింగ్ వాటర్ తమరు ఎందుకు టేకప్ చేయడంలేదు? అది మీరు త్వరగా టేకప్ చేయాలని నేను చెపుతున్నాను. ఇక ఇండస్ట్రీస్‌లో మీరు కొంత ఎమౌంట్ డీయిన్‌వెస్ట్ చేస్తున్నారని చెప్పి తెలిసింది. మరి ఇండస్ట్రీస్‌లో తెలంగాణాకు సంబంధించినటువంటి నిధులు దాదాపు రూ. 200 కోట్లు ఉన్నాయి. ఎందుకంటే రూ. 100 కోట్లు అది పెట్టుబడి. వాటి మీద 1970 వరకు ఇంటరెస్టు కట్టి ఇచ్చారు. 1970 నుంచి 1992 వరకు ఆ రూ. 100 కోట్లపైన ఇంటరెస్టు కడితే ఇంకొక రూ. 100 కోట్లు మాకు వస్తుంది. కాబట్టి, డీయిన్‌వెస్టు చేసేటటువంటి తెలంగాణా ఇండస్ట్రీస్ మీద ఏవయితే తెలంగాణా డబ్బులు ఇన్‌వెస్టుమెంటు చేశారో వాటిని మీరు డీయిన్‌వెస్టు చేస్తున్నారు. వాటికి సంబంధించిన ఇంటరెస్టు కూడా కలిపి తెలంగాణా ప్రాజక్టుల ఇంప్లిమెంటేషన్ కొరకు చేయాలని చెప్పి నేను కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- చిన్నారెడ్డి.....

శ్రీ వి. జగపతిరావు:- నేను చెప్పవలసిన 10,20 పాయింట్స్....

Mr. Speaker:- I cannot allow more time.....

శ్రీ వి. జగపతిరావు:- 10,20 పాయింట్స్ ఉన్నాయి. ఇంతకంటే ఎక్కువ నాకు ఏమి ఉంది అసెంబ్లీలో?

మిస్టర్ స్పీకర్:– మీకు అసెంబ్లీలో ఏమి ఉన్నా ఉండకపోయినా, మిగతా వారు కూడా ఉన్నారు.

శ్రీ వి. జగపతిరావు:– నా కానిస్టిట్యూయన్సీ గురించి మాట్లాడడంలేదు. మొత్తం రెండున్నరకోట్ల ప్రజలు ఉన్నారు. వారి సమస్యల విషయం మాట్లాడుతున్నాను. మీరు ఎందుకు తొందరపడుతున్నారు.

మిస్టర్ స్పీకర్:– నేను తొందరపడడం కాదు. మిగతా వారికి కావాలి కదా! 8 గంటలు కొట్టేదాకా మీరు మాట్లాడతారా? మీరు వట్టిగానే టైమ్ తీసుకుంటున్నారు జగపతిరావుగారు.

శ్రీ వి. జగపతిరావు:– తరువాత ఎస్.ఆర్.ఎస్.పి., ఎస్.ఎల్.బి.సి. మీద మీరు రూ. 600 కోట్లు 1986 నుంచి 1992 వరకు ఆరు సంవత్సరాలలో ఖర్చుపెట్టే కార్య క్రమం అయితే రూ. 100 కోట్లు ఖర్చుపెట్టి రూ. 500 కోట్లకు ఇంతవరకు కార్య క్రమం కూడా లేదు. కొన్ని పెండింగు స్టేజ్‌లో, కొన్ని కోర్టు స్టేజిలో, కొన్ని ఎస్టిమేట్ స్టేజ్‌లో, కొన్ని లిటిగేషన్ స్టేజ్‌లో 30 పేకేజీలు నడుస్తున్నాయి. ముఖ్యమంత్రిగారిపైన నాకు చాలా గౌరవముంది. వారి కాంపిటెన్సీ మీద కూడా ఉంది. కాని పనులు జరగడం లేదు. వారు మాకు అభయం ఇచ్చారు పోయిన అసెంబ్లీ సెషన్‌లో నాకు వదలిపెట్టండి నేను చూసుకుంటాను అన్నారు. 28 పేకేజీలు ఇంతవరకు ఏమి ప్రోగ్రెస్? రూ. 500 కోట్లు ఖర్చు కాకుండా మురిగిపోతూ ఉంటే మీరు ఏమి చేస్తున్నట్లు సార్. డయిరీలో గాని, ఆర్.టి.సి.లో గాని, షుగర్‌లో గాని, స్కూల్ ఎడ్యుకేషన్ కాని తెలంగాణాలో పెట్టుబడులు ప్రైమరీ స్కూల్ ఎడ్యుకేసన్ నుంచి యూనివర్శిటీ ఎడ్యుకేషన్ వరకు ప్రభుత్వ పెట్టుబడులు తెలంగాణాలో తక్కువ ఉన్నాయని చెప్పి మీకు చెప్పడం జరిగింది. ఈ తక్కువ ఉన్నప్పుడు వాటి విషయంగా అన్ని కాలేజీలు ఉన్నాయి, ఇన్ని కాలేజీలు ఉన్నాయి అన్నది రాలేదు. ప్రభుత్వ పెట్టుబడులు ఇక్కడ తక్కువ ఉన్నాయి అక్కడ ఎక్కువ అయిపోయాయి. అక్కడ ఎక్కువ ఉన్న సమయములో ఇక్కడ తక్కువ ఉన్న సమయములో మీరు స్టాప్ చేసేశారు. కాబట్టి ఈరోజు ప్రైవేటు పెట్టుబడుల పేరిట మెయిన్‌టెయిన్ చేయండి. కాబట్టి కొత్తగా పెట్టే కాలేజీలు, గవర్నమెంటు కాలేజీలు, జూనియర్ కాలేజీలు, ప్రైమరీ స్కూల్స్ తప్పకుండా పెట్టించాలని చెప్పి అడుగుతున్నాను. Telangana is different from Rayalaseema and Coastal Andhra Regions. దీనికి సెపరేట్ ఐడెంటిటీ ఉంది. తెలంగాణా రీజినల్ కమిటీ స్టేట్ రీ ఆర్గనైజేషన్ కమిటీలో రెండు మూడు సెక్షన్స్‌లోనే తెలంగాణా ప్రతిపత్తిని డిస్టర్బ్ చేయవద్దు. తెలంగాణా ప్రాజక్టులను డిస్టర్బ్ చేయవద్దు. తెలంగాణాలో ఉండే ప్రాజక్టులను డిస్టర్బ్‌చేసే అధికారం ఆంధ్ర ప్రభుత్వానికి లేదని చెప్పి స్టాట్యుటరీ ప్రొవిజన్స్ ఇన్‌కూడు చేయబడ్డాయి. కాబట్టి ఇవన్నీ చరిత్ర పాఠాలు కాదని చెప్పి చెపుతున్నాను. మరి ఆంధ్ర ప్రాంత సోదరులకు, మా సహచరులు అయినటువంటి ఎమ్.ఎల్.ఏ.లు అందరికి కూడా చెపుతున్నాను. మాతో మీరు ఏమీ భయపడవలసిన అవసరం లేదు. మేము కోరేదల్లా మా షేర్ తప్ప మేము ఎవరి సొత్తు అడగడంలేదు. ఎవరికీ వ్యతిరేకముగా పోరాటం చేయడంలేదు. సర్వీసెస్ మేటర్ మీద కానివ్వండి, లేకుంటే ముల్కిరూల్ విషయం కానివ్వండి, లేకుంటే హైదరాబాదు క్యాపిటల్ సిటీలో రైట్స్ విషయం కానివ్వండి, we are not disputing with your rights. We are only

for our economic rights. నేను చాలా విషయాలు చెప్పాను కాబట్టి నాకు సమయం ఇచ్చినందుకు, నేను ఒకవేళ తమకు ఏమైనా అమర్యాద కలిగించి ఉంటే క్షమించ వలసిందిగా కోరుతున్నాను.

Mr. Speaker:- I do not bother about it. I want only the decorum.

(ఇంటరప్షన్స్)

డాక్టర్ జి. చిన్నారెడ్డి (వనపర్తి):- అధ్యక్షా, రెండు రోజుల సుదీర్ఘ చర్చ తరువాత ముఖ్యమంత్రిగారి సమాధానం తెలంగాణా ప్రాంత శాసనసభ్యులకే కాకుండా తెలంగాణా ప్రాంత ప్రజలకు ఊరట కలిగిస్తుందని మేము అందరం ఊహించాము. సమాధానం చాలా నిరుత్సాహంగా ఉంది. దానికి తార్కాణం మీ ముఖములో కనబడే చిరునవ్వు వారి సమాధానం విన్న తరువాత కనపడడం లేదని మనవిచేస్తున్నాను. ఈనాడు ప్రతిఒక్క శాసనసభ్యుడు కూడా తెలంగాణా రీజినల్ కమిటీ రివ్యూ చేయాలని అడిగారు. గౌరవ ముఖ్యమంత్రిగారు రీజినల్ కమిటీ రివ్యూ చేయవలసిన అవసరంలేదు ఏమైనా సమస్యలు ఉంటే మనము వేరే కమిటీ ఏర్పాటు చేసుకుందాము ఆ కమిటీ ద్వారా జరిగేటటు వంటి అన్యాయాలను సరిచేసుకుందామని వారు చెప్పడం జరిగింది. ఈ రీజినల్ కమిటీని రివ్యూ చేయాలని అడగడానికి ప్రత్యేక కారణం మాకు ఉండేటటువంటి ప్లాన్ ఔట్‌లేదో 10 శాతం బడ్జెట్‌ను ప్రక్కకు తీసిపెట్టి దానిని 5:3:2 ఆ విధంగా తెలంగాణా, రాయలసీమ, ఆంధ్రకు కేటాయించడం జరుగుతూ ఉంది. ఎందుకంటే తెలంగాణా పూర్తిగా వెనుకబడిన ప్రాంతము కాబట్టి 5 భాగాలు తెలంగాణాకు కేటాయిస్తే 3 భాగాలు రాయలసీమకు, రెండు భాగాలు ఆంధ్రకు కేటాయిస్తున్నారు. ఒకవేళ మీరు తెలంగాణా రీజినల్ కమిటీని రివ్యూ చేయకూడదు అనుకుంటే నేను మీతో ఒకటి కోరుతున్నాను. మీరు ఈరోజు సంవత్సరానికి బడ్జెట్ ఎలాకేషన్ ఏదయితే చేస్తూ ఉన్నారో దానిని ఇన్‌వర్స్లీ ప్రపోర్షన్ బడ్జెట్ డెవలప్ మెంటు చేస్తారని మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ఈనాడు మీరు రాష్ట్రములో డెవలప్‌మెంట్ ఇన్‌డెక్స్ కూడా తయారుచేయండి. డెవలప్‌మెంటు ఇండెక్స్ ప్రకారం తెలంగాణా అతి క్రింది స్థానములో ఉంది. దాని ప్రకారంగా మీరు ఇన్‌వర్స్లీ ప్రపోర్షన్‌గా బడ్జెట్ ఎలాకేట్‌చేస్తే ఎక్కువ బడ్జెట్ తెలంగాణాకు వచ్చేలా ఆలోచన చేయ వలసి వస్తుందని మనవిచేస్తున్నాను. ఈ పద్ధతి ఈనాడు కేరళ రాష్ట్రములో అవలంభిస్తున్నారు. ఈ ప్రాంతీయ అసమానతలను తొలగించాలంటే మీరు బడ్జెట్‌లో స్కైంటిఫిక్ అప్రోచ్ ఒకటి తీసుకువచ్చి ఇన్‌వర్స్లీ ప్రపోర్షన్‌తో మీరు బడ్జెట్ ఎలాకేషన్స్ చేస్తే బాగుంటుందని కోరుతున్నాను. ఇది కనుక సాధ్యం కాకపోతే మీరు తెలంగాణా రీజినల్ కమిటీని రివ్యూ చేయాలని మనవిచేస్తున్నాను. దాని తరువాత తెలంగాణా ప్రాంత ప్రజలు, తెలంగాణా ప్రాంతములో యువకులు ఇంచుమించు 350 మందిని బలిగొన్నటువంటి నాయకులు కూడా ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం జరిగింది. వారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ తెలంగాణా ప్రాంతానికి న్యాయం జరుగుతుందని మేమందరం కూడా ఆశపడినాము. కాని వారు ఎప్పుడూ కూడా ఈ ప్రాంతాన్ని మరచిపోయారు. కోస్టల్ ఆంధ్రలో సైక్లోన్ వస్తే మీరు అమెరికా పోతారు వరల్డ్ బ్యాంకుకు నచ్చచెప్పి రూ. 700 కోట్లు తీసుకొని వస్తారు. అదే తెలంగాణాలో హార్డ్‌కార్ డ్రాట్‌ప్రోన్ ఏరియాస్ ఉన్నాయి. 6-10 ఈ హార్డ్‌కోర్ డ్రాట్‌ప్రోన్ ఏరియాస్‌లో నేచురల్ కెలమిటీ ఉందని ఎందుకు అనుకోరు? సా.

ఈ ప్రాంతంలోని పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టుల కొరకు వరల్డ్‌బ్యాంక్ నుంచిగానీ లేక ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్‌నుంచి గాని ఎయిడ్‌తెచ్చి ప్రాజెక్టులను పూర్తిచేసి ఈ ప్రాంతం అభివృద్ధికొరకు ఎందుకు తోడ్పడదని అడుగుతున్నాను. ఇక ఎలక్ట్రిసిటీ విషయానికివస్తే తెలంగాణాలోనూ, అటు ఒక్క చిత్తూరు జిల్లాలో 30 వేల అప్లికేషన్స్ పెండింగులో ఉన్నాయి, అవి ఎగ్రికల్చరల్ పంప్‌సెట్స్ కొరకు ఉన్న అప్లికేషన్లు. డిమాండ్ ఏమాదిరిగా ఉందో ఆమేరకు పంప్‌సెట్స్‌కు కనెక్షన్స్ ఇచ్చే పద్ధతిని ఏర్పాటుచేస్తే బాగుంటుంది. మేము అన్ని జిల్లాలలోనూ సమానంగా ఇస్తామని అంటే సరిపోదు. మా ప్రాంతంలో కృష్ణా, గోదావరి, తుంగభద్ర మొదలైన నదులు ప్రవహిస్తున్నా, ఇక్కడ ఇరిగేషన్ ప్రాజక్టులేమీ కట్టకపోయినప్పటికీ కనీసం భూగర్భ జలాలనైనా వాడుకొనేందుకు బావులు త్రవ్వుకొంటాం, పంప్‌సెట్లకు కనక్షన్లు ఇవ్వండి. ప్రతి జిల్లాలోనూ విద్యుత్ కనక్షన్ల కొరకు 30,40 అప్లికేషన్స్ పెండింగులో ఉన్నాయి, అందువల్ల ప్రాపోర్షనేట్‌గా విద్యుచ్ఛక్తి కనక్షన్లు ఇస్తారా అని అడుగుతున్నాను. ఇకపోతే ఈనాడు 6–పాయింట్ ఫార్ములా వయిలేట్ కాలేదు, 6–పాయింట్ ఫార్ములా అమల్లోకి వచ్చింది కాబట్టి రీజనల్ కమిటీని రివ్యూ చేయడంలేదు అంటున్నారు. ఈ 6–పాయింట్ ఫార్ములా ప్రకారం ప్రతి జూన్‌లోనూ 60 పర్సంట్ స్థానికులు, 40 పర్సెంట్ స్థానికేతరులు ఉద్యోగాలలో ఉండాలన్న నిబంధన ఏదైతే ఉందో దానిని ఆంధ్రప్రాంతంలోనూ, రాయలసీమలోనూ ఎంతవరకు అమలుచేశారని అడుగు తున్నాను. అదేవిధంగా తెలంగాణా ప్రాంతంలో ఉండే 5వ, 6వ మరియు 7వ జోన్లు అన్నింటినీ కలిపి ప్రొఫెషనల్ కాలేజీలలో సీట్లు ఎలాట్ చేస్తున్నారు, పి.జి. సీట్లు ఎలాట్ చేస్తున్నారు. దీనివల్ల ఇక్కడ స్థిర నివాసం ఏర్పరచుకొన్న ఇతర ప్రాంతాల వారికే 70 శాతం సీట్లు లభిస్తున్నాయి, తెలంగాణా ప్రాంతం వారికి కేవలం 30 శాతం సీట్లు లభిస్తున్నాయి. ఈనాడు మీ సమాధానం వల్ల మేము ఇక్కడ ఎక్కువగా మాట్లాడలేక పోయినా బయట ప్రజలలో వస్తున్న వ్యతిరేక ఉద్యమాన్ని మాత్రం ఎవరమూ ఆపలేం. ఉదాహరణకు మీరు తెలంగాణాపై చర్చకు అనుమతించిన తరువాత నాకు తెలిసినంతవరకు చాలామంది విద్యార్థి నాయకులు, యువజన నాయకులు అసెంబ్లీలో తెలంగాణాపై చర్చ జరుగుతున్నది, మనం ఎన్నుకొన్న నాయకులు ఏమి మాట్లాడతారో, మన సమస్యలు ఏవిధంగా రిప్రజెంట్ చేస్తారో విందామని చాలామంది వచ్చారు. మీరు చాలా నిరుత్సాహకర మైన సమాధానం చెప్పారు, మేము ఈరోజు ఊరుకొంటాం కాని బయట ప్రజలను మాత్రం ఊరుకొనేట్లు ఎవరమూ చేయలేం. ఇప్పటికైనా ప్రాంతీయ అసమానతలను గుర్తించి న్యాయం చేయడానికి సరైన మార్గం చూడాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ జి.ఎం. గెడ్డన్న:– అధ్యక్షా, ఆదరణీయ ముఖ్యమంత్రిగారికి మీ ద్వారా నేను కొన్ని విషయాలు చెప్పదలచుకొన్నాను. నేను నేరుగా ఆయన దగ్గరకు పోయి చెప్పవచ్చు. కాని సభలో చెప్పడం నా కర్తవ్యంగా భావించి, అది మర్యాద అని ఇక్కడ చెపుతున్నాను. అది కూడా ముఖ్యమంత్రిగారిపై నాకు విశ్వాసం ఉంది, గనకనే చెపుతున్నాను. నాకు విశ్వాసం లేకున్నట్లయితే, పనికిరాని ముఖ్యమంత్రి అయితే నేను చెప్పేవాడిని కాదు. కాని కొంత పనికివచ్చే ముఖ్యమంత్రి ధైర్య సాహసాలు ఉన్న ముఖ్యమంత్రి అప్రోచ్ సరిగా ఉన్న ముఖ్యమంత్రి వీరు అనుకొని కొన్ని విషయాలు చెపుతున్నాను. నేను ఇంకోమాట కూడా చెపుతున్నాను. ఇదివరకు–ఎంతమంది ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులుగా అయ్యారో వారందరి కన్నా ఎక్కువ అదృష్టవంతుడు ఈ ముఖ్యమంత్రి అని కూడా చెపుతున్నాను.

(చప్పట్లు)

మిస్టర్ స్పీకర్:— తెలంగాణాకు సంబంధించి చెప్పండి.

శ్రీ జి.ఎం. గెడ్డన్న:— ఒక్క ముఖ్యమంత్రిగారే కాదు, ఇప్పుడు ఉన్న మంత్రులు, అన్ని పార్టీలకు చెందిన ఎం.ఎల్.ఏ.లు — అందరమూ అదృష్టవంతులమే. ముఖ్యమంత్రిగారు మంత్రులు, అందరూ అదృష్టవంతులే అంటేవారు ఏ భావనలోకి పోయారో అది కూడా చెప్పదలచుకొన్నాను. అందరూ అదృష్టవంతులే అని నేను ఎందుకు చెపుతున్నానంటే ఈనాడు మన రాష్ట్రానికి చెందిన పెద్దలు ప్రధానమంత్రిగా ఉన్నారు. ఈరోజు ఆంధ్ర, తెలంగాణా, రాయలసీమలలో ఏవైతే బాధలు ఉన్నాయో వాటిని తొలగించడానికి, అన్ని ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి ఇదే మంచి సమయం అని నేను భావిస్తున్నాను. మనకు సరైన ఎప్రోచ్ ఉంటే, మైండ్ సరిగా పనిచేస్తే అభివృద్ధి కార్యక్రమాలు చేసేందుకు ఇదే మంచి సమయమని నేను అనుకొంటున్నాను. ఎవరు ఏమనుకొంటున్నారో నాకు తెలియదు. ముఖ్యమంత్రిగారు ఒక ఛాలెంజ్‌గా తీసుకొని పని చేయాలి. వారు తలచుకొంటే ఏదైనా సాధించగలరు, ఆ తెలివితేటలు వారికి ఉన్నాయని నేను సలహా చెపుతున్నాను. ఎవరూ వేరుగా భావించవలసిన అవసరంలేదు. వారిని పొగడుతున్నాననీ అనుకోవలసిన అవసరంలేదు. నేను పొగిడి ఏమీ తీసుకొనేది లేదు. నేను చెప్పేది ఒక్కటే. ఆంధ్ర ప్రాంతంగానీ, రాయలసీమలోగానీ కార్యక్రమాలు జరగవలసిందే, అందుకు ఎవరూ బాధపడవలసిన అవసరంలేదు. అయితే నేను మనవిచేసేది ఏమిటంటే తెలంగాణా ప్రాంతంలో, ఆదిలాబాద్ జిల్లాలో అనేకమంది నిరుద్యోగులు ఉన్నారు. లక్షల సంఖ్యలో వారికి ఉద్యోగాలు కల్పించవలసిన అవసరం ఉంది. అట్లాగే పావర్టీలైన్ క్రింద ఉన్నవారిని పావర్టీలైన్ పైకితేవాలి. ఎస్.సి.ల గురించి గాని, ఎస్.టి.ల గురించి గాని, బి.సి.ల గురించి గాని ఆలోచించే టైం ఇది. మనకు పదవులు శాశ్వతం కాదు. ఒకరోజు మీరూ, మేమూ, మనందరం మాజీలం అయ్యేవాళ్ళమే. కాని మనం చేసే మంచి పనే మన వెంట వస్తుంది. అందువల్ల ముఖ్యమంత్రిగారు ఒక ఛాలెంజ్‌గా తీసుకొని, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలి. వట్టిగా గప్పాలు కొట్టి బ్రతికేవాళ్ళను కూడా చూశాను. అట్లా కాకుండా తొందరగా రిజల్ట్ వచ్చేటట్లు, దీనిని ఒక ఛాలెంజ్‌గా తీసుకొని పని చేయాలని ప్రార్థిస్తున్నాను. ఇకపోతే ఆదిలాబాద్ జిల్లాలోని నా నియోజకవర్గంలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు క్రింద అనేక ప్రాంతాలు మునిగిపోయాయి. మేమంతా ఫోర్‌షోర్ ఏరియాలో ఉన్నవాళ్ళమే. మా తాత ముత్తాతలు చనిపోతే వారికి ఘోరిలు కట్టాము, అయితే సంవత్సరానికి ఒకసారైనా ఆ ఘోరీల దగ్గరకు పోయి దండంపెట్టి రావాలంటే ఆ ఘోరీలు కూడా మునిగిపోయాయి, మేము కూడా మునిగిపోయాం. మాకు నీరు రావాలని క్రింది వాళ్ళు అంటున్నారు, సంతోషం, ఎందుకంటే వారు కూడా మా అన్నదమ్ములే. కరీంనగర్, వరంగల్ జిల్లాలకు కూడా నీళ్ళు వస్తున్నాయి, మాకు బాధలేదు, సంతోషమే. కాని మాకు కూడా న్యాయం చేకూర్చాలని ముఖ్యమంత్రిగారిని ప్రార్థిస్తున్నాను. బేక్ వాటర్‌వల్ల మాకు ఇబ్బందివస్తున్నది. అక్కడ 30 గ్రామాలవారు ఇబ్బందికి గురయ్యారు. మాకు 83లో నీళ్ళువచ్చి ప్రమాదం జరిగింది. పగటిపూట ప్రమాదం జరిగింది కాబట్టి బ్రతికిపోయాం కాని రాత్రిపూట గనక ఈ ప్రమాదం జరిగివుంటే అక్కడ 5,6 వేల శవాలు ఉండేవి. వర్షాకాలంలో ఎక్కడ దారులు ఉండవు, వ్యవసాయం చేసుకొనడానికి కూడా మాకు ఆధారం లేకుండా పోయింది. అందువల్ల ముఖ్యమంత్రిగారికి మనవిచేసేది అక్కడ దారులను ఏర్పాటు చేయాలి. అట్లాగే ఆ ప్రాంత ప్రజలకు ఇళ్ళ నిర్మాణం చేపట్టాలి. మా ప్రాంత సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రిగారు మాతో ఒక సమావేశం ఏర్పాటు చేయాలని ప్రార్థిస్తున్నాను. అప్పుడు మేము మా సమస్యల గురించి చెప్పవచ్చు. ఇక ఆఖరున

ముఖ్యమంత్రిగారిపై ఉర్దూలో ఒక షేర్‌చెప్పి ముగిస్తాను. మా అన్నగారు పి. రామ చంద్రారెడ్డిగారికి ఉర్దూ బాగా వస్తుంది కాబట్టి ముఖ్యమంత్రిగారు వారి నుంచి దీని యొక్క అర్థం తెలుసుకోవాలని కోరుతున్నాను.

کہتے ہیں کہ زمانہ بدلتا ہے اکثر

مرد وہ ہے جو زمانہ کو بدل دیتے ہیں

6.20 సా. శ్రీ ఎం. రఘుమారెడ్డి:- ముఖ్యమంత్రిగారి ఉపన్యాసం మేము చూసిన తరువాత నాకు అనిపిస్తున్నది ఏమిటంటే, మూడురోజుల హౌసు టైమ్‌వేస్ట్ చేశామని భావిస్తున్నాను. ఎందుకంటే, 'శుష్కప్రియాలు శూన్య హస్తాలు' అన్నట్లుగా ఒక్కరూపాయి కూడా అదనంగా శాంక్షన్ చేసినట్లుగా ముఖ్యమంత్రిగారు చెప్పలేదు. ముఖ్యమంత్రిగారి స్పీచ్ 107 మంది తెలంగాణా ఎం.ఎల్.ఏ.ల యొక్క ఫౌరం సభ్యులను నిరాశపరిచే విధంగా ఉన్నదని మీకు తెలియచేస్తున్నాను. శ్రీశైలం లెఫ్టుబ్యాంకు కెనాల్ గురించి ప్రధానమంత్రిని అడిగానన్నారు. వాటర్ గురించి చెప్పలేదు. చేసిన పనులు చెప్పలేదు. 4 కోట్ల రూపాయలు ఇప్పుడు బడ్జెట్‌లో పెట్టారు; దానికి ఇంకా 10 కోట్లుపెట్టి పని చేస్తున్నానని ఒక్కమాట చెప్పలేదు. హైదరాబాదుకు డ్రింకింగు వాటర్‌కు రూ. 10 కోట్లు బడ్జెట్‌లో చెప్పిందే ఉన్నది. కొత్తగా ఏమీ లేదు. బడ్జెట్‌లో పెట్టినదానికి చర్చ ఎందుకు? టైమ్ ఎందుకు వేస్టు చేసినట్లు? తెలంగాణా ఎం.ఎల్.ఏ.లను మమ్మల్ని ఇన్‌సల్టు చేసినట్లుగా ఫీలు అవుతున్నాను. ఈ మీటింగు అవసరమని మనవిచేస్తున్నాను. ఏదైనా సాధించామంటే, ప్రజలకు చెప్పలేని పరిస్థితుల్లో ఉన్నామని మాత్రం ఈ సందర్భంగా నా యొక్క నిరసనను మాత్రం తెలియజేస్తున్నాను. శ్రీ శైలం లెఫ్టు బ్యాంకు కెనాల్‌కు మీరు రూ. 4 కోట్లు కాకుండా అదనంగా ఏమైనా ఇస్తున్నారా? శ్రీరామసాగర్ ప్రాజెక్టుకు రెండవ దశ, మూడవ దశకు డబ్బులు ఎంత యిస్తున్నారో వివరంగా చెప్పాలి. హైదరాబాదు వాటర్ గురించి బడ్జెట్‌లో పెట్టిన రూ. 10 కోట్లు కాకుండా ఏమి యిస్తున్నారు? మణుగూరు ప్రాజెక్టుకు 8వ ప్రణాళికలో తీసుకుంటున్నారా? రూ. 8 కోట్లు పెట్టారు. దానికి రూ. 800 కోట్లు అంచనా ఉన్నది. అదనంగా ఏమి యిస్తున్నారో వివరాలు కావాలి.

(ఇంటరప్షన్)

ఫ్లడ్ ఫ్లోయింగు కెనాల్‌కు ఏమి డబ్బు పెడతారు? మణుగూరు ప్రాజెక్టు ఎప్పుడు తీసు కుంటారు? అసలు తీసుకునే ఆలోచన ఉన్నదా? హైదరాబాదు చుట్టుప్రక్కల ప్రాంతంలో ఒక 500 మె.వా.తో ఒక థర్మల్ యూనిట్‌ను పెట్టాలి. అక్కడి నుంచి విద్యుత్ వచ్చేసరికి 22 పర్సెంటు ట్రాన్స్‌మిషన్ లాసెస్ ఉన్నాయి. దగ్గరగా ఉంటే లాస్ తగ్గే అవకాశం ఉంటుంది. అది చేయాలని కోరుతున్నాను. ఇంతేకాకుండా, ఇచ్చంపల్లి ప్రాజక్టును నేషనల్ ప్రాజెక్టుగా తీసుకోవాలని కోరుతున్నాను. ఇది పార్లమెంటులో కూడా చర్చకు వచ్చింది. ముఖ్యమంత్రిగారితో చాలాసేపు ప్రధానమంత్రిగారు మాట్లాడారు అంటున్నారు. నేషనల్ ప్రాజెక్టుగా ప్రకటిస్తారా? ఆంధ్ర రాష్ట్రంలో ఒకటి కూడా చేయలేదు కాబట్టి, దాన్ని తీసుకుంటారా? హైదరాబాదు నగరానికి స్పెషల్‌గా, లైక్ అదర్ మెట్రోపాలిటన్ టౌన్సు మాదిరిగా డబ్బులు ఇస్తున్నారా? ఆ విధంగా యివ్వడానికి కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చిందా? అలాంటి అభివృద్ధిని హైదరాబాదులో చేస్తున్నారా? ఇంతేకాకుండా, ఎంప్లాయి మెంటులో, ఆర్థికంగా జరిగిన వాటిలో వేరే ఒక కమిటీ వేస్తామన్నారు. ఏ విధంగా

వేస్తారు? ఆషామాషా కమిటీనో, స్టాట్యుటరీ పవర్స్‌తో కమిటీ వేస్తారా? ఇర్రెగ్యులారిటీస్ గాని, ఎంప్లాయిమెంటు జనరేషన్‌లోగాని, ఏవిధంగా వేస్తారు? వేసేటప్పుడు స్టాట్యుటరీ కమిటీని వేస్తారా? దానికి కేంద్ర ప్రభుత్వం యొక్క అనుమతిని తీసుకుంటుందా? ఆల్‌రెడి సిక్సుపాయింటు ఫార్ములా ఉన్నది కాబట్టి, వేరే అక్కరలేదు. అది సక్రమంగా జరగలేదనే అపోహ ప్రజల్లో ఉన్నది కాబట్టి, సరిగా నడవడానికి, మానిటర్ చేయడానికి ఎవరి ద్వారా కమిటీ వేస్తారు? ఈ వివరాలు కావాలి అన్నిటికంటే ముఖ్యంగా జగపతిరావుగారు చెప్పారు, నేను కూడా చెప్పాను, మొట్టమొదట ఈ లెక్కలను నేను డస్టుబిన్‌లోకి వేస్తున్నాను అన్నాను. అందులో ఏమీ లేదు కాబట్టి నేను ఏమి చెప్పాను అంటే, వారు ఏదో తయారు చేసి యివ్వడం బాగాలేదు. అలా కాకుండా ఎకౌంటెంటు జనరల్‌తోగాని, సుప్రీంకోర్టు జడ్జితోగాని, భార్గవ కమీషన్‌లాగా ఒక కమిటీని వేస్తే లెక్కలువేస్తే, ఏమి జరిగిందీ తెలిసేది. ఎలక్ట్రికల్‌గాని, అది గాని, అన్నిగాని వస్తాయి వాస్తవంగా. అసలు ఆ కమిటీని వేస్తారా అని? ఈ మూడు విషయాలు చెప్పాలి? మీ ద్వారా మరొకసారి నా యొక్క నిరసనను తెలియ చేస్తున్నాను. మాకు నిరసన కలిగింది. తెలంగాణా సభ్యులను ఇన్‌సల్టుచేసే విధంగా ముఖ్యమంత్రిగారి ఉపన్యాసం పేలవంగా ఉన్నందుకు నిరసన తెలియజేస్తున్నాను.

శ్రీ పి. సుధీర్‌కుమార్ (మలక్‌పేట):— మూడు రోజుల నుంచి మాట్లాడాలని చూస్తున్నాను తెలంగాణా అభివృద్ధి కోసం అధ్యక్షా, బయట ప్రజలు చాలా ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా యువకులు, ఆనాడు బాధపడి, 1969లో ఆందోళనచేసి, ప్రభుత్వాల మీద నమ్మకాలు పెట్టుకుని ప్రభుత్వాలు ఈ సమస్యలను అవగాహన చేసు కుంటాయని అసమానతలను తీస్తుందని తెలంగాణాలో ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలు ఉన్నాయో వాటిని అభివృద్ధిచేస్తుందని సుమారు 23 సంవత్సరాల నుంచి ఎదురు చూశారు. ప్రభుత్వాలు వచ్చాయి, పోయాయి. ఒక్క సమస్య కూడా తీరలేదు. దానితో ఆ ప్రాంతం వెనుకబడి పోతున్నది. ముఖ్యమంత్రిగారు రిప్లయి ఇస్తారు — ఏదైనా సమస్య పరిష్కారం అవుతుంది అంటే పూర్తిగా నిరుత్సాహం, అసంతృప్తి మిగిలాయి. బయట ప్రజలు ఇవ్వాళ అయినా న్యాయం జరుగుతుందని న్యాయపరమైన విశేషాలు బయటకు వస్తాయని అనుకున్నారు. గౌరవనీయులైన ప్రతిపక్ష నాయకులు మాట్లాడారు. మా నాయకుడు జనార్ధనరెడ్డిగారు మాట్లాడారు, అందరూ మాట్లాడారు. నేను కేవలం సిటీ సమస్యల గురించి ఏవైతే కోదండరెడ్డిగారు, శశిధర్‌రెడ్డిగారు మాట్లాడారో అదే మళ్ళీ స్పష్టం చేయాలని, దాని మీద క్లారిఫికేషన్ యివ్వాలని అడుగుతున్నాను. ఈ సిటీలో — సిటీ ఎం.ఎల్.ఏ. శ్రీ పి. జనార్ధనరెడ్డిగారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎంతో పోరాటం చేశారు — మంచినీటి కోసం. ఇప్పుడు కూడా వారు క్యాబినెట్‌లో అడుగవచ్చు. కాని, ఈ సంవత్సరం కేవలం 10 కోట్లు కేటాయించి, ఆ పది కోట్లు కేటాయించినా గాని అందులో నుంచి ఒక్కపైసా కూడా ఇంప్లిమెంటు చేయలేదు. ఈ కృష్ణా వాటర్‌ను సిటీకి తీసుకు రావడానికి డివిజినల్ ఆఫీసును ఏర్పాటు చేశారా? సిబ్బందిని ఏర్పాటు చేశారా? లేకపోతే దానికి తగిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ చేశారా అంటే ఇప్పటివరకూ ఏమీ లేదు. దీనివల్ల ఎవరికి నమ్మకం కలుగుతుంది? సిటీలో నివసించే వారికి దీనివల్ల కృష్ణావాటర్ సిటీకి తొందరగా వస్తుందని అర్థం కావడంలేదు. మళ్ళీ ఆందోళన, ఎన్నో సంఘటనలు జరిగితే దానికి బాధ్యతవహించేది ప్రజా ప్రతినిధులుగా మేమే. శ్రీ కోదండరెడ్డిగారు కూడా మాట్లాడారు. ఫ్లైఓవర్ బ్రిడ్జెస్, రోడ్లు గురించి మాట్లాడారు కాని దీని గురించి ఏమీ చెప్పలేదు. దానికన్నా

ముందుగా ఈ హైదరాబాదు పట్టణం ఏర్పాటు చేసుకుని 400 సంవత్సరాల సెలబ్రేషన్స్ అని ఈ సిటీలో చేసుకోలేని స్థితిలో ఉన్నాం. ఈ రాష్ట్రం నుంచి వెళ్లిన ప్రధానమంత్రిగా శ్రీ పి.వి. నర్సింహారావుగారు ఉన్నారు; వారిని ముఖ్యమంత్రిగారు కోరి, 1989లో వెస్టు బెంగాల్‌కు మన ప్రియతమ నాయకుడు దివంగత రాజీవ్‌గాంధీగారు కాంగ్రెస్ సెంటినరి సెలబ్రేషన్స్‌కు రూ. 100 కోట్లు బాంబేలో బాంబే పట్టణానికి యిచ్చారు. నేను ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ఏమిటంటే, డిమాండు ఉన్నది – ఈ హైదరాబాదు సిటీని అభివృద్ధిచేయాలని డిమాండు చేస్తున్నాము. ఈ 400 యియర్స్ సెలబ్రేషన్ కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం జరపాలి. తప్పకుండా 250 కోట్ల రూపాయలు దీనికి కేటాయించాలి. దానివల్ల ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు జరుగలేదు అని డిమాండ్ మన అంజయ్యగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కమ్యూనల్ రైడ్స్ ఓల్డు సిటీలో జరుగు తున్నాయని, ఓల్డు సిటీని డెవలప్ చేయాలని కులికుతుబ్‌షా డెవలప్‌మెంటు అథారిటీని ఏర్పాటు చేశారు. ఏర్పాటు చేసి ఆ సంవత్సరం 10 కోట్ల రూపాయలు యిస్తే ఇప్పుడు మూడున్నర, నాలుగు కోట్ల రూపాయలకు తగ్గిపోయింది. కులికుతుబ్‌షా డెవలప్‌మెంటు అథారిటీకి సుమారు 50 కోట్ల రూపాయలు తక్కువలో తక్కువ ఏర్పాటు చేయాలని మా డిమాండ్. అదేవిధంగా ఇవాళ మేము మాట్లాడినప్పుడు లేకపోతే అన్ని పార్టీల శాసనసభ్యులు కలిసి అక్కడ ప్రధానమంత్రిగారికి ఇక్కడ ముఖ్యమంత్రిగారికి మెమోరాండం యిచ్చినాము. హైదరాబాదులో 400 సంవత్సరాల క్రితం డ్రైనేజ్ సిస్టమ్ ఏర్పాటు చేసినారు. డ్రైనేజ్ సిస్టమ్ పునర్‌నిర్మాణంచేసి కొత్త డ్రైనేజ్ సిస్టమ్ కోసం కొన్ని నిధులు కేటాయించమని కోరుతున్నాను. అదేవిధంగా యిక్కడ అందరూ తోటి శాసనసభ్యులు కోరినట్టు వైట్‌పేపర్ అనేది అవసరం. అయితే రీజినల్ బోర్డు అనేది వేయడం అవసరం. రీజినల్ బోర్డులో అన్ని రాజకీయ పార్టీలకు అవకాశం ఇస్తే పొలిటికల్ అవగాహన అనేది ఉంటుంది. ఎవరైనా పొలిటికల్ ఎడ్వయిజరీని పెడితే మళ్లీ బ్యూరోక్రసీ క్రింద పోతుంది. ఇప్పటికే బ్యూరోక్రసీ తోటి సతమతం అవుతున్నాము. పొలిటికల్‌గా మాకు ఇంపార్టెంటు ఇవ్వండి. వైట్‌పేపర్ సబ్‌మిట్ చేయండి, రీజినల్ బోర్డు మాకు ఇవ్వండి. హైదరాబాదు సిటీ 400 సంవత్సరాల ఉత్సవ సందర్భముగా 250 కోట్ల రూపాయలు కేటాయించాలి. హైదరాబాదు పట్టణం తెలంగాణాలో ఉంది కనుక దీనిని అభివృద్ధి చేయాలని లేకపోతే తరువాత పరిణామాలకు ప్రభుత్వం బాధ్యత వహించవలసి ఉంటుంది. మేము బాధ్యులము కాము. తమరికి ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

---

شری محمد علی شبیر :- آپ بخوبی واقف ہیں تلنگانہ میں اردو زبان کثرت سے بولی جاتی ہے۔ اردو کے تعلق سے چیف منسٹر صاحب اردو کے بارے میں اردو کا لجس' اردو اساتذہ کے تعلق سے کچھ بھی نہیں کہے۔ میں چیف منسٹر صاحب سے مطالبہ کرتا ہوں کہ اردو کی ترقی کیلئے اردو کالجس جو تلنگانہ کے اندر اردو ٹیچرس کی بہت کمی ہے اسکو پورا کرنے کیلئے اردو کو ترقی دینے کیلئے کوئی اچھی اسکیم کا اعلان کریں گے۔ آپ بخوبی واقف ہیں کہ نظام شوگر فیکٹری ہندوستان میں ہی نہیں بلکہ ایشیا کے اندر بڑی فیکٹری ہے۔ ۱۹۳۹ء کے اندر یہ فیکٹری نظام آباد میں بودھن میں قائم کی گئی تھی۔ یہ فیکٹری ۵۰ سال پرانی ہے۔ اس فیکٹری سے کروڑہا روپیہ حکومت کی آمدنی ہوتی ہے۔ فیکٹری سے کسانوں کو بھی ترقی ہوئی۔ اسکو تلنگانہ میں استعمال کرنے کی بجائے ھندوپور اور بوبلی علاقوں میں اس فیکٹری کی شاخیں قائم کی گئی۔ ان شاخوں میں نقصان ہونے کی وجہ سے ۱۴ کروڑ روپئے کا نقصان نظام شوگر فیکٹری کو اٹھانا پڑا ہے۔ نظام سرکار کے دور

میں نظام شوگر فیکٹری قائم کی گئی تھی۔ ھنڈرپور میں جو کروڑ ہا روپئے کا نقصان ہورہا ہے اس سے کسانوں کو بھی نقصان ہورہا ہے۔ فوری بند کردیا جائے۔ نظام آباد میں میرے حلقہ کاماریڈی، ایلاریڈی اور بانسواڑہ وغیرہ میں شوگر کین کثرت سے پیدا ہوتا ہے۔ نظام شوگر فیکٹری کی طرح ۲ فیکٹری لگائے جائیں تو بھی گنا بچ جاتا ہے۔ حکومت سے خواہش کرتا ہوں کہ نظام شوگر فیکٹری کو مزید آمدنی ہوسکتی ہے۔ اسپیکر صاحب آپ بخوبی واقف ہیں۔ "سمندر میں رہ کر پیاسہ" اسی طریقہ سے نظام آباد میں فیکٹری ہوتے ہوئے بھی نظام آباد کی عوام شوگر فیکٹری سے محروم ہے۔ کسان پریشان حال ہیں۔ بڑی تعجب کی بات ہے کہ آندھرا علاقہ ھنڈرپور وغیرہ میں ایک ایکڑ زمین پر ۴۰ ٹن گنا اگاتے ہیں۔ وہی تلنگانہ میں ایک ایکڑ زمین پر ۲۵ تا ۳۰ ٹن گنا اگاتے ہیں۔ تلنگانہ کے کسانوں کو نقصان ہورہا ہے۔ فیکٹری نہیں ہونے کی وجہ سے۔ میں یہ مطالبہ کرتا ہوں کہ نقصان کو دور کیا جائے۔ دوسرا سوال یہ ہے کہ نظام ساگر پراجکٹ جو ۷۰ سال، ۷۲ سال پرانہ ہے اس پراجکٹ سے حکومت کو کروڑ ہا روپیوں کا فائدہ ہوا ہے۔ وہاں کے کسان پوری ریاست کو اناج سپلائی کرتے ہیں۔ اتنے بڑے پراجکٹ کے کنال کی مرمت کیلئے بجٹ دیا جائے۔ جلد سے جلد بجٹ دیکر کنال کی مرمت کی جائے۔

శ్రీ కె. చంద్రశేఖరరావు (సిద్దిపేట):- అధ్యక్షా! గతంలో చాలా పెద్ద ఎత్తున తెలంగాణాలో ఉద్యమం చెలరేగి తరువాత కేంద్ర ప్రభుత్వం ఇంటర్‌ఫియర్ అయి సర్దుబాటు చేయడం, చాలా మంది ప్రాణాలు కోల్పోవడం జరిగింది. అంత పెద్ద నిరసన ఉద్యమం ఆనాడే వచ్చింది అంటే తెలంగాణాలో డెఫినెట్‌గా వెనుకబడిన తనం మీద కొంత డిప్రిషియేషన్ వచ్చి ఆ ఉద్యమం వచ్చింది. ఆ ఉద్యమం జరిగిపోయిన తరువాత ముఖ్యమంత్రిగారు మనవిచేస్తున్నట్లు రీజనల్ బోర్డు, 6 పాయింట్ ఫార్ములా వచ్చిన తరువాత ఇన్ని సంవత్సరములు గడిచిన తరువాత ఈనాడు పార్టీలకు హద్దులు దాటిపోయి తెలంగాణా శాసనసభ్యుల ఫోరమ్ అవతరించిన పరిస్థితి ఉంది అంటే దాని యొక్క తీవ్రతను ప్రభుత్వం గుర్తించాలని నేను కోరుతున్నాను. అయితే అన్ని పార్టీల శాసనసభ్యులు కూడా తెలంగాణా రీజనల్ బోర్డు ఏర్పాటు కావాలని కోరుతున్నారు. మా ప్రాంతానికి రీజినల్ బోర్డు కావాలని శాసన సభ్యులు అందరూ అడుగుతున్నప్పుడు ప్రభుత్వం బేషజాలకు పోకుండా దాన్ని సత్వరం అంగీకరించాలని నేను ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. తెలంగాణా ప్రాంతంలో కొన్ని వేల కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టి రంగారెడ్డి, మెదక్, నల్గొండ, కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో అప్‌ల్యాండ్స్ ఏరియా దక్కన్ పీఠభూమిగా నిజమైన ప్రతీకగా ఉన్నటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హ్యాయిష్టు కొంటూరు మీద గంగా – కావేరి నదులు కలిపితే కూడా నీరు వచ్చె అవకాశంలేని ప్రాంతాలు కొన్ని ఉన్నాయి. ఈ ప్రాంతంలో ఎలక్ట్రిసిటీ టార్గెట్ కార్యక్రమం ఇంతకు ముందు మిత్రులు చిన్నారెడ్డిగారు మనవి చేశారు పూర్తిగా తగ్గించి వేయడం జరిగింది. ఆ ప్రాంతంలో కేవలం 5 శాతం వెల్ల ఇరిగేషన్ ఉంటే, 95 శాతం కేవలం భూగర్భ జలాలపైన వ్యవసాయం ఆధారపడి ఉంది. అక్కడి రైతాంగం యొక్క జీవిత సమస్యతో ముడిపడి ఉన్నటువంటి సమస్య ఇది. దీన్ని ప్రత్యేకంగా ముఖ్యమంత్రిగారు తీసుకొని ప్రత్యేకంగా ఎలక్ట్రిసిటీ టార్గెట్ యివ్వడానికి ప్రయత్నం చేస్తారా?

6.40 సా. రెండవది – ముఖ్యమంత్రిగారు మా ప్రాంతానికి వచ్చినప్పుడు కూడా మేము ప్రత్యేకంగా చెప్పడం జరిగింది. ఇప్పుడు నేను చెప్పినటువంటి అప్లాండు ఏరియాలు రంగారెడ్డి, మెదక్, నల్గొండ, మహబూబ్‌నగర్, కరీంనగర్ జిల్లాలోని సుమారు 14, 15 తాలూకాలు అంటే 2 జిల్లాలకు సరిపడే ఏరియా ఎడారిగా మారిపోయే ప్రమాదం ఉంది. అందువల్ల అక్కడ పర్క్యులేషన్ టాంక్సు చాలా అవసరం ఉందని నంబరు ఆఫ్ మెమోరాండములు మేము ఇచ్చి ఉన్నాము. శాసనసభ్యుల ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసినప్పుడు చెప్పాము. కాని దానిమీద ఎటువంటి బడ్జెటు కేటాయింపులు కానీ ఏమీ కాని ఉన్నట్లు మాకు కనిపించడం లేదు. అందువల్ల ఎలక్ట్రిసిటీ టార్గెట్సు ప్రత్యేకంగా ఇస్తారా? ఈ పర్క్యులేషను టాంక్సు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఏమైనా ప్రత్యేకమైన చర్యలు తీసుకొంటుందా?

---

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి (బాలకొండ):– అధ్యక్షా, పెద్దలు ముఖ్యమంత్రిగారు మాట్లాడేప్పుడు తెలంగాణా ప్రాంతలో అసంతృప్తిని తొలగించడానికి ముఖ్యంగా ఇరిగేషను ఫెసిలిటీసుపైన సరైన చర్య తీసుకుంటామని చెప్పారు. ఇప్పుడు శ్రీ గద్దన్నగారు చెప్పినట్లు శ్రీరామసాగర్ ప్రాజెక్టు తెలంగాణాకే కాకుండా ఆంధ్రప్రదేశ్‌లో ఒక పెద్ద ప్రాజెక్టు. ఈ ప్రాజెక్టు నిర్మాణంవల్ల అదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలలో సుమారు 100 గ్రామాలు ముంపుకు గురి అయినాయి. 30 సంవత్సరాలు అయినా కూడా వారికి ప్రభుత్వం తరఫునుంచి వచ్చే సౌకర్యాలు కాని రిహాబిలిటేషను నారమ్సు ప్రకారం రావలసిన సౌకర్యాలు కాని కలిగించలేదు. ఈ రోజున అక్కడున్నటువంటి ప్రజల పరిస్థితి ఎలాగ మారిపోయిందంటే గోదావరి జలాలే కాక ముంపుకు గురైన గ్రామస్థుల కన్నీరుతో ఆ ప్రాజక్టు నిండడం జరుగుతున్నది. ఆ ప్రాజెక్టు అయిన తరువాత మూడు గోదావరి పుష్కరాలు జరిగాయి. ఆ గోదావరి పుష్కరాలలో లక్షలాదిమంది వారి పాపాలు పోవాలని మునిగారు. ఆ మునిగిన నీరులో ఈ ముంపుకు గురైన ప్రజల కన్నీరు కూడా ఉందని మనవిచేస్తున్నాను. జరిగిన అన్యాయాలు తొలగించడానికి ఒక టైం బౌండు ప్రోగ్రాం చాలా అవసరమని మనవిచేస్తున్నాను. మా పెద్దలు కోరినట్లు ప్రత్యేకమైన సమావేశం ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. తెలంగాణా ప్రాంతంలో ఉన్నటువంటి డిస్పారిటీస్‌ను తొలగించడానికి ఒక సంవత్సరం సమయాన్ని ముఖ్యమంత్రిగారు అడిగారు. ఒక సంవత్సరం లోపల ఈ డిస్పారిటీస్‌ను తొలగించాలంటే వందల కోట్ల రూపాయలు ఖర్చు చేయవలసిన అవసరం ఉంటుంది. దీనిపైన ఒక వాచ్‌డాగ్ పానెల్‌ను కూడా ముఖ్యమంత్రిగారు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ వాచ్‌డాగ్ పానెల్‌ను మార్చి రీజనల్ కమిటీగా ఏర్పాటు చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. మేము ఏదైతే మెమోరాండం ముఖ్యమంత్రిగారికి ఇచ్చామో ఆ మెమోరాండంలో చీఫ్ మినిస్టరు went into the length and width of it, but we would not get the depth of it. I request the Chief Minister once again to reconsider as demanded by the Members to issue a white paper and also to set up a Regional Committee.

శ్రీ డి. నరసింగరావు (సికింద్రాబాద్ కంటోన్మెంటు):– అధ్యక్షా, 1956వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ ఫారం అయినప్పుడు తెలంగాణా ప్రజలందరూ ఈ రాష్ట్రం

అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని సంతోషపడ్డారు. అప్పటినుంచి ఇంతవరకు అభివృద్ధి సక్రమంగా కాలేదని గౌరవసభ్యులందరూ వారి వారి అభిప్రాయాలు చెప్పడం జరిగింది. పెద్దలు శ్రీ గడ్డన్నగారు వివరించిన ప్రకారంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చాలా అదృష్టవంతుడు. ఇప్పుడైనా ఈ తెలంగాణా సమస్యను తప్పకుండా పరిష్కారం చేస్తారని తెలంగాణా శాసనసభ్యులందరూ కలిసి ఒక మెమోరాండం ముఖ్యమంత్రిగారికి సమర్పించడం జరిగింది. అట్లాగే ఢిల్లీకి పోయి ప్రధానమంత్రిగారికి కూడా సమర్పించడం జరిగింది. అక్కడ ప్రధానమంత్రిగారి పరిపాలనలో, ఇక్కడ శ్రీ జనార్ధనరెడ్డిగారి పరిపాలనలో తప్పకుండా తెలంగాణాకు న్యాయం జరుగుతుందని అందరూ విశ్వాసం చెందుతున్నారు. మా కంటోన్మెంటు పార్టు అండ్ పార్సిల్ ఆఫ్ ది ట్విన్‌సిటీస్. ఇదివరకు కంటోన్మెంటు రిజెంటు కోఠీవరకు ఉండేది. దానిని మళ్లీ కవాడిగూడ వరకు తీసుకొని వచ్చారు. ఆంధ్రప్రదేశ్ ఫారం అయిన తరువాత పెరేడ్ గ్రౌండు వరకు దాని బౌండరీ పెట్టడం జరిగింది. కంటోన్మెంటు నుంచి వచ్చే ఆదాయం అంతా రాష్ట్ర ప్రభుత్వానికి పోవడం జరిగింది. దానికి బదులు సంవత్సరానికి 15 లక్షల రూపాయలు ఇచ్చి కంటోన్మెంటు డెవలప్ చేస్తామని 1956 లో అగ్రిమెంటు చేసుకొనడం జరిగింది. 2, 3 సంవత్సరాలు స్పెషల్ గ్రాంట్లు ఇచ్చి డెవలప్ చేయాలని కోరుతున్నాను. అలాగే ఆంధ్రప్రదేశ్ రాజధాని అయిన హైదరాబాద్‌కు వారి హాయాములో ఎక్కువ డబ్బు కేటాయించి అందంగా తీర్చిదిద్దాలని కోరుతున్నాను. దీనిని తెలంగాణా డెవలప్‌మెంటులో పెట్టకుండా సెపరేటు బడ్జెటు ఇచ్చి ఈ రాజధాని నగరాన్ని డెవలప్ చేయాలని, త్రాగు నీటి సరఫరాను మెరుగు పరచాలని కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు అభినందనములు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎమ్. వెంకటేశ్వరరావు (డిచ్‌పల్లి):- అధ్యక్షా, వివరంగా చర్చలు చేసాము. మళ్లీ అందరూ మాట్లాడటం వల్ల ఉపయోగం లేదు. గవర్నమెంటు ఇచ్చిన నోటులో జనరల్‌గా ఎలక్ట్రిసిటీ ముఖ్యమైనదని ఉంది. తెలంగాణా ఏరియాలో 6 లక్షల కనెక్షన్సు పెండింగు ఉన్నాయని ఒప్పుకున్నారు. ఈవేల బోరువెల్సు నడవడం వల్ల, ఈ బావులన్నీ నడవడంవల్ల గ్రౌండు వాటరు తగ్గింది. ఇవన్నీ ఇంతకుముందు బడ్జెటులో చెప్పడం జరిగింది. కనుక మీరు మైనర్ ఇరిగేషన్‌కు ఉన్నటువంటి నిధులను డబుల్ చేయాలని మేము స్పష్టంగా చెప్పాము. కనుక దీనిని గుర్తించి ఈసారి వాటికి డబుల్ నిధులను ఇవ్వాలని కోరుతున్నాను. ఎలక్ట్రిసిటీ కనెక్షనుకు 10 వేల రూపాయలు వసూలు చేస్తున్నారు. మేజర్ ప్రాజెక్టులలో అదే ఇరిగేషనుకు ఒక ఎకరానికి 50 వేల రూపాయలు అవుతున్నది. తెలంగాణాలో కనెక్షనుకు 10 వేల రూపాయలు వసూలు చేస్తున్నారు. అందువల్ల అది గుర్తించి కనెక్షనుకు 10 వేల రూపాయలు ఏదైతే వసూలు చేస్తున్నారో అది రద్దు చేయాలని మనవిచేస్తున్నాము. అది ముఖ్యమంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. కోదండరెడ్డి (ముషీరాబాద్):- అధ్యక్షా, నేను పాయింట్లు మాత్రమే చెబుతాను. దేశంలో అన్ని పెద్ద పట్టణాలకు థర్మల్ పవర్ స్టేషన్సు ఉన్నాయి. హైదరాబాద్ సిటీకి లేదు. మేము ఇచ్చిన మెమోరాండంలో ముఖ్యమంత్రిగారిని ఆ థర్మల్ పవర్ స్టేషను

ప్రత్యేకంగా హైదరాబాద్ గురించి పెట్టమని కోరాము. దానిని గురించి జవాబు చెప్పాలని కోరుతున్నాను. రంగారెడ్డి జిల్లాలో ఇ.సి.ఐ.ఎల్, ఎన్.ఎఫ్.సి., బి.హెచ్.ఇ.ఎల్ మొదలైన ఫ్యాక్టరీలు వచ్చినప్పుడు అక్కడున్నటువంటి భూస్వాములందరు ఎకరం భూమి 200, 300 రూపాయలకు ఇచ్చారు. ఈ రోజున ఆ ఫ్యాక్టరీలలో తెలంగాణా వారిని, ఆ ప్రాంతానికి చెందినవారిని ఉద్యోగాలలో తీసుకోవడంలేదు. ఈ రోజున ఆ ఆస్తులన్నీ కోట్లాది రూపాయలు అయినాయి. కోట్లాది రూపాయలు విలువచేసే భూములు ఆ ఫ్యాక్టరీలకు చెంది ఉన్నాయి. అందువల్ల ఆ ప్రాంతంవారికి న్యాయం జరగాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. నాకంటే ముందు మాట్లాడిన గౌరవనీయులైన
6.50 శ్రీ సుధీర్‌కుమార్‌గారు కొన్ని విషయాలు చెప్పారు. మీకు తెలియంది కాదు, హైదరాబాద్
సా. సిటీలో మునిసిపల్ కార్పొరేషన్‌కు డబ్బులేక డ్రెయినేజ్ కవర్స్ కూడా వేసుకోలేని పరిస్థితులో ఉన్నాం. అంతేకాదు, స్ట్రీట్ లైట్స్ వేసుకోవాలంటే మునిసిపల్ కార్పొరేషన్ ఎలక్ట్రిసిటీ బోర్డుకు 9 కోట్ల రూపాయలు బకాయీ పడిందనే నెపంతో స్ట్రీట్‌లైట్స్‌ను వేయడంలేదు. ఈ విషయాలను ఎప్పటికప్పుడు మీ దృష్టికి తెస్తున్నాం కూడా. మాకు ఈ రోజు అనుమానంగా ఉంది. ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన సివరేజ్ బోర్డు ఉంటే ఇప్పటికీ సమావేశం జరగలేదు. వరల్డ్ బ్యాంకు నుంచి డబ్బు తెచ్చి రీమోడిలింగ్ చేస్తామన్నారు కాని ఇప్పటివరకూ ఒక్కపైసా ఖర్చుచేయలేదు. అంతేకాదు, జంటనగరాలకు నీరు తేవడానికి ఒక స్కీమ్ తయారై ఉంది. ఇది వరల్డ్ బ్యాంక్ సహాయంతో చేసే స్కీము, 640 కోట్ల రూ.లతో ఒక స్కీము రూపొందించబడింది. కాని దానికి 10 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని ముఖ్యమంత్రిగారు చెప్పారు. 640 కోట్ల స్కీముకు ఈ విధంగా 10 కోట్ల రూపాయల చొప్పున కేటాయిస్తూపోతే ఇక్కడికి నీరు తేవడానికి 64 సంవత్సరాలు పడుతుంది. 640 కోట్ల ఖర్చయ్యే స్కీముకు ఈ రకంగా డబ్బు కేటాయిస్తుంటే ఖర్చు రెండు వేల కోట్ల రూపాయలకు పెరిగే అవకాశం ఉంది. అందువల్ల డ్రింకింగ్ వాటర్ స్కీము విషయంలోగాని, సివరేజ్ బోర్డు విషయంలోగాని, థర్మల్ పవర్ స్టేషన్ విషయంలోగాని ఏ సంవత్సరం ఎంత ఖర్చు పెట్టబోతున్నారో ఇదమిద్ధంగా చెప్పాలని మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. హైదరాబాదు నగరం 400 సంవత్సరాలు పూర్తి చేసుకొన్న సందర్భంలో, ఉత్సవాలు జరుపుకొంటున్న ఈ సందర్భంలో మేము ప్రధాన మంత్రిగారిని కూడా అడిగాం. ఇక్కడ ఉత్సవాలు జరుపుకొంటున్న సందర్భంలో నీటి కొరతను తీర్చడానికి ప్రయత్నించాలి. స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయడానికి వంద కోట్ల రూపాయలతో స్కీమును తయారుచేశారు. వీటిని పూర్తిచేయవలసి ఉంది. హైదరాబాదులో తిరుగుతున్న వెహికిల్స్ నుంచి టాక్స్ రూపేణా వచ్చే ఆదాయం అంత ప్రభుత్వానికే పోతున్నది, కాని కార్పొరేషన్‌కు నష్టపరిహారం ఇవ్వడంలేదు. వీటన్నింటికీ కనీసం వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించవలసిందిగా ముఖ్యమంత్రిగారిని కోరుతూ అందుకు ఈ సంవత్సరం ఎంత డబ్బు కేటాయించారో చెప్పమని కోరుతున్నాను.

శ్రీ పి. కిష్టారెడ్డి (నారాయణఖేడ్) :— అధ్యక్షా, ప్రాంతీయ సమానతలకొరకు ఏ విధమైన అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారో ముఖ్యమంత్రిగారు చెప్పినందుకు వారిని అభినందించక తప్పదు. నేను వెనుకబడిన జిల్లా అయిన మెదక్ జిల్లా గురించి చెప్పదలచు కొన్నాను. కృష్ణా నుంచి జంటనగరాలకు మంచి నీటిని తెస్తాము, మంజీరా నీటిని సేద్యానికి ఇస్తామని వారు చెప్పారు. ఆ నీరు ఎప్పుడు ఇస్తారని అడుగుతున్నాను. ఎందుకంటే

కర్నాటక వారు అక్రమంగా అనేక ప్రాజెక్టులను కట్టి మనకు రావలసిన నీటిని వాడుకొంటున్నారు. దీనివల్ల ఇబ్బంది కలుగుతున్నది కాబట్టి బేక్ వాటర్ వల్ల ముంపుకు గుర్మైన గ్రామాలలో లిఫ్ట్ ఇరిగేషన్‌కు పర్మిషన్ ఇవ్వాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. అదే విధంగా నా నియోజకవర్గంలో ఉన్న ఒకే ఒక్క మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టు నల్లవాగు ప్రాజెక్ట్. దానికి లైనింగ్ లేదు. దానికి లైనింగ్ చేయించే ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ఇక గతంలో ముఖ్యమంత్రిగారు నా నియోజకవర్గానికి వచ్చినప్పుడు ఒక మాట అన్నారు. దానిని నిలబెట్టుకొన్నారు. కాని ఈ సంవత్సరం 30 లక్షల రూపాయలు ఇవ్వాలని కోరుతున్నాను. మరో ప్రాజెక్టు పెండింగులో వుంది కాబట్టి దానికి క్లియరెన్స్ వచ్చేటట్లు చూడాలని కోరుతున్నాను. ఇక ప్రాంతీయతత్వం అనే భావనలేకుండా అన్ని విధాలుగా ఆలోచిస్తామన్నారు కాబట్టి అందుకు ముఖ్యమంత్రిగారికి అభినందనలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

---

శ్రీ బి. బాల్‌రెడ్డి:– అధ్యక్షా, తెలంగాణా ప్రాంతానికి అన్యాయం జరిగిందని అనేక విషయాలను తెలంగాణా ప్రాంతానికి చెందిన గౌరవ సభ్యులందరూ మీ దృష్టికి తెచ్చారు. నేను మరోసారి నగరం విషయం మీ దృష్టికి తెస్తున్నాను. ఉస్మాన్‌సాగర్‌నుంచి, హిమాయత్‌సాగర్ నుంచి 3 టిఎంసి ల నీరు, అదేవిధంగా సింగూరు నుంచి 7 టిఎంసి ల నీరు – మొత్తం 10 టిఎంసి ల నీరు నగరానికి అందిస్తున్నారు. కాని ఇది సరిపోవడం లేదు. తెలుగుదేశం హయాం 7 సంవత్సరాలు వేరు వచ్చాక 3 సంవత్సరాల నుంచి – అంటే మొత్తం 10 సంవత్సరాల నుంచి కృష్ణా నది జలాలను అందిస్తామని చెపుతున్నారు, కాని ఇప్పుడు కేవలం 10 కోట్ల రూపాయలే అందుకు కేటాయిస్తే ఈ లెక్కన కృష్ణా నది నుంచి ఏ రకంగా నీటిని తెస్తారని అడుగుతున్నాను. ఎక్స్‌పర్ట్ కమిటీ రిపోర్టు ప్రకారం 2100 సంవత్సరం నాటికి నగరానికి 16.5 టిఎంసి ల నీరు అవసరమవుతుంది. మొదటి దశలో 5.5 టిఎంసి ల నీరు తేవలసి ఉంది. ఇక్కడ నీటి కొరతను శాశ్వతంగా నివారించ డానికి కృష్ణా నది నుంచి జలాలను తీసుకువస్తామని ఎన్నికల సమయంలో వాగ్దానం చేశారు. కాని ఎన్నికలు జరిగి అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలయినప్పటికీ ఆ వాగ్దానాన్ని నిలుపుకోలేదు. అందుకు కేవలం 10 కోట్ల రూపాయలు ఇస్తే అది జీతభత్యాలకు కూడా సరిపోవడంలేదు. రాజధాని అయిన హైదరాబాద్ నగరానికి త్రాగు నీటి తీసుకురావాలన్న విషయంలో చిత్తశుద్ధి వుంటే 8వ పంచవర్ష ప్రణాళికలో 500 కోట్ల రూపాయలు కేటాయించి, సంవత్సరానికి వంద కోట్ల రూపాయలైనా విడుదల చేసి యుద్ధ ప్రాతిపదికపై పని చేస్తేనే అది సాధ్యమవుతుంది. పది కోట్లు ఇస్తే జీతభత్యాలకు కూడా సరిపోవని మనవిచేస్తున్నాను. ఇక ఈ రోజు సిటీలో రోడ్లు ఏ మాత్రం బాగాలేవు. ఈ రోజు 13 కోట్ల రూపాయలు సాంక్షన్‌చేసి రోడ్లను బాగుపరచడం జరిగిందని ముఖ్యమంత్రిగారు చెపుతున్నారే కాని ఎక్కడ పోయినా గుంతలు ఉన్నాయి, డ్రయినేజ్ కవర్స్ లేవు, రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. ఈనాడు మునిసిపల్ కార్పొరేషన్‌లో ఉన్న బడ్జెట్ సరిపోవడంలేదు. కాబట్టి కార్పొరేషన్‌కు అదనంగా 25 కోట్లు కేటాయించవలసిన అవసరం ఉంది. ఇక కులీకుత్‌బుషా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకి సంవత్సరానికి కేవలం 6 కోట్లు ఇస్తున్నారు. దానికి కూడా అదనంగా 10 కోట్ల రూపాయలు ఇవ్వాలని కోరుతున్నాను.

డాక్టర్ పి. శంకర్‌రావు (షాద్‌నగర్):- అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 1956లో ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన రోజు - on the basis of the assurances and agreement given to the Telangana people it has been formed. It is the duty of the Central Government and the State Government to fulfill the agreement which was entered into in the year 1957 with the Telangana people. ఇక కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే ఉన్నది, రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంది, తెలంగాణా ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంమీద నమ్మకం ఉంది. అందువల్ల - Both State and Central Governments should come to our rescue and set right the injustice done to the Telangana people అని మీ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నాను.

శ్రీ టి. జీవన్‌రెడ్డి (జగత్యాల):- అధ్యక్షా, మొదటిసారిగా రాజకీయ పార్టీలకు అతీతంగా తెలంగాణా ప్రాంతానికి చెందిన శాసనసభ్యులందరూ ఒక్కటై నిలిచి తెలంగాణా ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాలను తొలగించాలని చెప్పడం జరిగింది. అయితే ఈ సమయంలో ఇతర ప్రాంతాలవారు కూడా కొత్తగా చర్చ ప్రారంభించారు. నేను ముఖ్యమంత్రిగారిని ఈ సందర్భంలో ఒక్కటే అడుగుతున్నాను. సమైక్య ఆంధ్రరాష్ట్రంలో తెలంగాణాకు ఇక న్యాయం జరగదు కాబట్టి ప్రత్యేక తెలంగాణా రాష్ట్రంకావాలని 1969లో ఉద్యమం జరిగింది. ఆనాడుచేసిన ముల్కీ రూల్స్‌ను సుప్రీంకోర్టు అప్‌హోల్డ్ చేయడం జరిగింది. అలాంటి ముల్కీ రూల్స్‌ను 1974లో ఆంధ్ర ఉద్యమం వచ్చినప్పుడు రాష్ట్రంలో రాష్ట్రపతిపాలన విధించి, ముల్కీ రూల్స్‌ను రద్దుపరచి 6 పాయింట్ ఫార్ములాను ఇంట్రడ్యూస్ చేయడం జరిగింది. జగపతిరావుగారు మాట్లాడుతున్న సందర్భంలో ముఖ్యమంత్రిగారు ఏమన్నారంటే పెద్ద మనుషుల ఒప్పందాన్ని ప్రక్కకు పెట్టండి, లెటజ్ టాక్ ఎబౌట్ 6 పాయింట్ ఫార్ములా అన్నారు. నేను దీనికి కట్టుబడే మాట్లాడతాను. ఈనాటివరకు 6 పాయింట్ ఫార్ములాకు అనుగుణంగా ఎంతవరకు రాష్ట్ర అభివృద్ధికి పాటుపడ్డారో ప్రాంతంవారీగా శ్వేతపత్రాన్ని ప్రకటించండి. తమకు అన్యాయం జరిగిందని ఈనాడు తెలంగాణా ప్రాంతంవారిలో అపోహ ఉంది. నిజంగా తెలంగాణా ప్రాంతంవారికి అన్యాయం జరగలేదని తెలియజెప్పాలంటే 6 పాయింట్ ఫార్ములాకు అనుగుణంగా చేపట్టిన కార్యక్రమాలగురించి ఒక శ్వేతపత్రాన్ని ప్రకటించి, మాలో ఉన్న అనుమానాలను
7.00 తొలగించాలని మనవిచేస్తున్నాను. అధ్యక్షా, నేను రెండే విషయాలు మాట్లాడుతాను.
రా. 1974లో సిక్స్ పాయింట్ ఫార్ములా చేసినప్పుడు సెంట్రల్ యూనివర్శిటీ విద్యార్థులు కానివ్వండి, సెంట్రల్ కాలేజీలు కానివ్వండి, ఉస్మానియా యూనివర్సిటీ ప్రాంతంలో ఉన్న మెడికల్, ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల కానివ్వండి, ఆనాడు వారందరికి అన్యాయం జరిగింది. ఉస్మానియా యూనివర్శిటీ ప్రాంతంలో ఉన్నవాళ్లకు 36 శాతం ఆంధ్ర యూనివర్సిటీ ప్రాంతంలో వున్నవారికి 42 శాతం, అదేవిధంగా రాయలసీమవారికి 22 శాతం నిర్ణయించి, సిక్స్ పాయింట్ ఫార్ములాలోపలనే జనాభా ప్రాతిపదికను దృష్టిలో పెట్టుకొని, దీనిని రెడ్యూస్ చేయాలని చెప్పడం జరిగింది. 1974 నుండి 1991 వరకు లెక్కలు తీసుకోండి. ఈరోజు ఉన్నటువంటి జనాభా ప్రాతిపదకి ఏమిటండీ? ఉస్మానియా యూనివర్సిటీ ప్రాంతంలోపల 39 శాతం, ఆంధ్ర యూనివర్సిటీ ప్రాంతంలో 40 శాతం, వెంకటేశ్వర

యూనివర్సిటీ ప్రాంతంలో 25 శాతం ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకొనే తెలంగాణా శాసనసభ్యులు గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొని వెళ్ళడం జరిగింది. దీనిని వారు ఎంతవరకు రెవ్యూ చేయరో, అంతవరకు విద్యార్థులకు అన్యాయం జరుగుతుంది. మరి ఈ జనాభా పెరగడానికి కారణం ఎవరో ఆలోచన చేయండి. మొత్తం రాష్ట్ర జనాభా అభివృద్ధి రేటు 23 శాతం ఉంటే, హైదరాబాద్‌లో 59 శాతం, రంగారెడ్డి జిల్లాలో 39 శాతం ఉంది. మొత్తం రాష్ట్రంలో 23 శాతం ఉంటే, ఇక్కడ 59, 39 శాతం ఎందుకు ఉంది? ఇట్ ఈజ్ ఓన్లీ మైగ్రేషన్.

మిష్టర్ స్పీకర్:– కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:– నేను ముఖ్యమంత్రిగారి రిప్లైకి క్లారిఫికేషన్ అడుగుతున్నాను అధ్యక్షా. 1974 నుండి ఇంతవరకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమామీద ప్రాంతాలవారీగా శ్వేత పత్రం ప్రకటించండి. ఈలోపల అసమానతలు తొలగించండి. 1988లో అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం కూడ తెలంగాణా ప్రాంతానికి విద్యాలయాలు నెలకొల్పడంలో అన్యాయం చేసింది. తెలంగాణా ప్రాంతంలో ఉద్యోగావకాశాలు పెంపొందించడంకొరకు ఇక్కడ ఒక రూరల్ యూనివర్సిటీ, ఒక మెడికల్ కళాశాల, ఒక ఇంజనీరింగ్ కళాశాల, ఒక వ్యవసాయ కళాశాల నెలకొల్పుతామన్నారు. ఇంతవరకు అది అమలు జరగలేదు. ఎక్కడయితే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ ఉంటాయో అక్కడ కాలేజీలు నెలకొల్పండి. అధ్యక్షా, మీకు తెలియనిదికాదు, మీ అనుమతితోనే గతంలో కరీంనగర్ జిల్లా జగిత్యాలలో అన్ని సౌకర్యాలు ఉన్నాయి, వ్యవసాయ కళాశాల నెలకొల్పమని అడిగితే తప్పకుండా పరిశీలిస్తాను, చేస్తాను అని ముఖ్యమంత్రి సభాముఖంగా చెప్పడం జరిగింది. ఈరోజు రీజనల్ కమిటీలు నెలకొల్పమంటే, మేము ఏదో ప్రాంతీయ అభిమానంతో మాట్లాడుతున్నామని చెప్పి అనుకొంటున్నారు. 1974 ముందు ఉన్న స్టాట్యుటరీ పవర్స్ ఉన్న రీజనల్ కమిటీలు కాకున్నా 1983 వరకు ఈ రాష్ట్రంలో ప్రతి ప్రాంతానికి రీజనల్ కమిటీలు ఉండేవి అధ్యక్షా. కాబట్టి తెలంగాణా, రాయలసీమ, ఆంధ్రప్రాంతాలకు రీజనల్ కమిటీలు ఏర్పాటు చేసి రాష్ట్ర బడ్జెట్‌లో 10 శాతం ప్రక్కకు పెట్టి, అందులోని 5 శాతం నిధులు తెలంగాణా ప్రాంతానికి, మూడు శాతం నిధులు, రాయలసీమ ప్రాంతానికి రెండు శాతం క్రోస్తా ప్రాంతానికి ఖర్చు పెట్టాలని కోరుతున్నాను. వీటి గురించి ఈ రోజే ముఖ్యమంత్రిగారు స్పష్టంగా ప్రకటన చేయాలని నేను మీ ద్వారా కోరుతున్నాను అధ్యక్షా.

شری ابراھیم بن عبداللہ مسقطی :۔ جناب اسپیکر صاحب۔ آندھراپردیش کا صدر مقام شہر حیدرآباد ہے۔ تلنگانہ آندھرا اور رائلسیما ان تینوں کے اندر ہم پھنس گئے ہیں۔ "تین تیرہ نو اٹھارہ" ہو گئے ہیں۔ رائلسیما والے اپنی بات کرتے ہیں۔ حیدرآباد فری زون ہے۔ جس وقت آندھراپردیش بنا اس وقت شہر حیدرآباد کو دارالخلافہ بنانے کیلئے سوچا گیا اس کے ساتھ ہی کرنول کو بھی سوچا گیا تھا۔ کرنول میں کوئی سہولتیں نہیں تھے اس وقت کرنول کو تین سو کروڑ روپئے دیئے گئے۔ حیدرآباد میں ہر چیز موجود تھی۔ نظام کے زمانے میں اسمبلی موجود تھی۔ ہر چیز موجود تھی۔ گورنر کے رہنے کیلئے ہاؤز موجود تھا۔ منسٹرس کو رہنے کے لئے جگہ موجود تھی۔ پورے تیاریوں کے ساتھ آپ کو حیدرآباد ملا تھا۔ یہاں پر دواخانے بھی موجود تھے۔ اس لئے حیدرآباد کو صدر مقام بنایا گیا۔ ۱۹۵۶ء سے لیکر

آج تک دواخانہ عثمانیہ جو ہندوستان میں ایک بہترین دواخانہ تھا اسکو نظام نے ایک ایک روپیہ جمع کرکے قائم کیا تھا۔ نظام آرتھوپیڈک ہاسپٹل کس کی دین ہے۔ نظام اپنا ایک ایک روپیہ تخت سے ہٹنے کے بعد بھی جمع کرکے قائم کئے تھے۔ بڑا افسوس ہے پورے آندھرا پردیش میں۔ ۳۴ ڈاکٹرس آندھرا کے ہیں اور صرف ۱۰ ڈاکٹرس تلنگانہ کے ہیں۔ عثمانیہ دواخانہ برباد ہوگیا ہے۔ عثمانیہ یونیورسٹی کے پہلے وائس چانسلر مسٹر ڈی ایس ریڈی صاحب تھے جو سنجیوا ریڈی صاحب کے زمانے میں تھے۔ اب پورے آندھرا والے بھر گئے ہیں۔ عثمانیہ یونیورسٹی کو برباد کرکے رکھدیا گیا ہے۔ عثمانیہ یونیورسٹی کو جب قائم کیا گیا تھا اس وقت ۲۲ سو ایکڑ زمین تھی۔ وہ زمین کہاں پر ہے۔ کونسے منسٹر زمین لے لئے ہیں۔ لاکھوں روپئے کی زمین بیچ کر کھا گئے ہیں۔ آج حیدرآباد کے اندر کونسی سڑک ہمارے قابل ہے۔ پینے کا پانی حمایت ساگر اور عثمان ساگر سے لیا جاتا ہے۔ وزیراعظم یہاں پر پہلے چیف منسٹر رہ چکے ہیں۔ تلنگانہ کے حالات سے اچھی طرح واقف ہیں۔ چیف منسٹر اپنے تلنگانہ کیلئے اور حیدرآباد کیلئے کتنی رقم لاسکتے ہیں ہم دیکھیں گے۔ وزیراعظم ہر چیز سے واقف ہیں۔

مسٹر اسپیکر:۔ وقت نہیں ہے ۲ منٹ بات کیجئے۔

شری ابراھیم بن عبداللہ مسقطی:۔ چیف منسٹر موجود ہے نہیں تو ین بجانے کے برابر ہوگا۔ کم سے کم حیدرآباد میں جب چارسو سالہ جشن منایا جارہا ہے اس جشن میں کیا کرنے والے ہیں۔ حیدرآباد کی چارسو سالہ جشن کی طرف سے کچھ نہ کچھ حیدرآباد کی ترقی ہوجائیگی۔ ہمارے علاقہ اچھے ہوجائینگے۔ پانی لانے کیلئے ۱۰ کروڑ روپئے رکھے ہیں۔ نقشے بنانے روپیہ خرچ نہیں ہوتا۔ آپ حیدرآباد کو پانی لانا نہیں چاہتے۔ حیدرآباد پھیلتے پھیلتے کتنا پھیل گیا ہے پانی کہاں سے کافی ہوتا ہے۔ کس کو یہاں سے جاؤ کہہ سکتے ہیں۔ یہ اب ان کا وطن ہوگیا ہے۔ میری گذارش ہے کہ رائلسیما' آندھرا سے اگر رہنا چاہتے ہیں۔ اسی طریقہ سے حیدرآباد کی ترقی کیلئے کچھ سوچئے۔ آپ گھنٹی نہ بجائیے۔

مسٹر اسپیکر:۔ آپ جلدی بات کیجئے۔ آپ گھنٹی کی آواز تو سن رہے ہیں۔

شری ابراھیم بن عبداللہ مسقطی:۔ میری گذارش ہے کہ کم سے کم حیدرآباد کے روڈس ڈرینیج اور پانی لانے کیلئے کچھ گرانٹ دیں۔ وزیراعظم ہمارے ہیں۔ آپ زیادہ سے زیادہ پیسہ لاسکتے ہیں۔ وزیراعظم ہمارے ہیں۔ حیدرآباد کی ترقی کیلئے سوچئے۔

7.10 రా. శ్రీ మాతంగి నర్సయ్య (మేడారం):- అధ్యక్షా, నా నియోజకవర్గంలో అంతర్గాంమలో కాందిశీకులకోసం ఇందిరాగాంధీగారి కాలంలో నిర్మించినది యిప్పుడు మూసి వేశారు. దాదాపు 240 మంది అన్నమో రామచంద్రా అంటూ అఘోరిస్తున్న పరిస్థితి ఈనాడు వుంది. అంతర్గాంమలో ఆ ఫ్యాక్టరీని మళ్లీ తెరిపించి, ఫండ్సు యిచ్చి బాగుచేసి, వారికి జీవనోపాధి కల్పించవలసిందిగా కోరుతున్నాను. రామగుండంలో నిజాం జమానాలో పవర్‌స్టేషన్ అవసరమని గుర్తించి అప్పట్లో పెట్టినదానిని తర్వాత తూకంవేసి అమ్మేరు. అది ఏ పీరియడ్‌లో అయిందో అందరికీ తెలుసు. అక్కడ అన్ని వనరులూ ఉన్నాయని ఎన్.టి.పి.సి., ఎఫ్.సి.ఐ., బొగ్గుగనులతో నిజాంగారు మాంఛెస్టర్ ఆఫ్ ఇండియాగా తయారు వేయాలనుకుంటే ఈనాడు ఈ ప్రభుత్వాలు దాని దిక్కే చూడటంలేదు. తిరిగి 410/2 మెగావాట్లతో స్టేషనుకు ఫైళ్లలో అనుకూలంగా వుందని అంటున్నారు. ప్రభుత్వం వెంటనే దానిని తీసుకోవాలని కోరుతున్నాను. ఇంకొకటి, అక్కడ 4 లక్షల మంది దాదాపు జనాభా

మన్నారు. ఈ జనాభా కలిగిన గోదావరిఖని రామగుండం ఏరియాలను నోటిఫైడ్ ఏరియాలుగా ప్రకటించారు. కాని ఏమాత్రం డెవలప్‌మెంటు చేయలేదు. గౌరవ ముఖ్యమంత్రిగారిని చాలాసార్లు ప్రార్థించాను, అక్కడ ఒక హాస్పిటల్ యిమ్మని. అప్పట్లో ఎన్.టి. రామారావుగారు యిచ్చారన్నారు. కాని ఈ ప్రభుత్వం వచ్చాక యివ్వలేదు. ఉత్తర్వులు యిచ్చామంటున్నారుగానీ, రావడంలేదు. దయచేసి అక్కడ ఒక హాస్పిటల్ నిర్మించవలసిందిగా కోరుతున్నాను. ఇకపోతే, హైదరాబాద్‌లో ఉన్నతమైన ఉస్మానియా యూనివర్సిటీకి సంవత్సరకాలం నుంచి వైస్ ఛాన్సలర్‌ని అపాయింట్ చేయలేదు. దయచేసి వి.సి.ని వెంటనే అపాయింట్ చేస్తున్నట్లు ప్రకటించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి. ముకుందరెడ్డి:– అధ్యక్షా, శ్రీరాంసాగరు ప్రాజెక్టు కమాండు ఏరియాలో నా నియోజకవర్గం ఉందని మీకు తెలుసు, మీ నియోజకవర్గం కూడ కొంత ఉంది. గత 12 సంవత్సరాలుగా టైల్‌ఎండ్ ఏరియాగా ఉండటంవల్ల నీళ్ళు సరిగ్గారాక మన రైతులు దయనీయమైన పరిస్థితిలోవున్న మాట తెలుసు. ఆధునికీకరణ పేరుతో ప్రపంచబ్యాంకు సహాయంతో కొన్ని క్యూసెక్కుల నీళ్ళు ప్రవేశించే కెనాల్సుని మాత్రమే తీసుకొనడం జరిగింది. కాని కొన్ని వేరే కెనాల్సుని ఈ నెపంతో రిపేరు చేయకుండా 12 సంవత్సరాల నుంచి వదలివేయడంవల్ల రైతులు పంటలు వేసుకున్నా సరిగ్గా నీళ్ళు అందక అవి ఎండిపోయిన పరిస్థితులున్నాయి. అధ్యక్షా, మీరు అదృష్టవంతులు మీ నియోజకవర్గంలో పంటలు ఎండిపోలేదు. ఈ కెనాల్సు రిపేరుకోసం శ్రీరాంసాగరు ప్రాజెక్టు కింద నిధులు కేటాయించాలని మనవి చేస్తున్నాను. అదే విధంగా ప్రపంచబ్యాంకు సహాయంతో ఇరిగేషను ప్రాజెక్టు–2 కింద తీసుకున్న రోడ్లు 20 ప్యాకేజీలకు టెండర్లు పిలవడం జరిగింది. కాని మొబిలైజేషను ఎడ్వాన్సుకు ఒక్క రూపాయి కూడ కేటాయించకపోవడం చాలా శోచనీయం. అదేవిధంగా, స్టేట్ ప్లాను ఆయకట్టు రోడ్సుకింద యిప్పుడు నాలుగున్నర కోట్ల రూపాయలు వర్కు చేపట్టవలసినది మంజూరు అయినప్పటికీ కేవలం 12 లక్షల రూపాయలు కేటాయించి జీతభత్యాల క్రింద యివ్వడం జరిగింది. 340 కిలోమీటర్ల రోడ్డుకి కేవలం ఒకకోటి 22 లక్షలు వ్యయంతో సి.డి.వర్క్సు చేపట్టవలసినది డ్రాఫ్టు రిపోర్టులో కూడ చేపట్టలేదు. అదేవిధంగా తెలంగాణా ప్రాంతంలో కూడ గత 14 సంవత్సరాల నుంచి అప్పర్ ప్రైమరీ స్కూళ్ళలో గ్రాంట్ ఇన్ ఎయిడ్ అడ్మిట్ చేయకపోవడంవల్ల దయనీయమైన పరిస్థితులలో యిద్దరు ఉపాధ్యాయులతో మాత్రమే చాలా పాఠశాలలు నడుస్తున్నాయి. గ్రాంట్ ఇన్ ఎయిడ్ గురించి కూడ ఆలోచించాలని మనవిచేస్తున్నాను. అదే విధంగా ముఖ్యంగా కరీంనగర్, ఖమ్మం, ఆదిలాబాదు జిల్లాలలో అటవీ, వెనుకబడిన ప్రాంతాలలో రోడ్లు వేయాలన్నా, తటాకాలు నిర్మించాలన్నా ఈనాడు ఫారెస్టు డిపార్టుమెంటు పర్మిషను లేకుండా వీలుకాదు. మహదేవపురం వెనుకబడిన ప్రాంతాలలో 8 కోట్ల 40 లక్షలతో రోడ్లను శాంక్షను చేయడం జరిగింది. కాని సర్వే పనులు చేపట్టలేదు. ముఖ్యమంత్రిగారిని ఒక సెల్ ప్రత్యేకంగా దీనికోసం ఏర్పాటు చేయాలనీ, అదేవిధంగా మర్రివాగు ప్రాజెక్టు కాంసాయిపేట ట్యాంకు పరిస్థితి కూడ యిదే విధంగా వుంది కాబట్టి పరిశీలించవలసిందిగానూ కోరుతున్నాను. ఉద్యోగులు, డాక్టర్లు, కళాశాలల్లో పనిచేసే అధ్యాపకులు ఈ వెనుకబడిన ప్రాంతాలలో పనిచేయడానికి రావడంలేదు. ప్రత్యేకమైన కొన్ని ఇన్‌సెంటివులు వారికి యిచ్చి ప్రోత్సహించి ఆ ప్రాంతాలలో పనిచేసేలా కోరమని ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. ఆంజనేయులు (ఎల్లారెడ్డి):- అధ్యక్షా, గతంలో తెలంగాణా చాలా వెనుక బడిన ప్రాంతమని గుర్తించి అప్పటి ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డిగారు రిమోట్ ఏరియా డెవెలప్‌మెంటు ప్రోగ్రాం ప్రారంభించడం జరిగింది. దానిని 3 సంవత్సరాలలోపు పూర్తి చేస్తామన్నారు. దాని విషయం గౌరవనీయులు ముఖ్యమంత్రిగారు ప్రస్తావించలేదు. చాలావరకు పనులు మొదలుపెట్టి అర్థాంతరంగా వదలివేయడంవల్ల ఎస్టిమేట్లు పెరిగిపోయి ప్రమాదకరంగా తయారయ్యాయి. దానిని కంటిన్యూ చేయడానికి ముఖ్యమంత్రిగారు హామీ యివ్వాలని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా ఆంధ్ర, తెలంగాణాలను తీసుకుంటే తెలంగాణా ప్రాంతంలో చాలా తక్కువగా డిగ్రీ కళాశాలలున్నాయి. ప్రభుత్వపరంగా జూనియర్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలని మనవిచేస్తూ, ముఖ్యంగా నా నియోజకవర్గం ఎల్లారెడ్డిలో ఒక డిగ్రీ కళాశాల యివ్వవలసిందిగా ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను. తదుపరి, కామారెడ్డిలో ఆల్కహాల్ ఫ్యాక్టరీని ప్రభుత్వపరంగా తెరవాలని కూడ నేను కోరుతున్నాను.

Smt. Mary Ravindranath (Secunderabad):-Mr. Speaker, Sir, I thank you for giving me this opportunity to speak. I think I am the last Speaker to-day, Sir. After hearing most of the Legislators from the Telangana Region, I thought that I should say something, if not I will be failing in my duty. About the Telangana region, Sir, not only the present Government but all the previous State Governments since the Independence, have been neglecting the Telangana region. Basically, the problem is that the rulers whoever have come to rule the State, have not given much attention to the Telangana region. I think most of the Legislators have felt that something will be done by our Hon. Chief Minister Sri N. Janardhana Reddy, who has done so much for the City. I am being one of the Legislators from the City, I have seen a lot that has been done for the City. The Municipal Corporation of Hyderabad was allocated about Rs. 20 lakhs during the last year and during this year also, another Rs. 20 lakhs were provided for improvement of City. Recently, our Chief Minister has announced another allocation of Rs. 50 lakhs for each Constituency, thereby giving opportunity for development of our Region. This includes most of the Telangana districts and it contributes to the development of our Regions. Last year Rs. 13 crores have been spent for the development of roads.

I think that it will not be proper if I do not mention about water problem in the Twin Cities. During the year 1983, during the regime of T.D.P. Government, Sri N.T. Rama Rao laid the foundation stone for Akkamplally Reservoir; but that could not be completed. Considerably a very little amount has been spent on this, ultimately which went to the salaries of the establishment. We require Rs. 650 crores for bringing Krishna Water to the Twin Cities. Today, the people of Twin Cities are suffering for want of water. It is a very pitiable situation. With the additional allocation, I think our Hon. Chief Minister will be doing justice to the citizens of Twin Cities. In the first phase 5.5 TMC, in the second phase 5.5 TMC and in the third phase 5.5 TMC have to be brought to the City. If this water is brought to the City from the Krishna River, we will be able to solve the water problem.

Mr. Speaker:- Now the Chief Minister will reply.

Smt. Mary Ravindranath:- I will just complete. I will now come to the Singur Project. Because of the construction of Karanjia project in Karnataka, we are not getting water to the Singur project. Something has to be done as regards the Singur project also.

శ్రీ సి. నర్సిరెడ్డి:- ముఖ్యమంత్రిగారు మాటాడేటప్పుడు ఈ డెవలప్‌మెంట్ యాక్టివిటీస్ గురించి కమిటీ వేయమని చెప్పారు.

మిష్టర్ స్పీకర్:- వారు వేయమన్నారు కాబట్టి వేస్తాను.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- నేను యిచ్చిన నోట్ తప్పులతడిక అని తమరే అన్నారు. అందుకని మూడు రీజియన్స్‌కు సంబంధించిన స్టాటిస్టిక్స్ ఉన్నాయి. వాటిని గురించి చూచి వెరిఫై చేసుకునే దానికి....

(బెల్)

శ్రీ సి. నర్సిరెడ్డి:- అదికాదు అధ్యక్షా....

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- సరేనండీ, నేను చెప్పాను కదా.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- స్పీకర్ సార్, ఈనాడు తెలంగాణా ప్రాంతం అభివృద్ధి గురించి మేము మాట్లాడుతుంటే ఎట్లాగండీ... మీరు చేస్తున్న బెల్లు మోత మా గుండెలమీద బాదుతున్నట్లుగా వుంది. ఇది తెలంగాణా ప్రాంత ప్రజలు క్షమించరాని నేరం అని మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు యిచ్చిన అసంతృప్తి జవాబు ఒకవైపయితే, మీరు బాదుతున్న గంటలమోత మా గుండెలపైన బాదుతున్నట్లుగా వుంది.

మిష్టర్ స్పీకర్:- 5 గంటలు యిచ్చినా మీకు అట్లాగే వుంటుంది. మూడు రోజులు చర్చకు అవకాశం యిచ్చినా కూడా ఏమిటి మీరు మాట్లాడేది?

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- ఇదేమీ ఆషామాషీకాదు. మూడు కోట్ల ప్రజలకు జరుగుతున్న అన్యాయం. మూడు కోట్ల ప్రజల భవిష్యత్తుకు సంబంధించింది.

మిష్టర్ స్పీకర్:- కంట్రోల్ చేసుకొని తరువాత మాట్లాడండి. ఏదిబడితే అది, ఎట్లాబడితే అట్లా మాట్లాడితే బాగుండదు. 5 గంటలు యిచ్చిన తరువాత కూడా....... మాట్లాడడానికి హృదయం ఉండాలి. బండ హృదయం వున్నవాళ్ళకు ఎవరూ చెప్పలేరు.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడు గౌరవనీయ ముఖ్యమంత్రిగారు చెప్పిన జవాబులో ముఖ్యంగా శ్రీశైలం ఎడమకాలువకు సంబంధించిన రెగ్యులేటర్ పని తక్షణం ప్రారంభిస్తామని చెప్పారు. 8వ పంచవర్ష ప్రణాళికలో కేవలం దీనికి 25 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. ఇది పూర్తికావాలంటే శ్రీశైలం ఎడమకాలువకు

75 కోట్ల రూపాయలు కావలసి ఉంటుంది. మరి ముఖ్యమంత్రిగారు డిసెంబరు మాసంలో పని ప్రారంభిస్తామని చెప్పారు. ఏ విధంగా పూర్తి చేయగలరో చెప్పవలసిన అవసరం ఉంది. శ్రీరాంసాగర్ రెండవదశ గురించి మాట్లాడుతూ ప్రధానమంత్రిగారు అంగీకరించారని ముఖ్యమంత్రిగారు ప్రకటించారు. తమద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. శ్రీరాంసాగర్ ప్రాజెక్టును తెలంగాణా జిల్లాల్లో నిజామాబాద్, మెదక్, కరీంనగర్, నల్గొండ, అదిలాబాద్, వరంగల్ జిల్లాలకు న్యాయం జరగాలంటే శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పూర్తి కావాలి. దీని గురించి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారో వివరించాలి.

మిష్టర్ స్పీకర్:- నేను అప్పుడే చెప్పానుగదా, బండ హృదయం వున్నవాళ్లకు ఎంతసేపు, ఎంత సమయం యిచ్చినా చాలదు. కామెంట్ చేస్తే ఇతరులకు హృదయం ఉంటుంది, బాధ వుంటుంది అని విచారం చేయాలి. మూడు రోజులు యిచ్చాను, 30 గంటలు యిచ్చాను, ఇనీషియేట్‌చేసి - మాట్లాడడానికి ధైర్యం ఉండాలి. ఎప్పటికప్పుడు అరగంట యివ్వాలంటే సాధ్యంకాదు.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- ఇంకో ముఖ్యమయిన విషయాన్ని కూడా మీకు మనవి చేస్తున్నాను. తెలంగాణాలో విద్యాపరమయిన అంశం గురించి మనవి చేస్తున్నాను. ఆర్.డి.వో. డివిజన్ లెవెల్లో డిగ్రీ కళాశాల, మహిళా కళాశాల, జూనియర్ కళాశాలలను ఆర్.డి.వో. డివిజన్ లెవెల్లో యివ్వడంకోసం ముఖ్యమంత్రిగారు ప్రకటిస్తే బాగుంటుంది. ముఖ్యమంత్రిగారు ఆల్విన్‌లో పది మాసాలనుండి ముడిసరుకు, లేకుండా మూలధనం లేకుండా నెలకు మూడు కోట్ల రూపాయలు జీతభత్యాలు యిస్తూ, 450 కోట్ల రూపాయలు ఉత్పత్తిచేసే కర్మాగారాన్ని 50 కోట్లకు దిగజార్చారు. దీనికి సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను. హైదరాబాద్ నగరాన్ని వి. జోన్ క్రింద ప్రకటించవలసిందిగా కోరుతున్నాను.

మిష్టర్ స్పీకర్:- ఇప్పుడు దేశం అంతా మంచిగా వున్నట్లు.

శ్రీ కె. జానారెడ్డి (చెలకుర్తి):- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఓపికగా ఈ ప్రాంత సమస్యలు, సభ్యుల ఆవేదన అర్థం చేసుకున్నారు. వారు ముందు రిప్లయిలోనే, తెలంగాణా ప్రాంతంలో కొంతమేరకు అభివృద్ధి కుంటుపడిందన్న వాస్తవాన్ని అర్థం చేసుకున్నట్లుగా, ఈ అసమానతలను పూర్తిచేయడానికి ప్రభుత్వం దీక్ష వహిస్తూ ఉన్నదనే భావన వ్యక్తపరిచినట్లు మాకు అర్థం అయింది. విషయాన్ని మన లక్ష్యసాధనకొరకు అవసరం అయిన విధంగా మనం కృషి చేస్తున్నాము. అందువలన సభ్యులు వివిధ రకాలుగా భావించడం సమంజసంకాదు. కానీ లక్ష్యం సాధించబోయేవిధంగానే నేను మాట్లాడే మాటలు వుంటాయని మనవి చేస్తున్నాను. ఈ విషయంలో చేయాలనే భావన మాత్రం అర్థం అవుతుంది కానీ, ఏవిధంగా చేస్తారు? ఏవిధంగా చేయదలచుకున్నది ప్రభుత్వం. దీనికి నిర్దిష్టమయిన కాలంగానీ, నిర్దిష్టమయిన నిధులుగానీ, నిర్దిష్టమయిన కమిటీలు గానీ నిర్ణయాత్మకంగా జరిగేదానికి ప్రభుత్వం నుండి హామీ స్పష్టంగాలేదనే అంశాన్ని మాత్రమే నేను ముఖ్యమంత్రిగారికి గుర్తుచేస్తున్నాను. అందుకు స్పష్టమయిన హామీ యిచ్చి ఇంతవరకు ఆవేదన పడుతున్నదానికి పరిష్కారం మార్గాన్ని ప్రభుత్వం కనిపెట్టవలసి

ఉంటుందని మనవిచేస్తున్నాను. అధ్యక్షా, ఇంతకుముందే అందరూ అంగీకరించినట్లు, సమస్య పరిష్కారానికి సమైక్యంగా మనం ముందుకు పోవాలని మన అందరి లక్ష్యం. ఆ లక్ష్యంలో భాగంగా, ప్రభుత్వం ఈనాడు గత మూడు రోజుల నుండి సమయం యిచ్చి చాలా సీరియస్‌గా దీనిని గమనించి తప్పనిసరిగా పరిష్కార మార్గాన్ని చూడడానికి సమైక్యతా భావాన్ని ఆంధ్రప్రదేశ్‌లో పునాది వేయడానికి కృషిచేయాల్సిన అవసరం ఉంది. కానీ కేవలం మేము ఆందోళన పడుతున్న విధానాన్ని మాత్రమే చర్చించి ఏదో అప్పటికి తాత్కాలికమయిన సమాధానం, సంతృప్తిపడేట్లు కాకుండా రాజీలేని విధానంగానే, కొందరు వారికి నాయకత్వంకొరకు మాట్లాడిన విధంగానే ఇది మరల ఇంతే అవుతుంది అనే విషయాన్ని ప్రజలలో అనుమానం కలుగకుండా ఈ సమస్యను పరిష్కరించితే తప్ప మనం సమైక్యతను కాపాడినవాళ్ళం కాము. అందుకని, అధ్యక్షా, నేను ఇకముందుకు పోకుండా, 7.30 ముఖ్యమంత్రిగారిని స్పష్టమైనటువంటి హామీలతో కాలపరిమితి అయినటువంటి విషయంతో రా. వారు చెప్పినటువంటి విషయాలనే నేను ఒక్కసారి మనవి చేస్తున్నాను. తప్పనిసరిగా పెండింగులో ఉన్నటువంటి ప్రాజెక్టుయొక్క క్లియరెన్సు సాధించి, నిధులను కూడా, కేటాయించి, శ్రీశైలం ఎడమకాలువ రెగ్యులేటర్‌కట్టి, కాలువపని ప్రారంభిస్తానని చెప్పి వారి మాటలలో చెప్పినారు. అదేవిధంగా శ్రీరాంసాగర్ రెండోదశకు క్లియరెన్సు వచ్చింది, నిధులు కేటాయిస్తామన్నారు. ఫ్లడ్ ఫ్లో కెనాల్‌ను వెంటనే చేపట్టడానికి టెక్నికల్ పర్మిషన్ ఇచ్చినామని, మిగతాది అంతా పూర్తి అవుతుందని కూడా చెప్పినారు. ఈ విషయంలోనే ఇప్పుడు బడ్జెట్ నడుస్తున్నది. దీంట్లో నిధులు కేటాయించాలి. ఇది చేస్తామనేటువంటి హామీలు 80, 81, 83 అంతకు ముందు అన్నిసార్లు హామీలుగానే మిగిలిపోయాయి కాని పూర్తికాలేదు. ఇప్పుడు అయినా సరే, ఇక్కడ ఉన్నటువంటి అన్ని ప్రాంతాల సభ్యుల మొత్తం ఆంధ్రప్రదేశ్‌యొక్క సమైక్యతను కాపాడాలని మనం ఈనాడు ఇచ్చినటువంటి హామీలు తప్పనిసరిగా ఈ 6 నెలల్లో పూర్తి అవుతాయని మళ్ళా ఒకసారి మాట్లాడినప్పుడు ఒక్క తెలంగాణా సభ్యులే కాదు, ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి అన్ని పార్టీలు, అన్ని ప్రాంతాల సభ్యులుకూడా, దీనిని అమలుచేసే విధంగా ప్రభుత్వం హామీ ఇవ్వాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. అందుకుగాను, నేను మొదటగా మేము ఇచ్చినటువంటి మెమొరాండం ప్రకారం వైట్ పేపర్, వాస్తవ వాస్తవాలను, నిజానిజాలను లెక్క తేల్చడానికి, అథెంటిక్ నిపుణులతో ఒక కమిటీని ఏర్పాటుచేసి, ఎక్కడెక్కడ లాప్సెస్ జరిగినాయో, ఏఏదాంట్లో జరిగినాయో, ఏఏ రంగాలలో జరిగినాయో, లేక నిధులు ఏమి, ఎంత అని తేల్చడంలో అది ప్రభుత్వానికి, ప్రజలకు అవసరం, వెంటనే వైట్ పేపర్ ప్రకటించడానికి ఒక కమిటీని నిర్ణయించాలి. అట్లాగనే ప్రాజెక్టు క్లియరెన్సు – 6 నెలల్లో ప్రాజెక్టు క్లియరెన్సెస్ పూర్తిచేసి వచ్చేటువంటి బడ్జెట్‌నాటికి డబ్బు కేటాయిస్తామని హామీ ఇవ్వవలసిన అవసరం ఉంది. అదేవిధంగా ఆన్‌గోయింగ్ ప్రాజక్టులని, ఈ తెలంగాణా ప్రాంతంలో ఉన్నటువంటి వాటిని పూర్తి చేయడానికి ఏర్పాటు చేస్తామనేటువంటిది హామీ ఇవ్వాలి.

అధ్యక్షా, రీజినల్ కమిటీని ఏర్పాటుచేసి, వాటిని మానిటరింగ్‌చేసి, ఇది సవ్యంగా జరుగుతోందా లేదా – లేక ఇది జరుపడానికి ఏవిధంగా ముందుకు సాగాలనేటువంటి అంశం ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేయడానికి రీజినల్ కమిటీని ఏర్పాటు చెయ్యాలి. అదేవిధంగా 6 పాయింట్ ఫార్ములా ఏదైతే ఉందో, అది విఫలమైంది. అందుకనే మేము రీజినల్ కమిటీని కోరుతున్నాము. లేదా 6 పాయింట్ ఫార్ములాలో ఉన్న ల్యాప్సెస్‌ను కూడా

పూర్తిచేయడానికి నిపుణులతోటి ఒక కమిటీవేసి, ట్రాన్స్‌ఫర్స్‌కాని, ప్రమోషన్స్‌కాని, అప్పాయింట్‌మెంట్స్ కానీ, 6 పాయింట్ ఫార్ములా ప్రకారం జరిగినవా, లేదా, గత 15 సంవత్సరాలుగా ఉన్నవి లెక్క తేల్చి, ఇక ముందు జరుగని విధంగా ఒక నిర్ణయం చేయాలి. ఈ 3, 4 కమిటీలను ఏర్పాటు చేస్తూ, తగినటువంటి హామీలతో స్పష్టం చేయవలసిందిగా నేను ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- నేను అనుకున్నాను, మీరు అందరిని కంట్రోలుచేసి, మీరు కంట్రోలు అవుతారని, వాళ్లను చేయలేదు, మీరు కాలేదు.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, గతంలో ఎంత చర్చ జరిగిందో, తిరిగి మళ్లీ అంతమంది మాట్లాడినారు. సంతోషం. భావాలు దాదాపుగా అవే, కానీ ఒక్కటి, ఇప్పుడు వాళ్ల నియోజకవర్గములలో ఉండేటటువంటి విషయాలు, చిన్నచిన్న కాలువలు గురించిన విషయం వారు రెయిజ్ చేసినట్టివి పుస్తకాలు, దానిలో మన రికార్డుల్లో ఉండేది అయినా సరే, లేదా వారు వ్రాసింది అయినా సరే, నేను ఇండివిడ్యుయల్‌గా పంపిస్తాను. కారణం ఇది బడ్జెటులో కూడా చెప్పలేనటువంటి విషయాలు అయినా పవర్ స్టేషన్ గురించి చెప్పినారు. ఒకటి కొత్తగూడెం 5వ స్టేజ్ 2 x 250 మెగావాట్స్‌ది. అన్ని క్లియరెన్సులు అయ్యాయి. కోల్ లింకేజ్‌కోసం వెయిట్ చేస్తోంది. అలాగే, రామగుండం 2 x 250 మెగావాట్స్‌ది. కోల్ లింకేజ్‌కోసం వెయిట్ చేస్తున్నది. ఇదేకాకుండా చెన్నూరులో 2 x 250 ప్రాజెక్టు ఫార్ములేషన్ స్టేజిలో ఉంది అని తమకు మనవిచేస్తున్నాను. పోతే, జగపతిరావుగారు చెప్పినట్లు ఎక్కడో పెడితే, లైన్ లాసెస్ వుంటాయి అన్నారు, థెఫ్టులో ఎక్కువ ఉంటుంది కానీ, లైన్ లాసెస్‌లో ఎక్కువ ఉండదు. దానిని ఒక....

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ఐ సీక్ యువర్ పర్మిషన్ అధ్యక్షా. నాక్కైతే, తెలంగాణా గురించి తెలంగాణావారే మాట్లాడాలా, సమైక్య ఆంధ్రప్రదేశ్ విషయంలో నాకు ఎక్కడా ఈ భావన అర్థం కావడంలేదు. అందులో నేను ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను. పిట్ హెడ్‌లో థర్మల్ ప్లాంట్స్ శాంక్షన్ చేయించుకున్నాము, ఎక్కడ పడితే అక్కడ శాంక్షన్ చేస్తామని వారు చెప్పారు. Manuguru was included in the 7th Five Year Plan; whereas in the 8th Five Year Plan it does not find a place. మనం మణుగూరు ప్లాంటును స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డుకు కావాలని అడిగితే ఎన్.టి.పి.సి. క్రింద టేకప్ చేస్తామన్నారు. అది చివరకు 8వ పంచవర్ష ప్రణాళికలో యన్.టి.పి.సి. క్రిందకు కూడా లేదు. దయచేసి, దాని గురించి చెప్పండి, అదేవిధంగా నాగార్జునసాగర్ ఆటమిక్ థర్మల్ ప్లాంటు గురించి లాండ్ సర్వే కూడా చేసి, ఏమి చేసారు? నో, 2000 మెగావాట్లు మన రాష్ట్రానికి నష్టం జరుగుతోంది.

శ్రీ యన్. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, నేను క్లియర్‌గా చెప్పాను, నా దగ్గర మెటీరియల్‌లేదని. కొన్ని విషయాలు మాత్రం చెప్పినాను, తమరు వ్రాయండి, చెబుతాను, లేదా పవర్‌మీద మాట్లాడినప్పుడు చెప్పండి, మీరు ఏదైనా పరీక్షలో కూర్చోబెడుతున్నారా నన్ను? వారు చెప్పిన మణుగూరు గురించిన చరిత్ర ఏమిటంటే యన్.టి.పి.సి.

200 మెగావాట్ల పవర్ స్టేషన్ ఉంటే, కోల్ లేక 1000 జనరేట్ చేస్తున్నారు. ఇంకా మనం తీసుకొని ఏమీ చేస్తాం? నేను అన్నాను, నా స్పీచ్ అంతా వింటే తెలుస్తుంది, సింగరేణి కోల్ 85 శాతం కోల్ వుయ్ ఆర్ యూజింగ్ ఇట్. అందువల్ల....

(అంతరాయం)

క్రెండ్స్ – నన్ను ఎలా చేయండి, రిపోర్టు ఇస్తాం. ఎవ్వెలబిలిటీ రిపోర్ట్స్ ఆన్ ది ఓపెన్ కేస్ట్ సిస్టమ్. అది అంతా చూసిన తరువాత, ఇది తెలంగాణాకే వాడుకొనేది కాదు, భారత దేశం వాడుకోవాలి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– చెప్పనీయండి, అడ్డుపడితే మనకు ఈ అడ్డుపడిన పేరు ఎలా వస్తుంది ఏమి?

(అంతరాయం)

శ్రీ యన్. జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, ఎడ్యుకేషన్ విషయంలో డిస్పారిటీస్ ఉన్నాయన్నారు మరి జీవన్‌రెడ్డి అయితే కరీంనగర్‌లో అగ్రికల్చర్ కాలేజ్ అని అన్నాడు, నేను అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కాలేజీ కరీంనగర్‌కు ఇస్తానని చెప్పాను, ఐ విల్ కీప్ అప్ మై వర్డ్. దానిగురించి వెనుకబడలేదు. చప్పట్లు కొట్టవద్దు.

(అంతరాయం)

పోతే, నర్సిరెడ్డిగారు కానివ్వండి, మరికొంతమంది 6 పాయింట్ ఫార్ములాలో వయోలేషన్సు ఉన్నాయన్నారు. అవి ఎవరు ఏ విధంగా నాకు చెప్పినా, నేను వాటిని క్షుణ్ణంగా పరిశీలింప చేయించి తిరిగి మళ్ళీ సభ్యులతో మాట్లాడి రెక్టిఫికేషన్సు ఏమైనా చేయాలన్నా కూడా, సర్వీసు మేటర్సు చేయడానికి నేను సిద్ధంగా ఉన్నానని చెపుతున్నాను అధ్యక్షా. ఇంక ఎస్.ఎల్.బి.సి. ఫ్లడ్ ఫ్లో కెనాల్ – వీటి రెంటిని గురించి చెప్పినాను, అంతేకాకుండా ఎస్.ఎల్.బి.సి.లో హెడ్ రెగ్యులేటర్సుకు, వేరే దగ్గరగా, అప్పుడే ఎక్స్‌పర్ట్స్ కమిటీ రిపోర్టు వచ్చింది. దాని ప్రకారం ప్రారంభిస్తామని చెప్పాను. అంతేకాకుండా కెనాల్స్ త్రవ్వడానికి కూడా ఈ సంవత్సరం – 8 టెక్నికల్ శాంక్షన్ ఏమైందంటే బడ్జెట్ మే ముందు ఉంది. మెయిన్ బడ్జెట్ ఆమోదించినాము. అందువల్ల ఏ విధంగా ఖర్చుపెడితే, అంతవరకు పోతుందని నేను చెప్పడానికి కారణం అది.

ఇకపోతే ఫ్లడ్ ఫ్లో కెనాల్స్ గురించి, టెక్నికల్ శాంక్షన్ చేసినాను. ఈ ఫ్లడ్ ఫ్లో కెనాల్ – వీటి రెంటికి రావలసినటువంటి క్లియరెన్సులు సాధించి పెడతామని చెప్పి ప్రధాన మంత్రిగారు హామీ ఇవ్వడం గురించి నేను మనవి చేస్తున్నాను. పురుషోత్తమరావుగారు 7.40 చెప్పినారు సర్‌సిల్క్ గురించి. సర్‌సిల్క్‌కు కోటి రూపాయలు శాంక్షన్ ఇవ్వడం జరిగింది. రా. కానీ బి.యఫ్.ఆర్. ఉన్నటువంటిదానిలో ఉన్న కొన్ని ఇబ్బందులవల్ల దానిని సార్ట్అవుట్ చేయలేకపోతున్నారు. దానిని మన కేశవులుగారు స్వయంగా చేస్తున్నారు వారితో మీటింగ్ పెట్టడం జరిగింది. దానిని తిరిగి పునరుద్ధరించడానికి చర్యలు తీసుకొనడానికి సిద్ధంగా

ఉన్నాము. మరి నర్సింహులుగారు చెప్పినారు రూరల్ యూనివర్సిటీ. రూరల్ యూనివర్సిటీ కాన్సెప్ట్ నేను కూడా కొద్దిగా చదువుకున్నాను. రూరల్ యూనివర్సిటీ అంటే నాకు ఏమిటో తెలియదు. గతంలో రామారావుగారు రూరల్ యూనివర్సిటీ పెట్టాలని శ్రీకాకుళంలో యోచన చేసారు. కానీ మన తమిళనాడులో రామచంద్రన్‌గారు డెవలప్‌చేసిన గాంధీయన్ ఇన్స్టిట్యూట్‌ని గాంధీయన్ ఫిలాసఫీ ఉన్నదానిని రూరల్ యూనివర్సిటీ అంటున్నారు. కానీ ఎక్కడా రూరల్ యూనివర్సిటీ లేదు. రూరల్ ఆర్గ్డజాన్ అది ఏమిటి? ఆ కాన్సెప్ట్ ఏమిటి అనేది నేను కొంచెం అధ్యయనం చేసాను. నేషనల్ లెవెల్‌లోకూడా. నేషనల్ లెవెల్‌లో రూరల్ స్టడీస్‌మీద పెట్టుకోమన్నారు కానీ స్టడీస్ యాజ్ ఏ సబ్జక్ట్ రూరల్ యూనివర్సిటీ కాన్సెప్ట్ అనేది లేదు. అయితే నేను ఒకటి భావిస్తున్నాను. తెలంగాణాలో నేను ఎక్స్‌పర్ట్సుతో కూడా మాట్లాడి మరొక యూనివర్సిటీ ప్రారంభం చేయడానికి అవసరంలేదని భావించి దానిని తీసుకురావడానికి వెంటనే వచ్చే సంవత్సరం నుంచీ కాకుండా దీని పరిధిని తగ్గించి ఉస్మానియా యూనివర్సిటీ కొంత ఉంది. వరంగల్ యూనివర్సిటీ ఉంది. అక్కడ కరీంనగర్ కనుక అక్కడ దాని పరిధి ఉంది. దీనిని ఏ విధంగా చేస్తే బాగుంటుందని యోచన చేస్తానని మీకు మనవిచేస్తున్నాను. తరువాత అడిగినటువంటి టూ తింగ్స్ క్లారిఫై చేయదలచు కొన్నాను. నేను ఇచ్చిన స్టాటిస్టిక్స్ మూడు ప్రాంతాలది. కరెక్టుకాదు అన్నారు. కాబట్టి నేను స్పీకర్‌గారికి మనవి చేసినాను. మూడు ప్రాంతాల ప్రతినిధులతో ఆఫీస్‌లో కూర్చొని దానిలో ఉన్న తప్పులు, ఒప్పులూ ఏమిటో యధార్థమేమిటో చెప్పడం బాగుంటుందని చెప్పాను. ఇక తెలంగాణా ఫోరమ్‌వారుగానీ, పార్లమెంట్ మెంబర్స్‌కానీ ప్రధానమంత్రికిగానీ, నాకు గాని ఇచ్చిన మెమోరాండం అదే నేను మొదట్లో చెప్పాను. తొలి రోజుల్లో నర్సిరెడ్డిగారు మాట్లాడినప్పుడు నేను చెప్పాను. దీనిని తయారుచేసి మీ ముందు ఉంచుతాము. దానికి ఎక్కడ ఏది కరెక్టు, ఏది కరెక్టుకాదని చూసి చెస్తామని చెప్పారు. చెన్నారెడ్డిగారు చెప్పినారు. సైక్లోన్ ప్రాంతం ఆ ప్రాంతంలో ఉంది. ఈ ప్రాంతంలో లేదని, మన జగపతిరావుగారు కూడా అన్నారు. ఇది డిస్కైడ్ చేసింది వరల్డ్ బాంక్ కమిటీ వచ్చి టూర్‌చేసి 1979 సైక్లోన్ ఎఫెక్టెడ్ ఏరియాలో చేయమని వారు ప్రాతిపదిక అయితే, మైనర్ ఇరిగేషన్‌కోసం ఒక్క ఖమ్మం జిల్లాలో ఒక యనభై లక్షల రూపాయలు, తొంభై లక్షల రూపాయలు ఖర్చుపెడుతున్నాము, అది తెలంగాణాలోకి లేదని కాదు. ఆ విధంగా జరిగింది. రూ. 1,149 కోర్స్ విచ్ వాస్ డిస్కస్డ్ ఆన్ 14 త్, వారు పావర్టీ ఎలివేషన్స్‌కి స్కీమ్స దీంట్లో చెక్‌డామ్స్. ఇవన్నీ తెలంగాణా, రాయలసీమ ప్రాంతానికి రూ. 1,149 కోట్ల క్రింద వరల్డ్ బాంక్ క్రింద మేము తీసుకురాబోతున్నాము. ఇదేకాకుండా సి.ఆర్.పి. సెకండ్ స్టేజ్‌కి రూ. 2,681 కోట్లు అంటే చిన్న సైక్లోన్ కాకుండా ఏ పెద్ద సైక్లోన్ వచ్చినా ఎఫెక్టు కాకుండా అయ్యేటటువంటి ప్రాంతాల్లో, తెలంగాణా ప్రాంతంలో కానివ్వండి, రాయలసీమ ప్రాంతంలో కానివ్వండి. ఇపుడు ఏ ఏరియాలో జరిగిందో ఆ ఏరియాలోకాకుండా తీసుకురావడానికి వరల్డ్ బాంక్‌కి ఫోన్ చేయడం జరిగింది. అందువల్ల అది జరిగినటువంటి అవాంతరానికి ఎప్పటికప్పుడు వచ్చి వరల్డ్‌బాంక్ ఇచ్చినది తప్ప, ఇది లాంగ్ రేంజ్ ప్రోగ్రామ్ క్రింద దీనిని తీసుకురావడానికి చేస్తున్నాము. గడ్డన్నగారు చెప్పారు. ఇందులో విషయాలు గడ్డన్నగారు చెబుతారేమో అని ఆలోచించాను. పాపులేషన్ బేసిస్‌మీద ఇచ్చిన ఇండ్లను గత సంవత్సరం బాక్‌వర్డ్ ఏరియాగ కన్సిడర్ చేసుకొని పాపులేషన్‌మీద అయితే ఇతర జిల్లాలకు ఎక్కువగా పోతున్నాయి. బాక్‌వర్డ్ ఏరియాలో

రావాలని చెప్పి వారి జిల్లాకి అత్యధికం ఇవ్వడం జరిగింది. సుమారు 10,000 ఇండ్లు. ఇండ్లను బాక్‌వర్డ్ ఏరియా కన్‌సిడరేషన్ క్రింద తీసుకొని చేయడం అనేది ప్రప్రథమంగా చేశాము. అది కొనసాగిస్తామని కూడా నేను మనవి చేస్తున్నాను. ఇచ్చంపల్లి గురించి మన రఘుమారెడ్డి చెప్పారు. వారు పార్లమెంట్‌లో ఉన్నప్పుడు దానిని, ఏదో ప్రస్తావించానని దానిని బేక్-అప్ చేసానని చెప్పినారు. నేను మొన్ననే 14వ తేదీనకూడా దీని విషయంలో మాట్లాడడం జరిగింది. దీనిని సెంట్రల్ వాటర్ కమీషన్‌కి ఎక్జామిన్‌చేసి అవసరమయితే, కాబినెట్ సెక్రటరీ రాజగోపాల్‌గారిని, మూడు రాష్ట్రాలవాళ్ళను పిలిచి ఇచ్చినటువంటి హై పవర్ కమిటీ, ఆ కమిటీని త్వరగా కాన్‌స్టిట్యూట్‌చేసి, దానికి తీసుకోవలసిన చర్యలు తీసుకోమని ప్రధానిగారు ఆజ్ఞాపించారు. ఆ ఆదేశాలమేరకు త్వరలోనే మనము ఎక్స్‌పెక్ట్ చేయడానికి అవకాశం ఉంటుందని చెబుతున్నాను. సిటీకి సంబంధించిన శాసనసభ్యులు 400 ఇయర్స్ ఆఫ్ హైదరాబాద్ గురించి పలుమార్లు చెప్పడం జరిగింది. మస్కతీసాబ్ తమరు అడ్డము వేస్తేనే ఇది నిలబడింది. లేకపోతే 400 సం.లు ఏనాడో మొదలుపెట్టి ఉండేవాళ్ళము. అందువల్లనే తమ సహకారంలేకుండా మీతో కలియకుండా ఏమీ ఇన్‌వాల్వ్ మెంట్ లేకుండా జరపకూడదని, మీరు కలిసివచ్చేదాకా దీనిని నిలిపి చేయాలని సదుద్దేశ్యంతో ఉన్నాము. ప్రధానిగారు వస్తున్నారు. ప్రధానిగారిని నేను అడిగాను, కేంద్రప్రభుత్వ సహాయం సిటీకి ఇవ్వాలని నేను పోద్దున్నే సిటీని గురించి చెప్పినాను. అడిషినల్‌గా ఐదుకోట్ల రూపాయలు రోడ్లకు ఇస్తాను అని చెప్పినాను. ఇక్కడ రాబోయే రెవెన్యూ రెగ్యులిరైజేషన్ సిటీలో వచ్చే రెవెన్యూ అంతాకూడా అది జనరల్ ఫండ్‌కి రావలసి ఉన్నాకూడా దానిని సిటీ డెవెరలప్‌మెంట్‌కు సుమారు యాభై కోట్ల రూపాయలవరకూ అంచనా. ఈ యాభైకోట్ల రూపాయలు సిటీ డెవలప్‌మెంట్‌కి ఖర్చుపెడతామని చెప్పినాను. కోదండరెడ్డిగారు చెప్పినారు. ఇది సీవెరేజ్ బోర్డు, నా అధ్యక్షతన ఉండేది. మీట్‌కాలేదని, ఇట్ ఈజ్ ఏ స్టాట్యూటరీ బాడీ, ప్రతి సిక్స్ మంత్స్, విత్‌ఇన్ సిక్స్ మంత్స్ ఆఫ్ ఎవిరీ ఇయర్ అండర్ మై చేర్‌మన్‌షిప్ ఇట్ ఈజ్ మెన్‌టేన్డ్. ఐ హావ్ కంప్లీటెడ్ త్రీ మీటింగ్స్. దానిలో సీవెరేజ్ బోర్డులో స్థానిక శాసనసభ్యులు లేరు కాబట్టి వారికి తెలిసి ఉండదు. కృష్ణా వాటర్ గురించి చెప్పినాను. స్పెసిఫిక్‌గా చెప్పినాను. పదికోట్ల రూ.ల బడ్జెట్ పెట్టడమేకాకుండా లాండ్ ఎక్విజిషన్ నోటిఫికేషన్ ఇవ్వడమేకాకుండా ప్రాజెక్టు రిపోర్టు, టాటా కన్‌సల్‌టెన్సీకి ఇచ్చే వారు చేస్తున్నారని నేను చెప్పడం జరిగింది.

శ్రీ వి. జగపతిరావు:- మొత్తము ఏనిమిదవ ప్లాన్ ఎలోకేషన్ చెబితే సంతోషిస్తాము.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- జగపతిరావుగారు చెప్పారు. నేను స్టూడెంట్‌గా నిలబడుకొని మీ దగ్గర ప్రశ్న వేయించుకొనడానికి కాదు. ఇక మన మాతంగి నర్సయ్యగారు అడిగారు. ఉస్మానియా యూనివర్సిటీకి వైస్ ఛాన్సిలర్ వేశారు. ఛార్జి తీసుకున్నారు. అంతా అయిపోయింది. జానారెడ్డిగారు రీజినల్ కమిటీ గురించి అడిగారు, అందరూ అడిగినారు నేను క్లియర్‌గా చెప్పినాను. రీజినల్ కమిటీ కాన్‌స్టిట్యూషనల్ బాడీ. కాన్‌స్టిట్యూషన్ సవరించి సిక్స్ పాయింట్ ఫార్ములాలో ఉంది. అందువల్ల నేను చేసే దానికి అధికారంలేదు. తెలంగాణా డెవలప్‌మెంట్ బోర్డు ఒకటి ఉండినది. 3 ప్రాంతాలకి ఈ తెలంగాణా డెవలప్‌మెంట్ బోర్డుని గత ప్రభుత్వం అక్కరలేదని దానిని రద్దు వేయడం

జరిగింది. నేను అన్నాను తెలంగాణా ప్రాంతపు సెన్సిటివ్ ఇష్యూ వాటర్. దానికోసంగా ఉన్నతాధికారిని గవర్నమెంట్‌వేసి టు మానిటర్, టు అడ్వయిజ్, టు హెల్ప్ ది ఏరియా జరుగుతున్న విషయాలు తెలపడానికి చేపట్టినాను. ప్రభుత్వం తెలంగాణా డెవలప్‌మెంట్ బోర్డు ఒకటి వేయడానికి నేను ఒక్కమాటు పెద్దవారితో మాట్లాడి నిర్ణయాలు తీసుకుంటానని చెబుతూ మనవి చేస్తున్నాను. సంవత్సరంలోపల అసమానతలు తొలగిస్తానని చెప్పానన్నారు. అసమానతలు అనికాదు. నేనూ చెప్పిన విషయాలను కార్యరూపంలోకి తేవడానికి ఒక సంవత్సరం, పద్దుందనీ దాని ఫలితాలు కూడా కనబడతాయని చెప్పాను. వాట్ ఐ టోల్డ్ ఈజ్‌నాట్ టు సాటిస్‌ఫై సమ్ ఇట్‌ఈజ్ టు సాటిస్‌ఫై నాట్ నియర్‌లీ తెలంగాణా, ది హోల్ ఆంధ్రప్రదేశ్. ఆంధ్రప్రదేశ్‌లో అందరూ దీనికి కృషి చేయాలి.
·50 రాష్ట్రములో బ్యాక్వర్డ్ బ్యాక్స్ వున్నాయి. వాటిలో ఇవి వెనుకబడి ఉన్నాయని గ్రహించకుండా పోలేదు. ఇక్కడ ఎవరి చిత్తశుద్ధిని మనం శంకించనక్కరలేదు. మన ప్రాంతం తెలంగాణా ప్రాంతం అనుకొని డెవలప్‌చేస్తే రాష్ట్రం సర్వతోముఖంగా ఉంటుంది అనడంలో అనుమానాలు లేవని మనవి చేస్తున్నాను వేరువేరుగా చిన్న విషయాలు కూడా చెప్పినారు సాయిరెడ్డిగారు, ముకుందరెడ్డిగారు. వీటి అన్నిటికి జవాబు చెప్పడానికి తరువాత మళ్ళీ మీరు ఇచ్చిన సలహాలకు కృతజ్ఞతలు చెపుతూ సెలవు తీసుకొంటున్నాను.

మిష్టర్ స్పీకర్:— నౌ గవర్నమెంటు బిల్స్.

శ్రీ యం. రఘుమారెడ్డి:— అధ్యక్షా ముఖ్యమంత్రిగారియొక్క రిప్లయి నిస్సారమైనటువంటిది. తెలంగాణా ప్రాంతముమీద ఆశించిన మూడు పాయింట్లు స్టాట్యుటరీ కమిటీ అడిగాము, ఫైనాన్సియల్ కమిటీ అడిగాము, బారుకౌన్సిల్‌లాంటి ఒక కమిటీ వేసి పాయింట్స్ అలకేషన్ జరిగినా అన్యాయాల గురించి కేంద్రం 69లో 74వరకు వేసినటువంటి ఒక ఫైనాన్షియల్ కమిటీ గురించి ఏమీ మాట్లాడలేదు. స్టాటుటరీ కమిటీకి సిక్స్ పాయింటు ఫార్ములా మానీటర్ చేయడానికి ఒక కమిటీ అడిగాము ఇంతవరకు జరిగిన తెలంగాణా అభివృద్ధిమీద వైట్ పేపర్ అడిగాము అ మూడింటికి కూడా ముఖ్యమంత్రిగారి సమాధానములో ఒక పైసంత వన్ పర్సెంటు మాత్రము రాలేదు. కాబట్టి ఇది తెలంగాణా ప్రజలను మోసముచేసే విధముగా ఉంది. తెలంగాణా శాసనసభ్యులను కించపరిచే విధంగా ఉంది కాబట్టి దీనికి మాపార్టీ తరఫున నిరసన తెలియజేస్తూ కూర్చుంటున్నాను.

మిష్టర్ స్పీకర్:— ఐ ఆమ్ గోయింగ్ టుదీ గవర్నమెంట్ బిల్స్.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:— అధ్యక్షా నాకు టైము ఇవ్వండి. అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఇందులో మేము అడిగిన దాంట్లో ప్రభుత్వానికి మేము లేవనెత్తిన దానికి సమస్య పరిష్కారానికి వీలు అయినటువంటిది. ఇందులో స్పష్టముగా మీరు హామీ ఇస్తే ఇబ్బంది కూడా లేదు. ఇప్పుడు మీరు డెవలప్‌మెంటు బోర్డు అన్నారు అది ఆలోచించే బదులు డెవలప్ మెంటు బోర్డు వెంటనే వేస్తారా లేదా? రీజనల్ కమిటీని కూడా రికమండ్ చేయండి మీరు రికమండ్‌చేస్తే సెంట్రల్ గవర్నమెంటు ఆక్సప్టు చేస్తే చేస్తుందిలేకుంటే 'లేదు. అనే అటువంటి విషయాన్ని చెప్పండి సెంట్రల్ గవర్నమెంటుమీద వత్తిడి తేవచ్చు. లేదా డెవలప్‌మెంటు ఆలోచిస్తున్నాము అన్నారు డెవలప్‌మెంటు బోర్డు ఇప్పుడు ఇమీడియట్‌గా వేస్తారనేటటువంటి విషయం క్లారిఫై చేయండి.

బిల్లు:

శ్రీ యన్. జనార్ధనరెడ్డి:- నేను డెవలప్‌మెంటు బోర్డు వేస్తానన్నాను. దీనికి క్లారిఫికేషన్ ఎందుకు?

Mr. Speaker:- Now I am going to the Govt. Bills.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- అధ్యక్షా ఇంకోటి నిపుణుల కమిటీవేసి ఆ లెక్కలు తేల్చడానికి నిపుణుల కమిటీ వేయండి అధ్యక్షా.

Sri N. Janardhana Reddy:- Inspite of my indisposition I am here for the last six to seven hours. క్లారిఫికేషన్ అడిగే దానికి ఒక లిమిట్ ఉండాలి దానికి కూడా మీ ఇష్టం ప్రొసీడ్‌కండి.

## ప్రభుత్వ బిల్లు: 1992, ఆంధ్రప్రదేశ్ న్యాయస్థాన రుసుములు మరియు దావాల మదింపు (సవరణ) బిల్లు

Sri D.K. Samarasimha Reddy:- With your permission, Sir. I beg to move that "the Andhra Pradesh Court Fees and Suits Valuation (Amendment) Bill, 1992" be taken into consideration.

Mr. Speaker:- Motion moved.

(Interruptions)

Sri D.K. Samarasimha Reddy:- This is a very small Bill. This Bill contains only 3 Clauses. The relevant Clause is only the second clause.

(Interruptions)

Mr. Speaker:- The House is adjourned to meet again at 8-30 a.m. tomorrow i.e., 17-9-1992.

(The House then adjourned at 8-00 p.m. till 8-30 a.m., Thursday, the 17th September, 1992)